ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 69, పేజీలు : 10+6 వెల : 6.50

రాజస్థాన్‌లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్ 13లో
సిఆర్‌పిఎఫ్ పరీక్షలు ప్రాంతీయ భాషల్లో జరపాలి: స్టాలిన్



ఆదివారం కర్ణాటకలోని బాండిపూర్, ముదుమలై టెగర్‌రిజర్వులోని ఎలిఫెంట్ క్యాంపును సందర్శించిన ప్రధాని మోడీ. తాజాగా ఆస్కార్ పురస్కారం పొందిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్రంలో నటించిన బొమ్మన్, బెల్లి దంపతులు ఈ సందర్భంగా ప్రధాని మోడీని కలుసుకున్న దృశ్యం 2లో

## టైగర్ రిజర్వులో ప్రధాని

ఎలిఫెంట్ క్యాంపులో ప్రధానిని కలసిన 'విస్పరర్స్' విజేతలు

# సంక్షేమం, అభివృద్ధి కీలకం

- కేలండర్ మేరకు పథకాల అమలు
- క్షేత్రస్థాయినుంచి పకడ్బందీగా నిర్వహణ
- వివిధ పథకాల కింద లక్షల కోట్లు పంపిణీ: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి తమ ప్రభుత్వానికి కీలకమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో ముందుగానే సంక్షేమ క్యాలెండరు ప్రకటించిన నెలల్లోనే వేల్ఫేర్ స్కీములు అమలు చేస్తామన్నారు. గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు వీలు అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు క్షేత్రస్థాయి నుంచి అధికారులు మరింత మెరుగ్గాసహకరించాలని కోరారు..రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు.మన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ది (డిబిటి,నాన్ డిబిటి) రూ.2,96,148.09 కోట్లు అన్నారు. నెలలవారిగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను సంక్షేమ క్యాలెండరులో పొందుపర్చటం జరిగిందన్నారు.ఈ నెలలో జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఇబిసి నేస్తం,మేనెలలో వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ మొదటి విడుదల నిధుల విడుదల, ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడుత), వైఎస్సాఆర్ కల్యాణమస్తు, షాదీతోఫా (మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్స్యకార భరోసా, జూన్‌లో జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ లా నేస్తం(మొదటి విడుత), వివిధ సంక్షేమ పథకాల పరిధిలో మిగిలి పోయిన ప్రయోజనదారులకు లబ్ది అందజేస్తారు. జూలైలో జగనన్న విదేశీ విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్సార్ నేతన్న నేస్తం, ఎంఎస్‌ఎంఇ ప్రోత్సహకాలు, జగనన్న తోడు (మొదటి ≫2

# ఇళ్ల నిర్మాణంలో అన్నీ లోపాలే

## అవకతవకలపై విచారణ జరపండి

### పోలవరం, జల్‌జీవన్ మిషన్‌పై కేంద్రంతో చర్చిస్తా

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణంలో పొరపాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు.గత రెండురోజులుగా సోము వీర్రాజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు.భారతీయ జనతాపార్టీ కీలక నేతలను కలుసుకుని రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపైన.జగన్ ప్రభుత్వ విధానాలపైన వివరిస్తున్నారు.నిన్న ఆయన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంట్లో ఆయనను కలుసుకున్నారు.పార్టీలో కొత్తగా చేరిన మాజీ సిఎం నల్లారి కిరణ కుమార్‌రెడ్డితో మంతనాలు జరిపారు. ఆదివారం ఆయన కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్‌ను కలుసుకున్నారు.రాష్ట్రంలో సిఎం జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆయనకు ఫిర్యాదు చేసారు.రాష్ట్రం కేంద్రం పథకాలను తన పథకాలుగా స్టిక్కర్లు వేసి మరి ప్రచారం చేసుకుంటుందన్నారు.
అర్బన్ ప్రాంతాల్లో గృహనిర్మాణ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు.ఇళ్ల నిర్మాణ చాలా నత్తనడకన సాగుతుందన్నారు.పట్టణ ప్రాంతాలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 32లక్షల ఇళ్లు కేటాయిస్తే, కేవలం 32వేల ఇళ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారన్నారు. మిగిలిన ఇళ్లు ఎందుకు కట్టడం లేదు. సంబంధిత నిధులు ఏమైయ్యాయి అనే విషయంలో ఎపి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇళ్ల నిర్మాణంలో తప్పులు జరుగుతున్నాయన్నారు.ఇళ్ల నిర్మాణ పథకాన్ని పిఎం ఆవాస్ యోజన పథకంగా ప్రచారం చేయడం లేద న్నారు. కేంద్రం వెంటనే ఈ ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని ఆదేశించారు. కేంద్రం నుంచి పంచాయితీలకు నేరుగా వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం మరో ఖాతాకు మళ్లిస్తుందన్నారు.దీంతో పంచాయతీలకు తగిన నిధులు లేక అభివృద్ధి పనులు ≫2

# రాజ్యాధికారం లక్ష్యంగా బిసిల ఉద్యమం

## బిసి ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని

**చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీలకు అతీతంగా బిసీలందరూ ఐక్యమై ఉద్యమించాలని జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని, జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగంలు పిలుపునిచ్చారు. చిత్తూరు అంబేద్కర్‌భవన్‌లో ఆదివారం బిసీ సంఘాల ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం సంచాల కులాల సంఘ అధ్యక్షుడు పూసల రవి అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటికీ కొన్ని కులాలు మాత్రమే తెలుగు రాష్ట్రాలను పాలిస్తున్నాయన్నారు. ఈ కులాలు మిగిలిన కులాలను రాజకీయంగా వాడుకొని వదలివేస్తున్నారన్నారు. 'బిసీ కులాలు రాజకీయ బానిసలు కాము... ఈ రాష్ట్రాన్ని పాలిస్తాం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ఈ నెల 11వ తేదీన విజయవాడలో ప్రారంభిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో అన్ని సీట్లకు పోటీ చేయడానికి రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయన్నారు.
జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం మాట్లాడుతూ బిసీల హక్కులు, అధికారం సాధించడానికి బిసీలందరు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా బిసీలందరు ఐక్యమై రాజ్యాధికార సాధన దిశగా ఉద్యమించాలన్నారు. దేశ వ్యాప్తంగా బిసీ జనాభా లెక్కలను తీయాలని కేంద్ర ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. అలాగే బిసీ జనాభా ప్రకారం శాసనసభ, శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఒకొక్క బిసీ కార్పొరేషన్‌కు 2000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. శాసనసభలో ప్రాతినిధ్యం లేని ≫2

# 14 నుంచి 'వలంటీర్లకు వందనం'

## గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లుకు సేవ వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులు ప్రదానం

### రూ.10వేల నుంచి రూ.30వేల వరకు నగదు, పురస్కారం, ప్రశంసాపత్రం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్లనుసత్కరించి, నగదు పురస్కారాన్ని అందించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఇందుకు అనుగుణంగా ప్రతి ఏటా మాదిరిగా వలంటీర్లుకు వందనం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఇతరంశాల్లో అవినీతి తావులేకుండా పారదర్శకంగా పనిచేసిన వాలంటీర్లకు ప్రభుత్వం సత్కరిస్తుంది.వారికి రూ.10వేల నుంచి 30వేల వరకు నగదు పురస్కారంతో పాటుగా సేవామిత్ర,సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ఇస్తుంది.ఈ అవార్డు వాలంటీరు పనితీరును అనుసరించి కేటగిరి వారిగా అందజేస్తారు.ఉత్తమ పనితీరు కనర్చిన గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులకు క్షేత్ర (సచివాలయ)స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏటా ప్రభుత్వం అందిస్తోంది.ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఈ నెల 14 నుంచి నెల రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించనున్నది, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ముఖ్యమంత్రి జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వాలంటీర్లు వందనం కార్యక్రమానికి ప్రభుత్వం 2.33లక్షల మందిని ఎంపిక చేసింది. వీరిలో 875 మందికి సేవావజ్ర, రూ.30వేల చొప్పున నగదు పురస్కారం అందిస్తారు.వారికి మెడల్‌తో పాటు బ్యాడ్జి, శాలువా,ప్రశంసాపత్రం అందజేసారు.నియోజకవర్గానికి అయిదుగురు చొప్పున వీరిని ఎంపిక చేస్తారు. 4,220 మందిని సేవారత్నకు ఎంపిక చేసారు.వీరికి 20వేలు నగదు పురస్కారం అందజేస్తారు.దాంతో పాటుగా మెడల్, బ్యాడ్జి, శాలువా, ప్రశంసా పత్రాన్నిఅందజేస్తారు.ఈ అవార్డుకు మండలం/మున్సిపాలిటీ పరిధిలో 10 చొప్పున వాలంటీర్లును ఎంపిక చేస్తారు. మరో 2,28,624 మందికి సేవామిత్ర అవార్డులు ఇస్తారు.వీరికి ఒక్కొక్కరికి రూ.10వేలు నగదును అందజేస్తారు.ప్రశంసా పత్రాన్ని ఇస్తారు.వాస్తవానికి ఈ ఏడాది ఉగాదికే ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా ఈ నెలలో నిర్వహిస్తుంది.వలంటీర్లు వందనం కార్యక్రమం ఈ నెల14 నుంచి మే నెల14 వరకు సాగుతుంది.ఈ నెలరోజుల్లో ఎక్కడిక్కడ సచివాలయాల ఆధారంగా వలంటీర్లుకు ఎంఎల్ఎలు అవార్డులను అందజేస్తారు.



## పెరుగుతున్న కరోనా కేసులు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌కు చెందిన ఎక్స్‌బీబీ1.16 (అర్క్యురస్) కోవిడ్ కేసులు నమోదవుతున్నట్లు వైద్య, ఆరోగ్య సంస్థ జారీచేసిన జాబితాలో ఈ వేరియంట్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించింది. వైద్య ఆరోగ్య శాఖ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఈ నెల 6వ తేది ఉదయం నుంచి 7వ తేది ఉదయం వరకు 44 కేసులను, 7వ తేది ఉదయం నుంచి 8వ తేది ఉదయం వరకు 14 కొత్తగా కరోనా కేసులను గుర్తించారు.ఈ లెక్కలను అనుసరించి అంతకు ముందు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 144 యాక్టివ్ కేసులున్నాయి.10మంది వరకు బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.
విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ≫2

## 'ముఖ గుర్తింపు'తో దళారులకు చెక్

### వసతి కల్పనలో పెరిగిన టిటిడి ఆదాయం

### మరింత పారదర్శకతతో ఆక్యుపెన్సీ శాతం రెట్టింపు




**పద్మనాభమ్ / తిరుమల**

"ఏడుకొండలవాడ వేంకటేశ్వర...వడ్డీకాసుల వాడా గోవిందా..గోవింద"అంటూ తిరుమలకు చేరుకొంటున్న సామాన్యభక్తులకు మరింతమందికి సులభంగా వసతి కల్పించేందుకు వీలుగా టిటిడి నూతనంగా ప్రవేశపెట్టిన "ముఖ గుర్తింపు సాంకేతికతతో (ఫేస్‌రికగ్నేషన్ సిస్టమ్)"టిటిడి ఆదాయం పెరిగింది.మార్చి 1వతేదీ నుండి ప్రయోగాత్మకంగా అమలులోకి వచ్చిన ఈ విధానంతో అవకతవకలు, మధ్యవర్తులు, దళారులను కట్టడిచేసి సామాన్యభక్తులకు గదులు అందుబాటులో ఉంచే విధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ చక్కగా ఉపయోగపడుతోంది.వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్,భాస్కర్ పర్యవేక్షణతో మెరుగైన ఫలితాలు అందుతున్నాయి. తిరుమలకొండకు చేరుకున్న భక్తులు గదులు పొందే సమయంలో వారి ఫోటోను పొందుపరచుకుని, తిరిగి గదిని ఖాళీ చేసే సమయంలో ఆ ఫోటోను ≫2

నగల చరిత్రలో, దేశంలోనే తొలిసారి
గృహ నక్షత్ర డైమండ్ జ్యుయెల్లర్స్ & జ్యోతిష్యం తరపున
రాశి రత్నాలు మరియు బంగారు తాపడం చేయబడిన అడ్జస్టబుల్ నవరత్న ఉంగరంపై కేవలం 3 రోజుల కోసం 90% మినహాయింపు ఆఫరు



పంచధాతువుల బంగారు తాపడపు ఉంగరంలో సహజ రత్నములైన పగడము ముత్యము పచ్చ పుష్యరాగము నీలము గోమేధికము మాణిక్యము వైఢూర్యము అమెరికన్ డైమండ్‌లు పొదగబడి ఉన్నవి
మహా బంపర్ డిస్కౌంట్ మీదట పంచధాతువుల బంగారపు తాపడం గల అడ్జస్టబుల్ నవరత్న ఉంగరపు ధర కేవలం 1490/-లుగా నిర్ణయించబడినది. గురుకుల ఆశ్రమ ధామం తరపున మీ పేరు మరియు ప్రదేశం ఆధారంగా నవరత్న ఉంగరపు సిద్ధి మరియు పూజలు పై ఎటువంటి రుసుము ఉండదు.
సమాజంలో ప్రతిష్ఠ | ధనంలో కొరత లేకపోవడం | ఇంటిలో సుఖం | వాస్తు దోష నివారణ
విదేశీ యానం | గృహ శాంతి | నిరంతర ప్రగతి | సఫలీకృత వృత్తి | ఉద్యోగంలో అభివృద్ధి | మానసిక శాంతి
వ్యాపారంలో వృద్ధి | వివాహ యోగం | సంతాన సుఖం | ధన సమృద్ధి | ఆరోగ్య రక్షణ | ఒత్తిడి నివారణ
ఉంగరాన్ని వేలికి ధరించిన మొదటి రోజు నుండే ప్రతీ సమస్యకు సమాధానం మరియు అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. మహిళలు పురుషులు చిన్న పెద్దలు ఎవరైనా ధరించవచ్చును అందరికీ లాభాలు చేకూరుతాయి. నవరత్న ఉంగర ధారణలో ఎవరేని విద్వాంసుణ్ణి లేదా పండితుడిని అడగాల్సిన అవసరం లేదు, ఎందుకంటే ఇందులో అన్ని నవగ్రహ నివారణలు కూడి ఉంటాయి. దీనిని ధరించడం అత్యంత శుభకరం మరియు లాభదాయకమని భావించబడుతోంది.
పంచధాతువులతో కూడిన బంగారు తాపడపు నవరత్న ఉంగరాన్ని విశ్వాసంతో ధరించడంతోనే అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. అయినప్పటికీ ఎవరేని వ్యక్తికి ప్రయోజనాలు తక్కువనిపించినట్లయితే జీవితకాలంలో ఎప్పుడైనా 70% సొమ్ము ఖచ్చితంగా వాపసు లభిస్తుంది.
నవరత్న ఉంగరాన్ని ఆర్డరు చేసేందుకు - దయచేసి వాట్సాప్‌నే ఉపయోగించగలరు.
లేదా SMS-Msg- ద్వారా చేయగలరు ఎందుకనగా మీ పేరు చిరునామా మరియు పిన్ కోడ్ మాకు సరిగ్గా చేరవలసి ఉంటుంది, మరియు మీ పేరిట "సిద్ధి మరియు పూజ" సరిగ్గా జరుపగలము మరియు ఉంగరం మీ చిరునామాపై సక్రమంగా చేరగలదు.
వాట్సాప్ చేయండి 9828310000, 9358033102 ఫోన్ 9166021237, 9672708648
హోం డెలివరీ ఉచితం
రాశి రత్నాల్లో దేశపు నెంబర్-1 సంస్థానం
గృహ నక్షత్ర డైమండ్ జ్యుయెల్లర్స్ (గురుకుల ఆశ్రమ్ ధామ్)
ఆర్డరు చేయండి:- సమయం ఉ.8 నుండి సా.8 గం.ల వరకు
11 మా ఝుండేవాలా మందిరం, జామ్‌డోలీ మార్గ్, జైపూర్
గమనిక:- మీ వద్దకు ఉంగరం చేరినపుడే మీరు 1490/-లు చెల్లించాల్సి ఉంటుంది.



ఆదివారం ముంబయిలో యశ్‌రాజ్ భారతి సమ్మాన్ అవార్డులు ప్రదానం చేస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

# టైగర్ రిజర్వులో ప్రధాని

**చెన్నై, ఏప్రిల్ 9:** కర్ణాటకలోని బందీపూర్ టైగర్ రిజర్వుఫారెస్టును సందర్శించిన ప్రధానిమోదీ అక్కడినుంచి తమిళనాడులోని తెప్పకాడు ఏనుగుల శిబిరాన్ని కూడా సందర్శించారు. ఆస్కార్ అవార్డు పొందిన డాక్యుమెంటరీ ది ఎలిఫెంట్ విస్పరర్స్ తారలు బొమ్మన్ బెల్లి జంటను ప్రధాని నరేంద్రమోదీ కలిశారు. మదుమలై టైగర్ రిజర్వ్‌వద్ద గంభీరమైన ఏనుగులతోపాటు బొమ్మి, రఘుతోకలిసి ఫోటోలు దిగారు. అక్కడ ఏనుగులకు చెరుకు గడలను అందించారు. బొమ్మన్, బెల్లిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని మోదీ ట్వీటేసేశారు. వారితో దిగినఫోటోలను తన ట్విటర్ హ్యాండిల్‌లో షేర్‌చేశారు. తెప్పకాడు ఎలిఫెంట్ శిబిరంవద్ద ఏనుగులు తమ తొండాలను చాపి ప్రధానిమోదీతో కరచాలనంచేశాయి. అత్యంత హృద్యంగా వీరి జీవనశైలిని డాక్యుమెంటరీగా మలిచి అద్భుతానికి ఆస్కార్ అవార్డు దక్కించడంతో ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతోపాటు వన్యప్రాణుల సంరక్షణకైతని విశ్వవ్యాప్తచేసారని ప్రధానిమోదీ మాటలేలను అభినందించారు.



# గోదావరిని తోడేస్తున్నారు

## గిరిజన సొసైటీ పేరుతో దోపిడీ

## అడ్డుకుంటే బెదిరింపులే...

## ఆంధ్రా టూ తెలంగాణకు తరలింపు

# ఇళ్ల నిర్మాణంలో అన్నీ లోపాలే

≫నిలిచిపోతున్నాయన్నారు.దీంతో గ్రామీణాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఏపి ప్రభుత్వ విధానాలు ఏమీ బాగోలేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి సరిగ్గా లేవన్నారు. ఏపి ప్రభుత్వం ప్రజల ప్రయోజనం కన్నా ప్రచారానికే అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.ఢిల్లీ పర్యటనల విషయాలను సోము వీర్రాజు మీడియాతో మాట్లాడుతూ ఏపి ప్రభుత్వ అసమర్థ విధానాలను తమ పార్టీ నేతలకు,కేంద్రమంత్రులకు వివరిస్తున్నామన్నారు.రాష్ట్రంలో కీలకంగా వున్న సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు.సోమవారం తాను కేంద్ర జలశక్తిమంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుస్తున్నారు.ఈ ప్రాజెక్టు నిధుల కేటాయింపు, ఎత్తు, దయాఫ్రంవాల్ నిర్మాణానికి నిధులుమంజూరు తదితరఅంశాలపై ఆయన దగ్గర ప్రస్తావిస్తామన్నారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి కావడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.షేకావత్ వద్ద తాము ప్రధానంగా జలజీవన్ మిషన్ పథకం గురించి ప్రస్తావిస్తామన్నారు.ఈ ప్రాజెక్టు కేంద్రం రూ.8000కోట్లు కేటాయించినట్లు సమాచారం తెలియవచ్చిందన్నారు.జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిని ఏర్పాటు చేయాల్సివుందన్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తున్న పరిస్థితులున్నట్లు లేదన్నారు.ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటాకింద అవసరమైన నిధులను వాడ్కొసుకుని రుణంగా తీసుకుందన్నారు.ఆ నిధులను వేరే వాటికి బదలాయించినట్లు సమాచారం ఉందన్నారు.ఈ సమాచారాన్ని కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలో ఉంది, రాష్ట్రంలో అనేక పథకాలు కేంద్రానివేనన్నారు.ఈ పథకాల అమలుపై కేంద్రంతో సంప్రదింపులు జరపడం.వాస్తవాలు ప్రజల ముందు ఉంచడం తమ బాధ్యతన్నారు. తమ పార్టీ కుటుంబ పార్టీలకు వ్యతిరేకమన్నారు.ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ నిన్న హైదరాబాద్‌లో స్పష్టంచేశారన్నారు.జనసేనతో తమ పొత్తుకొనసాగుతుందన్నారు. టిడిపితో తమకు పొత్తు ఉండదన్నారు.జనసేన పవన్ మాత్రం సిఎం జగన్ వ్యతిరేక ఓటు చీలకూడదంటున్నారన్నారు.ఈ అంశాలన్ని కేంద్రం దృష్టిలో ఉన్నాయన్నారు,కిరణ్‌కుమార్‌రెడ్డి తమ పార్టీలోకి రావడం సంతోషదాయమన్నారు.పార్టీ బలపడుతుందన్నారు. ఏపిలో తాము బలీయంగా ఉన్నామన్నారు.

# దేశంలో 24 గంటల్లో 5357 కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రపంచదేశాలతోపాటు భారత్‌లోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 5357 కొత్తకేసులునమోదయ్యాయి. అలాగే 11మంది చనిపోయారు.గుజరాత్‌లో ముగ్గురు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఇద్దరు, బీహార్, ఛత్తీస్‌ఘర్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పునచనిపోయారు. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతుండటంతో హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ,పుదుచ్చేరి కేరళ రాష్ట్రాల్లో మరిన్ని కఠిన చర్యలుచేపట్టాలని ఫేస్‌మాస్క్‌లు ధరించడం తప్పనిసరిచేయాలని కేంద్రంసూచించడంతో ఆరాష్ట్రాలు తక్షణమే కార్యాచరణను అమలుకు తెచ్చాయి. జిల్లా, పంచాయతీల్లో కూడా ఫేస్‌మాస్క్ ధరించేటట్లు చర్యలుచేపట్టాలని కోరింది.

# సంక్షేమం, అభివృద్ధి కీలకం

≫విడత), వైఎస్సార్ రైతుభరోసా, వైఎస్సార్ పాడీతోఫా (రెండవ త్రైమాసికం) అందజేస్తారు. ఆగస్టులో జగనన్న విద్యాదీవెన(రెండో విడత), వైఎస్సార్ కాపు నేస్తం,వైఎస్సార్ వాహనమిత్ర, సెప్టెంబరులో వైఎస్సార్ చేయూత.అక్టోబరులో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(రెండవ విడత),జగనన్న వసతిదీవెన(మొదటి విడత),నవంబరులో వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు,కల్యాణమస్తు - పాడీతోఫా (మూడవ త్రైమాసికం),జగనన్న విద్యాదీవెన అందజేస్తారు.డిసెంబరులో జగనన్న విదేశీ దీవెన (రెండవ విడత),జగనన్న చేదోడు,ఆయా సంక్షేమ పథకాల్లో మిగిలి పోయిన లబ్ధిదారులకు ఆయా మొత్తాలు డిబిటి ద్వారా చెల్లింపు చేస్తారు.వచ్చే ఏడాది జనవరిలోవైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(మూడవ విడత),వైఎస్సార్ ఆసరా,జగనన్నతోడు(రెండో విడత),లానేస్తం(రెండవ విడత),రూ.3000లకు పెంచిన పెన్షనులపంపిణీ ప్రారంభం కార్యక్రమాలుంటాయి.ఫిబ్రవరిలో జగనన్న విద్యాదీవెన (నాల్గవ విడత),కల్యాణమస్తు- పాడీతోఫా నాలుగవ త్రైమాసికం),మార్చిలో జగనన్న వసతి దీవెన(రెండవ విడత),ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు అందజేస్తారు. నర్సీపట నెల్లో ఆయా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి అర్హత కలిగిన వారికి అందుతుందని సిఎం జగన్ తెలిపారు. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనకు సంబంధించి తీసుకున్న చర్యల వలన లక్షల సంఖ్యలో యువతకు ఉపాధి లభించిందన్నారు.ప్రజా సంక్షేమం కోసం అనేక సంచలనాత్మక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా ప్రజల ముంగిటకు పాలనను తీసుకుని వచ్చామన్నారు,అన్ని వర్గాల వారి ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోంద న్నారు,ఏ పథకం వలనైనా ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్ ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకమైనా అపరిచితులోకిపట్టే లబ్ధిదారుల జాబితాను గ్రామసచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.గ్రామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమన్నారు.అక్కడ విద్యార్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటివాతావరణం ఉండాలన్నారు.సంక్షేమ హాస్టళ్ల విషయంలో అధికారులంతాఎంతో కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఆ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి పూర్తి అవగాహనతో ఆలోచనలు చేయాలన్నారు. నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్నిహాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. 60లక్షల మందికి ఇంటివద్దనే పెన్షన్‌లు అందించగలుగుతున్నామన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు,విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు..ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంతత,సంఘటితను ఆశిస్తుందన్నారు.

**కుకునూరు - ప్రభాతవార్త:** గోదావరి తీరంలో ఇసుక తోడేళ్లరాజ్యం నడుస్తోంది. అందిన కాడికి సహజ సంపదను కొల్లగొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నాయి. కళ్ల ముందే దందా కనిపిస్తున్నప్పటికీ అధికారులు తమకేం పట్టిందిలే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఆయా శాఖల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండటంతో ఇసుక అక్రమ రవాణా మూడు లారీలు... ఆరు ట్రాక్టర్లుగా విరాజిల్లుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరు జిల్లా కుకునూరు మండలం ఇబ్రహీంపేట వద్ద నడి గోదావరిలో బాటలు వేసి ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. దీనికి తెలంగాణా ప్రాంతానికి చెందిన ఇసుక మాఫియా డాన్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈయనకు సహాయకుడిగా ఓ పవిత్ర వృత్తిలో ఉన్న ఆంధ్రాకి చెందిన వ్యక్తి సహాయ, సహకారాలు అందిస్తున్నాడు. రాష్ట్రంలోని అన్ని ఇసుక రీచులను జెపి సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. కాగా, ఏజెన్సీ ప్రాంతంలో ఆసంస్థ పేరుతో సంస్థకు సంబంధించిన ఓ వ్యక్తిని అడ్డంగా పెట్టుకుని అక్రమ ఇసుక రవాణాకు ఆ మాఫియా కింగ్ శ్రీకారం చుట్టారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజన సొసైటీ పేరుతో ఇసుక దోపిడీచేస్తున్నారు. తమకు అనుమతులు ఉన్నాయని, స్థానికులను, అక్కడ అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ అక్రమ దందా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ, అనధికార ఇసుక ర్యాంపు స్థానికులకు ఉపయోగం లేకపోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఇతర ప్రజాప్రతినిధులు ర్యాంపును అడ్డుకున్న వారిని బెదిరింపులకు గురి చేస్తూ యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. తెలంగాణాలో ఇసుకకు డిమాండ్ ఉండటంతో లారీలతో అక్కడి నుంచి ఇసుక తరలిస్తూ కోట్లు గడిస్తున్నారు. ఇందులోనూ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక మాఫియా దారికి ఆంధ్రా టూ తెలంగాణా ఇసుకను తేలికగా తరలిస్తున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాలో సంబంధిత అధికారుల అండదండలు లేకుండానే ఇబ్రహీంపేట ఇసుక ర్యాంపు నుంచి రాత్రనక, పగలనక తేడా లేకుండా ఇసుక తెలంగాణాకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖలు మాత్రం అక్కడి నుంచి ఇసుక తరలించేందుకు ఎటువంటి అనుమతులు లేవని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అక్రమ ఇసుక రవాణాపై దృష్టి సారించి అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాపై కుకునూరు తహసీల్దార్, సబ్ ఇన్‌స్పెక్టర్‌ను వార్త విలేఖరి వివరణ కోరగా వారు అందుబాటులో లేరు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 253741
2nd Prize Rs.7000/- 34561
3rd Prize Rs.3500/-
19350 20355 23978 39867 42336
42547 49494 52665 73194 82892
4th Prize Rs.200/-
1733 1849 3740 5150 5468 6401 7932
8247 8658 9405
5th Prize Rs.100/-
0614 1399 2340 2398 2699 3168 7398
7484 7885 8838
6th Prize Rs.50/-
0147 1643 3571 4901 6145 7563 9251
0309 2251 3716 4905 6168 7804 9295
0522 2459 3968 4999 6204 7810 9377
0550 2597 3994 5075 6411 7913 9437
0647 2683 4004 5148 6619 7917 9699
0735 2685 4083 5172 6745 7935 9826
0748 2737 4153 5371 6899 7992 9883
0800 2794 4423 5474 7030 8105 9909
0844 2984 4508 5622 7212 8207 9927
0939 3042 4564 5640 7236 8455 9929
1142 3055 4571 5671 7349 8825
1227 3114 4697 5893 7454 8856
1291 3197 4765 5980 7466 8908
1388 3367 4808 6074 7491 8933
1401 3483 4810 6135 7518 9229

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 123693
2nd Prize Rs.7000/- 90214
3rd Prize Rs.3500/-
01853 05038 06004 19531 28077
40014 45894 56221 79970 80383
4th Prize Rs.200/-
0300 2065 3294 4010 4041 4104 5170
5494 7641 9026
5th Prize Rs.100/-
1060 2564 4290 5309 5555 8426 8607
9265 9546 9586
6th Prize Rs.50/-
0066 1934 3323 4276 6060 7633 9383
0205 2029 3343 4319 6082 7658 9442
0473 2608 3413 4384 6201 7670 9447
0820 2676 3483 4453 6228 7893 9464
0877 2769 3544 4640 6306 7987 9562
0896 2782 3618 4675 6318 8225 9576
0919 2791 3627 4787 6492 8232 9617
1188 2854 3689 5132 6519 8390 9722
1199 2959 3724 5491 6549 8403 9808
1223 2972 3831 5552 6569 8678 9811
1288 3033 4035 5570 6817 9111
1347 3042 4072 5593 6910 9182
1436 3077 4105 5612 7059 9237
1504 3209 4204 5667 7228 9252
1770 3259 4221 5817 7538 9364

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:09/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 651734
2nd Prize Rs.7000/- 45746
3rd Prize Rs.3500/-
06158 10485 18172 29020 34747
60575 65143 71099 75101 95139
4th Prize Rs.200/-
0833 2015 2679 3303 4182 5504 6134
7178 8870 9919
5th Prize Rs.100/-
4837 5078 5304 5618 5800 6920 7336
7364 8109 8178
6th Prize Rs.50/-
0011 1891 3238 4539 5990 7666 9443
0164 1904 3366 4597 6024 7701 9448
0315 1925 3410 4693 6120 7887 9542
0344 2138 3438 4788 6392 8291 9584
0444 2399 3441 4992 6656 8292 9623
0510 2461 3554 5028 6766 8327 9633
0626 2517 3796 5046 7007 8331 9647
0837 2621 3798 5155 7013 8524 9916
0851 2705 3832 5172 7109 8685 9934
0874 2840 3975 5198 7246 8688 9969
0986 2894 4095 5210 7308 8702
1062 2910 4121 5265 7415 8710
1168 2993 4143 5547 7593 8997
1850 3170 4379 5553 7595 9232
1852 3208 4512 5578 7609 9334

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 352472
2nd Prize Rs.7000/- 29356
3rd Prize Rs.3500/-
05817 12435 16091 22442 31708
46502 56330 61421 82645 90463
4th Prize Rs.200/-
0030 0235 0769 1948 2353 4208 5283
5799 9339 9953
5th Prize Rs.100/-
0564 1082 2279 3005 3203 3626 3694
5692 7357 7767
6th Prize Rs.50/-
0055 1386 2960 4240 5870 7345 9381
0094 1520 3024 4243 5900 7362 9454
0183 1714 3277 4435 5914 7370 9456
0258 1748 3312 4619 6056 7713 9522
0274 1892 3345 4724 6165 7954 9549
0450 1900 3411 4953 6305 8068 9589
0460 2093 3419 5091 6447 8316 9662
0691 2164 3571 5140 6470 8515 9758
0713 2304 3630 5170 6702 8628 9825
0844 2407 3740 5247 7000 8707 9911
0917 2462 3773 5280 7053 8789
1258 2717 3833 5453 7067 8876
1285 2740 3954 5564 7146 9011
1292 2788 4105 5620 7263 9299
1383 2942 4116 5683 7332 9351

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 949645
2nd Prize Rs.7000/- 25529
3rd Prize Rs.3500/-
09702 20041 23889 48682 50743
61321 68805 88594 97720 98739
4th Prize Rs.200/-
1647 2116 2833 2971 5053 5364 6525
7084 7768 9764
5th Prize Rs.100/-
0151 0820 1417 2107 4583 5548 5654
5697 7757 8930
6th Prize Rs.50/-
0067 1431 2731 3753 5058 7280 9331
0068 1758 2734 3886 5079 7813 9436
0179 1868 2907 3898 5234 7980 9552
0188 1873 3084 3903 5579 7999 9591
0276 1920 3097 3969 5843 8356 9601
0477 1958 3150 4102 6131 8459 9621
0563 2119 3182 4331 6400 8665 9634
0699 2372 3191 4337 6462 8772 9789
0786 2461 3291 4358 6506 8825 9821
0954 2464 3452 4393 6618 8874 9891
1157 2497 3535 4570 6657 8925
1244 2501 3652 4625 6744 8974
1260 2517 3705 4668 6848 9127
1298 2565 3727 4789 7080 9223
1311 2585 3736 4913 7223 9239

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 313687
2nd Prize Rs.7000/- 96040
3rd Prize Rs.3500/-
13101 14654 22225 22260 22988
24861 45221 50100 66381 90701
4th Prize Rs.200/-
0008 0414 2442 4534 5071 6114 7146
9337 9414 9627
5th Prize Rs.100/-
0504 0601 0769 3292 5062 6971 8259
8561 9085 9519
6th Prize Rs.50/-
0026 1556 2632 3763 5594 7310 9227
0057 1565 2645 4069 5606 7510 9544
0192 1759 2775 4138 5750 7519 9630
0523 1794 2785 4470 5759 7614 9657
0664 1837 2885 4515 6219 7811 9788
0680 1941 2897 4593 6232 7832 9813
0785 2019 2947 4686 6409 7968 9949
0787 2049 2949 4772 6466 8056 9955
0855 2094 3067 4866 6693 8223 9962
0882 2115 3096 4964 6771 8282 9975
1076 2172 3191 4971 6813 8302
1127 2192 3233 5184 6866 8393
1323 2500 3443 5317 6997 8644
1399 2546 3602 5363 7087 8696
1493 2547 3613 5534 7252 8899

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 452715
2nd Prize Rs.7000/- 91135
3rd Prize Rs.3500/-
00306 05617 36658 43047 61872
64177 80638 89366 91891 92032
4th Prize Rs.200/-
0840 1478 3633 4390 4524 4812 4826
4860 6219 8969
5th Prize Rs.100/-
1019 1394 4908 5893 6015 6043 6964
7164 9421 9532
6th Prize Rs.50/-
0000 1653 3336 5046 6322 7664 8718
0080 1739 3600 5051 6413 7669 8793
0118 1772 3608 5365 6415 7670 8807
0273 2142 3714 5381 6419 7730 9222
0278 2154 3778 5530 6517 7738 9374
0298 2162 3893 5552 6744 7794 9498
0386 2496 4122 5737 6817 7835 9731
0433 2510 4126 5763 6867 8108 9735
0534 2548 4405 5911 6936 8128 9755
0590 2748 4496 5934 6985 8260 9973
1265 2912 4584 5944 7530 8319
1358 2981 4649 6000 7539 8357
1374 3014 4652 6041 7577 8512
1416 3226 4855 6165 7623 8698
1471 3326 4920 6234 7650 8716

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 249627
2nd Prize Rs.7000/- 93331
3rd Prize Rs.3500/-
23029 32057 35074 44406 44569
65581 71712 75272 75372 76674
4th Prize Rs.200/-
1077 2077 5625 7690 7915 9109 9595
9665 9740 9918
5th Prize Rs.100/-
0398 0571 0639 1366 2817 2927 5758
5838 7639 7698
6th Prize Rs.50/-
0040 1607 2713 4012 5764 7718 9244
0123 1704 2739 4054 5832 8142 9255
0357 1834 2882 4225 5887 8206 9445
0460 1879 2964 4292 5906 8251 9549
0752 2306 3137 4869 6001 8537 9688
0882 2378 3302 4895 6105 8612 9692
0967 2392 3335 4898 6198 8775 9762
1021 2430 3385 4962 6307 8812 9809
1111 2447 3398 5093 6385 8842 9862
1162 2490 3534 5241 6483 9079 9942
1199 2578 3535 5339 6530 9081
1207 2581 3583 5471 6614 9155
1308 2615 3775 5530 6827 9171
1443 2624 3903 5709 7122 9190
1565 2627 3961 5751 7705 9196

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 862497
2nd Prize Rs.7000/- 63945
3rd Prize Rs.3500/-
06162 08577 08993 18992 38905
48995 65639 71433 93252 97862
4th Prize Rs.200/-
0915 1720 2645 3988 6458 6972 7171
7496 8258 9363
5th Prize Rs.100/-
1613 2945 5102 5421 6222 7518 8501
8548 9103 9533
6th Prize Rs.50/-
0020 1295 2958 4650 5607 7721 9455
0090 1321 2967 4748 5631 7735 9479
0135 1398 2973 4752 5666 7938 9494
0150 1488 3180 4780 5751 8079 9507
0183 1696 3273 4802 6142 8254 9619
0276 1957 3286 4857 6384 8324 9687
0506 2118 3454 4879 6600 8662 9688
0550 2145 3813 4930 6716 8743 9746
0575 2202 3883 5142 6811 8749 9900
0812 2232 3956 5143 6824 8771 9957
1113 2300 4296 5148 6894 9033
1126 2343 4363 5240 6927 9035
1181 2447 4497 5276 7104 9054
1203 2515 4514 5424 7322 9090
1283 2916 4642 5478 7463 9414

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 538838
2nd Prize Rs.7000/- 57928
3rd Prize Rs.3500/-
00951 10189 19485 31550 47466
48272 55705 61462 84188 98271
4th Prize Rs.200/-
0142 1058 1631 1904 3277 4919 5518
6381 6563 7711
5th Prize Rs.100/-
3614 3957 4398 5615 5700 5781 6763
6965 7733 8138
6th Prize Rs.50/-
0012 1272 3256 5059 6874 7947 8918
0080 1350 3903 5211 6910 8026 8934
0383 1477 3968 5311 6987 8128 8941
0537 1480 4054 5563 7088 8213 9240
0540 1682 4143 5633 7242 8311 9309
0549 1733 4151 5940 7267 8397 9582
0584 1754 4207 6012 7366 8399 9589
0619 1843 4334 6097 7423 8458 9636
0624 2170 4522 6146 7543 8485 9719
0696 2661 4529 6336 7720 8610 9986
0866 2905 4536 6459 7724 8624
0924 3073 4579 6485 7768 8637
1065 3090 4712 6638 7863 8662
1110 3168 4934 6641 7918 8831
1135 3207 5023 6658 7922 8886

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 984953
2nd Prize Rs.7000/- 16386
3rd Prize Rs.3500/-
17558 27693 35806 42856 45782
56860 69527 70274 84679 95648
4th Prize Rs.200/-
0326 0423 0553 2344 3046 3428 5120
5210 5352 7669
5th Prize Rs.100/-
0244 0384 0819 3184 6411 6649 6686
7021 7692 8284
6th Prize Rs.50/-
0031 1531 2404 3803 5584 7182 8801
0056 1665 2464 3885 5682 7256 8884
0072 1675 2478 3951 5686 7302 9166
0218 1726 2500 4371 5706 7375 9228
0310 1736 2723 4420 5754 7769 9242
0548 1771 2776 4450 5881 7771 9268
0554 1774 3112 4477 6191 7802 9270
0564 1969 3269 4634 6265 7931 9459
0602 2018 3289 4808 6490 7935 9699
0684 2067 3394 4818 6500 8408 9778
0706 2241 3453 4922 6557 8564
0982 2315 3470 5065 6589 8725
1356 2318 3501 5306 6755 8754
1466 2347 3737 5364 6813 8779
1486 2377 3744 5367 7027 8782

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 795892
2nd Prize Rs.7000/- 49695
3rd Prize Rs.3500/-
15798 24675 39740 42791 55897
57503 65947 74057 89564 94582
4th Prize Rs.200/-
0238 1562 3622 4149 4256 5618 7000
7009 7437 9629
5th Prize Rs.100/-
0218 1034 1978 2107 3398 3481 4184
4913 8097 9053
6th Prize Rs.50/-
0082 1488 2879 4563 5710 7346 8984
0444 1614 2899 4627 5745 7394 9088
0452 1622 3169 4783 5983 7457 9189
0965 1808 3172 4961 6100 7740 9438
0971 1854 3294 5086 6188 7771 9532
1038 1883 3466 5204 6276 7839 9711
1087 2228 3574 5252 6346 7979 9716
1097 2467 3652 5304 6432 8121 9812
1106 2542 3730 5344 6509 8215 9818
1221 2616 3733 5359 6729 8370 9978
1252 2662 3814 5429 6743 8450
1309 2765 3986 5607 6823 8473
1314 2838 3999 5653 6925 8533
1391 2841 4016 5673 7085 8657
1434 2867 4103 5674 7126 8759



జాతీయ బిసి ఐక్య సంఘర్షణ సమితి రౌండ్ టేబుల్ సమావేశం

# బిసిల ఉద్యమం

≫బీసీ కులాలకు శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర, జిల్లా కమిటీలను నామినేడెట్ చేసే అధికారం జాతీయ బీసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగంకు అప్పగిస్తూ తీర్మానం చేశారు. అలాగే జాతీయ బీసీ ఐక్య సంఘర్షణ సమితి ఉపాధ్యక్షులుగా జిడినెల్లూరుకు చెందిన ప్రసాద్, సంచార జాతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూసల రవిని నియమించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# దళారులకు చెక్

≫సరిచూసుకుని కాషన్‌డిపాజిట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ విధానం వల్ల గదులు త్వరగా ఖాళీ అవుతుండటమేగాక గతంలో కంటే మరింతమంది భక్తులకు మరిన్ని గదులు కేటాయించే అవకాశం కలుగుతోందని టిటిడి వెల్లడించింది. గత శుక్రవారం జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలో వసతి కల్పన విభాగంలో ముఖగుర్తింపుసాంకేతికత వినియోగంతో భక్తులకు అందుతున్న సంతృప్తికర సేవలు గురించి గణాంకాలతో వివరించారు. తిరుమలలో దాదాపు 7,400 గదులు ఉన్నాయి. నాలుగు యాత్రికుల వసతి సముదాయాలు ఉన్నాయి. వీటన్నిటీలో 40వేలమందికి వసతి కల్పించే వీలుంది. దాదాపు 85శాతం గదులు సామాన్యభక్తులకే కేటాయిస్తున్నారు. ఇంకా 2వేల గదులు ఆన్‌లైన్‌లో రోజువారీగా కేటాయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో గదులు బుక్‌చేసుకున్న వాళ్లు స్వయంగా వచ్చి ఏఆర్‌పి కౌంటర్‌లో స్కానింగ్ చేసుకోవాలి. వారికి గది కేటాయించినట్లుగా మెసేజ్ వచ్చిన తరువాత సంబంధిత సబ్‌ఆఫీసుకు వెళ్లి గదులు పొందుతారు. నిర్ణీత రెండుగంటలలోపు భక్తులు గదులు తీసుకోకపోతే కాలపరిమితి ముగుస్తుంది. గదికి చెల్లించిన అద్దె తిరిగి ఇవ్వరు. గతనెలరోజులుగా ఆచరణలోకి తీసుకువచ్చిన ముఖగుర్తింపుసాంకేతికతతో గదులను కేటాయించడం పెరిగిందని, భక్తుల ఆక్యుపెన్సీ ఆశాజనకంగా ఉందని టిటిడి వర్గాలు చెబుతున్నాయి.
ఇదే సమయంలో లక్షమందివరకు భక్తులు వెంకన్న దర్శనానికి రోజు తిరుమలకు వస్తున్నారు. కొండపైకి వచ్చిన భక్తులందరికీ వసతి ఏర్పాటుచేయడం గతంలోనూ, ఇప్పుడు, రానున్న రోజుల్లో కష్టమే.ఉన్నంతలో తమకు కేటాయించిన గదులను భక్తులు దర్శనం తరువాత ఖాళీచేసి వెనుక వచ్చిన భక్తులకు అవకాశం కల్పించేందుకు ఇప్పుడు నూతన విధానం ఉపయోగపడుతోంది. 4,411కోట్లరూపాయలుపైగానే ఉన్న టిటిడి వార్షిక బడ్జెట్‌లో గదుల అద్దె ద్వారా కూడా ఆదాయం ఎక్కువగానే చేకూరుతుంది.

**పారదర్శకతతో ఆక్యుపెన్సీశాతం రెట్టింపు:**

గదుల కేటాయింపులా దళారీవ్యవస్థకు చెక్‌పెడుతూ, అక్రమాలకు తావులేకుండా....గదులు రొటేషన్ కాకుండా చూసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొరఢా ఝుళిపించారు. తనదైన శైలిలో వసతి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. అమలులోకి తీసుకువచ్చిన నూతన విధానంతో మరింతమంది భక్తులు గదులు పొందే అవకాశం కలుగుతోంది. గత నెలరోజుల్లో టిటిడి వసతి కల్పన విభాగం కరెంట్ బుకింగ్ విధానంలో కేటాయించిన గదులు 82,460వరకు ఉన్నాయి. 2022 మార్చినెలకు సంబంధించి 57,494గదులు పొందారు. ఫేస్‌రికగ్నషన్ విధానంతో 24,966గదులు అదనంగా భక్తులకు కేటాయించారు. గదుల కోసం 2022 మార్చినెలలో రోజుకు 2,906మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 2023మార్చినెలలో 3,570మంది కరెంట్ బుకింగ్‌లో రోజుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ శాతం 664మంది అదనంగా పెరిగింది. ఇక నెలవారీగా మార్చి 2022లో 84,274మంది రిజిస్ట్రేషన్‌లుచేసుకున్నారు. 2023 మార్చినెలకు సంబంధించి 01,03,533మంది ఉన్నారు. ఈ సంఖ్య కూడా 19,159మందిఎక్కువే. 2023 మార్చిలో రిజిస్ట్రేషన్ చేసుకుని గదులు పొందిన వారి సంఖ్య 82,460మంది భక్తులుగా నమోదైంది. ఈ సంఖ్య గత ఏడాది కంటే 24,966మంది ఎక్కువే.
నెలరోజుల్లో రోజువారీగా సరాసరి 94శాతం వరకు గదులు పొందడం, ఖాళీచేయడం జరిగింది. ఈ ఏడాది మార్చినెలలో 1,55,308వరకు గదులు కేటాయింపు జరిగింది. వసతి కల్పన విభాగంకు సంబంధించి ఆదాయపరంగా మార్చి 2022లో 19,79లక్షలు రూపాయలు అద్దె గదుల ద్వారా ఆదాయం రాగా, 2023 మార్చినెలలో 22,55,750రూపాయలు ఆదాయం చేకూరింది. పారదర్శకతతో 2,76,750రూపాయలు అదనపు ఆదాయం టిటిడికి చేకూరింది. గదులు పొందిన భక్తులు ఖాళీచేసిన తరువాత కాషన్‌డిపాజిట్ నగదు తిరిగి చెల్లించిన మొత్తం 2022 మార్చిలో 3,42,750రూపాయలుగా నమోదవగా, 2023 మార్చినెలలో 12,16,750 రూపాయలు కాషన్ డిపాజిట్ నగదు తిరిగి భక్తులకు ఖాతాలో చెల్లించారు. గత ఏడాది మార్చికి ఈ ఏడాది మార్చినెలకు అదనంగా 8,74,100రూపాయలు కాషన్ డిపాజిట్‌లు చెల్లించారు. ఈ విధానం పూర్తిస్థాయిలో అమలుచేయడం వల్ల సత్ఫలితాలు లభిస్తూ, సామాన్యభక్తులకు మరింతమంది గదులు పొందే అవకాశం కలుగుతుందనేది టిటిడి అభిప్రాయం.

# కరోనా కేసులు

≫ఇన్‌పేషంట్లుగా చేరిన వారిలో జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు ప్రధానంగా కన్పిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. జ్వరం రెండు రోజుల్లో తగ్గిపోయాక దగ్గు,జలుబు వస్తుంది.చిన్న వయస్సు వారిలో కళ్లల్లో ఎరుపుదనం కన్పిపిస్తోంది.దీనికి కారణాలపై నిర్ధారణకు రావడానికి సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

**10-4-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
చవితి ఉ.08-02; అనూరాధ మ.01-13
వర్జ్యం సా.06-36 ల 08-08
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగులకు ఆర్థికంగా ఆశాజనకం. వ్యాపారులకు యథాతథం.

**వృషభం:** వాహన యోగం. మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ఉద్యోగులకు ప్రతికూలతలు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కోర్టు వ్యవహారాలకు హాజరు.

**సింహం:** అసంతృప్తిగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**తుల:** ఉద్యోగం లభిస్తుంది. ఎదురు చూస్తున్న శుభ వర్తమానం తెలుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**ధనుస్సు:** ఆరోగ్యం బాగుంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మకరం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

10-04Pg3exHMNWJQE:Layout 1 4/10/23 12:13 AM Page 1



# గడప గడపకు వస్తున్నాం, దీవించండి

## తొండ్రంగి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి బొత్స



ఆదివారం గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంతి బొత్స

**విజయనగరం, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :** బాలల భవిష్యత్తు బాగుంటేనే దేశం బాగుంటుందని, విద్యే తరగని ఆస్తి అని భావించిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా రంగానికి నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. అమ్మ ఒడి, విద్యా కానుక ద్వారా బాలలకు కార్పొరేట్ విద్య నందించడమే కాకుండా, రక్తహీనత లేకుండా చూడా లని మధ్యాహ్న భోజనంలో రాగి జావను కూడా మెనూగా చేర్చారన్నారు. ఏ పథకానికి లంచాలు లేవు, దళారీలు లేవు, పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇలాంటి ప్రబుత్వం మళ్ళీ వస్తే రాష్ట్రం బాగుంటాదని, మన ఊరుతో పాటు ప్రతి కుటుంబం బాగుంటుందన్నారు. గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, 21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని, 17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను ఆదివారం మంత్రి బొత్స ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం వారి తల్లి తండ్రుల కన్నా ముఖ్యమంత్రి ఎక్కువగా ఆలోచిస్తున్నారని తెలిపారు. మన బడి నాడు-నేడు క్రింద 14 లక్షలతో తొండ్రంగి జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు.

గ్రామంలో ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో గ్రామానికి 7కోట్ల 80 లక్షల రూపాయలను పలు సంక్షేమ పేదల కోసం ఖర్చు చేశామని తెలిపారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడైనా లబ్ది జరిగిందా అని ప్రశ్నించారు. గ్రామంలో 409 పింఛన్లను అందిస్తున్నామని, అర్హత ఉండి అందని వారుంటే వారికీ ఇస్తామన్నారు. ఇంటింటికీ కుళాయిని అందించడం జరిగిందని, ఇంకనూ మిగిలిపోయిన పనులను చేసి చూపిస్తామన్నారు. గడప గడపకు వస్తున్నామని, ఎవరికి ఏమేమి పథకాలు అందించామో తెలియజేస్తామని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే తెలియజేయాలన్నారు. ప్రతి కుటుంబం తలెత్తుకొని గౌరవంగా బ్రతికేలా ప్రభుత్వం చూస్తుందని, గ్రామస్థలందరూ ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, దీవెనలు అందించి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, అన్ని వేళలా అందరికి అందుబాటులో ఉంటున్నామన్నారు. గడప గడపకు వస్తున్నామని, అందరితో మాట్లాడుతామని, దీవించాలన్నారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వం అన్నారు. విత్తు నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. నాలుగేళ్లలో 13 కోట్ల నిధులతో పంచాయతి అభివృద్ధి జరిగిందన్నారు. ఇకపై ఎం.ఆర్.ఓ, ఎం.పి.డి.ఓ. కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామంలోనే ఉండి సచివాలయం ద్వారానే సేవలన్నింటిని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.గణపతి రావు, ఆర్‌డిఓ అపారావు, తహశీల్దార్ తాడ్డి గోవింద్, ఎంపిడిఓ భాస్కర రావు, జిల్లా పరిషత్ సిఈఓ డా. అశోక్ కుమార్, డి.ఎం.హెచ్.ఓ డా.రమణ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, ఇంజనీరింగ్ అధికారులు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఆదివారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి

# అందరిపై దేవదేవుని ఆశీస్సులుండాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శి హోదాలో ఆదివారం ఉదయం డాక్టర్ జవహర్‌రెడ్డి దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కి అనంతరం ఆనందనిలయంలోని శ్రీవారి దివ్యమంగళరూపాన్ని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు,డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డిసెంబరునాటికి పద్మావతి ఆస్పత్రి సేవలు

## హృదయాలయంలో 1300 గుండె శస్త్రచికిత్సలు అభినందనీయం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోనే తొలిసారిగా ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి సేవలను ఏడాది ఆఖరుకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. టిటిడి ఇఒగా పనిచేసిన సమయంలో ప్రారంభించిన పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో ఇప్పటి వరకు 1,300వరకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించి,ఎంతోమంది చిన్నారుల ప్రాణాలను కాపాడిన వైద్యులను అభినందించారు. ఇంకా రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో దాతల సహకారంతో టిటిడి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి పనులను ఈ ఏడాది డిసెంబర్ ఆఖరుకు పూర్తిచేసి 2024లో ఆస్పత్రి సేవలను అందుబాటులోకి తేవాలన్నారు. రెండురోజుల తిరుమల,తిరుపతి పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతిలోని చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను, ఎస్వీ గోశాల ప్రాంగణంలో దేవునికి వినియోగించిన పూలతో తయారుచేసే అగరబత్తీల రెండవ ప్రాజెక్టు పనితీరును, గోవులకు మిక్స్‌డ్ ఫీడ్ ప్లాంట్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, జెసి బాలాజీ, రైతుసాధికారసంస్థ సిఇఒ విజయకుమార్, టిటిడి సిఇ నాగేశ్వరరావు, స్విమ్స్‌డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, పద్మావతి హృదయాలయం డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి,బర్డ్ ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డిలతో కలసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి ఎంతో సదుద్దేశ్యంతో నిర్మిస్తున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని డిసెంబర్‌నాటికి అందుబాటులోకి తేవాలన్నారు. ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మాణం వల్ల గోశాలలోని గోమాతలు,ఇతర పశువులకు బలవర్ధకమైన సమగ్ర దాణా అందించేఅవకాశం కలిగిందన్నారు. తద్వారా పాల ఉత్పత్తి పెరగడంతోబాటు పాలలో ప్రొటీన్ శాతం గణనీయంగా వృద్ధిచెందుతుందని ఆయన చెప్పారు. టిటిడి ఆలయాల్లో ఉపయోగించే పుష్పాలతో తయారుచేస్తున్న అగరబత్తీలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, రెండవ ప్లాంట్ నిర్మాణం చేయడం, ఉత్పత్తి పెంచడం అభినందనీయమన్నారు. తిరుపతిలోస్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో సౌకర్యాలు, సేవలు మెరుగుపరచడంపై సూచనలు చేశారు. టిటిడి విద్యాసంస్థల్లో అన్ని కళాశాల హాస్టళ్లకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# వందే భారత్ రైల్లో సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** రెండు రోజుల తిరుమల,తిరుపతి పర్యటన ముగించుకుని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నుంచి వందేభారత్ రైల్లో బయలుదేరారు. తిరుపతి నుంచి గుంటూరు వరకు ఆయన ఈ రైల్లో ప్రయాణించారు. తిరుగుప్రయాణమైన డాక్టర్ జవహర్ రెడ్డికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక మేయర్ హరిత, రైల్వేస్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ వీడ్కోలు పలికారు. ప్రధానమంత్రి మోడీ నిన్న ఈ వందే భారత్ రైలును ప్రారంభించిన విషయం విదితమే. ఆదివారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్న వందేభారత్ రైల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి బయలుదేరారు. ఆయనకు ఉదయం 11 గంటలకు విమాన టిక్కెట్టు ఉన్నా రద్దుచేసుకుని వందేభారత్‌లో వెళ్లారు.



# పద్మావతి అమ్మవారికి అగ్గిపెట్టెలో బంగారుచీర బహూకరణ

**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి, తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ, తెలంగాణారాష్ట్రం సిరిసిల్లకు చెందిన నల్లవిజయ్ బంగారుచీరలను బహూకరించారు. తిరుమల వెంకన్నకు 45వేల రూపాయలు విలువ చేసే బంగారు చీరను అగ్గిపెట్టెలో పట్టేలా ఆయన తయారుచేయించారు. అలాగే పద్మావతి అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టేలా 5గ్రాముల బంగారంతో జరీ చీర తయారుచేయించారు. ఈ రెండుచీరలను ఆదివారం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి చేతుల మీదుగా వీటిని అందించారు.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

## కావలి రైల్వే స్టేషన్‌లో 20 నిమిషాలు నిల్చిన రైలు

**కావలి(నెల్లూరు), ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** చెన్నై నుంచి నిజాముద్దీన్ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు రావడంతో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్‌లో ఆదివారం 20 నిమిషాల పాటు ఆకస్మికంగా రైలును నిలిపివేశారు. ఉన్నపళంగా పొగలు చోటుచేసుకోవడంతో ప్రయాణికులు భయకంపితులయ్యారు. చెన్నైలో బయలుదేరిన ఈ ఎక్స్‌ప్రెస్ రైలు విజయవాడలోనే దీనికి స్టాపింగ్. అలాంటి ఎక్స్‌ప్రెస్ రైలు ఏసి కోచ్‌లో వీల్స్ బ్రేక్ బైండింగ్‌లో పొగలు వెలువడ్డాయి.

దీంతో రైలును ఆఘమేఘాలపై నిలిపివేశారు. రైల్వే అధికారులు అప్రమత్తమై కావలి రైల్వే స్టేషన్‌కు పరుగులు తీశారు. పెద్ద ప్రమాదం ఏమి లేదని కొద్దిపాటి సాంకేతిక లోపమేనని గుర్తించారు. వీల్స్ బ్రేక్ బైండింగ్ వద్ద లోపాలు సవరించి యధావిధిగా రైలును కొనసాగించారు. ప్రయాణికులందరూ రైలులోనే వున్నారని ఎటువంటి భయం లేదని చెప్పడం జరిగిందని కావలి రైల్వే ఎస్ఐ అరుణ కుమారి తెలిపారు.

# ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

**వేంపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** వేంపల్లె మండలంలోని అలవలపాడు గ్రామ సమీపంలో ఉన్న జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకు వెళ్లిన ముగ్గురు ప్రమాదవశాత్తు మృతిచెందారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. అలవలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తుమ్మలూరు సాయి సుశాంత్ (11), తుమ్మలూరు సాయితేజశ్రీ(12), వేముల మండలం వేల్పుల గ్రామానికి చెందిన జానయ్య(23), శశికుమార్‌లు ఆదివారం మధ్యాహ్నం సరదాగా జీఎన్ ఎస్ఎస్ కాలువలో ఈతకోసం వెళ్లారు. అయితే ఈతలాడే క్రమంలో చిన్నపిల్లలు ఇద్దరూ లోతుగా ఉన్న కాలువలో మునిగిపోయారు. వీరిద్దరినీ కాపాడేందుకు జానయ్య, శశికుమార్‌లు ఇద్దరూ కాలువలో వెతకసాగారు. ఈ నేపథ్యంలో జానయ్య కూడా లోతులో ఉన్న నీళ్లలోకి వెళ్లాడు. శశికుమార్ మాత్రం కొద్దిసేపు వెతికి భయపడి కాలువపైకి వచ్చి కేకలువేశాడు. చుట్టుపక్కల స్థానికులు గమనించి ఇక్కడికి ఏరుకుని ముగ్గురినీ కాలువ నుండి బయటకు తీశారు. అప్పటికే సాయిసుశాంత్, సాయితేజశ్రీ, జానయ్య ముగ్గురూ ఊపిరాడక మృతి చెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సాయిసుశాంత్, సాయి తేజశ్రీల తల్లిదండ్రులు రూతు, సురేష్‌లు చక్రాయపేట మండలం చిలేకాంపల్లెలో నివాసం ఉండేవారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తల్లిరూతు మృతిచెందింది. తండ్రి సురేష్ బ్రతుకుదెరువు కోసం యర్రగుంట్లలో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో చిన్నపిల్లలిద్దరూ అలవల పాడు గ్రామంలో ఉన్న అమ్మమ్మ, శశికళ దగ్గర ఉన్నారు. అలాగే జానయ్య పులివెందులలో బైకు మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆరు నెలల క్రితం వీరపునాయునిపల్లె మండలం పాలగిరిగ్రామానికి చెందిన శృతితో వివాహమైంది. ఈస్టర్ పండుగ సందర్భంగా అలవలపాడు గ్రామంలోని శశికళ ఇంటికి దంపతులిద్దరూ వచ్చారు. ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈతకోసమని జానయ్య, శశికుమార్‌లు పిల్లలను వెంటపెట్టుకుని జీఎన్ఎస్ఎస్ కాలువ వద్దకు వెళ్లారు. చిన్నపిల్లలిద్దరూ మృతిచెందడంతో ఆసుపత్రి వద్ద బంధువులు రోధిస్తున్న తీరు అందరినీ కలచివేసింది.

**మృతదేహాలను పరిశీలించిన తులసిరెడ్డి**

జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకోసం వెళ్లి మృతిచెందిన సాయితేజస్వి, సాయి సుశాంత్, జానయ్యల మృతదేహాలను వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఎపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క రికి నామినేటెడ్ పదవి తలుపు తడుతుంది

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ పార్టీ కోసం పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పదవి తలుపు తడుతుందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో కొత్తగా నామినేటెడ్ పదవి తీసుకున్న వారి అభినందన సభను భారీఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిజాయితీతో పని చేసే ప్రతి ఒక్కరికి జగనన్న ఆశీర్వచనం ఉంటుందని వారి ఇంటి తలుపు తట్టి పదవి వస్తుందని వివించారు.ఇందుకు నేడు పదవి తీసుకున్న ఇద్దరు సామాన్యులే నిదర్శనం అన్నారు. సేవాదళ్ అధ్యక్షుడుగా కాపిరెడ్డి డిల్లిబాబు రెడ్డి, ఎస్‌టి విభాగం అధ్యక్షుడుగా నియమితులైన దాస సుబ్రమణ్యంలే నిదర్శనం అన్నారు.

జగనన్న నిస్వార్థంగా నిరుపేదలకు సేవలందించుటకు కంకణబద్దులై ఉన్నారు.ఆయన లక్ష్య సాధనకు మనమందరి సుశిక్షితులైన సైనికుల్లా పని చేయాలని వివరించారు.పార్టీ అధికారంలో ఉంటే మనమందరం అన్ని అనుభవించ వచ్చునన్నారు. 30 సంవత్సరాల పాటు తన తండ్రినియోజక వర్గాన్ని అభివృద్ధి చేసారని ఓ నాయకుడు సొంత డబ్బా కొట్టుకుంటున్నారని అయితే అనిత కాలం లోనే జగనన్న సహాయంలో శ్రీకాళహస్తిలో ప్రజలకు కళ్లకు కనబడే అభివృద్ధి జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు సెల్ఫ్ ఛాలెంజ్‌లు అని చెబుతూ ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పి ప్రజల్ని తప్పు దారి పట్టించుటకు ప్రయత్నిస్తు న్నారని అందుకు సోషల్ మీడియాను వేదిక చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. వీడియోలు పెడుతున్న నాయకులు పెట్టాల్సింది జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30 సంవత్స రాల్లో తెలుగుదేశం నాయకుడు చేయలేనిది స్వర్ణముఖి ఆధునీకరణ, ఎత్తిపోతల పథకాలు, నూతనరింగ్‌రోడ్డు, హిందూ శ్మశానం, కొండచుట్టూ సిమెంటు రోడ్డు విమర్శకులు ఇవ్వని అబద్దమని చెబుతారా? అనిఅన్నారు. తాను గాని మీ భాగోతాల్ని సెల్ఫి వీడియో పెట్టానంటే స్థానిక నాయకుడుకాదు చంద్రబాబు నాయుడు కూడా తట్టుకోలేడని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి శివమెత్తారు. నియోజకవర్గానికి ఏమి చేయలేని వారు ఐదుసార్లు గెలిస్తే అనునిత్యం ప్రజల కోసం పాటు పడుతూ, ప్రజల్లో ఉంటూ, ప్రజల కష్ట సుఖాలు మావిగా వ్యవహరిస్తున్న 'ఎన్ని సార్లు గెలుస్తానో' నీ ఊహకే వదలి పెడుతున్నానని దేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డిపై పరోక్ష వ్యాఖ్యలు చేసారు.ఈ కార్యక్ర మాల్లో ముఖ్య అతిధిగా తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తి జడ్‌పి టిసి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మజ్ఞాన సాధనే లక్ష్యంగా గురుసేవలుసాగాలి!

## గురువులు గౌరవించబడ్డ సమాజం సుభిక్షం: సంపూర్ణానందగిరి



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఏ సమాజం అయితే గురువుల్ని గౌరవిస్తుందో గుర్తిస్తుందో ఆ సమాజం ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని స్వామి సంపూర్ణానందగిరి అన్నారు. ఆదివారం ఆయన తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతిని కలసిన మీడియాతో మాట్లాడుతూ ఒక నాడు గురుకుల స్థానం అగ్రస్థానం అన్నారు. కానీ నేడు ఎంత దయనీయ స్థితిలో ఉందో మనందరం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నాటి ఆశ్రమ చదువులు జీవన సన్మార్గంలో నడుపుటకు ఉపయోగపడేదన్నారు. నేడు జీవించటానికి విద్య అనే విధంగా మారిందన్నారు.విద్యారంగం వ్యాపారంగా మారటం దురదృష్టకరమన్నారు.సకల వేదాల సారాంశాన్ని ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యా ప్రకాశానందగిరి స్వామి గీతా మకరందం పేరిట మనకు అందించారన్నారు.అలాంటి మహోన్నతాశయాలతో ఏర్పడ్డ ఆశ్రమ పీఠాధిపతి కావటం తనపై ఆధ్యాత్మిక బాధ్యతను పెంచిందన్నారు. స్వామి రచనలను సామాన్యజనంలోకి తీసుకువెళ్లటానికి తన శక్తిమేరకు పని చేస్తామన్నారు. సామాన్యుల్లో కూడా ఆధ్యాత్మిక చింతన పట్ల చింత కల్గించే విధంగా ప్రణాళిక రూపొందించుకొని ప్రచారాలు నిర్వహిస్తామని సంపూర్ణానందగిరి స్వామి వివరించారు.ఆశ్రమాల్లో నిత్య పూజలు ఆధ్మాత్మిక సభలు లోక కళ్యాణం కోసమే అని వివరించారు. జీవులనుసన్మార్గంలో నడపాల్సిన బాధ్యత ఆశ్రమాలపై ఉందని ఆయనవివరించారు. నేడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎన్నోసమస్యలను ఆధ్యాత్మిక చింతనతోనే తొలగించవచ్చునన్నారు.అందుకే విపత్కర పరిస్థితిని తొలగించుటకు పూజలు జరగాలని పిలుపు నిచ్చారు.

ప్ర.: మీరు ఎలాంటి ప్రణాళికల్ని తీసుకోబోతున్నారు.

జ.: ఈఆశ్రమ వ్యవస్థాపకులు, తాజా మాజీ ఆశ్రమ పీఠాధిపతి సామాన్యులను చైతన్య పరచటానికి వారిలో ధార్మికత పట్ల నమ్మకం పెంపొందించుటకు ఎన్నో సభలు నిర్వహించారు. ముఖ్యంగా నేడు మన సమాజంలో విదేశీ సంప్ర దాయాల మోజులో కొట్టుమిట్టాడుతున్నారు. వారికి మన సంప్రదాయం ఏమిటి? మన సంస్కృతి ఎటువంటిది అనే అంశాన్ని విడమర్చాల్సిన అవ సరం ఏంతైనా ఉందన్నారు. అందుకే తాము గ్రామాల్లో వాడల్లో కార్యక్రమాల్ని నిర్వహించుటకు గతంలో పెద్దలు అనుసరించిన విధానాల్ని ఆచరిస్తా మన్నారు.

ప్ర.: నేటి సమాజంలో ఆశ్రమాలపై ప్రజల అభిప్రాయమేమిటి?

జ.: ఆశ్రమాలపై వారి అభిప్రాయాలేలా ఉన్నా వారిని సన్మార్గంలో నడపాలన్నదే తన లక్ష్యం అన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి సమాజాన్ని విజ్ఞానంతోనే మార్చగలమే సూత్రంతో కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారని ఆధ్యాత్మికచింతనతో శాంతి సౌభ్రాతృత్వం నెలకొల్పవచ్చునని నమ్మారు. ఆ మార్గాన్ని ఇటీవల విధులను విశ్రయించిన పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి ఆచరించారు.వారి పరంపరను కొనసాగిస్తూ నేటి యువతకు అవసరమైనరీతిలో అందించుటకు ప్రయత్నిస్తాను.

ప్ర.: ఈ రోజుల్లో అది సాధ్యమా?

జ.: ఎందుకు సాధ్యం కాదు? మనకు వ్యవస్థాపకులు అద్భుతమైన'గీతా మకరందాన్ని' అందించారు. దాన్ని బహుళ ప్రాచుర్యంలోకి తెస్తాం. గీతాసారాన్ని మరోసారి ఉద్యమంలో జనాల్లోకి తీసుకెళదాం. మన సమాజంలో ప్రజలు జీవన భృతి కోసం విద్యను అభ్యసిస్తున్నారు.కానీ వారిలో ఆధ్యాత్మికత ఇంకా మిగిలే ఉంది. దాన్ని వెలికి తీయాలంటే వారికి అర్థమయ్యే రీతిలో, భాషలో మనం ప్రచారానికి పూనుకోవాలి గీతను ప్రతి ఇంటిలో ఉండేలా చూడాలి. ప్రతి ఒక్కరు అభ్యసించే విధంగా తీర్చి దిద్దాలి. వారిలో నిగూఢంగా ఉన్న ఆధ్యాత్మికతను పదును పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

ప్ర.: ఆశ్రమ అభివృద్ధి ఎలా చేపడతారు?

జ.: ఆశ్రమానికి ఎంతో మంచి పేరు ఉంది, వేలాది మంది భక్తులున్నారు. ఆశ్రమంలో ప్రతి రోజూ కార్యక్రమాలు నిర్వహించేందుకు పరిశీలిస్తాము. సంస్కృత విద్యను అందిస్తూ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కొనసాగిస్తున్న యోగ విద్యను నిర్వహిస్తూ ఆశ్రమానికి సంబందించిన కన్నప్ప కంటి ఆస్పత్రికి సంబంధించి అభివృద్ధి చేసి సామాజిక సేవలో గుర్తింపు తీసుకురావాల్సి ఉంది. అందుకే స్వామి వారి ప్రచురణలకు మళ్ళీ జీవం పోస్తాం. ఇలా ఆశ్రమ సేవల్ని విస్తృతంచేస్తూ ముందుకు తీసుకెళదాం అని పేర్కొన్నారు.

# టిడిపి నేత కొమ్మాలపాటి శ్రీధర్ అరెస్టు దుర్మార్గం

## వైఎస్సార్సీ ఎమ్మెల్యేల అక్రమాలు వెలికితీస్తే అక్రమ అరెస్టు చేస్తారా: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** టిడిపి నేత కొమ్మాలపాటి శ్రీధర్ అరెస్టు దుర్మార్గమని ఏపి టిడిపి అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వైఎస్సార్సీ ఎమ్మెల్యేల అక్రమాలు వెలికితీస్తే అక్రమ అరెస్టు చేస్తారా జగన్‌రెడ్డి? పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఇసుకాసురరావుగామారి నదిలోని ఇసుకంతా బొక్కేస్తున్నారని ఆరోపించారు. అమరావతి మండలం, ముత్తాయపాలెం సమీపంలో నదిలోకి రోడ్డువేసి అక్రమంగా రోజూ వందలాది లారీల ఇసుకను అమ్ము కుంటున్నారన్నారు.జగన్‌రెడ్డి అండతో ఎన్జీటీ ఆదేశాలు సైతం ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణా చేసి కోట్లుకొల్లగొడుతున్నారని విమర్శించారు. ఇసుక దొంగల్ని వదిలి ఇసుక మాఫియాను ప్రశ్నించిన టిడిపి నేతల్ని అరెస్టు చేయడం ఏంటి? పోలీసులను నిలదీశారు.పోలీసులే ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నారా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీ నేతలు రాష్ట్రాన్ని దోచుకుంటుంటే మేం చేతులు కట్టుకుకూర్చోవాలా? శ్రీధర్‌ను వెంటనే పోలీసులు విడుదల చేయాలని,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎమ్మెల్యే శంకర్రావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**కొవ్వూరు, ఏప్రియల్ 9, ప్రభాతవార్త:** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో ఈ నెల 14వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన పర్యటన ఏర్పాట్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితలు పరిశీలించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సీఎం కార్యక్రమానికి అనువుగా ఉన్న హెలీప్యాడ్ స్థలాన్ని బుద్దుడు జంక్షన్ సభావేదికను సత్యవతి నగర్ హోం మంత్రి క్యాంపు కార్యాలయం దగ్గరలో ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేరోజు వలంటీర్ వందనం కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎం కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా జాయింట్‌కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎం.పీ మార్గాని భరత్‌రామ్, ఏలూరు రేంజ్ డీఐజీ పాల్‌రాజు, మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి కొట్టు

**శ్రీశైలంప్రాజేక్టు,ఏప్రిల్ 9,ప్రబాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను ఆదివారం నాడు ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సతి సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు. వారికి రాజ గోపురం వద్ద ఇఒ ఎస్.లవన్న, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భ గణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవా లయాలను దర్శించుకుని పూజలు నిర్వహించు కున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేద పండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అంద జేసారు. తదుపరి ఇఒ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

# గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డు అందుకున్న సరయు లక్ష్మి

**యానం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** యానం నియోజకవర్గం యానం అమెరికాలో చదువుతున్న బత్తిన సరయు లక్ష్మికి గోల్డ్ వాటర్ సర్వీస్ అవార్డును అందుకుంది. యానం కనకాలపేటకు చెందిన బత్తిన సరయు లక్ష్మికి 15 సంవత్సరాల వయసులో గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితుల్లో మెడికల్‌గా ప్రజలకు రాత్రనకా.. పగలనకా వాలంటీరీ సర్వీస్ అందించింది. ఈమె చేసిన సేవలు వైట్ హౌస్ దృష్టికి వెళడంతో అమెరికా ప్రెసిడెంట్ జోబైడన్ సంతకంతో గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేశారు.

10-4Pg4 :Layout 1 4/10/23 12:14 AM Page 1



వార్త

అహంకారాన్ని నిర్మూలించడంలో ప్రార్థన ఎంతగానో ఉపకరిస్తుంది.

-వినోబాభావే

# నైతిక స్థైర్యం దెబ్బతీస్తున్న లీకేజి!


రష్యా కూటమి నుంచి వేరుపడిన తర్వాత స్వతంత్ర దేశంగా భాసిల్లుతున్న ఉక్రెయిన్‌పై రష్యా తనప్రతాపాన్ని కొనసాగిస్తూనే ఉంది. పాశ్చాత్య దేశాలన్నీ ఒకవైపు రష్యా ఒక్కటే ఒకవైపు అన్న చందంగా వ్యవహరిస్తున్న రష్యాకు చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు మినహా మరే ఇతర దేశాలు పెద్దగా కలిసిరాకపోయినా మాటవినని పక్షంలో ఉక్రెయిన్ విధ్వంసంతోపాటు అణుయుద్ధం తప్పదన్న సంకేతాలను కూడా పంపిస్తున్న రష్యా అధ్యక్షుడు ఇపుడు కీలకసమాచారాన్ని రాబట్టడంతో పాశ్చాత్య దేశాలన్నీ ఆందోళనకు గురవుతున్నాయి. దాదాపు ఏడాదికి పైబడి యుద్ధాన్ని కొనసాగిస్తున్న పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం కాదని తమ ప్రాంతాల్లో సైనికరక్షణకోసం ప్రతిఘటిస్తున్న సైనిక చర్యఅని చెపుతున్నా ముందు యుద్ధం తక్షణమే విరమించాలన్న ప్రతిపాదనకు మాత్రం ఆయన కలిసి రావడంలేదు. దీనికితోడు రష్యాలో పాక్ అప్పటి ప్రధాని ఇమ్రాన్‌పర్యటన, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పర్యటన వంటివి మరికొంత యుద్ధ సన్నద్ధతను రాజేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వారంలోనే అమెరికా, నాటో దళాలు అనుసరించ బోయే వ్యూహాలు, క్యీవ్‌కు చేయాల్సిన సాయం గురించి క్షుణ్ణంగా సమగ్రంగా సిద్ధంచేసిన ప్లాన్ లీక్ కావడంపై ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒక వేళ లీక్ అయినా ప్రణాళికలను అప్పటికప్పుడు మార్చుకో గలిగే సత్తా ఈ దేశాలకు ఉంది. యుద్ధతంత్రాన్ని మార్చుకోగల సామర్థ్యం కూడా నాటోదేశాలకు ఉంది. అందువల్లనే పెద్దగా ఆందోళన చెందకపోయినా రష్యామాత్రం ఈ లీకేజి తమకు ఎంతో బలాన్నిచ్చిందని సంబరపడుతోంది. ఒకవిధంగా చెప్పాలంటే ఇది భద్రతా వైఫల్యమేనని అమెరికా రక్షణ రంగ విభాగం పెంటాగన్ వెల్లడించింది. ఈ వేసవిలో రష్యాపై దాడులుచేసే వ్యూహా లు, ఆయుధసామగ్రి సరఫరా, ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వంటి ప్రణాళికలున్నాయి. వీటిలో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా నాటో దేశాలు శిక్షణ ఇచ్చాయి. వీటికితోడు ఉక్రెయిన్‌కు 250యుద్ధట్యాంకులు, 350 మోటార్లు బిగించినబ్రిగేడ్లు కూడా అవసరమని గుర్తించారు. అత్యాధునికమైన హీమార్స్ ర్యాకెట్ వ్యవస్థల ప్రస్తావన కూడా ఉంది. ప్రస్తుతం ఉక్రెయిన్, నాటో దేశాల్లో ఈ లేకేజి కొంత నైతికస్థైర్యం దెబ్బతీస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అయితే ఈపాత్రాల్లో ఉక్రెయిన్ బలగాలకు ఎక్కువ నష్టం, రష్యా బలగాలకు తక్కువనష్టం జరుగుతుందని చూపిస్తున్నట్లు గుర్తించిన కొన్ని నాటోదేశాలు ఈపత్రాల వ్యవహారం అంతా భూటకమని కొట్టిపారేస్తున్నాయి. మాస్కో తప్పుడు సమాచార వ్యాప్తిప్రయత్నాన్ని సూచిస్తున్నట్లుగా కూడా యుద్ధరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ఎటొచ్చీ ఆయుధ పంపిణీ, దళాలకు శిక్షణ, బెటాలియన్ బలాబలాలు ఇతర ప్రణాళికల పత్రాలను బట్టిచూస్తే ఉక్రెయిన్‌కు సాయం చేసే ప్రయత్నంలో అమెరికా నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రానున్న కాలంలో యుద్ధం ప్లాన్‌పత్రాల ప్రభావం బహిర్గతమైతే ఆ ప్రభావం అంచనాకు కూడా అందని విధంగా ఉంటుందని బైడెన్ యంత్రాంగాన్ని నాటోదేశాలు హెచ్చరిస్తున్నాయి. ఇటీవలికాలంలో తూర్పు ఉక్రెయిన్‌ప్రాంతంలో పట్టుసాధించేందుకు చేస్తున్న రష్యా ఆక్రమణల పర్వంలో పెద్దసంఖ్యలో సైనికనష్టం జరిగిందని ఆపత్రాల్లో ఉంది. సోషల్‌మీడియాలో వైరల్ అయిన ఈపత్రాల ప్రకారం చూస్తే ఇప్పటివరకూ ఈతూర్పు ఉక్రెయిన్‌లో 16వేలనుంచి 17500 మంది రష్యా సైనికులు చనిపోతే ఉక్రెయిన్ పరంగా 72వేలమందిసైనికులు చనిపోయినట్లు సూచించాయి. పెంటగాన్ అంచనాలుమాత్రం రష్యాపరంగానే ఎక్కువప్రాణనష్టం జరిగిందని తెలిపింది. ఉక్రెయిన్‌కంటే ఎక్కువ సంఖ్యలో సుమారు రెండులక్షల మందికిపైగా సైనికులు మృతిచెందారని అంచనావేసింది. అయితే ఈపత్రాలన్నీ భూటకమని, ఉక్రెయిన్, నాటోదేశాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు రష్యా అనుసరిస్తున్న కల్పిత సమాచార వ్యాప్తి కుట్రలో భాగమని యుద్ధనిపుణులు చెపుతున్నారు. అయినా కూడా పత్రాలు నిజమైనవా కావా? అయితే ఎలా లీక్‌అయ్యాయి? రష్యా చేతుల్లోకి ఎలా చేరాయి? ఎవరిహస్తం వీటిలోఉంది? ఎంతమేర నష్టం ఎదుర్కొనేప్రమాదం ఉంది? అన్న అంశాలపైఇపుడు పెంటగాన్ రక్షణ వ్యవహారాల పరిశోధన విభాగం దర్యాప్తును ప్రారంభించింది. అయితే రష్యా ఇలాంటి సోషల్ మీడియా పోస్టులతో గందరగోళం సృష్టిస్తుందని తమకు ముందునుంచీ తెలుసునని ప్రస్తుతం సమగ్రపరిశీలన జరుగుతోందని అమెరికా రక్షణశాఖ అధికారులు చెపుతున్నారు. ట్విట్టర్, టెలిగ్రామ్‌లలో మాత్రమే ఈ పత్రాలు పదేపదే వైరల్ అయ్యాయి. అయితే ఉక్రెయిన్ ఈపత్రాల ఆధారంగా రష్యాదళాలపై ఎప్పటినుంచి దాడులకు దిగుతుందన్నది కూడా నిర్దిష్టంగా ఈ పత్రాల్లో వివరించలేదని పెంటగాన్ చెపుతోంది. ఈకుట్ర, విషప్రచారం అంతా కూడా రష్యా అనుకూల ఛానళ్లు, మీడియాలోనే ప్రసారం అవుతోందని అందువల్ల ఆందోళన చెందాల్సిన పనిలేదని చెపుతోంది. తూర్పు ఉక్రెయిన్‌లోని భాఖుమట్ ప్రాంతంలోకి వచ్చిన రష్యాసైనికులను అడ్డుకునే క్రమంలోనే ఇరువైపులా అపార సైనికనష్టం జరిగిందని రష్యాకు తక్కువ నష్టం జరిగిందని చెప్పడంచూస్తే కావాలనే రష్యా ఇలాంటి పత్రాలతో నైతిక స్థైర్యం దెబ్బతీసే ప్రచారానికి దిగుతున్నదని నాటోకూటమి దేశాలు పేర్కొంటున్నాయి. ఉక్రెయిన్‌పైయుద్ధాన్ని లేదా దండయాత్రను యుద్ధంగానే పరిగణించని పుతిన్‌నాజీల నిర్మూలనతోపాటు పాశ్చాత్యదేశాల ఉక్కుపిడికిలిలో ఉన్న ఉక్రెయిన్‌ను రక్షించడమే మా ప్రధాన కర్తవ్యం అని పేర్కొంటుండటంచూస్తే ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకు నేంతవరకూ పుతిన్‌కంటికి నిద్రపోయే పరిస్థితికూడా రాదనిస్పష్టం అవుతోంది.

ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి తనలోని ఒక్క దురలవాటును రూపుమాపుకోగలిగితే ఎంత నికృష్టుడైనా క్రమంగా ఉత్తముడవుతాడు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

పొరపాటును సమర్థించుకోవడాని కంటే, దానిని సరిదిద్దుకోవడానికే తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



## విరబూసిన కాశ్మీరం

జమ్మూకాశ్మీర్‌లో 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసిన తర్వాత జమ్మూకాశ్మీర్ ముఖచిత్రమే మారిపోయింది. ఇప్పుడువేగంగా అభివృద్ధివైపు సాగుతోంది. భూతల స్వర్గంగా పేరున్న జమ్మూకాశ్మీర్ ఒకప్పుడు నిత్యం ఉగ్రవాదులు దాడులు, హింసాత్మక సంఘటనలతోఅట్టుడుకేది. కేంద్రప్రభుత్వం చొరవతో ప్రస్తుతం పారిశ్రామిక పెట్టుబడులు ఎక్కువగా వస్తుండడంతో క్రమేపీ ఉగ్రవాదం తగ్గి యువత అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నారు. ఇప్పుడు ఆప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. విదేశీ పర్యాటకులు ఎక్కువగా వస్తుండడంతో పర్యాటక రంగం బాగా అభివృద్ధి చెందింది. ఇటీవలే కర్నాహ్‌సెక్టార్‌లో వాస్తవాధీన రేఖకు సమీపంలో శారదాదేవి ఆలయాన్ని కేంద్ర హోంమంత్రిఅమిత్ షా వర్చువల్‌గా ప్రారంభించారు. పాతసంస్కృతులు, సంప్రదాయాలు పునరుద్ధరణకు కృషి జరుగుతుంది.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

## రైతుల ఉసురు తగులుతుంది!

రాష్ట్ర రాజధాని కోసం అమరావతి రైతులు అన్నీ రాజకీయ పార్టీలు అమరావతి రాజధానిగా ఆమోదించిన తర్వాతనే తమ భూములు ప్రభుత్వానికి దఖలుపరిచారు. ఇప్పుడు అధికారంలో ఉన్న వైకాపా ఎన్నికల ముందు అమరావతే రాజధానిగా ఉంటుందని, తాము అధికారంలోకి వస్తే అమరావతితోపాటు గుంటూరు, విజయవాడలను మరింత అభివృద్ధిచేస్తామని నమ్మబలికారు. అధికారంలోకివచ్చాక, రైతులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు చేయడం కోర్టు ఆదేశాలనుపట్టించుకోకుండా ఆధారరహిత ఆరోపణలతో కాలం వెళ్లబుచ్చటంతగదు. ఇప్పుడు వారిభూములను గత ప్రభుత్వం రూపొందించిన బృహత్తర ప్రణాళికకు విరుద్ధంగా, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎక్కడో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలంటూ దుర్బుద్ధి నిర్ణయాలు చేయడం చట్ట విరుద్ధం.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## కుక్కల దాడులపై చర్య

ఈమధ్యకాలంలో వీధికుక్కలు మనుషులపై క్రూరంగా దాడులు చేస్తున్నాయి. ప్రధానంగా చిన్నపిల్లల్ని ఎట్టి పరిస్థితుల్లో ఒంటరిగా బయటకు పంపకూడదు. అలాగే ప్రభుత్వం ఈ కుక్కలను మనుషులకు దూరంగా తీసుకెళ్లి వదిలేయడం మంచిది. అలాగని వాటికి సూదిలిచ్చి చంపేయడం సరైంది కాదు.

-ముక్కుపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

## రైతులను ఆదుకోండి

రాష్ట్రంలో వ్యవసాయరంగం ఉత్పత్తిసామర్థ్యం తగ్గిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఖరీఫ్, రబీ కలుపుకొని 166.53 లక్షల టన్నులుమాత్రమే వస్తాయని రాష్ట్ర వ్యవసాయశాఖ అంచనాలు దురదృష్టకరం. ఆహార పంటల్లో ప్రధానమైన వరి ధాన్యం దిగుబడి కూడా తగ్గిపోతోంది. వాతావరణ పరిస్థితులతోపాటు తెగుళ్ల వలన మిర్చి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ ఉత్పాదకత తగ్గింది. ఆ మేరకు రైతులు నష్టాలు చవి చూస్తుండడం వలన వ్యవసాయరంగం క్షీణత ప్రారంభమయింది. ఈసారి ఖరీఫ్ నార్మల్‌లో నాలుగున్నర లక్షల ఎకరాల్లో ఆహార పంటలు సాగు కాలేదు. రబీలో పది లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. బ్యాంకుల గణాంకాల ప్రకారం దాదాపుగా 40వేల మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. కొందరు అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎప్పటిలాగే టొమాటో సాగు చేసిన అప్పులకు తీవ్ర అప్పులే మిగిలాయి. వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటామన్న ప్రభుత్వాల హామీలు నీటి మీద రాతలే అయ్యాయి.

-సి.హెచ్ ప్రతాప్, శ్రీకాకుళం

## గుత్తేదార్లు అప్రమత్తంగా ఉండాలి!

రాష్ట్ర ప్రభుత్వం వివిధపద్దుల కింద చెల్లించవలసిన బకాయిలు లక్ష కోట్ల రూపాయలు దాటిపోయాయి. బిల్లుల చెల్లింపులు జరగక అధికారపార్టీ కార్యకర్తలు, నేతలు గగ్గోలుపెడుతున్నారు. ఈ ప్రభుత్వం ఉండేది ఇంకా పది నెలలు మాత్రమే. ఎన్నికల ముందు ఆపద్ధర్మ ప్రభుత్వంలో ప్రభుత్వనిర్వహణ ఖర్చు తప్ప బిల్లుల చెల్లింపులు జరగవు. ఈ నేపథ్యంలో గుత్తేదార్లు అప్రమత్తంగా ఉండాలి. ముందుగా చెల్లింపులు లేని పక్షంలో చిక్కుల్లో పడతారు. ప్రభుత్వం తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో గుత్తేదార్లుకోర్టులచుట్టూతిరిగేదుస్థితినెలకొన్నవైనం మరువరాదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రెపో రేటు పెంచడం సరికాదు

రిజర్వుబ్యాంకు వృద్ధిరేటు గాడిలో పెట్టేందుకు రెపోరేటులను ఇబ్బడిముబ్బడిగా పెంచుతూపోవడం సరికాదు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఏది కొనే స్థితి లేదు. అలాగే రేపోరేటు పెంచడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు వివిధ రకాల రుణాలు పొందేందుకు ఇబ్బందిపడుతున్నారు. కావున ప్రభుత్వం రెపోరేటు పెంచడం మానుకోవాలి. అలాగే బ్యాంకులలో ప్రజలు దాచుకున్న ధనానికి వడ్డీ శాతం పెంచాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆరోగ్య హక్కు బిల్లు సాహసోపేతం!

**ప్రస్తుతం బిజెపి పాలనలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రం అద్భుతం సృష్టించినట్టవుతున్నది. ఈ బిల్లు చట్టంగా రూపొందించి అమలుపొందితే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. దాని తర్వాత ఒక ప్రభుత్వం తర్వాత మరొకటి బుద్ధి తెచ్చుకొని ఆదిశగా అడుగులు వేస్తాయనడంలో ఎటువంటి సందేహం అక్కర్లేదు. ముఖ్యంగా వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.**



మన్నారం నాగరాజు

ఆరోగ్య హక్కు చట్టానికి సంబంధించిన అంశాలు ప్రస్తుతం రాజస్థాన్‌ను కుదిపేస్తున్నాయి. రాజస్థాన్‌లోని ప్రతి ఒక్కరికి ఆరోగ్యహక్కులను కల్పించేందుకు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఈబిల్లు తీసుకొచ్చింది. సామాన్యుడికి సకాలంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యం అందించాలన్నదే ఈబిల్లు ప్రాథమిక ఉద్దేశంగా అశోక్ గెహ్లాత్ సర్కారు వెల్లడిస్తున్నది. ఇటీవల కాలంలో ఆరోగ్య రంగానికి సంబంధించి వచ్చిన చట్టాల్లో అద్భుతమైనది ఇదొకటి. దీనిపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. కరోనా తర్వాత ప్రతి ఒక్కరికి ఆరోగ్యం విలువ తెలుస్తున్నది. కానీ కేంద్రప్రభుత్వం పెద్దగా చేసిందేమి లేదు. అదే సందర్భంలో కాంగ్రెస్ నేతృత్వంలోని గెహ్లాత్ ప్రభుత్వం ఈ విప్లవాత్మకమైన అడుగు వేయడం సాహసోపేతం. అయితే ఈ బిల్లు చెబుతున్న కీలక అంశాలు ఏమిటంటే రాజస్థాన్ ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ప్రజలకు ఎమర్జెన్సీ వైద్యసేవలు ఉచితం. అంటే ముందుగా డబ్బు చెల్లించాల్సిన అవసరంలేదు. పోలీసుల క్లియరెన్సులు అవసరం లేదు. వైద్యానికయ్యే ఖర్చులు, వైద్యపరీక్షల ఖర్చులూ ఏమీ ఉండవు. ఆస్పత్రులకు వెళ్లేందుకు వచ్చేందుకు కూడా ఉచితంగానే ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందించాలి. ఇలాంటి ఉచిత వైద్యసేవలను ప్రజల హక్కుగా మారుస్తూ ఆరోగ్య హక్కు బిల్లుని మార్చి21న రాజస్థాన్ అసెంబ్లీ ఆమోదించింది. లాంఛన ప్రాయరాజ్యాంగ ప్రక్రియ మరికొంత సాగనుంది. ఉచిత వైద్యసేవలను పౌరుల హక్కుగా అందిస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలతోపాటు మందులు, డయాగ్నస్టిక్ సేవలు, వైద్య పరీక్షలు, ఉచితం. గతేడాది సెప్టెంబరులో ఆరోగ్యహక్కు చట్టానికి సంబంధించిన బిల్లుని రాజస్థాన్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. దీనిపై అభ్యంతరాలు రావడంతో బిల్లుని సెలక్ట్ కమిటీకి పంపించారు. తర్వాత ఎన్నో సవరణలు జరిగాయి. చివరగా2023 మార్చి 21న రాజస్థాన్ అసెంబ్లీ బిల్లుని ఆమోదించింది. అయితే ఈ బిల్లుకి వ్యతిరేకంగా ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, ప్రైవేట్ వైద్యులు తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తున్నారు. ఆరోగ్యహక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు. వీళ్లకు దేశవ్యాప్తంగా వైద్యులు మద్దతు తెలుపుతున్నారు. భారత రాజ్యాంగం ఒక పౌరుడికి వైద్యానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 రైట్ టు లైఫ్‌అంటే అందరికీ బతికే హక్కుని కల్పిస్తోంది. ఆరోగ్యహక్కు కూడా దీని పరిధిలోకి వస్తుందని 1996లో సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్యసేవలను అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆ తీర్పులో స్పష్టంచేసింది. బతికేహక్కు ఉండటమంటే కేవలం ఊపిరి పీల్చుకుంటూ బతకడమనే కాదు. గౌరవంగా జీవించే హక్కు, జీవనోపాధిని కలిగి ఉండే హక్కు. ఆరోగ్యహక్కు ఇలా అన్నింటికి దీని పరిధిని విస్తరించారు. అయితే ఇప్పటికే విద్యాహక్కు చట్టం ఆహార భద్రత చట్టం అమలులో ఉన్నాయి. కానీ ఏరాష్ట్రం కూడా ఆరోగ్యహక్కు చట్టాన్ని ప్రవేశ పెట్టలేదు. ఆ ప్రయత్నం మొదటిసారి రాజస్థాన్ ప్రభుత్వంచేసింది. అయితే ఇది రానున్న ఎన్నికల కోసం హడా విడిగా ఆమోదించిన బిల్లు అనిప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం తొందరపాటు తనంతో బిల్లుని చాలా బలహీనంగా మార్చారని కొందరు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, దాని అనుబంధ సంఘాలు, సంస్థలన్నీకూడా ఈ బిల్లుకి వ్యతిరేకంగా ఆందోళనచేస్తున్నాయి. ఐఎంఏ పిలుపు మేరకు మార్చి 27న రాజస్థాన్ అంతటా ప్రైవేట్ వైద్యులు బ్లాక్ డే పాటించారు. వైద్యసేవలను నిలిపివేస్తూ ప్రైవేట్ వైద్యులంతా బిల్లుకి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. ఇదొక క్రూరమైన చట్టం. ఈ బిల్లుని మేము సమర్థించలేం. ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలి. మా డిమాండ్లను పట్టించుకోవాలి. ఈ బిల్లులో ఎమర్జెన్సీ సేవలంటే



ఏమిటో వివరించలేదు. రీయింబర్స్‌మెంట్ మాత్రమే కాదు ఇంకా అనేక సమస్యలను ప్రస్తావించలేదు. అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరద్‌కుమార్ అగర్వాల్ అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. వైద్యుల నిరసనలతో రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. లక్షల మంది ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడ్డారు. వైద్యసేవలకు అంతరాయం కలిగించాలనేది మా ఉద్దేశంకాదు. రోడ్లమీదకొచ్చి ఆందోళనలు చేయడం మాకు ఇష్టంలేదు. కానీ వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను బతకనివ్వాలికదా. మా మనుగడే కష్టమైతే ఇంక సేవలు ఎలా అందిస్తాం? ప్రజలను ఇబ్బంది పెట్టే ఆలోచన మాకు లేదు అని ఆయన స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించే బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆభారాన్ని తమపైన పెట్టే ప్రయ త్నం చేస్తోందని, ప్రైవేట్ వైద్యులు విమర్శిస్తున్నారు. ప్రజలకు ఆరోగ్యాన్ని హక్కుగా అందించడం మంచిదేకానీ ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలను, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపర్చకుండా, ఉచిత వైద్యసేవల భారాన్ని తమపైన వేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ప్రైవేట్ వైద్యులు స్పష్టంచేస్తున్నారు. అయితే ఈ బిల్లు విషయంలో ప్రభుత్వం వెనక్కు తగ్గదని రాజస్థాన్ ఆరోగ్యశాఖ మంత్రి ప్రసాది లాల్ మీనా స్పష్టంచేశారు. ఈ బిల్లులోని అనేక అంశాలువాస్తవంగా అమలుచేయడం సాధ్యం కాదు. ప్రభుత్వం వెనుక్కు తగ్గని పరిస్థి తుల్లో ప్రైవేట్ వైద్యులు రాజస్థాన్ నుంచి వలసవెళ్లే పరిస్థితి ఎదురవుతుందని డాక్టర్ శరద్ అగర్వాల్ హెచ్చరించడం దారుణం. లాభాలు తగ్గిపోతాయనే ప్రైవేట్ వైద్యులు ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నారా? కార్పొరేట్ ఆస్పత్రుల లాభాలు తగ్గిపోతాయనే భయంతోనే ప్రైవేట్ వైద్యులు, ప్రైవేట్ ఆస్పత్రుల జమాన్యాలు ఇటువంటి చట్టాలను, పథకాలనూ, వ్యతిరేకిస్తారని సామాజిక కార్యకర్తలు సైతం తీవ్రంగా విమర్శించారు. గడిచిన పది పదిహేనేళ్ల నుంచి గమనిస్తే ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేట్‌వైద్యుల లాభాలు గణనీయంగా పెరుగుతూనేఉన్నాయి. హెల్త్‌కేర్‌ని హెల్త్‌కేర్ బిజి నెస్‌గా మార్చేశారు. కాబట్టి ఇలాంటి నిర్ణయాలు ఎప్పుడు తీసుకున్నా వాటిని వీళ్లంతా వ్యతిరేకిస్తూనే ఉంటారని సామాజిక కార్యకర్తలు వ్యాఖ్యానించారు. ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యసేవల విషయంలో ధరల నియంత్రణ కూడా ఈ బిల్లు పరిధిలోకి తేవాలి. ప్రస్తుతం ఈ బిల్లు చాలా బలహీనంగా ఉంది. దీనిని ప్రభావవంతమైన బిల్లుగా మార్చాల్సిన అవసరం ఉంది. దానికోసం నేషనల్ అలయన్స్ ఫర్ పీపుల్స్ మూవ్‌మెంట్ తరపున ఇప్పటికే మేముకొన్ని సవరణలను సూచించామని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లులో ప్రైవేట్ ఆస్పత్రులు అందించాల్సిన ఉచితవైద్య సేవలకు డబ్బుచెల్లించే రీయింబర్స్‌మెంట్ విషయంలో క్లారిటీ లేదు. ఆ డబ్బు ఎవరు, ఎప్పుడు ఎలా చెల్లిస్తారనే అంశాలను బిల్లులో ప్రస్తావించలేదు. దీనికి అవసరమైన బడ్జెట్ ప్రస్తావన కూడా జరగలేదు. దీనిపైనా ప్రైవేట్ వైద్యులు ఆందోళనచేస్తున్నారు. ఈ చట్టాన్ని కొన్ని ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి చూడాలంటూకొందరు డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం చిరంజీవియోజన, ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకాల కింద ఉచిత వైద్యసేవ లకుగాను ప్రభుత్వాలు వైద్యులకు డబ్బుచెల్లింపులు చేస్తున్నాయని, కాబట్టి రీయింబర్స్‌మెంట్ అనేది సమస్యకాదని సామాజిక కార్యకర్తల అభిప్రాయం. ఉచిత వైద్య సేవలను అమలు చేసే ప్రక్రియను మానిటర్ చేసేందుకు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో అధికా రులను నియమించాలి. ఎవరైనా ఉచితంగా వైద్యం చేయడానికి నిరాకరిస్తే ఫిర్యాదు చేయవచ్చు. ఆ ఫిర్యాదులని సదరు జిల్లా అధికారి నెలరోజుల్లోగా పరిష్కరించాలి. ఎలాంటి చర్యలు తీసు కున్నారో నెలరోజుల్లోపు వెల్లడించాలి. అలా చేయకపోతే ఆ ఫిర్యాదు రాష్ట్రస్థాయి అధికారికి చేరుతుంది. అయితే ఈ ప్రక్రియవలన ప్రైవేట్ వైద్యులపై ఒత్తిడి పెరుగుతుందని భయపడే పరిస్థి తుల్లో వాళ్ల పనిచేయాల్సి వస్తుందని దీనిని వ్యతిరేకిస్తున్నారు. వైద్యులపైన రాజకీయ నాయకుల ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని ప్రైవేట్ వైద్యులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు నమోదైన ఫిర్యాదులను ఎవరు పరిశీలిస్తారు? వాటిని చూసేందుకు ఎవరెవరికి అనుమతి ఉంటుందనే దానిపైనా స్పష్టత లేదు. ఇది వ్యక్తి గత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని మరికొందరు అంటున్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం బిజెపి పాలనలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రంఅద్భుతం సృష్టించినట్టవుతున్నది. ఈ బిల్లు చట్టంగా రూపొందించి అమలుపొందితే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. దాని తర్వాత ఒక ప్రభుత్వం తర్వాత మరొకటి బుద్ధి తెచ్చుకొని ఆదిశగా అడుగులువేస్తాయనడంలో ఎటువంటిసందేహం అక్కర్లేదు. ముఖ్యంగా వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాల్సిన అవశ్యకతఉంది. ●

# వ్యవసాయానికి దిక్సూచి తెలంగాణ!

మోటె చిరంజీవి

ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో బీడు వాడిన భూములు, సాగు చేయబడని భూములు ఉండేవి. నీళ్ల లేక, విద్యుత్తు లేకపంటలు పండక రైతులు అరిగోశ పడేటోల్లు. స్వరాష్ట్రం సాధించుకున్నాక తెలంగాణ రాష్ట్రంలో రైతుల రూపురేఖలు మారిపోయాయి. సాగు విస్తీర్ణం పెరిగింది. భూగర్భజలాల కోసం, వాటి పెరుగుదల కోసం అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. చెరువులను మరమ్మత్తులు చేసి, పూడికలు తీసి, నీటి నిల్వను పెంచడం జరిగింది. బీడుపడ్డ భూములన్నీ సస్యశ్యామలమయ్యాయి. పచ్చటి తివాచీ పరిచినట్టుగా, యేడాదికి రెండు, మూడు పంటలు పండిస్తున్నారు. రైతులు, వ్యవసాయం చేసే వాళ్లకు సహాయం చేయడం కోసం, సాగు విస్తీర్ణం పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు, ప్రణాళికతోపాటు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాలు రైతును రాజుచేశాయి. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గడచిన యేడేళ్లలో ఏకంగా 117శాతం సాగు వృద్ధిజరిగింది. తెలంగాణలో 2014-15 సంవత్సరంలో 62.48 లక్షల ఎకరాల్లో పంటలు సాగుకాగా 2020-21 అది 1.35 కోట్ల ఎకరాలకు పెరిగింది. అంటే గడిచిన ఏడేళ్లలో 72.52లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరగడం విశేషం. ప్రభుత్వం చేపట్టిన సాగు ప్రాజెక్టులు, చెరువుల పూడికకు మిషన్ కాకతీయ, నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి చెక్ డ్యామ్‌ల నిర్మాణం వంటి కార్యక్రమాలు పంటల సాగు విస్తీర్ణం పెరుగుదలకు దోహదం చేశాయి. సాగు నీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఏకంగా రూ.1.61 లక్షల కోట్లు వెచ్చించింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 18.25లక్షల ఎకరాలు,




సీతారామ ప్రాజెక్టు ద్వారా 3.87 లక్షల ఎకరాలు, దేవాదుల ప్రాజెక్టు ద్వారా 5.58లక్షల ఎకరాలు, బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2.03లక్షల ఎకరాలు, కల్వకుర్తి ప్రాజెక్టు ద్వారా 4.24 లక్షలఎకరాలు, జవహర్ నెట్టెంపాడు ద్వారా రెండులక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. ఇవేకాకుండా పాలమూరు రంగారెడ్డి దేవాదుల ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇవి కూడా పూర్తయితే మరో 16లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ. 5,349 కోట్లతో రాష్ట్రంలోని అనేక చెరువులను, కుంటలను ప్రభుత్వం బాగు చేసింది. ఫలితంగా గడిచిన కాలంలో 8.93 టిఎంసిల నీటిని నిల్వచేసి 15.05లక్షల ఆయకట్టుకు నిరంధించింది. రూ.3,850 కోట్లతో 1200 చెక్ డ్యాంల నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఆలోచించింది. ఇందులో ఇప్పటికే 638 చెక్‌డ్యామ్‌లో నిర్మాణం పూర్తయింది. 562పనులు చివరి దశలో ఉన్నాయి. మైక్రో ఇరిగేషన్ కింద20.35 లక్షల ఎకరాలు సాగు అవుతుంది. ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రాజెక్టులు విస్తారమైన వర్షాలతో పాటు హరితహారం వంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం హరితవనంగా మారింది. తద్వారా తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమై భూభాగంజలమట్టం 4.14 మీటర్లపైకి పెరిగింది. తెలంగాణ రాష్ట్రం రైతులకు ఒక ఎకరానికి 5000చొప్పున వానాకాలం ఎండాకాలం కలిపి రూ. పది వేలు, రైతుబంధు, రైతులు అనివార్య కారణాల వల్ల చనిపోతే రూ.ఐదు లక్షలతో రైతుబీమా ఇస్తుంది. ఇదేకాకుండా 24 గంటల కరెంటు ఇస్తూ రైతుల కష్టాలను తీర్చుతుంది. రైతులకు కావలసిన పనిముట్లు పరికరాలు, ఎరువులను, విత్తనాలను, పామాయిల్ వంటి పలురకాలమొక్కలను సబ్సిడీలో రాయితీలుకల్పిస్తూ రైతుకు అన్నివిధాలుగా ప్రభుత్వం నుండి సహాయసహకారాలు అందిస్తుంది. అందుకే దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ రాష్ట్రం. ●

# రెండు పార్టీల కొట్లాటలో కాంగ్రెస్‌కు లాభమెంత?

శ్రీనివాస్ గుండోజు

తెలంగాణ భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతాపార్టీ మధ్య రాజకీయం రోజురోజుకూ వికృత రూపం సంతరించుకుంటూ వారి చేష్టలతో వారి పార్టీలకున్న జనాదరణ రోజు రోజుకూ వారంతట వారే తగ్గించుకున్నట్లవుతోంది. రాజకీయాలు చేసే వ్యక్తులకు మాత్రమే వారి వ్యూహాలు తెలిస్తే పెద్దనష్టం ఉండదు. కానీ ఆ వ్యూహాలు పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్టుగా ఉంటే మొదటికే మోసం కావచ్చు. ఇందుకు ఉదాహరణలుగా ఇరు పార్టీలు ఒక ఒప్పందం ప్రకారమే ఢిల్లీ లిక్కర్ స్కామ్ అప్డేట్స్ కనుమరుగయ్యేలా చేశాయని, ఆ తరువాత టిఎస్పిఎస్సీ ప్రశ్న పత్రాల లీక్ వ్యవహారం మీడియాలో కనుమరుగయ్యేలా, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం అందుకు కారకులుగా నువ్వంటే నువ్వు అని ఇరు పార్టీల వారు కొట్లాటలకు దిగుతూ అరెస్ట్‌ల దాకా వివాదాలను ఈడ్చడం లాంటి వ్యూహాత్మక అడుగులు ప్రజలు పసిగడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత వ్యవహారాన్ని కనుమరుగు చేయడానికి మరో వివాదాన్ని తీసుకొస్తారా? అంటూ ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతుండడం ఇందుకు నిదర్శనం. ప్రజల వాదనకు ఉదాహరణలుగా చెప్పుకోవాల్సిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు ఈడి నిందితురాలిగా పేర్కొని, కేటిఆర్, హరీష్‌రావుల ఢిల్లీ టూర్ అనంతరం కవిత పేరును తమ జాబితాలో నిందితురాలు నుండి అనుమానితురాలిగా సవరించింది ఈడి. కవిత విచారణను నీరుగార్చే విధంగా వ్యూహాత్మకంగా రోజురోజుకూ లిక్కర్ స్కామ్ అప్డేట్స్‌ను ప్రజల ముందు కనుమరుగు అయ్యేలా మీడియాలో స్కామ్‌కు సంబంధించిన న్యూస్ ప్రాముఖ్యత తగ్గించుకుంటూ కవిత లిక్కర్ స్కామ్ విషయాన్ని అంతర్థానం అయిపోయాయి. ఇందుకు కారణం ఇరు పార్టీలు రాజకీయ ఎత్తుగడలా? లేక యాధృచ్ఛికంగానే అలాంటి పరిస్థితులు చోటు చేసుకున్నాయా? అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమే అయినప్పటికీ, ప్రజల్లో మాత్రం ఇది ఇరు పార్టీల వ్యూహాత్మక ఎత్తుగడల్లో భాగమే అనే చర్చ కొనసాగుతోంది. ఇక టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి వ్యవహారానికి వస్తే ఈ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా సెన్సషనల్ న్యూస్‌గా మొదట దీని చుట్టే పత్రికా కథనాలు, విశ్లేషణలు జరిగాయి. ఇరు పార్టీల నడుమ విమర్శలు, ప్రతివిమర్శలు తారా స్థాయికి చేరుకున్నాయి. టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి కేసు విచారణను బిఆర్‌ఎస్ ప్రభుత్వం సిట్‌కు అప్పచెప్పేయడం, కాదు సిట్టింగ్ జడ్జితో సిబిఐ విచారణకు ఆదేశించాలని బిజెపి పట్టుబడటం జరిగింది. తరువాత బిజెపి ఆ విషయం గురించి అంతగా పట్టించుకోకపోవడం మనం గమనించవచ్చు. ఫలితంగా ఆ వివాదం మీడియాలో కనుమరుగైంది. టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి





కేసు నుండి బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా బయటపడకముందే పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి విషయం ప్రస్తుతం తెరమీదకి వచ్చి బిఆర్‌ఎస్ ప్రభుత్వ డొల్లతనాన్ని మరోమారు బయటపెట్టింది. అయితే ఈ వరుస ప్రశ్నపత్రాల లీకేజి విషయంలో కుట్ర రాజకీయాలు జరిగాయని బిజెపి నేతలను బిఆర్‌ఎస్ నాయకులు, బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేతగానితనం అంటూ బిజెపి నాయకులు ఇరువురూ తీవ్రస్థాయిలో విమర్శలకు దిగడం, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ప్రధాన నిందితుడైన వ్యక్తి అటు బిఆర్‌ఎస్, ఇటు బిజెపి నేతలతో దిగిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారడం, అనంతరం పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి కేసుల్లో సూత్రధారిగా భావించి బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడం చకచకా జరిగిపోయాయి. అయితే ప్రశ్నపత్రాల లీకేజి ప్రధాన నిందితుడు ఇరుపార్టీల నేతలతో దిగిన ఫొటోలు వైరల్‌గా మారడంతో మరోమారు ప్రజలు ఈ లీకేజీ వ్యవహారం ఇరుపార్టీల వ్యూహంలో భాగమే అనే అభిప్రాయాలు వ్యక్తపరిచేలా పరిస్థితులు తయారయ్యాయి. అయితే ఈ వరుస వివాదాలు ఇరు పార్టీల వ్యూహాలలో భాగమా? లేదా యాధృచ్ఛికంగా చోటు చేసుకున్నవేనా? అనే ప్రశ్నలకు జవాబు లేకపోయినప్పటికీ కవిత లిక్కర్ స్కామ్, టిఎస్పిఎస్సీ, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి విషయాలు బిఆర్‌ఎస్‌కు ఖచ్చితంగా తలవంపులు తెచ్చే అంశాలైనప్పటికీ కిందపడ్డా తమదే పైచేయి అనే రీతిలో బిజెపి విమర్శలపై ఎదురుదాడికి దిగుతూ ప్రజాక్షేత్రంలో బిఆర్‌ఎస్ తన ఉనికిని నిలుపుకుంటూ యుద్ధంచేస్తోంది. అయితే సామాన్య ప్రజలుమాత్రం ఈ విషయాలలో బిఆర్‌ఎస్ పాత్ర ఎంత విశ్వసనీయమైనదో ఒక స్పష్టతతోనే ఉంటున్నట్లు కనిపిస్తోంది. ఇక బిఆర్‌ఎస్‌ను ప్రజాక్షేత్రంలో దోషిగా నిలపాలని చేసే ప్రయత్నాల్లో బిజెపి బోల్తాపడుతూ తాము సైతం ప్రజాక్షేత్రంలో దోషిగా నిలవాల్సిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇందుకు ఉదాహరణగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్‌నే భావించవచ్చు. ఇలా ఒకరిపై ఒకరు బురదజల్లుకునే రాజకీయ క్రీడలో బిఆర్‌ఎస్, బిజెపి రెండూ పోటీపడుతూ ప్రజాక్షేత్రంలో దొందూదొందే అన్నట్టుగా అభాసుపాలు అవుతున్నాయని చెప్పవచ్చు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్, బిజెపిల మధ్య చోటు చేసుకుంటున్న రాజకీయ క్రీడ మూలంగా ప్రజలు ఆ రెండు పార్టీలకు దూరమై మూడో ప్రత్యామ్నాయంవైపు తమదృష్టి సారించే అవకాశాలున్నందున రాష్ట్రంలో ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోగలిగితే ఓటుబ్యాంకు కలిగిన కాంగ్రెస్‌కు ఈ పరిణామాలు మంచి మైలేజి ఇచ్చే అవకాశాలున్నాయి. ఈ పరిణామాలు కాంగ్రెస్ శక్తివంచన లేకుండా సద్వినియోగం చేసుకోగలిగితే తద్వారా రాబోయే ఎన్నికల్లో అధికస్థానాలు కైవసం చేసుకోవచ్చు. కానీ వర్గపోరుతో సతమతమవుతూ, కొందరు నాయకుల ఊకదంపుడువివాదాల వ్యాఖ్యాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ ఇలాంటి కలిసొచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందని భావించగలమా? ఏదిఏమైనా బిఆర్‌ఎస్, బిజెపిల మధ్యచోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు సామాన్య ప్రజలను విసుగెత్తిస్తున్నాయనడంలో సందేహమే లేదు. మరి ఈ రెండు పార్టీలపై సామాన్య ప్రజల విసుగును కాంగ్రెస్ ఎంతమేర తమకు అనుకూలంగా మలచుకుంటుందో సమీప భవిష్యత్తులో తేలిపోతుంది. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 10 ఏప్రిల్ 2023


## దామా సుబ్బారావు అధ్యక్షతన జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం





**విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

గౌరవ గ్రూపు సభ్యులకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు 86వ వార్డు ఇన్‌చార్జి మిగతా 7లో

## నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించిన గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం హైదరాబాద్‌లో నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో స్టార్టప్స్ ది కీలకపాత్ర

### ఎంపీ విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో స్టార్టప్స్ కీలకపాత్ర పోషిస్తున్నాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా ఆదివారం ఈ అంశంపై తన అభిప్రాయం వెల్లడించారు. నేషనల్ స్టార్టప్ అవార్డు 2023కు అర్హులమని భావిస్తున్న ఇన్నోవేటర్లు (ఆవిష్కర్తలు) తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంటర్ ప్రెన్యూరర్లు, ఇన్నోవేటర్లు, భారతదేశ ఆర్థికాభివృద్ధిలో కీలకంగా ఉన్నారని ఆయన అన్నారు. అవార్డులు యువ పారిశ్రామిక వేత్తలు, కొత్త పారి శ్రామిక వేత్తలకు స్ఫూర్తినిస్తాయని ఆయన అన్నారు.

## ఘనంగా వాల్తేరు సెమెట్రీలో క్రీస్తు పునరుత్థాన ఆరాధన

**-విద్యుత్ వెలుగుల్లో వాల్తేరు సెమెట్రీ -పితరుల సమాధుల వద్ద ఆత్మీయుల ప్రార్థనలు -అలరించిన బిజెడ్ఎల్ భక్తి గీతాలు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

క్రీస్తుపునరుత్థాన (ఈస్టర్) పండుగను పురస్కరించుకుని ఆశీలుమెట్ట దరిలో గల వాల్తేరు సెమెట్రీలో ఆదివారం తెల్లవారుజాము 4 గంటల నుంచి 6 గంటల వరకు క్రీస్తు పునరుత్థాన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆరు గంటల నుండి బిజెడ్ఎల్ క్వయర్‌చే ప్రత్యేక భక్తి సంగీత కార్యక్రమం అందరిని అలరించింది. బంధువులు, ఆత్మీయుల సమాధులను సందర్శించుకుని ప్రార్థనలు నిర్వహించి ఆత్మీయులతో వారికున్న అనుబంధాలను తలచుకుని విలపించారు. ఈ సందర్భంగా పలు చర్చిల పాస్టర్లు వచ్చి బంధువులను విడిచిపోయిన వారి సమాధుల వద్ద ప్రార్థనలు చేసి ఓదార్చారు. క్రీస్తు పునరుత్థాన పండుగను పురస్కరించుకుని వాల్తేరు సెమెట్రీని విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా మంచినీరు, మజ్జిగను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్తేరు సెమెట్రీ అధ్యక్షుడు జార్జీభీడి, సెక్రటరీ జి.మాథ్యూపీటర్, కోశాధికారి థామస్‌పుల్లెట్ పలు చర్చిల పాస్టర్లు, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. పండుగను పురస్కరించుకుని రాత్రి పది గంటల నుంచే పూలవ్యాపారులు వాల్తేరు సెమెట్రీ వద్ద తెల్లవార్లు వ్యాపారాలు కొనసాగించారు.





## డాక్‌యార్డ్ ఉద్యోగులు అభినందనీయులు

**- ముత్తంశెట్టి చేతుల మీదుగా కేటిబి కళాక్షేత్రం ప్రారంభోత్సవం**

**విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

కాకానినగర్ జంక్షన్‌లో నావెల్ డాక్‌యార్డ్ ఉద్యోగులు సొంత నిధులతో వారి కోసం ఒక నూతన సామాజిక భవనం నిర్మాణం చేపట్టుకోవడం జరిగింది. నేవల్ డాక్‌యార్డ్ (కేటిబి) అసోసియేషన్ వారు భవనం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా ఆహ్వానం పలికి ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం చేశారు. కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ 2018వ సంవత్సరంలో ఈ భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టి నేటితో విశాఖ సిటీలో తమకంటూ ప్రత్యేక ంగా నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగులు అంతా సమిష్టిగా తమ సొంత నిధులతో సామాజిక భవనం నిర్మణం చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఇదంతా వీరందరి సమిష్టి కృషి ఫలితం అని సమావేశాలకు శుభకార్యాలకు ఈ భవనం సౌకర్యవంతంగా ఉంటుంది కనుక మీరు శ్రీకారం చుట్టిన ఈ గొప్ప పని భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నిస్తుందని నా వంతు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందుంటానని తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో మరిన్ని కాపు సామాజిక భవనాలు నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మిగిలిన నేతల సహకారం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని మాట్లాడుతూ నగరం నడిబొడ్డున ఉద్యోగులు సుమారు ఐదు కోట్ల విలువ చేసే భారీ కళాక్షేత్రం నిర్మించుకోవడం సంతోషదాయకమన్నారు. ఇందుకు కృషి చేసిన వారందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు మాట్లాడుతూ ఎన్నో భవనాలకు నిర్మణాలకు తాము






శంకుస్థాపన చేసినప్పటికీ అందులో కొన్ని మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. అటువంటిది నావెల్ డాక్‌యార్డ్ ఉద్యోగులంతా సంఘటితంగా కళాక్షేత్రం పూర్తి చేసుకోవడం అత్యంత ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ నిధులు కాకుండా ఉద్యోగుల సొంత నిధులతో కాకుండా ఉద్యోగుల సొంత నిధులు కాకుండా ఉద్యోగుల సొంత నిధులతో దీనిని నిర్మించుకోవడం వల్ల భవనంపై అన్ని హక్కులు వారికే ఉంటాయన్నారు. విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగులకు తమ ప్రభుత్వం తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. వారి సంక్షేమానికి తమ వంతు సహాయ సహకారలు అందిస్తామన్నారు. ఈ భవనం శంకుస్థాపన, తిరిగి ప్రారంభోత్సవ కార్యక్రమంల్లో తామంతా పాల్గొనడం సంతోషం కలిగించింది అన్నారు. ఈ కళాక్షేత్రం నిర్మాణంలో తాను కూడా సాయం అందించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి డాక్‌యార్డ్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో శంకుస్థాపన చేసిన ఈ భవనాన్ని ఎట్టకేలకు ఉద్యోగులకు అంకితం చేయగలిగామన్నారు. ఉద్యోగుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుగా తనవంతు తొలి అంతస్థు నిర్మించి అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బత్తుల చిరంజీవి, కార్యవర్గ సభ్యులు చేతుల మీదుగా ఘనంగా సనా ్మనించి సత్కరించారు. కళాక్షేత్రం ప్రారంభోత్సవంలో బీజేపీ నేత జనపరెడ్డి పృధ్వీరాజ్ స్థానిక కార్పొరేటర్ బొమ్మడి వెంకటరమణతో పాటు పలువురు అధికారులు ఉద్యోగులు వివిధ ప్రాంతాలకు చెందిన ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి కెటీబికి చెందిన అనేకమంది నేతలు తరలివచ్చి డాక్ యార్డ్ అసోషియేషన్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు, కార్యాచరణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 79వ వార్డు లంకెలపాలెం శ్రీపరదేశిమాంబ అమ్మవారి భూములను కాపాడాలి

**-ఆలయ భూముల అక్రమ లీజును రద్దు చేయాలి -జనసేన పార్టీ పీఏసి సభ్యుడు కోన తాతారావు డిమాండ్**



**విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం సమీపంలోని లంకెలపాలెం గ్రామ దేవత పరదేశిమాంబ ఆలయానికి చెందిన భూములను వైకాపా నాయకులు వారి పరిరక్షించాలని జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు డిమాండ్ చేశారు. ఆలయానికి చెందిన 10 ఎకరాల 13సెంట్లు భూమిని శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం తాతారావు మాట్లాడుతూ అక్రమ లీజు చేయాలని డిమాండ్ చేస్తు నిరసన కార్యక్రమం చేపట్టారు. దశాబ్ధాలతరబడి వుంటే 189 సర్వే నెంబర్ గల లంకెలపాలెం పరదేశ అమ్మవారి భూముని స్థానికంగా వున్న వైసీపీ నేతలకు అక్రమ లీజు కట్టబెట్టారు. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకోవడం , ప్రభుత్వ ఆస్తులను కూలగొట్టడం జరుగుతుందని వైసీపీ ప్రభుత్వం వుందని ఆరోపించారు. టెండర్లు పిలవకుండా వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలు కొంత మొత్తం తీసుకుని లీజుకు తీసుకున్నారు. దీనిని రద్దు చేయాలని ఫస్ట్ లీజ్‌కి తీసుకున్నవారికి సబ్ లీజ్‌కు ఇచ్చే వీలువుండదని తెలిపారు. వారికి కొంత నగదు ముడుతుందని ఈ విషయంపై సరైన నిర్ణయం తీసుకోకపోతే జనసేన పార్టీ సభ్యులతో కలిసి అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని వివరించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడం మా లక్ష్యం అని తెలిపారు. వైసీపీ నేతల ఆగడాలను అడ్డుకట్టా వేయాలని ఉద్దేశ్యంతో మా ఈ నిరసన కార్యక్రమం అని తెలిపారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఒక ప్రవేటు సంస్థతో సబ్ లీజ్‌కు ఇచ్చారని విసన్‌పేటలో కూడా 5ఎకరాలు ఆక్రమించారు అప్పుడు మేము నిరసన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఇటువంటి ప్రభుత్వం గద్దె దించాలని జనసేన పార్టీని గద్దె ఎక్కించాలని కోరారు. నేటి ప్రభుత్వం ప్రతి చోట భూకబ్జాజ చేస్తున్నారని ఆరోపించారు. దేవాదాయ భూములు సరైన లెక్కలు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొనాన్నారు.

## మతం మారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

**- జనజాతి సురక్షా మంచ్ బహిరంగ సభలో**

**అదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు సోయం బాపూరావు పిలుపు**




6లో

## మత్స్యకార్లకు గడ్డు (గుడ్డు) కాలం

**- సముద్రంలో చేపల వేట నిషేధం**

**- ఈనెల 16 నుంచి అమలుకానున్న ఎపిఎంఎఫ్ఆర్ యాక్ట్**



6లో

## కత్తితో దాడి, ఒకరికి గాయాలు



**ఆనందపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మండలంలోని గంభీరం పంచాయితీ బోయపాలెం కూడలిలో మటన్ షాప్‌లో పనిచేస్తున్న వ్యక్తి కత్తితో దాడి చేయగా ఒకరు గాయపడ్డారు. మటన్‌షాప్‌లో పనిచేస్తున్న వ్యక్తి కత్తితో దాడి చేయగా ఒకరు గాయపడ్డారు. మటన్‌షాప్‌లో పనిచేస్తున్న రెహమాన్ (33) స్థానికంగా ఉన్న తిరుపతి (23) అనే వ్యక్తితో సరదాగా మాట్లాడుతుండేవారు. ఈ క్రమంలో ఆదివారం రెహమాన్‌ను ఎగతాళిగా మాట్లాడడంతో కోపం వచ్చి తిరుపతి మెడపై కత్తితో గాయపరిచాడు. ఈమేరకు తిరుపతికి తీవ్ర రక్తస్రావమైనది. చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.

## హద్దు మీరితే.. తాట తీస్తాం !

**- సత్ప్రవర్తనతో మెలగండి - రౌడీషీటర్లకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ త్రినాధ్‌రావు కౌన్సెలింగ్**

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

ప్రశా ంత విశాఖలో అలజడలు చేస్తూ రెచ్చిపోతున్న రౌడీలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఎక్కడైనా రౌడీ కార్యకలాపాలు జరిగినట్టు తెలిస్తే ఉపేక్షించకుండా రౌడీ షీటర్స్, రౌడీ మూకలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే నగర పోలీసు కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ యాక్టివ్‌గా ఉన్న రౌడీషీటర్లపై నిఘా పెట్టి వారిలో కొందరికి నగర బహిష్కరణ విధించిన సంగతి తెలిసిందే., అంతేకాకుండా రౌడీ షీటర్లలో మార్పు తెచ్చేందుకు అలాగే వారి కార్యకలాపాలు తెలుసుకొనేందుకు ప్రతీ వారం కౌన్సెలింగ్ నిర్వహిస్తూ పద్దతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోనవలసి వస్తుందని రౌడీషీటర్లు, పాత నేరస్థులు చెడు నడత కలిగినవారిని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగా సీపీ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి గంగాధరం ఆదేశాల మేరకు నగర పోలీస్ కమిషనరేట్ పరధిలో ఉన్న ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ ద్వారకా హార్బర్ సబ్ డివిజన్ల పరిధిలో అన్నీ పోలీస్ స్టేసన్లలో రౌడీ షీటర్లకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాధరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన రౌడీ షీటర్లకు వార్నింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన కలిగి ఉండాలని నేర సంబంధిత కార్యక్రమాల్లో పాల్లొనడం ద్వారా తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. రోజువారీ పనులు ముగించుకున్న తర్వాత నేరుగా ఇంటికి చేరుకోవాలని అనవసరంగా రోడ్లపైన తిరగవద్దన్నారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలిపై పోలీసులు నిఘా ఉందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. రాత్రిపూట పెట్రో



బ్లూకోట్స్ పోలీసులు రౌడీషీటర్లు నివసించే ప్రాంతాల్లోనిఘా పెట్టారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. డీషీటర్లు క్షణికావేశంలో చేసిన తప్పును సత్ప్రవర్తనతో సరిదిద్దుకొని, నేర కార్య కలాపాలు మానేసి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

## వైకాపా హయాంలో తుమ్మపాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

**మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**




**విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మంత్రి గుడివాడ అమర్నాథ్ షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారు. అనకాపల్లి మండలం తుమ్మపాల మేజర్ పంచాయితీలోని గవరపేట వీధి, ఇందిరానగర్, తారకరామ కాలనీ ప్రాంతాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైకాపా నిరంకుశ అవినీతి పాలనను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మపాల గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మతంమారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

**- జిఒ నెంబర్ 3 యధావిధిగా కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డినెన్స్ తీసుకురావాలి - ఇతరకులాలను ఎస్టీ జాబితాలో చేర్చితే పార్టీలను తరిమితరిమి కొట్టాలి - గిరిజనులకు అన్యాయం జరిగితే బానాలు పట్టండి - మతమార్పిడి చేస్తే గ్రామాలనుంచి తరిమికొట్టండి - ప్రధానమంత్రికి మతమార్పిడిపై గిరిజనులు లేఖలు రాయండి - బిర్సాముండా, కొమరంభీం, అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధంకండి - మతమార్పిడి చేస్తున్న వారికి రాజకీయ పార్టీలు సహకరించవద్దు - జనజాతి సురక్షా మంచ్ బహిరంగ సభలో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు సోయం బాపూరావు పిలుపు**

పాడేరు,ఏప్రిల్ 9,ప్రభాతవార్త




మతంమారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని మత మార్పిడికి గ్రామాలకు వచ్చిన వారిని తరిమితరిమి కొట్టాలని తెలంగాణా రాష్ట్రం అదిలాబాద్ పార్లమెంట్సభ్యుడు సోయం బాపూరావు పిలుపు నిచ్చారు. ఆదివారం అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆంధ్రప్రదేశ్ జనజాతి సురక్షా మంచ్ గిరిజన సాంస్కృతి పరిరక్షణ సమ్మేళనం బహిరంగ సభ జనజాతి సురక్షా మంచ్ జాతీయ ప్రతినిధి హెచ్కె నాగు అధ్యక్షతన జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయంబాపూరావు గిరిజనులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆదివాసీల సమస్యలు పరిష్కారానికి అండగా ఉంటూ పోరాటాలకు మద్దతుగా ఉంటామన్నారు. ఆదివాసీ జాతికి ఎవరు అన్యాయం చేసినా బొందలో పెట్టి పాతర పెడతామని ఎంపి బాపూరావు హెచ్చరించారు.అన్యాయం జరిగితే గిరిజనులు బాణాలు పట్టే రోజులు వచ్చాయని ఖచ్చితంగా గిరిజనులు బాణాలు పట్టాలని ఆయన పిలుపు నిచ్చారు.ఆదివాసీలకు అన్యాయం చేసిన ప్రజా ప్రతినిధులను తరిమి తరమి కొట్టాలన్నారు.గిరిజన జాతిలో కొంత మంది మూర్ఖులు అసలు తెలివి ఉందో లేదో నాకైతే అర్థం



కావటంలేదని గిరిజనులు ఒకరు ముస్లీంలో కొంతమంది క్రైవులుగా మారిపోయారని మత మార్పిడి చేయడం జరగుతున్నాయని ఎంపి బాపూరావు ఆరోపించారు.మతంమార్చిన వారిని గ్రామాల్లో తరిమితరిమి కొట్టాలని ఎంపి సోయం బాపూరావు గా పిలుపు నిస్తున్నానని గిరిజనులకు ఎంపి స్పష్టం చేసారు.ఎవరు వస్తారో వాళ్ల సంగతి తేల్చుతానని ఎంపి హెచ్చరించారు.గిరిజన అక్కల్లారా సోదరులా ఆలోచించండి భవిష్యత్లో మనం ఇలాగే ఉంటే మన పిల్లలకు అన్యాయం జరుతుందని అలాగే అన్యాయం చేయడానికి రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకుంటున్నాయని ఎంపి బాపూరావు ఆరోపించారు.గిరిజనులకు అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో ఆనాడు తుడుం పట్టి కొమరంభీం,అల్లూరి సీతారామరాజు,బిర్సా ముండా ఎలా అయితే గిరిజన జాతి కోసం పోరాటాలు చేసారో అదేవిధంగా గిరిజనులు పోరాటం చేయడానికి గిరిజనులు సిద్ధం కావాలని ఎంపి పిలుపు నిచ్చారు.మతమార్చిడిచేస్తున్న వారి వలన గిరిజనులకు ఎంతో అన్యాయం జరుగుతుందని ప్రతీ గిరిజనుడు గమనించాలన్నారు. మతమార్పిడి చేస్తున్న వారిపై భారత ప్రధాని నరేంద్రమోడీకి గిరిజనులు లేఖలు రాసి ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని లేఖలు రాస్తూ మాకు ఎంపి సోయం బాబపూరావు పేర్కొన్నట్టు లేఖలో రాయాలని ఎంపి పిలుపు నిచ్చారు.మతమార్పిడి జరిగిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిల్లీ వరకూ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని మీరు కూడా సిద్ధం కావాలని ఎంపి పిలుపు నిచ్చారు.ఈ బహిరంగ సభలో మతమార్పిడి చేసిన వారిని ఎస్టీ జాబితాలో తొలగించాలని తీర్మాణం చేస్తున్నట్టు ఆయనతెలిపారు.మత మార్పిడి చేస్తున్న ఎవ్వరినీ అన్ని రాజకీయపార్టీలు సహకరించవద్దని ఎంపి బాపూరావు విజ్ఞాప్తి చేసారు.జిఒ నెం-3 రద్దుతో స్థానిక గిరిజన యువతకు ఉద్యోగాలురావటంలేదని అయితే రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం గిరిజన ప్రజలకు ఎం చెబుతున్నారంటే కేంద్ర ప్రభుత్వమే జిఒ నెంబర్ 3ను కొట్టేసి నట్టు ప్రచారం చేస్తున్నారని గిరిజనులా జిఒ నెంబర్ 3 పార్లమెంట్లో బిల్లు పాస్ చేయడం జరిగిందని ఎంపి బాపూరావు వెల్లడించారు.సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర ప్రభుత్వాలకు అవగాహన లేకపోవడం వలనే ఈ నష్టం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డినెన్స్ జారీ చేసి జిఒ నెంబర్3 యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఎంపి బాపూరావు డిమాండ్ చేసారు.గిరిజనులకు అన్యాయం చేస్తే కుట్రలు ఆంధ్ర,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులు చేస్తున్నారని ఎంపి ఆరోపించారు.ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చితే ఆదివాసీలు చూస్తూ ఊరుకోరని అలాగే జరిగితే పార్టీలను తరిమితరిమి కొట్టాలని తన మద్దతు ఈ ప్రాంత ఉద్యమాలకు తెలంగాణా ఆదివాసీ ప్రజల మద్దతు ఉంటుందని ఎంపి సోయం బాబపూరావు హామీ ఇచ్చారు.ఈ బహిరంగ సభలో జాతీయ జనజాతి సురక్షా మంచ్ ప్రతినిధి హెచ్కె నాగు మాట్లాడుతూ 2005లో సురక్షా మంచ్ సంస్థ ఏర్పడిందన్నారు. గిరిజనుల సాంస్కృతిని కోల్పోకుండా ఉండటానికే ఈ సభలు ఏర్పాటు అన్నారు. మతమార్పిడి జరిగితే గిరిజన సాంస్కృతి కనుమరుగు అవుతూ మర్చిపోవలసి వస్తుందన్నారు. మత మార్పిడి వలన గిరిజన సాంస్కృతి భవిష్యత్లో కనుమరుగవుతున్నాందన్నారు. జనజాతల్లో ఎవరైతే వేరే మతంలోకి వెళ్తారో వారి రిజర్వేషన్ తొలగించాలని,మతమార్పిడి వలన గిరిజనులకు వచ్చే హక్కులను కోల్పోతున్నామని మతం మారిన వారికి రిజర్వేషన్తో పాటు రామితీలు కూడా పొందుతున్నారని మతమార్పిడి వారి రిజర్వేషన్ తొలగించాలని నాగు ప్రభుత్వాలను డిమాండ్చేశారు. ఈలాంటి సభలు,ర్యాలీలు చేస్తూ అవగాహన కల్పిస్తూ మతం మారిన వారి రిజర్వేషన్ తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని నాగు పేర్కొన్నారు.గిరిజనులు ముందుకు వచ్చి రిజర్వేషన్లను కాపాడుకోవడానికి సిద్ధంకావాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ బహిరంగ సభలో పలువురు ప్రసంగించారు.అంతకు ముందు పలు సాంస్కృతిక ప్రదర్శనలు గిరిజన బాలికలు ప్రదర్శించారు. ఈ బహిరంగ సభలో జనజాతి సురక్షా మంచ్ రాష్ట్ర ప్రతినిధి సూర్యానారాయణ,రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉబ్బేటి నాగేశ్వరరావు,రాష్ట్ర అధ్యక్షులు ముంగా గంగన్న,శరభకాంతి రాజు,కురుసా ఉమామహేశ్వరరావు,గిరిజన ఐఖ్యవేధిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి కిముడు దేవి,న్యాయవాది జాకారు కరుణాకరణ్,సాయిరాంస్వామిజీ,రామానంద స్వామిజీ, కె.వివేక్ వినాయక్, రామవటబాపసింగ్ నాయక్, సోమెలి క్రాంతి రాజు,దీసరి నారాయణమ్మ, పెంటోడీపాప్పమ్మ, అమరనాయక్,నిర్వాహకులు జి.మోహనరావు,అరికె తిరుపతిరావు,పోమెలి రాంబాబు, కాకారి అబ్బాయిరెడ్డి,కురుసా రాజారావు,పాంగి రాజారావు,కూడా కృష్ణారావు,సల్లా రామకృష్ణ, సోమెలి శాంతికుమారి,లకే భాస్కరరావు,ఎం.ఎం పాత్రుడు, కాకర చిన్నయ్య,మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణరెడ్డి, గోపాలపాత్రుడు,శర్మ వేమనబాబు,స్వప్నకుమారి,అల్లూరి జిల్లా ఇన్చార్జి పరుశురామరాజు, అంగనైని ఆనంద్,పాంగి మత్స్యకొండబాబు,మహేష్, రామకృష్ణరామానంద హిందూ ధార్మిక సంఘాల సభ్యులు, గిరిజనులు అల్లూరి జిల్లా లో ఉన్న 22 మండలాలకు చెందిన సుమారు 15 వేల మందికి పాల్గొన్నారు.

## జనజాతి సురక్ష మంచ్ ఆధ్వర్యంలో 15 వేల మందితో పాడేరు పట్టణంలో మహార్యాలీ

**- గిరిజనులకు రిజర్వేషన్లు వర్తింపజేయకుండా చట్టం తేవాలి- నినాదాలతో దద్దరిల్లిన పాడేరు పట్టణం - మహార్యాలీని ప్రారంభించిన అదిలాబాద్ ఎంపి సోయం బాపూరావు**

పాడేరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త



మతం మారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, మతం మారిన గిరిజనులకు రిజర్వేషన్లు వర్తింపజేయకుండా చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ జనజాతి సురక్ష మంచ్ అల్లూరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో హిందూ ధార్మిక సభ్యులు, వేలాది మంది గిరిజన ప్రజలతో మహార్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ మహార్యాలీ పాడేరు పట్టణ తలారిసింగి నుండి ఆర్టీసి కాంప్లెక్స్,సినిమాహాలు సెంటర్, డిగ్రీకళాశాల, సుండ్రుపుట్టు మరియు పాడేరు మెయిన్ రోడ్డు, అంబేద్కర్ జంక్షన్ మీదుగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకూ వేలాదిమంది గిరిజనులతో మహార్యాలీ నిర్వహించారు. ఈ మహార్యాలీలో మతం మారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి, గిరిజన సాంస్కృతిని పరిరక్షణ చేసుకోవాలని,విదేశీ సాంస్కృతి వద్దు స్వదేశీ సాంస్కృతి ముద్దు, మతమార్పిడిని అరికట్టండి, ధర్మసాంస్కృతిని రక్షించండి, క్రైస్తవులా మారినా గిరిజనులు ఎలా అవుతారు, అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పాడేరులో నిర్వహించిన ఈ మహార్యాలీ సుండ్రుపుట్టు నుంచి పాడేరు అంబేద్కర్ జంక్షన్ వరకూ



తాడుపొడువునా జెండాలు నును గిరిజనులు చేతబూని నినాదాలు చేస్తూ రావడంతో పాడేరు పట్టణ రహదారి అంతా తెలుపు జెండాలతో నిండిపోయింది.మతంమారిన గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూ గిరిజనులు చేసిన పెద్దఎత్తు నినాదాలతో పాడేరు పట్టణం దద్దరిల్లి పోయింది. ఈ మహార్యాలీ తలారిసింగి నుంచి తెలంగాణా రాష్ట్రం అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు, జనజాతి సురక్షామంచ్ జాతీయ ప్రతినిధి హెచ్కె నాగు, రాష్ట్ర ప్రతినిధి సూర్యనారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉబ్బేటి నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ముంగా గంగన్న, శరభకాంతి రాజు,కురుసా ఉమా మహేశ్వరరావు, గిరిజన ఐఖ్యవేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి కిముడు దేవి,న్యాయవాది జాకారు కరుణాకరణ్, సాయిరాంస్వామిజీ, రామానంద స్వామిజీ,కె.వివేక్ వినాయక్, రామవటబాపసింగ్ నాయక్,సోమెలి క్రాంతి రాజు, దీసరి నారాయణమ్మ, పెంటోడీపాప్పమ్మ,అమరనాయక్,నిర్వాహకులు జి.మోహనరావు, అరికె తిరుపతి రావు, పోమెలి రాంబాబు, కాకారి అబ్బాయిరెడ్డి,కురుసా రాజారావు,పాంగి రాజారావు, కూడా కృష్ణారావు, సల్లా రామకృష్ణ, సోమెలి శాంతికుమారి,లకే భాస్కరరావు,ఎం.ఎం పాత్రుడు,కాకర చిన్నయ్య, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణరెడ్డి, గోపాలపాత్రుడు,శర్మ వేమనబాబు, స్వప్నకుమారి, అల్లూరి జిల్లా ఇన్చార్జి పరుశురామరాజు, అంగనైని ఆనంద్,పాంగి మత్స్యకొండబాబు,మహేష్, రామకృష్ణరామానంద హిందూ ధార్మిక సంఘాల సభ్యులు, గిరిజనులు అల్లూరి జిల్లా లో ఉన్న 22 మండలాలకు చెందిన సుమారు 15 వేల మందికి పైగా ఈ మహార్యాలీ పాల్గొన్నారు. పాడేరు డిగ్రీకళాశాల నుండి పాడేరు అంబేద్కర్ జంక్షన్ వరకూ మహార్యాలీగా రావడంతో ఈ ర్యాలీని చూసి పాడేరు పట్టణ ప్రజలు ఆశ్చర్యపోయారు.

# 'మత్స్య'కార్లకు గడ్డు (గుడ్డు) కాలం

**- సముద్రంలో చేపల వేట నిషేదం - ఈనెల 16 నుంచి అమలుకానున్న ఎపిఎంఎఫ్ఆర్ యాక్ట్ - వార్తకు ప్రత్యేకం**

నక్కపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)



మత్స్యకారులు రెండు నెలలపాటు సముద్రంలో చేపలవేటకు దూరం కానున్నారు. సముద్రంలో చేపలు గుడ్లుపెట్టే రోజులు కావడంతో ప్రతీ ఏడాది ఏప్రిల్ 16 నుంచి 60 రోజుల పాటు సముద్రంలో చేపలవేట నిషేధం అమల్లో ఉంది. ఈ కాలంలో నిషేధం అమలు చేసినట్టయితే సముద్రంలో చేపల సంతతి పెరిగి ఏడాదంతా మత్స్యకారులకు చేపలవేటకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈమేరకు 1995వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మెరైన్ ఫిషరీష్ రెగ్యులేషన్ ఏక్టును ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం మత్స్యకారులు సముద్రంలో చేపలవేటకు కొన్ని ఆంక్షలు విధించారు. తీరప్రాంతం నుండి 8 కిలోమీటర్లవరకు సాంప్రదాయ బోట్లు, 8 నుంచి 23 కిలోమీటర్ల వరకు 15 మీటర్ల పొడవున్న మెకనైజ్డ్ బోట్లు, 23 కిలోమీటర్ల తర్వాత మాత్రమే సోనా మెకనైజ్డ్బోట్లతో చేపలవేటకు అనుమతులు ఉన్నాయి. నిషేధకాలంలో చేపలవేట జరగకుండా మత్స్యకార శాఖ, కోస్ట్‌గార్డ్ సిబ్బంది పర్యవేక్షిస్తారు. నిబంధనలు అతిక్రమించిన మత్స్యకారులనుంచి ఎపిఎంఎఫ్ఆర్ఏక్టు ప్రకారం అపరాధరుసుము వసూలు చేస్తారు.

### బడా వ్యాపారులకు మస్తుగా డబ్బులు.. మత్స్యకార్లకు పస్తులు...

సముద్రంలో చేపలవేట నిషేదకాలంలో చేపలవేటపై ఆధారపడ్డ బడా వ్యాపారులు లక్షల్లో ఆర్జిస్తుండగా తీరప్రాంత పల్లెల్లో నివసిస్తున్న మత్స్యకార్లు పస్తులు ఉండవలసి వస్తోంది. తీరప్రాంతం నుంచి 23కిలోమీటర్లు దాటిన తర్వాత చేపలవేటకు అనుమతులు ఉండడంతో మెకనైజడ్, సోనా బోట్లతో చేపలవేట నిషేధ సమయంలో ఎంచక్కా చేపలవేట చేసుకుంటున్నారు. తీర ప్రాంతంలో నిబంధనలు అతిక్రమించి పెద్ద మెకనైజడ్, సోనాబోట్లతో చేపల చేస్తున్న సంఘటలు ప్రతీ ఏడాది తీరప్రాంతంలో జరగడం స్థానిక మత్స్యకార్లు ఆందోళన చేయడం గత కొన్నేళ్లుగా జరుగుతూనే ఉంది. వాస్తవానికి సోనా బోట్లతో చేపలవేట చేసినట్టయితే పిల్లచేపలతోసహా సముద్రంలో వలలు ఊడ్చేస్తాయి. దీంతో పెద్దఎత్తున చేపల సంతతికి తీవ్రంగా నష్టంవాటిల్లే ప్రమాదం ఉంది. ఈ కారణంగానే తీరప్రాంతంలో సోనా వంటి పెద్దబోట్లతో చేపలవేటను నిషేధించారు.

### ఉపాధి కోల్పోనున్న గంగపుత్రులు...

రెండు నెలల పాలు సముద్రంలో చేపలవేట నిషేధం విధించడంతో మత్స్యకారులు ఉపాధి కోల్పోనున్నారు. ప్రతీ ఏడాది రెండు నెలలపాటు చేపలవేటపై నిషేధం ఉండడంతో మత్స్యకార్లు ప్రత్యామ్నాయ పనులను ఎంచుకుంటున్నారు. ఇప్పటికే స్థానికంగా చేపలవేట సక్రమంగా లేకపోవడంతో చాలామంది మత్స్యకారులు ఒడిశా రాష్ట్రం పూరీ, పారాదీప్, కోణార్క్‌లతో రాష్ట్రంలోని శ్రీశైలం, నాగార్జున సాగర్‌లతో పాటు కర్ణాటక రాష్ట్రానికి కూడా వలసలు వెళ్తున్నారు. సముద్రంలో చేపలవేట లేకపోవడంతో స్థానికంగా ఉన్న వృధ్ధులు, వివిధ రోగాలతో ఉన్న మత్స్యకార్లు ఇళ్లకే పరిమితమవుతన్నారు. మరొక వృత్తి చేతకాని మత్స్యకారులు ఉప్పుటేర్లలో చేపలవేట చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. మహిళలతో పాటు పలువురు మత్స్యకారులు స్థానికంగా ఉన్న మందుల పరిశ్రమతోపాటు ఉపాది పనులకు వెళ్తున్నారు. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో విశాఖ నుంచి పాయకరావుపేట మండలం పెంటకోట వరకు ఎక్కువ శాతం మంది మత్స్యకార్లు ఫైబర్ బోట్లపైనేచేపలవేట చేస్తున్నారు. విశాఖ, కాకినాడ పోర్టులనుంచి మాత్రమే మెకనైజ్డ్, సోనాబోట్లు ఎక్కువగా ఉన్నాయి. దీంతో తీరప్రాంతంలో ఉన్నమత్స్యకార్ల పల్లెలన్నీ ఖాళీబోట్లతో ఉపాధిని కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. చేపలవేట నిషేధ కాలంలో పలువురు మత్స్యకారులు కుటుంబ పోషణ కోసం అప్పులు చేయవలసివస్తోంది. చేపలవేట నిషేధ సమయంలో చేసిన అప్పులు చేపలవేట కాలంలో అప్పులు తీర్చే సంప్రదాయం గత కొన్నేళ్ల నుంచి ఉంది.

# బిసి వసతి గృహాల్లో ఉచిత బోజన వసతి సౌకర్యాలను వినియోగించుకోండి

**ఇన్‌చార్జి బిసి వెల్ఫేర్ ఆఫీసరు జె.సాయి సూర్యలక్ష్మి**



రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఉన్న బిసి బాలికల వసతి గృహంలో 2023..24 సం.లో భాగంగా ప్రభుత్వం ద్వారా ఉచిత వసతి, బోజన సౌకర్యాలను పొందాలని ఇన్‌చార్జి బిసి వసతిగృహ వెల్ఫేర్ ఆఫీసరు జె.సాయిసూర్యలక్ష్మి తెలియజేస్తున్నారు. మోనూ ప్రకారంన బోజనం, టిఫిన్,పాలు, గ్రుడ్లు, అల్పాహారం,తోబాటు వసతి సౌకర్యం, రాత్రి వేళల్లో ప్రత్యేక పర్యవేక్షణ విద్యాబోధన వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అడ్మిషన్లు జూన్ 12 తేదీ నుండి ప్రారంభమవుతాయని ఆమె అన్నారు. రాజవొమ్మంగి పంచాయతీ ఆఫీసు ప్రక్కనే జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు అందుబాటులో వసతి గృహం కలదన్నారు.

# రెండు పంచాయతీల్లో మా నమ్మకం నువ్వే జగన్

రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి, లోదొడ్డి పంచాయతీల్లో గల గ్రామాల్లో ఆదివారం మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ ఆద్వర్యంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి అధ్యక్షతన మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఇంటింటా ప్రభుత్వ పథకాలపై వివరిస్తూ స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, జుర్రా జాన్‌బాబు, మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, లోదొడ్డి సచివాలయ కన్వీనర్ రుంజా మరియ్యమ్మ, బూసరి దేవుడు, బాస్కరరావు, గృహసారధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన వాహనం నుంచి లీకైన ఫార్మా రసాయనం

**- దుర్వాసనతో సమీప గ్రామాల ప్రజలకు అస్వస్థత - స్పందించిన కాలుష్య నియంత్రణామండలి, రెవెన్యూ, పోలీసు అధికారులు**

పరవాడ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త






పరిశ్రమకు తీసుకువచ్చిన రశాయనం సరిగా లేకపోవడంతో తిప్పిపంపిన వాహనంలో డ్రమ్‌లు లీక్ అయిన కారణంగా ఫార్మా రశాయనం రోడ్డు పక్కన పడి సమీప గ్రామాల్లో అనేక ప్రజలు అస్వస్థతతకు గురైన సంఘటన ఆదివారం ఫార్మాసిటిలో చోటు చేసుకుంది. ఈ రశాయనం లీకు వ్యవహారంపై విచారణ జరిపిన కాలుష్య నియంత్రనా మండలి, రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల మేరకు ఫార్మాసిటిలోగల మైలాన్ యూనిట్ 9 పరిశ్రమకు అవసరమైన బయోఫినాల్ అనే రశాయనంను హైదరాబాద్‌కు చెందిన సంజయ్ కెమికల్స్ వద్ద కొనుగోలు చేయడానికి ఆర్డర్ పెట్టగా బయోఫినాల్ కెమికల్‌తో వాహణం ఆదివారం ఉదయం మైలాన్ పరిశ్రమకు చేరుకోవడంతో గేటు వద్ద తనిఖీల్లో భాగంగా వచ్చిన రశాయనం ఉపయోగించే సమయం తక్కువగా ఉండడంతో వారు ఆర్డర్ పెట్టిన రశాయనం కు బదులు సమయం తక్కువగా ఉన్న ఆ రశాయనంను పరిశ్రమ వర్గాలు తీసుకోలేదని దీంతో రశాయనం తీసుకువచ్చిన వాహణంతో సంజయ్‌కెమికల్స్‌కు చెందిన గొడవున్స్ దేశపాత్రునివానిపాలెంలో ఉండడంతో అక్కడకు ఫార్మాసిటి నుండి తరలిస్తు ఉండగా లంకెలపాలెం ఏలేరు కాలువ సమీపంలో ఉన్న రహదారిపైకి రశాయనంతో కూడిన వాహణం రావడంతో అందులో రశాయన డ్రమ్‌లు లీకు అయ్యి కొంత మేర రశాయనం రోడ్డుపై పడిందని తెలిపారు. స్థానికుల ఫిర్యాదుతో కాలుష్య మండలి అధికారులు, రెవెన్యూ నుండి తహశీల్దార్ ప్రకాశరావు, సిఐ ఈశ్వరరావులు రంగంలోకి దిగి కింద పడిన రశాయనం కారణంగా ఇబ్బంది కలిగిందని గుర్తించారు. దీంతో ఆ వాహనంను వెంటనే మైలాన్ పరిశ్రమకు తరలించి అక్కడ లీకు అయిన డ్రమ్‌లుకు రిపేర్లు నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతానికి వాటిని పరిశ్రమలోనే ఉంచామని ఈ సంఘటనపై తమ ఉన్నతాధికారులకు తెలియజేసి అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం నుండి సాయింత్రం వరకు రోడ్డు పక్కన ఆగి ఉన్న రశాయనం డ్రమ్‌లతో కూడిన వాహణం నుండి లీకు అయిన రశాయనం గాఢత ఎక్కువగా ఉండడంతో లంకెలపాలెం, పరవాడ ప్రాంతాల్లో అనేకమందికి కళ్లు ఎర్రబడడంతో పాటు, ముక్కు మంట వంటివి ఏర్పడి అనేకమంది ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా వృద్దులు, చిన్నారులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ సంఘటనపై వెంటనే విచారణ జరిపి భాద్యులపై ఖటిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్‌లో ఇటువంటివి జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ, జనసేన నాయకులు గొన్న రమాదేవి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# అట్టహాసంగా శంకుస్థాపన

**- మొదలుకాని మురికికాలువ నిర్మాణపనులు - శంకుస్థాపనలో ప్రజాప్రతినిధుల హడావడి - నిర్మాణంలో చూపని చురుకుదనం**

పాయకరావుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



పాయకరావుపేట దుర్గాలమ్మ చెట్టు మెయిన్‌వీదిలో పెద్దమెయిన్ డ్రెనేజీ ఉంది. ఈ డ్రెనేజీ కేవలం బృందావనంలోని మేకలరేవుపుంత రోడ్డు ఎంట్రన్సు వరకూ నిర్మించి ఆపేసారు. అక్కడనుంచి మురుకునీరు వెళ్ళేందుకు డ్రెనేజీ లేకపోవడంతో మురుకునీరు వెళ్ళేందుకు స్థానికులు మట్టితవ్వి నీరు వెళ్ళేందుకు కాల్వ కింద ఏర్పాటుచేసుకుని భూమికాలువలోనికి నీరు వెళ్ళేవిధంగా తయారుచేసుకున్నారు. ఈ నీరు వెళ్ళేమట్టి కాల్వను ఆనుకుని సిమెంటురోడ్డు ఉంది. మట్టికాలువలోనికి నీరు ఇంకిపోయి సిమెంటురోడ్డుకు ఒక పక్క నీరు నిల్వ ఉండటం వల్ల సిమెంటు రోడ్ కిందకు జారిపోయి పాడైపోతుంది. ఈ నేపధ్యంలో స్థానికుల డిమాండ్‌తో జగనన్న అభివృద్ధిపనులలో భాగంగా 2022 డిసెంబర్ 3వ తేదీన నాలుగు నెలల క్రితం ప్రజాప్రతినిదులు అంతా వచ్చి హడావడిగా శంకుస్థాపనలు చేసిచేసి నాలుగు నెలలైనా ఇంకా పనులు మొదలుకాకపోవడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికిరోడ్డుకాలువ సమాంతరంగా ఉండటంవల్ల కొంతమంది



ఆదమరుపులో కాలువలో పడిపోయి గాయాలబారిన పడుతున్నారు. రాత్రి సమయంలో మరింత ప్రమాదకరంగా ఇక్కడ పరిస్థితి ఉంటుంది. దీనికి తోడు నీటిప్రవాహం వల్ల సిమెంట్ రోడ్డు ఎడ్జి కోసుకుపోయి సిమెంటురోడ్ కృంగిపోతుంది. రోజు రోజుకూ ఈ రోడ్డు పరిస్థితి మరింత అద్వాన్నంగా తయారైంది. అట్టహాసంగా ఈ డ్రైనేజీ శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే ఈ డ్రైనేజీ నిర్మాణపనులు చేపట్టాలని బాధిత ప్రాంతవాసులు కోరుతున్నారు.

# డాక్టర్ గారూ.. దారి చూపించండి

**బంగారయ్యతో బాధితుడు**

నక్కపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



నాకు ప్రభుత్వం నుండి ఫించన్ తదితర ఎటువంటి సహాయం అందలేదని ఎంతోమంది పెద్దలను కలిసినా ఎవరూ ఎటువంటి సహాయం చేయలేదని డాక్టర్ గారూ,, మీరే నాకు దారి చూపించి ఆదుకోవాలంటూ బాదితుడు ప్రగడ నాగేశ్వరరావు డాక్టర్ బంగారయ్యవద్ద మొరపెట్టుకున్నారు. ఆదివారం తిమ్మాపురం గ్రామంలో డాక్టర్ బంగారయ్య ఉచిత వైద్యశిబిరంలో భాగంగా వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన ప్రగడ నాగేశ్వరరావు బంగారయ్య వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ఏమీలేదని ప్రభుత్వం నుండి ఫించన్ సహాయం అందలేదని తెలిపారు. పింఛన్ విషయంలో ఎంతోమంది పెద్దలను కలిసినా సహాయం దిశగా స్పందించలేదని మీరే నన్ను ఆదుకోవాలంటూ బంగారయ్యతో తనకష్టాలను తెలియజేశారు. దీంతో బంగారయ్య మీకు మెడికల్ సర్టిఫికెట్ మంజూరు చేయించి ఫించన్ వచ్చేవిధంగా సహాయపడతానని హామీ ఇచ్చారు. మీరు ఏమీ దిగులు చెందవద్దని నిరుపేద నిర్భాగ్యుల తరపున తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఇదిలా ఉండగా సదరం సర్టిఫికెట్లు అవసరమైన సర్టిఫికెట్లకొరకు సుమారుగా 15మంది డాక్టర్ బంగారయ్యను కలవడంతో అటువంటి వారందరికీ కూడా సహాయం చేసే దిశగా డాక్టర్ బంగారయ్య మానవతాదృక్పదంతో హామీ ఇచ్చారు.

# జగన్ననే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం

పరవాడ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



జగనన్ననే మా భవిష్యత్ అంటు ఎంపిపి పైల వెంకట పద్మలక్ష్మి ఆద్వర్యంలో వైసిపి నాయకులు పరవాడలో ఇంటింటి ప్రచారంను నిర్వహించారు. ఆదివారం పరవాడలో గృహ సారధులు వాలెంటీర్లుతో కలిసి ఎంపిపి వెంకటపద్మలక్ష్మితో పాటు వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావులు వైసిపి గ్రామ నాయకులు, వాలెంటీర్లుతో కలిసి గ్రామంలో జగనన్న భవిష్యత్ కార క్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి చేరుకుని ముఖ్యమంత్రి జగన్ ఫోటో ఇంటి ముందుర అతికించి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నవరత్నాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. గ్రామంలో వైసిపి ప్రభుత్వం అధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలు తెలియజేశారు. వాలంటీర్ల సేవలు ప్రజలకు మరింతగా అందేవిధంగా చర్యలు చేపడతామని అన్నారు. అరుహ్లైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు, చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఉపసర్పంచ్ బండారురామారావు,గ్రామ నాయకులురెడ్డి శ్రీనువాసరావు,వార్డు మెంబర్ పైల హారీష్, పలువురు వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, సమాధానం, ప్రేమ, కరుణ.. యేసుజీవితం

**యునైటెడ్ చర్చి ఈస్టర్ ర్యాలీలో పాస్టర్ సీయోనుకుమారి**



కొయ్యూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

శాంతి,సమాధానం, ప్రేమ,కరుణ వెరసి యేసుజీవితమని, ఇది మానవాళికి అనుసరణీయమని మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం యునైటెడ్ చర్చి పాస్టర్ ఎ.సీయోనుకుయారి ఉపదేశించారు. ఆదివారం మండలకేంద్రంలోని యునైటెడ్‌చర్చి విశ్వాసులు ఈస్టర్ సంతోష ర్యాలీ నిర్వహించారు. ఈ



సంధర్భంగా పాస్టర్ సీయోనుకుమారి మాట్లాడుతూ మానవాళి సకలపాప విమోచనకొరకు యేసుక్రీస్తు తనకుతానుగా శిలువలో మరణించి, మరలా సమాధి నుంచి తిరిగిలేచిన దినం ఈస్టర్ అని ఇది సకలమానవాళికి శుభదినమన్నారు. ఈ సంధర్భంగా చర్చిలో ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. మండలంలోని పలుచర్చిల్లో కూడా ఆదివారం ఈస్టర్‌దిన నేపథ్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దీనితో క్రైస్తవప్రార్ధనా మందిరాలన్నీ ప్రార్ధనలతో ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి.

# 'జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్

**మూలపేట, బోయవూట కొత్తవీధిలో ఇంటింటికి వైసిపి నేతలు**

కొయ్యూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్నా' కార్యక్రమాలను ఆదివారం మండలంలోని డౌనూరు సచివాలయం పరిధి మూలపేటలో జెడ్పీటిసి వారా నూకరాజు, డౌనూరు ఎంపిటిసి బిడిజన



అప్పారావు, సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు నీలాపు నూకరాజు, సురేష్ పట్నాయక్, గృహసారధులు వైసిపి మండల బూత్ కన్వీనర్ పొట్టిక పోతురాజు, రాజుబాబు, సింహాచలం, పోతురాజు వెంకటరమణ, సావిత్రి తదితర నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపిపాలనలో ప్రజలకు జరిగిన మంచిని వివరిస్తూ, మరలా సిఎంగా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. మండలంలోని నల్లగొండ పంచాయితీ బోయవూట కొత్తవీధిలో చింతపల్లి ఎఎంసి చైర్మన్ జైతి రాజులమ్మ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ రాజకుమారి, ఎఎంసి డైరెక్టర్ అచ్యుత్, సచివాలయ కన్వీనర్ సాగర్, గృహసారధి నాగమణి, వాలంటీర్లు కలిసి ఇంటింటికివెళ్లి జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను నిర్వహించి, వైసిపి ప్రభుత్వంను మరలా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

## దామా సుబ్బారావు అధ్యక్షతన జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం

5వ పేజీ తరువాయి

దామా సుబ్బారావు అధ్యక్షతన జెసిసి మండల కన్వీనర్లు వాడపల్లి రామచంద్రరాజు 86వ వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంపై అవగాహన కలిగించే విధంగా ముఖ్య సమావేశం దామా సుబ్బారావు ఇంటి దగ్గర జరిగినది ఈ సమావేశానికి 86వ వార్డు వైఎస్సార్సీపీ సచివాలయం కన్ వ్వనర్లు చేగొండి శ్రీనివాసరావు మాటూరి శ్రీనివాసరావు, శ్రీనివాస్‌పట్నాయిక్, బాలకృష్ణ, చ ంద్రిక, జీవన్, సత్యనారాయణ, మానస యోహాన్ వరలక్ష్మి, గుండాసురాజు, నాగమణి, నరేంద్ర నిర్మల, కాసిం నజీరుద్దీన్ పత్తిపాటి శ్రీను, రాజ్యలక్ష్మి గృహసారదులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లుకు జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కిట్లు కూడా ఇవ్వడం జరిగింది.

# ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారయత్నం..!

### - ఆడుకొంటుండగా బైకుపై ఎత్తికెళ్లిన కామాంధుడు
### - సీసీ పుటేజ్‌లను పరిశీలించిన పోలీసులు... కామాంధుడి కోసం గాలింపు - గంజాయి బ్యాచ్ పనిగా అనుమానాలు

విశాఖ క్రైం, ఆరిలోవ, ప్రభాతవార్త

విశాఖ నగరంలో దారుణం చోటుచేసుకుంది. అభంశుభం తెలియని ఎనిమిదేళ్ళ బాలికపై అత్యాచారయత్నం జరిగింది. ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగిన ఘటనతో స్థానికంగా కలకలం రేపింది. బాలికకు కళ్లబొల్లి మాటలు చెప్పి ఓ అడ్రస్ చూపాలని బైకుపై తీసుకెళ్ళి లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది..! స్థానికుల సమాచారం మేరకు ఆరిలోవ, 40 గజాల ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం అదే ప్రాంతానికి చెందిన 4వ తరగతి చదువుతున్న ఎనిమిదేళ్ళ బాలిక రోడ్డుపై ఆడుకొంటుంది. ఆ సమయంలో బైకుపై ఓ కామాంధుడు వచ్చి ఆసుపత్రి చిరునామా తెలుసా అని అడిగాడు. దానికి బాలిక తనకు తెలుసు అని చెప్పిడంతో కల్లబొల్లి మాటలు చెప్పి ఆసుపత్రి అడ్రస్ చూపాలని నమ్మించి తనతో తీసుకెళ్లాడు. ఆ తర్వాత ముడసర్లోవ పార్కులో ఉన్న పొదల్లోకి తీసుకెళ్ళి అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. దీంతో బాలిక తిరస్కరిచడంతో బాలికను బెదిరించడాంతో పాటుగా గాయపరిచి అక్కడ నుండి పరారయ్యాడు. అనంతరం బాలిక తల్లిదండ్రులకు తెలియజేయడంతో పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ నేపధ్యంలో ఆరిలోవ పోలీసులు బాలికను వివరాలు అడిగి తెలుసుకొని సీసీ ఫుటేజ్‌లను పరిశీలించారు. అయితే బాలికపై అత్యాచారం కి ప్రయత్నించినా కామాంధుడి ముఖాన్ని గుర్తించినప్పటికీ బైకు నెంబర్‌ను గుర్తించలేకపోయారు. స్థానికంగా ఉండే గంజాయి బ్యాచ్‌కు చెందిన వారిలో ఒకరే ఈ దారుణానికి ఒడిగట్టి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## సేంద్రీయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం సాధ్యం

### -ఎమ్మెల్సీ వి.కళ్యాణి



జగదాంబ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

నేడు సేంద్రీయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం సాధ్యం అవుతుందని ఎమ్మెల్సీ వి.కళ్యాని పేర్కొన్నారు. నగరంలో ప్రమీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అదిరిష్ పేరుతో ఏర్పాటు చేసిన ఆర్గానిక్‌స్టోర్‌ను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆర్గానిక్ ఉత్పత్తులను అందుబాటులోకి తేవడం సంతోషదాయకం అన్నారు.రాబోయేరోజుల్లో ఈ స్టోర్‌సమరిన్ని ప్రాంతాల్లో ప్రారంభించాలని సూచించారు. విక్రయింప ఉత్పత్తులను ప్లాస్టిక్‌రహిత సామగ్రిలో ప్యాక్‌చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. స్టోర్ నిర్వాహకురాలు ప్రమీల మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు ఆర్గానిక్ ఉత్పత్తులను ఇక్కడ ఏర్పాటు చేసామన్నారు.సేంద్రీయ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చన్నారు. డాక్టర్ పల్లవి ఎంవిఎన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలంటే ఖచ్చితంగా సేంద్రీయ ఉత్పతులనే వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో గజేంద్ర, అక్షయ్,సంతోష్, మదన్, సీమన్ స్థానికులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక చేయూత

గాజువాక, ఏప్రిల్9, ప్రభాతవార్త

గాజువాక వైజంక్షన్‌లో నివాసముంటున్న పట్నాయకుని సత్యారావు గత కొద్ది రోజులుగా ఊపిరితిత్తుల వ్యాధితో భాదపడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న గాజువాక శిష్టకర్ణాల సంఘం ప్రతినిధులు ఆదివారం ఆయనను పరామర్శించి 12వేల రుపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మేమంతా ఉన్నామని అధైర్యపడవద్దని వీలైనంత త్వరలో మిగతా దాతల సహకారంతో మరింత సహయం చేయగలమని తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, పెద్దలు కరకవలస గౌరీప్రసాద్‌రావు, ఎన్.వెంకటేశ్వరరావు పట్నాయక్, డి.శ్రీకాంత్, దబ్బీరు హరి, ఎం.ఎస్.ప్రసాద్, మణిపాత్రుని సత్యనారాయణ, శివ్వం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఉండాలి

గాజువాక, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

చేనేతలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉండాలని పప్పు రాజారావు అన్నారు. ఆదివారం శ్రీనగర్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ చేనేతల ఉత్తరాంధ్ర సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా అధ్యక్షులు బండారు ఆనంద్‌ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ మహేష్ సమతం పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో 18శాతం చేనేతలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు రాజకీయ ప్రాధాన్యత కల్పించకపోవడం, 175నియోజకవర్గాలలో ఒక్క ఎమ్మెల్యే సీటు అయినా చేనేతలకి కల్పించకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. దేశంలో చేతి వృత్తుల్లో రైతు తరువాత చేనేతే అత్యధిక శాతం ఉన్నారని కానీ వారికి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రాధాన్యత కల్పించకపోవడం కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో నామమాత్రంగా నిధులు కేటాయించడం వలన వృత్తులలో ఉన్న చేనేతలకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వాలు ఆదుకోకపోవడం చాలా సిగ్గు చేటు అని చేనేత సమస్యలపై ఇటు పార్లమెంట్‌లో గాని ఇటు అసెంబ్లీలో గాని ప్రస్తావించడానికి చేనేత కులస్తులే ఉండాలని, అలా కాని యెడల ఆ ప్రాధాన్యత ఇవ్వకపోతే రాబోయే ఎన్నికల్లో చేనేతలు చూస్తూ ఊరుకోరు అని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆనంద్ ప్రసాద్ హెచ్చరించారు. కార్యక్రమంలో బెల్లపు వెంకటేశ్వరరావు, గుంటుక చంద్రశేఖర్, పప్పు దుర్గ రమేష్, ఆకిన వసంతకుమార్, కొప్పల రాంకుమార్, రావాడ సుబ్బారావు, వానపల్లి సత్యం, పప్పు శ్రీనివాస్, కర్రా రవి, పప్పు శంకర్రావు, కె.కాంతారావు, గిడిజాల రాము, పాంపాన వెంకటరావు, వానపల్లి వెంకట అప్పలనాయుడు, ఆకేటి హేమలత, మాడెం సూరి అప్పారావు, నావాన సిహెచ్ం, ఎస్.వెంకటయ్య, దొడ్డి మల్లేష్, నాలి అప్పారావు, కామరి బలరాం, కట్టా రామారావు, నీలి రాంబాబు, డాక్టర్ రాజు, సేనాపతి అప్పారావు, కొల్లి కుమారావు, పిల్లి చంద్రరావు, కొలిదాస్, ఎస్ఎస్‌వి సత్యనారాయణ, డాక్టర్ మురళి, దొడ్డి సత్తారావు, నల్లా రామారావు, బొజ్జ కోటేశ్వరరావు, చేనేత కులాల నాయకులు పాల్గొన్నారు.

## 72వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

గాజువాక, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సూచనలతో 72వ వార్డు వైసీపీ ఇంచార్జి సిర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ముఖ్యంగా ప్రజల నుండి జగన్మోహన్‌రెడ్డికి ప్రతీ ఒక్కరు ఎంతో ప్రేమగా మళ్లీ రాబోయే ఎన్నికల్లో జగనన్నే మాకు కావాలని ముక్తకంఠంతో ప్రజలు ఉద్ఘాటించి తెలియజేస్తున్నారు ఎంతో ఆదరించడం ప్రజల్లో జగన్మోహన్‌రెడ్డికి చాలా అభిమానిస్తున్నారు ఆశీర్వదిస్తున్నారు అని అన్నారు. కార్యక్రమంలో వానపల్లి నాయుడు, మధుసూదనరెడ్డి, వరలక్ష్మి, మధు, ఆదిలక్ష్మి, అనుపమ, ఇందిరాదేవి, గృహసారధులు, వాలంటర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కళ్యాణ్‌రాంను కలిసిన పారిశ్రామిక ప్రాంత నందమూరి అభిమానులు

గాజువాక, ఏప్రిల్9, ప్రభాతవార్త

మెగా ఎనర్జిటిక్ స్టార్ నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న డెవిల్ మూవీ వైజాగ్‌లో జరుగుతున్నది. గాజువాక, పారిశ్రామిక ప్రాంతం నుండి నందమూరి అభిమానులు షూటింగ్‌కి వెళ్లారు. వీరాభిమానులు నందమూరి కళ్యాణ్‌రామ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అభిమానులు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్ని అభినందించారు. అలాగే సేవా కార్యక్రమాలకి ఎప్పుడూ కూడా ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో నల్లంగి సూర్యనారాయణ, నొడుగుల నాయుడు, నమ్మి గోవిందరావు, సీహెచ్ రాము, ఎం.గణపతి, దాడి బాలకృష్ణ, సీహెచ్ సన్నీ యాదవ్, ఎస్ఎస్ వీ ప్రసాద్‌కృష్ణ, మురళీకృష్ణ, సోమేశ్, జీఎస్ గురునాథం, వి.కొండలరావు, గంగరాజు తదితర నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# వెంకటనగరంలో విద్యుత్ మంటలు

### భయాందోళనలో వెంకటనగరం గ్రామస్థులు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం వెంకటనగరంగ్రామం నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్దగల విద్యుత్ ట్రాన్స్‌ఫారం నుండి మంటలు చెలరేగాయి. దీంతో పరిసరప్రాంతప్రజలు భయాందోళనలతో పరుగులు తీశారు. ఈ విషయాన్ని ఇప్పటికేదీని ఏపిఈపిడిసిఎల్ విద్యుత్‌శాఖ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని ఆ తరువాత జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారికి ఏపిఈపిడిసిఎల్ సమస్య పరిష్కరించాల్సిందిగా చెబుతున్నా పట్టించుకోలేదని వెంకటనగరం గ్రామ సర్పంచ్ వంకరమాల ఆదివారం రాత్రి తెలియచేసారు. విద్యుత్ ట్రాన్స్‌ఫారం తగలబడిపోవడంతో అధికారులకు చెప్పినా పట్టించుకోవట్లేదని పలుమార్లు సర్పంచ్ ఆవేదన చెందారు. ట్రాన్స్‌ఫారం కారణంగా లోవోల్టేజ్ సమస్య ఏర్పడి మోటార్లు కాలిపోతున్నట్లు చెప్పినా కొత్తట్రాన్స్‌ఫారం వేయాలని కోరినా ఏమి పట్టించుకోవడం లేదని సర్పంచ్ వంకరమాల తెలిపారు. విద్యుత్‌శాఖఅధికారులు నిర్లక్ష్యంపై స్పందనలో జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వంకరమాల ఈసందర్భంగా తెలియచేసారు.

# ప్రజా శ్రేయస్తే ప్రభుత్వ ఆశయం

### -సంక్షేమ పథకాలు అమలులో జాప్యం వద్దు
### -గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ వెల్లడి



అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ప్రజా శ్రేయస్తే ప్రభుత్వ ఆశయమని,అందుకే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిసంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందిస్తునా న్నరని రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఆయన ఇంటింటికి వెళ్ళి లబ్ధిపత్రాలను లబ్ధిదారులకు అందచేస్తున్న సమయంలో వారిలో ఆనందం, ప్రభుత్వం మీద నమ్మకం స్పష్టంగా కనిపించింది. ఒకటి, రెండు చోట్ల సాంకేతికపరంగా అర్హులకు పథకాలు అందనిచోట మంత్రి అమర్నాథ్ సంబంధిత అధికారులను పిలిచి అర్హత గల వారికి పథకాలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసారు.

### తక్షణం పింఛన్ మంజూరు చేయండి

ఒక వికాలంగ బాలుడికి ఫింఛన్ నిలిచిపోవడంపట్ల రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణం ఆ బాడికి పింఛన్ అందచేయాలి అంటూ మంత్రి అమర్నాథ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తుమ్మపాలకు చెందిన ఎ.ప్రసన్నకుమార్ అనే బాలుడు పుట్టినప్పటి నుంచి అంగవైకల్యంతో భాధపడుతున్నాడు. మంత్రి అమర్నాథ చొరవతో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఈ బాలునికి వికలాంగ పింఛన్‌మంజూరుచేసింది. కొంతకాలం వరకు పింఛన్ సక్రమంగానే వచ్చింది. ఆ తర్వాత నాలుగు నెలలు ఫించన్ నిలిచిపోయింది. ప్రసన్నకుమార్ తల్లిదండ్రులు అధికారులచుట్టూ తిరిగి తమ గోడు వెళ్ళబోసుకోవడంతో పింఛన్‌ని పునరుద్ధా టించారు. మళ్ళీ గత నెలరోజులుగా పింఛన్‌నిలిపివేశారు. ఈ విషయాన్ని ప్రసన్నకుమార్ తల్లిదండ్రులు ఆదివారం తుమ్మపాల వచ్చిన మంత్రి అమర్నాథ్‌కు తెలిపారు. పింఛన్‌కోసం అధికారుల చుట్టూ తిరగలేకపోతున్నామని వాపోయారు. వెంటనే మంత్రి స్పందించి ఎండిఓని పిలిపించి పింఛన్ నిలిచిపోవడానికి గల కారణాలను అడిగి తెల్సుకున్నారు. కారనాలు ఏమైనా వికలాంగుల విషయంలో ఇలా చేస్తే ఎలా?తక్షణం సూరిబాబుకు బ్యాటరీ వెహికల్ మంజూరుచేస్తామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు.మాట మీద నిలబడి, ప్రజలకోసం పనిచేసే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఒకరేనని, తిరిగిఆయనను గెలిపించుకుంటే పేద,బడుగు,బలహీనవర్గాల జీవితాలలో మరింత మార్పు వస్తుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. మాయమాటలుచెప్పి అధికారం దర్కించుకోవాలనుకుంటువచ్చేవారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉడాలని,జగన్మోహనరెడ్డి పాలనపట్ల తాము సంతృప్తిగాఉన్నామని వారిని వెనక్కి పంపాలని అమర్నాథ్ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఏడాదికిఒకసారి సంక్షేమ క్యాలెండర్‌ను విడుదల చేసి దాని ప్రకారం పథకాలు తుచ తప్పకుండా అమలుచేస్తున్న ఘనత జగన్మోహనరెడ్డికే దక్కిందన్నారు.ఈ పర్యటనలో భాగంగా గాంధీనగర్ లో అవసాన దశకు చేరుకున్న ఎస్సీ వెల్ఫేర్ కాలేజ బాయ్స్‌హాస్టల్‌ను మంత్రి అమర్నాథ్ సందర్శించి, దాని మరమ్మతులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిసి వెల్ఫేర్ బాలుర హాస్టల్‌లో రెండున్నర లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఆయనప్రారంభించారు. అధేవిధంగా 40లక్షల రూపాయలతో చేపట్టిన తుమ్మపాల మూడవ సచివాలయ భవన నిర్మాణం చాలా కాలంగా నిలిచిపోయింద.దీన్ని కూడా మంత్రి సందర్శించి దీనికిసంబంధించిన అవసరమైన నిధులు విడుల చేసి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపి భీశెట్టి వెంకటసత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఇలా ఉండగా స్థానిక 14వ వార్డు మెంబర్‌కొయ్య జగదలక్ష్మి భర్త భాస్కర్, ఇటీవల రోడ్డుప్రమాదంలోగాయపడ్డారు.అమర్నాథ్ ఆయన ఇంటికి వెళ్ళి అతనిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశించారు.

## శ్రీహనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ



అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో ఎంతో ఘనంత నిర్వహించిన శ్రీహనుమాన్ శోభాయాత్రలో మాజీ శాసనసభ్యుడు, నియోజకవర్గం ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులుఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీరసపల్లి సన్యాసిరావు, తలారి లక్ష్మీప్రసాద్, ఆళ్ళజగన్ తదితరులు పాల్గొన్నారు.


# పల్లెల్లో చెకింగ్ పేరిట వసూళ్ళు

### -నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు -లక్షలు వసూలు చేస్తున్న వైనం -జిల్లాకలెక్టర్ దృష్టిసారిస్తే నిజాలు నిగ్గుతేలుస్తాయి

అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

పల్లెల్లో తనిఖీల పేరిట వసూళ్ళకు పర్వం. పంచాయతీ సెక్రటరీలను నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్ చేయడం లక్షల రూపాయలు వసూలుచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారి పంచా యతీలో చెకింగ్‌లు పేరిట లక్షల రూపాయలు వసూలుచేస్తున్నట్టు ఆరోపన వినిపిస్తున్నాయి. పరవాడ, అచ్యుతాపురం,పాయకరావుపేట, నక్కపల్లి,ఎలమంచిలి మండలాల్లో ఎక్కువగా అనాధికారికంగా నిర్మాణాలు, లేఔట్‌లు ఉన్నాయి. వాటి తనిఖీ పేరుతో లక్షల రూపాయలువసూలుచేస్తునా న్నరు. తనకు అనుకూలంగా లేకపోతే డిప్యూటేషన్లో వేయడం జరుగుతుంది. రాష్ట్రప్రభుత్వం డిప్యూటేషన్లు, రద్దుచేసింది. ఎవరినైనా సరే మార్చాలంటే జిల్లాకలెక్టర్‌లకు నోట్‌ఫైల్ పెట్టి అనుమతి పొందిన తర్వాత సదరు అధికారిని మార్చాల్సిన అవసరం ఉంది.అయితే జిల్లా పంచాయతీ అధికారి తనకునచ్చినట్టుగా జిల్లాకలెక్టర్ అనుమతి లేకుండా పంచాయతీ సెక్రటరీ విచ్చలవిడిగా లక్షలాది రూపాయలను వసూలుచేసి డిప్యూటేషన్లను వేయడం నిబంధనలకు విరుద్ధం.జిల్లాకలెక్టర్ ఈ విషయంపై దృష్టిసారిస్తే నిజాలు మరిన్ని బయటికి తెలుస్తాయని పలువురు కోరుతున్నారు.

## 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావుకు ఘన సన్మానం



అగనంపూడి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

జివిఎంసి 79వ వార్డు కార్పొరేటర్‌గా రౌతు శ్రీనివాసరావు ఎన్నికై రెండున వత్స రాలు పూర్తయిన సందర్భంగా ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణఅఖిల పక్ష నాయకులు, ప్రజా సంఘాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79వవార్డు కారొ ్పరేటర్‌గా నన్ను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.జివిఎంసి కౌన్సిల్లో తెలుగుదేశంపార్టీప్రతిపక్ష కారొ ్పరేటర్‌గా ఉన్నప్పటికి సాధ్యమనంత వరకు వార్డు ప్రజల సౌకర్యార్థం కృషిచేస్తున్నానని వార్డులో ఈరెండు సంవత్సరాలు 3కోట్ల 50 లక్షల నిధులతో రోడ్లు డ్రైనేజిలు నిర్మించడం జరిగిందన్నారు. 5బోరింగ్‌లు వేయించడం జరిగిందని, అంతేకాకుండా సాధారణంగా పనులు శానిటరీ, దోమల నివారణకు ఫాగింగ చేయించడం, అగనంపూడి కాలేజీ అభివృద్ధికోసం ఫార్మాసిటి కంపెనీల ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలుతో ఫర్నిచర్ ఏర్పాటు చేయడం జరిగిందని టాటాహోమిబాబా క్యాన్సర్ ఆసుపత్రిలో ధర్మశాల నిర్మాణానికి ఎన్టిపిసి ద్వారా కృషిచేయడం జరుగుతుదని జివిఎంసి 79,85 వార్డుల కు అనుసంధానంగా ఉన్న అగనంపూడి స్మశానం అభివృద్ధికై మౌళిక సౌకర్యాలు ఏర్పాటుచేయడం నిమిత్తం జి20 నిధులు99లక్షల రూపాయలు, జివిఎంసి ద్వారా 50లక్షల నిధుల కేటాయించడం జరిగిందనిత్వరలో పనులు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. లంకెలపాలెం నుండి అగనంపూడి వరకుసర్వీస్ రోడ్లు వేయడానికి తగినచర్యలు చేయడం జరుగుతుందని అన్నారు.ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రౌతు శ్రీనివాసరావు రాజకీయాలకుఅతీతంగా వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. అగనంపూడి ప్రాంత ప్రజల సౌకర్యార్థం అపరిష్కృత సమస్యలైన రైతుబజారు, అగనంపూడి టోల్గేట్ తొలగింపు తలారి వాని పాలెం రైల్వే అండర్‌గ్రౌండ్ పాత్‌వే విస్తరణ, గంగవరం పోర్టు నుండి ఎన్టీపిసికి అగనంపూడి మీదుగా బొగ్గులారీలు వెళ్ళడంతో విపరీతమైన కాలుష్యం కలుగుతుంది తదితర సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం రౌతుశ్రీనివాసరావుకు అందచేసారు. 79వవార్డు టిడిపి ప్రధానకార్యదర్శి బొబ్బరి సూర్యప్రభ అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో జిల్లాలైన్స్ క్లబ్ చైర్‌పర్సన్ కడిమి హనుమంతరావు, విశాఖ జిల్లా వైఎస్సార్సీపి యువజన కార్యదర్శి తమ్మినేనిరాహుల్‌చైతన్య 79వవార్డు బిసి సెల్ అధ్యక్షుడు సింగిడి సింహాచలం, 79వ వార్డ టిడిపి యూత్‌ప్రెసిడెంట్ కరణం జగదీష్, వార్డు జనసేన పార్టీ నాయకులు గంట్లరామారావు,బిజెపి నాయకులు అంగుళూరి ఈశ్వరరావు, ఐఎన్‌టియుసి నాయకులు బిక్కంరామారావు, టిఎన్టీయుసి నాయకులు సబ్బి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై తెదేపా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం

పద్మనాభం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ బాదుడిపై నిరసన కార్యక్రమం జరుగుతుందని పద్మనాభం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ తెలిపారు. 7 సార్లు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.57 వేల కోట్లను అన్ని తరగతులపై పెంచినందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని కావున మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు నిరసన కార్యక్రమానికి విచ్చేసి విద్యుత్‌పై బాదుడే బాదుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## వృద్ధుడు అదృశ్యంపై ఫిర్యాదు

పద్మనాభం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం గ్రామ పంచాయితీలో ఉన్న ఇసకలపాలెం గ్రామ వాస్తవ్యుడైన లంకలపల్లి అప్పారావు(70) ఈనెల 4వ తేదీ నుండి కని పించడం లేదని అతని భార్య పుష్ప పద్మనాభం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయ డం జరిగినది. ఇదివరలో కూడా సంవత్సరం కిందట మతిస్థిమితం లేక ఇంటి నుండి వెళ్లిపోయాడని అదేవిధంగా ఇప్పుడు కూడా వెళ్ళుట జరిగిందని భార్య చెప్పిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎవరికైనా ఎక్కడైనా ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి కనిపించిన ఎడల పద్మనాభం పోలీస్ స్టేషన్‌కు తెలియపరచవలెనని స్టేషన్ వర్గాలు తెలిపారు.

## చింతరేవుపల్లిలో జగనన్నే మా నమ్మకం.. జగనాన్నే మా భవిష్యత్ కార్యక్రమం



వి.ఆర్.పురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

చిన్నమట్టపల్లి సచివాలయం పరిధిలోని చింత రేవుపల్లి, గుండుగుడెం, ప్రత్తిపాక గ్రామాల్లో ఆదివారం స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిషత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రాలతో కూడిన స్టిక్కర్లను అతికించారు. వైసిపి ప్రభుత్వ అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పధకాల గురించి వివరించారు. వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు వచ్చే ఐదేళ్ళు కొనసాగాలంటే, వచ్చే ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ముత్యాల మురళి, సచివాలయం కన్వీనర్ కోటం జయరాజు, గూటల ముత్యాలరావు, గృహ సారధులు వి.రజిని, జి.నవీన్, వార్డ్ సభ్యులు బాగులమారడి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసునూరు కొండరెడ్లకు నిత్యావసర సరుకుల పంపిణీ

విఆర్ పురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలోని జీడిగుప్ప గ్రామ పంచాయితీ పరిధిలో గల మారుమూల గ్రామమైన ఇసు నూరు గ్రామ కొండరెడ్లకు, ఆదివారం రెవెన్యూ శాఖ ఏటపాక ల్యాండ్ సర్వేయర్ దీపిక, ఆమె ఆత్మీయ స్నేహితుల సహకారంతో సుమారు 50 కుటుం బాలకు చెందిన కొండరెడ్లకు నిత్యావసరాలతో కూడిన కిట్లను అందించారు. సంబంధిత కిట్లలో బియ్యం, దోమతెరలు, చీరలు, స్టీల్ ప్లేట్లు, పిల్లలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ బ్యాట్లు, ఆడపిల్లలకు చున్నీలు, చిన్నారులకు బిస్కెట్లు, అరటిపళ్ళు ఉన్నాయి. రెవెన్యూ శాఖలో చిరుద్యోగిగా పనిచేస్తున్న దీపిక, గత కొంతకాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న ఎందరికో ఆపన్నహస్తం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న విషయం తెలిసిందే. డాక్టర్ సతీష్ వర్మ (కోడాడ) దీపికను ఉద్దేశించి మాట్లాడారు. పేద ప్రజల కోసం స్వచ్ఛందంగా సేవ, ఆర్థిక చేయూత అందిస్తున్న దీపిక సేవలను అభినందించారు. తన్వీన్, చౌడ శేఖర్, రాయబారాలు విజయ్, నాచుపల్లి వెంకన్న, నాగరాజు, కృష్ణవేణి, ఉమా, స్థానిక వాలంటీర్ స్రవంతి పాల్గొన్నారు.

## వి.ఆర్.పురం ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం



వి.ఆర్.పురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రం వి.ఆర్.పురంలో ఆదివారం ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ సోడి నర్సమ్మ, నాయకులు బొడ్డు సత్యనారా యణ, బొర్రా నరేష్‌లు రిబ్బన్ కత్తిరించి క్రికెట్ పోటీలను ప్రారంభిం చారు. వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, ఏటపాక, పచ్చిమ గోదావరి జిల్లా వేలేరుపాడు మొత్తం అయిదు మండలాల క్రీడాకారులు పాల్గొం టున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.15వేలు చొప్పున నగదు బహుమతులు అందివ్వనున్నట్లు, నిర్వాహకులు అజై, సతీష్, నాగు, రాము, దుర్గాప్రసాద్, శేఖర్‌లు తెలిపారు.

## బాబ్జీ పార్థివ దేహానికి నివాళులర్పించిన గిడ్డి ఈశ్వరి



పాడేరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ఓం శాంతి బాబ్జీ మరణం గిరిజన ప్రాంతానికి తీరనిలోటని పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. బాబ్జీ మరణించారని తెలుసుకున్న ఆమె హుటాహుటిన సుండ్రు పుట్టులో ఉన్న ఆశ్రమ కళ్యాణ మండపంలో చేరుకొని బాబ్జీ పార్థివ దేహానికి నివాళులర్పించారు. గిరిజన ప్రాంతంలో మినుములూరు పంచాయితీ సంగోడి గ్రామంలో ఆశ్రమం నిర్మించి కుట్టు మిషన్ శిక్షణ ఆయుర్వేదిక్ తదితర ద్వారా అనేక సేవలు అందించారని అన్నారు. ఇటువంటి వ్యక్తి మరణించడం గిరిజనులకు తీరనిలోటు అని అన్నారు.

## బాబ్జి భౌతిక కాయాన్ని నివాళులర్పించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పట్టణంలో ఉన్న బ్రహ్మకుమా రీస్ సంస్థ పాడేరు ఓంశాంతి సెంటర్ నిర్వా హకులు దివి సత్యనారాయణ (బాబ్జి) అనారోగ్యంతో శనివారం తుది శ్వాస విడిచారు. బాబ్జీ పార్థివ దేహాన్ని టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో సందర్శనార్థం ఉంచినట్టు సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఓంశాంతి బాబ్జి పార్థివ దేహాన్ని ఘననివాళి అర్పించారు. అనంతరం బాబ్జీ కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యాన్ని చెబుతూ ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాబ్జి మరణించడం చాలా బాధాకరమైన విషయమన్నారు. మాజీ మంత్రి వెంట దారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బాబ్జీ కడసారిగా చూసేందుకు వివిధ ప్రాంతాలనుంచి గిరిజనులు. మహిళలు, అభిమానులు, బ్రహ్మ కుమారీస్, ఓం శాంతి కార్యకర్తలు పాడేరు పట్టణ వ్యాపారులు హాజరై నివాళులు అర్పించారు. బాబ్జీ పార్థివదేహాన్ని ఓంశాంతి నిర్వాహ కులు, కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

## అంగన్వాడీ కేంద్రానికి కేటాయించిన ప్రభుత్వ భూమి అక్రమణ

### అధికారుల ఆదేశాలను బే ఖాతారు చేస్తూ భూకబ్జాలు విచారణ చేసి న్యాయం చేయాలని కోరుతున్న గ్రామస్తులు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలో పెదవలస మద్దెలవీధి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి కేటాయించిన స్థలం అక్రమణకు గురైంది. 2008 సంవత్సరంలో గ్రామ కంట స్థలం నందు అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణానికి 5 సెంట్ల భూమి సర్వే చేసి మ్యాప్ పాయింట్ ఇవ్వటం జరిగింది. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి బిల్డింగ్ నిర్మాణం చేపట్టకపోవడం వలన సర్వేచేసిన భూమి కబ్జాకు గురయ్యిందని ఈ విషయమై గ్రామస్తులు స్పందనలో రీ సర్వే చేసి సరిహద్దులను గుర్తించాలంటూ అర్జీ పెట్టారు. అంగన్వాడీ సిడిపిఓ ఆధ్వర్యంలో సర్వే చేపట్టి సెంటున్నర భూమి తక్కువుందని తెలిపారు. తర్వాత ఎటువంటి సర్వే జరగక పోవడంతో పక్కనే ఉన్నటువంటి కొంతమంది వ్యక్తులు అంగన్వాడీ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నారని గ్రామస్తులు అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమణకు గురైన ప్రభుత్వ స్థలముపై విచారణ నిర్వహించి అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## పాఠశాల విద్యార్థినులకు పోలీసుల కౌన్సిలింగ్

### విద్యార్థులు ఎవరు బయటకు తిరగరాదు : సిఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాలలో వసతి గృహంలో ఉండాల్సిన బాలికలు బయటకు రావడంతో పోలీసులు కౌన్సి లింగ్ నిర్వహించారు. గూడెంకొత్తవీధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల వసతి గృహంలో అక్కడి బాలికలతో పాటు పదవ తరగతి పరీక్షలు రాయటానికి వచ్చిన రింతాడ, ఆర్‌వి నగర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థి నిలు ఉన్నారు. ఆదివారం కావడంతో విద్యార్థినులు బయటకు రావడం జరిగింది. పాఠశాల ముందు పక్క ప్రహరీ ఉన్న వెనుక వైపు లేకపోవడమే విద్యార్థినిలకు అదునుగా మారింది. విద్యార్థినులు వసతి గృహం నుండి బయటకు రాకుండా చూడాల్సిన బాధ్యత సంక్షేమ అధి కారులపై ఉన్నప్పటికీ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా అక్కడ ఉన్న బాలికలు బయటకు వచ్చి తిరుగుతున్నారు. వీరు బయటకు రావడంతో వారితో మాటామంతి కలిపేందుకు అబ్బాయిలు వస్తుండటంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బయట తిరుగుతున్న విద్యార్థినిలను అబ్బాయిలను పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు సమాచారం అందిస్తామని, విద్యార్థులు ఎవరు బయటకి తిరగరాదని జీకేవీధి సీఐ అశోక్ కుమార్ తెలిపారు.

## డా.బంగారయ్య ఉచిత వైద్య శిబిరానికి పెరుగుతున్న ఆదరణ

నక్కపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు కేంద్రంగా మాజీ కేజీహెచ్ ఆర్ఎంఓ డా.బంగారయ్య ప్రతి ఆదివారం పేదల కోసం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఉచిత వైద్య శిబిరానికి ఆదరణ పెరుగుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ఎంవోగా ఉన్నప్పుడు ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడంతోపాటు కేజీహెచ్ లోని ఇతర ఆసుపత్రిలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న వేలాది మందికి వైద్య సేవలను అందిస్తూ వచ్చేవారు ఉద్యోగం నుంచి బయటకు వచ్చిన ఆయన తనకున్న వైద్యులు సహాయంతో పేదలకు వైద్య సేవలు అందించేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగమే అడ్డరోడ్లో ప్రతి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వందలాది మందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు ఇస్తున్నారు. ఈ విధంగా ఆదివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

# అవినీతి చిట్టాకు ఆధారాలతో వచ్చా : ఎమ్మెల్యే శంకరరావు



బహిరంగ చర్చకు వచ్చిన పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అమరావతి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** తనపై అవినీతి ఆరోపణలు చేసిన వాళ్ళు అమరావతిలో బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సవాల్ విసిరిన విషయం తెలిసిందే. చెప్పినట్టుగానే ఆదివారం ఉదయం అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి అవినీతి చిట్టా తీసుకువచ్చానని, దమ్ముంటే చర్చకు రావాలని పిలుపునిచ్చారు. కొమ్మాలపాటికి దమ్ముంటే చర్చకు ఒక్కరే రావాలని..తాను కూడా కార్యకర్తలను పంపించి వేస్తానని స్పష్టం చేశారు. ఒక దశలో కార్యకర్తలు ఆందోళన చెందకుండా సంయమనం పాటించాలని కోరారు. టిడిపి పాలనలో ఉచిత ఇసుక పేరుతో వందల కోట్లు దోచుకున్నారని ఆ కోట్లన్నీ కొమ్మాలపాటి ఖాతాలోకి వెళ్ళాయన్నారు. సదావర్తి భూముల స్కామ్ కూడా టిడిపి పాలనలోనే జరిగిందని గుర్తు చేశారు. పేకాట క్లబ్‌లు, క్రికెట్ బెట్టింగులు వంటి మాఫియా కార్యకలాపాలన్నీ కొమ్మాలపాటి హయాంలోనే జరిగాయని తన వద్ద అన్ని ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. టిడిపి హయాంలో తీసిన అక్రమ ఇసుక గుంతల్లో పడి 28 మంది మరణించారన్నారు. అప్పుడు వారు తీసిన గుంతల్లోనే ఇటీవల ఇద్దరు యువకులు కూడా మరణించారన్నారు. ఇసుకకు తనకు ఎలాంటి సంబంధం లేదని..ఇసుక ద్వారా సొమ్ము నేరుగా ప్రభుత్వానికే వెళ్తోందని దాంట్లో తాను అవినీతి ఎలా చేస్తానని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల రూపంలో పెదకూరపాడు నియోజకవర్గంలో 1370 కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశామన్నారు. 650 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్నారు. ఎప్పుడో కన్నా లక్ష్మీనారాయణ హయాంలో అనుమతి వచ్చినా కనీసం పాలిటెక్నిక్ కాలేజ్ కట్టలేకపోయారని విమర్శించారు. తాను ఏడాదిలోనే కాలేజీ నిర్మించానని మాదిపాడు వద్ద కృష్ణానది వద్ద బ్రిడ్జి పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. స్వయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆరా ్భటంగా రాజధాని ప్రకటించారని కానీ కనీసం అమరావతి నుంచి తుళ్ళూరు ప్రాంతానికి రోడ్డు కూడా వేయలేకపోయారని విమర్శించారు. తాను పెద్దమద్దూరు వద్ద బ్రిడ్జితో పాటు అమరావతి - తుళ్ళూరు రోడ్డు వేయిస్తున్నానని చెప్పారు. వైకాపా వారు రౌడీయిజం చేస్తున్నారంటున్న కొమ్మాలపాటికి ఆధారాలతో సమాధానం ఇచ్చారు. టిడిపి హయాంలో కేవలం 21 రౌడీషీట్లు వేశామన్నారు. టిడిపి హయాంలో 31 హత్యలు జరిగాయని. అన్ని అక్రమాలు చేసి ఇప్పుడు బహిరంగ చర్చకు రాలేక పారిపోయారని విమర్శించారు.

# మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి అరెస్ట్ అక్రమం: టిడిపి నేతల ధ్వజం

**క్రోసూరు (పల్నాడుజిల్లా) ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వైకాపా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేస్తున్న ఇసుక అక్రమ దందాని ప్రశ్నించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు కోట నాగసుధీర్, నరసరావుపేట నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు అడుసుమల్లి అప్పారావు, బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావులు అన్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇసుక అక్రమ దందాను నిర్వహిస్తూ పిల్లల జీవితాలతో శంకరరావు ఆటలాడుతున్నారని ఆరోపించారు. వైకాపా నేతలు చెప్పిందే పోలీసులకు వేదం లా మారిందన్నారు. ఎమ్మెల్యే శంకరరావు అవినీతితో ఆ పార్టీ నేతలే తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. అమరలింగేశ్వరస్వామి సాక్షిగా శంకరరావు అవినీతిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. స్వామివారి సన్నిధిలో చర్చకు వస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్‌ను, పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని కూడా ఖండిస్తున్నా మన్నారు. శ్రీధర్‌ను వెంటనే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామ న్నారు.



మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు



**శ్రీధర్ అరెస్ట్ దుర్మార్గం:** వైకాపా అక్రమాలను వెలికితీసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్‌ను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి వెన్నా వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని వైకాపా నేతలు దోచుకుంటుంటే అందరూ చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. ఇసుక దొంగలను వదిలి టిడిపి నేతలను అరెస్ట్ చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బట్టి చూస్తే పోలీసులే ఇసుకమాఫియాను ప్రోత్స హిస్తున్నట్లుగా అర్థమవుతుందన్నారు. వెంటనే శ్రీధర్‌ను పోలీసులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అమరావతిలో అక్రమ తవ్వకాలను నిరూపిస్తాం : మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి'



**క్రోసూరు (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 9. ప్రభాతవార్త :** అమరావతిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అక్రమంగా చేస్తున్న ఇసుక తవ్వకాలను ఆధారాలతో సహా నిరూపిస్తామని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నాటి టిడిపి పాలనపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇసుక దోపిడి, మట్టి మాఫియా, ఇళ్ళ నిర్మాణంపై కూడా అవినీతిని నిరూపిస్తామన్నారు. నాకు నీతి నిజాయితీ ఉంది..మా నాయకుడికి పారదర్శకత ఉంది. మేం ఎక్కడా అవినీతికి పాల్పడలేదు. అవినీతిపై ఆధారాలతో చర్చకు వస్తున్నా..దమ్ముంటే మాపై ఎమ్మెల్యే శంకరరావు చేస్తున్న ఆరోపణలపై ఆధారాలు చూపించాలని కొమ్మాలపాటి శ్రీధర్ సవాల్ విసిరారు.

# వెలుగొండకు నీరు అందించడమే టిడిపి కర్తవ్యం

## మాజీ ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** కరువు కాటకాలలతో అలమటించిపోతున్న పశ్చిమ ప్రకాశానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే కాకుండా మంచినీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు



సాగునీరు అందించి సస్యశ్యామలం చేయడమే టీడీపీ ధ్యేయమని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మార్కాపురం మండలం బిరుదుల నరవ, ఎల్‌బీఎస్ నగర్, కొత్తపల్లి, కోలభీములపాడు, జమ్మలపల్లి గ్రామాల మీదుగా సాగింది. ఈ యాత్రలో ప్రజలు పెద్దఎత్తున హారతులు ఇచ్చి స్వాగతం పలి కారు. ప్రజలను ఉద్దేశించి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాముఅధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ద్వారా నీరు అందిస్తామన్న వైకాపా ప్రభుత్వం హామీలకే పరిమితం అయిందని విమర్శించారు. గుక్కెడు మంచి నీటికి నోచుకోలేని పశ్చిమ ప్రాంత ప్రజలను వైకాపాప్రభుత్వం వంచిందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించకుండా పూర్తి చేశామంటూ చెప్పే బూటకపు మాటలను నమ్మవద్దని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ తున్నారని, రానున్న ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. కందుల నారాయణరెడ్డి ప్రజా చైతన్య యాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

ప్రజలు కందులకు ఎదురేగి హారతులు ఇస్తూ డప్పు వాయిద్యాలతో గ్రామాల్లోకి స్వాగతిస్తున్నారు. ఎక్కడికి వెళ్ళినా పూల వర్షంతో స్వాగతిస్తూ అండగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామాంజనేయులరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ దూదేకుల మస్తాన్, టీడీపీ ప్రధాన కార్యదర్శి కుప్పల శ్రీనివాసులు, పట్టణ రైతు సంఘ అధ్యక్షులు కొమ్మిురెడ్డి శ్రీనివా సులరెడ్డి, మాజీ కౌన్సిలర్‌వలి, మట్టం వెం కటరెడ్డి, గజ్జల కొండ నాసర్‌రెడ్డి, ఆవుల శ్రీను, సాంబయ్య, శ్రీనివాసులు, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, పోలిరెడ్డి, లక్ష్మీరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారంలో పద్మశాలీలకు అన్యాయం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ జనాభా, ఓటర్లలో గణనీయ సంఖ్యలోవున్న పద్మశాలీలకు (చేనేత కార్మికులు) రాజ్యాధికారం కల్పించటంలో అన్యాయం జరుగుతోందని, పద్మశాలీల హక్కులను కాపాడేందుకు, రాజకీయాల్లో అవకాశాలు విస్తృతం చేసేందుకు మాలను విస్తృతం చేసి అన్ని రంగాల్లో పద్మశాలీలకు భాగస్వామ్యం కల్పించేదిశగా సంఘటితంగా కృషిచెయ్యాలని సమావేశంలో తీర్మానించారు. కాగా సంఘ కార్యదర్శిగా భారత జగన్, కోశాధికారిగా చెరుపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా గుడ్ల శిరీష, అల్లి రవిచందు, గాలి శ్రీను,



జగ్గయ్యపేట పద్మశాలీ సంఘ ప్రతినిధులు.

చైతన్యవంతులు కావాల్సివుందని పలువురు సంఘ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రాచీన శ్రీరంగనాయకస్వామి వారి దేవస్థానంలోగల సమావేశ మందిరంలో ఆదివారం కార్యనిర్వాహకులు సంగెపు రాజశేఖర్, పొట్టాబత్తిన రఘునాథ్, కుక్కడపు సురేష్‌ల ఆధ్వర్యంలో పాత్రికేయుడు, సంఘ నేత మెటికల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి కార్యవర్గాన్ని విస్తరించారు. ఈసందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో 20, 23 వార్డులు ఉన్నప్పుడు కనీసం నలుగురికి తక్కువ కాకుండా కౌన్సిలర్లుగా పద్మశాలీలకు అవకాశాలు కల్పించారన్నారు. ప్రస్తుతం వార్డుల సంఖ్య 31కి పెరిగినప్పటికీ మున్సిపల్ కౌన్సిల్‌లో ఒకేఒక్క పద్మశాలీ కౌన్సిలర్ ఉండటం విచారకరమన్నారు. అలాగే నిరుపేద పద్మశాలీ కుటుంబాలను ఓటుబ్యాంక్‌గా రాజకీయ పార్టీలు ఉపయోగించుకుంటున్నాయే గాని వారి సంక్షేమానికి ఎలాంటి సహాయ, సహకారాలు అందించటంలేదని విమర్శించారు. రాబోవు రోజుల్లో సంఘ పరమైన కార్యక్ర గంజి కొండ, సహాయ కార్యదర్శులుగా కర్నాటి రాజేశ్వరి, గోసిక శ్రీనివాసరావు, ముసిని హరి కృష్ణ, యలగందుల రాంకిరణ్, ఇరువై మంది సభ్యులను ఎన్నుకున్నారు. కమిటి గౌరవాధ్యక్షులుగా యేశాల సీతరామమూర్తి, కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు, భారత లక్ష్మీనారా యణ, రచ్చా రామారావు, సంగెపు వెంకన్న, గౌరవ సలహాదారులుగా యలదండి శ్రీనివాస రావు, అల్లి లక్ష్మీకిషోర్, వినీల, వల్లకాటి రాంబాబు, మెటికల శ్రీనివాసులను నియామకం చేసినట్లు అధ్యక్షులు చంద్రమౌళి వివరించారు.

# లోకేష్ పాదయాత్రకు టిడిపి నేతల సంఘీభావం

## రానున్న ఎన్నికల్లో ప్రకాశంలో అన్ని స్థానాలు గెలుస్తామని యువనేతకు స్పష్టీకరణ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు ఆదివారం సంఘీభావం తెలిపారు. సింగమల నియోజకవర్గంలో సాగుతున్న పాదయాత్రలో లోకేష్‌ను కలిసి అడుగులో అడుగేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమస్యలను, కార్యక్రమాలను యువనేత దృష్టికి తీసుకెళ్ళారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని, అన్ని జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్దఎత్తున పోరాటం సాగిస్తున్నామని యువనేత దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగెత్తి టీడీపీని అధికారంరలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. యువనేతతో జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు అడుగులో అడుగేసి కొంత దూరం నడిచారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దుశ్శాలువా కప్పి శ్రీవారి ప్రసాదాన్ని అంద జేశారు. పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగాలని ఆ భగవం తుడిని ప్రార్ధించానని దామచర్ల యువనేతకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ తాను చేపట్టిన పాదయాత్రకు రాష్ట్రంలో అనూహ్య స్పందన లభిస్తుందని, వేలాది మంది ప్రజలు తరలివచ్చి స్వాగతిస్తున్నారని అనడానికి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతే అర్ధమవుతుందని అన్నారు. అన్ని వర్గాలప్రజలను వంచించిన వైకాపా ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత కోల్పోయిందని ఎద్దేవ చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి రెండు దశాబ్దాలు వెనక్కి తీసుకెళ్ళారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని యువనేత స్పష్టం చేశారు. జిల్లా ఎమ్మెల్యేలు, ఇంఛార్జులు, నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.



అధికార పార్టీకి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రతి నియోజక వర్గంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి పార్టీని మరింత బలోపేతం చేయాలని యువనేత జిల్లా నాయకులను కోరారు. కొండపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయులు, పర్చూరు ఎమ్మె ల్యే ఏలూరి సాంబశివరావు, కనిగిరి మాజీ ఎమ్మె ల్యే ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు నియో జకవర్గ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూ రు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జి బీఎన్ విజయ్‌కుమార్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా కట్టె కాలేంత వరకు నిజాయితీగానే బతుకుతా..

## పేరూరు డ్యాంలో నీళ్లు ఉండడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు : ఆసరా కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో:** అధికారం ఉన్నంతకాలమూ పరిటాల కుటుంబం అభివృద్ధి చెందింది తప్పా నియోజకవర్గం అభివృద్ధి కాలేదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం రామగిరి, కనగానపల్లి మండలాల ఆసరా కార్యక్రమం పేరూరులో జరిగింది. ఎమ్మెల్యేతోపాటు ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి వేల ఎకరాలకు ఎదిగారు. ఈ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి. వారు అభివృద్ధి చెందారు తప్ప నియోజకవర్గం అభివృద్ధి చెందలేదన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి 26వేల ఓట్లు మెజార్టీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకునేందుకు గత నాలుగేళ్లుగా ప్రతి నిమిషం కష్టపడుతున్నా మీ అందరి ఆశీర్వాదం, భగవంతుడి దయ వల్ల అనేక కార్యక్రమాలు తీసుకొచ్చామన్నారు. పరిటాల కుటుంబం అధికారంలో ఉన్న 25 ఏళ్లు రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో అనేక దౌర్జన్యాలు, ఎన్నో హత్యలు, దోపిడీలు, మానభంగాలు జరిగాయి. నేను ఎమ్మెల్యే అయిన నాలుగేళ్లలో



మహిళలకు ఆసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

జగనన్న ఆశీర్వాదంతో ఎక్కడా దౌర్జన్యం, దుర్మార్గం, దోపిడి, అరాచకాలు లేకుండా శాంతి భద్రలను నిర్వహించగలిగామన్నారు. గత ప్రభుత్వంలో అనేక హామీలు ఇచ్చి చంద్రబాబు మోసం చేశారన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను గెలుసుకుని తీసుకొచ్చిన మేనిఫెస్టోలో అన్ని హామీలను జగనన్న అమలు చేశారన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత స్వయంగా అసెంబ్లీలోనే డ్వాక్రా రుణాలు మాఫీ చేయలేదని, చేసే ఆలోచన కూడా లేదని చెప్పారు. ఎన్నికల ముందు మాత్రం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామన్నారు. బంగారు రుణాలు మాఫీ చేస్తామన్నారు. రైతు రుణాలు మాఫీ చేస్తామని చెప్పారన్నారు. దివంగత ఎన్టీఆర్ నుంచి పార్టీని లాక్కున్న చంద్రబాబు వ్యాపార సంస్థగా మార్చేశారన్నారు. గత ప్రభుత్వంలో పరిటాల సునీత మంత్రిగా ఉన్నప్పుడు కానీ, పరిటాల రవీంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కానీ నియోజకవర్గానికి తాగునీటి పథకం తీసుకొద్దామని ఆలోచించలేదన్నారు. ఈ రోజు జగనన్న ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వ నిధులతో జల జీవన్‌మిషన్ ద్వారా రూ.110 కోట్లతో ఆరు మండలాల్లోనూ ప్రతి ఇంటికి తాగునీరు అందించే పథకాన్ని మంజూరు చేయించామన్నారు. పరిటాల సునీత మంత్రిగా ఉండి 1200 ఇళ్లు తీసుకొస్తే నేను 25వేల ఇళ్లు మంజూరు చేయించానన్నారు. లోకీ అదో పిల్లకాకి, పెద్దగా మాట్లాడుకోవాల్సిన పనిలేదు. ఆ రోజు మంత్రిగా ఉండి కూడా చేతకాలేదు. లోకీ నువ్వు మొగొడివైతే ఆ భూములు మీ వద్దే ఉన్నాయి. ఈ రోజైనా ఆ జాకీ కంపెనీ తీసుకురా, ఆ రోజు నువ్వు పరిశ్రమల మంత్రిగా ఉన్నావు, ఇక్కడ మహానటి మంత్రిగా ఉంది, నీ తండ్రిముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు 2015లో అనుమతులు ఇచ్చి జాకీ కంపెనీ ఎందుకు ఏర్పాటు కాలేదు. రూ.150 కోట్ల విలువైన భూములను కేవలం 3 కోట్లకే అప్పగించి, మూడేళ్లలో ఆ భూములు అమ్ముకునేలా జీవో ఇచ్చిన మీరు దొంగలా.. మేము దొంగలా..? లోకేష్.. నువ్వుజిల్లా దాటిపోయేలోపు ఓ ప్రకటన చేయి, జాకీకి కేటాయించిన 25 ఎకరాల భూమిని మాకు అప్పగించమని చెప్పు, 6వేల మంది అక్క చెల్లెమ్మలకు ఉపాధి కల్పించే పరిశ్రమ ఏర్పాటు చేసి చూపిస్తా.. నువ్వు నిజాయితీ పరుడైతే పరిశ్రమను తీసుకురా.. ఈ కార్యక్రమంలో మహిళలు మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీమాంధ్ర నుంచి బయల్దేరిన తొలి వందేభారత్ రైలు

## రైలును నడిపిన లోకో పైలెట్‌గా మస్తానయ్య సహాయ లోకో పైలెట్‌గా వెంకటేశ్వర్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఆదివారం నుంచి నూతన శకం ప్రారంభమైంది. భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ప్రవేశ పెడుతున్న స్వదేశీ అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ 12 రైలు సర్వీసు ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నుంచి సికింద్రాబాద్ పరుగులు తీసింది. రాయలసీమ నుంచి బయల్దేరిన తొలి వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట డిపోకు చెందిన రన్నింగ్ సిబ్బంది మస్తానయ్య, సీనియర్ సహాయలోకో పైలట్ వెంకటేశ్వర్లు, సిఎల్ఐ రాజ్‌కుమార్‌లతోపాటు, ట్రైన్ మేనేజర్ జివిపి రావు, టికెట్టు చెకింగ్ సిబ ంది అని, సెల్వీ, భారతీయ రమణమ్మలు విధులు నిర్వర్తించిన తొలి సిబ్బందిగా రైల్వే రికార్డు పుటల్లోకి ఎక్కారు, ఎనిమిది బోగీలుగల వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో మొత్తం 560 సీట్ల సామర్థ్యం గల ఈ రైలులో తొలి రోజు ఇంజిన్ వైపు నుంచి ప్రారంభమైన సి-7, 6బోగీల్లో 78 మంది చొప్పున, ఇ-1 బోగీలో 52 మ ంది, సి-5, 4, 3, 2 బోగీల్లో ఒక్కో బోగీలో 78 మందితోపాటు సి-1 బోగీలో-44 మంది చొప్పున మొత్తం ఎనిమిది బోగీలు గల తిరుపతి-సికింద్రాబాద్ వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం తొలి రోజు తిరుపతి నుంచి వారి వారి గమ్యస్థానాలకు బయల్దేరి మొత్తం ప్రయాణికులు 530 (94, 64) శాతం మంది వారివారి గమ్యస్థానాలకు వెళ్లారని రైల్వే వర్గాలు తెలిపాయి. తొలి రోజే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి సహా వాణిజ్య, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, ఉన్నత శ్రేణికి చెందిన వారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డిని, డిఆర్ఎం రమణారెడ్డి, వందేభారత్ రైలు విశిష్టతలను వివరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన రైల్వే డివిజనల్ ఉన్నతాధికారులు ప్రశాంత్‌కుమార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈడిగలకు చట్ట సభల్లో అవకాశం కల్పించాలి: బిసి రమేష్‌గౌడ్

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఈడిగ, గౌడలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని వైసీపీ బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్ కోరారు. నగరంలోని ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో రాయలసీమ ఈడిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాయలసీమ జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు దాటినా ఈడిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈడిగలకు అవకాశం కల్పించిన వారికే తమ మద్దతు ఇస్తామన్నారు. అదే విధంగా 45 ఏళ్లు నిండిన గీత కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని, బార్ అండ్ రెస్టారెంట్లలో 30 శాతం వాటా కల్పించాలని, ప్రతి నియోజకవర్గంలో నీరా కేఫ్ ఏర్పాటుకు ప్రభుత్వం చేయూతనందించాలని, ప్రతి జిల్లాలో క మ్యునిటీ భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పలు అంశాలపై చర్చిం చారు. కార్యక్రమంలో ఫోరం కన్వీనర్ నాగేంద్ర ప్రసాద్ గౌడ్, నాగభూషణం గౌడ్, ప్రభాకర్ గౌడ్‌లతోపాటు వైసీపీ నేతలు కెజె. కుమార్, బిజెపి నాయకులు కిరణ్ గౌడ్‌తోపాటు పలువురు నేతలు హాజరయ్యారు.



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిసి రమేష్‌గౌడ్

# ఎంపీ అభ్యర్థులపై పార్టీల కసరత్తు

## బరిలో నాయకులపై అంచనాలు!!

విజయనగరం, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :
ఎన్నికల సీజన్ మొదలైంది. రాజకీయ పార్టీలు అప్రమత్తమయ్యాయి. ఎవరికి వారు ఎప్పుడు ఎన్నికలు జరిగినా సిద్ధమేనంటూ ప్రకటనలు ఇస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో ఎం.పి స్థానంపై అన్ని పార్టీలు గురిపెట్టాయి. రాష్ట్ర రాజకీయాలతో పాటు జాతీయ రాజకీయాలపై కూడా పట్టుసారించాలన్న ఆసక్తి అన్ని పార్టీల్లో కనిపిస్తోంది. ఈ కారణంగానే ఈసారి ఎం.పి ఎన్నికలపై కూడా అన్ని రాజకీయపక్షాలు దృష్టిసారించాయి. ప్రధాన రాజకీయ పక్షాలైతే అభ్యర్థుల విషయంలో ఇప్పటికే కసరత్తు ప్రారంభించాయి. జిల్లాలో ఒక ఎం.పి స్థానం ఉంది. అది కూడా విజయనగరం లోక్‌సభస్థానమే. ఈ లోక్‌సభ స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి ఉంటుంది. అంటే ఏడు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్నట్లై ఒక ఎం.పి స్థానాన్ని కూడా సాధించాలన్న ఉత్సుకత అన్ని రాజకీయపక్షాల్లో కనిపిస్తోంది.

**అభ్యర్థులపై కసరత్తు :**

కాగా అన్ని రాజకీయ పక్షాలు ఇప్పటి నుండే ఎం.పి అభ్యర్థుల విషయంపై ప్రత్యేకంగా కసరత్తు ప్రారంభించాయి. ఈ విషయంలో ప్రధాన రాజకీయపక్షాలు కూడా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. ప్రధాన రాజకీయపక్షాలు ఎం.పి పదవిని ప్రతిష్టాత్మకంగా భావించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పకతప్పదు. ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ఆయా రాజకీయ పక్షాలకు సంబంధించి ఎవరు ఎం.పి పదవికి పోటీ చేస్తారన్న దానిపై ఊహాగానాలు జోరుగా సాగుతున్నాయి. దీని ప్రకారం అధికార పక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఈసారి మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను), ప్రస్తుత ఎం.పి బెల్లాన చంద్రశేఖర్‌లు అభ్యర్థి రేసులో ఉన్నారు. ప్రస్తుత ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావిస్తున్నారు. అదే జరిగితే మంత్రి బొత్స సత్యనారాయణ గాని, లేదంటే చిన్నశ్రీను గాని ఎం.పి పదవికి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఎం.పి స్థానం కూడా అధికార పక్షానికి అత్యంత కీలకమైంది. ఎందుకంటే రాష్ట్రంలో పాలనపై కేంద్రం ఆశీర్వాదం ఉండాలంటే రాష్ట్రంలో అత్యధిక ఎం.పి స్థానాలను పొందవలసి ఉంటుంది. ఈ లెక్కన విజయనగరం ఎం.పి స్థానం కైవసం చేసుకోవాలంటే ధీటైన అభ్యర్థి బరిలోకి దిగాలి. విపక్షమైన తెలుగుదేశం పార్టీ కూడా ఇదే కోణంలో ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ తరపున విజయనగరం ఎం.పి స్థానానికి బొబ్బిలికి చెందిన సుజయకృష్ణరంగారావు, కిమిడి కళావెంకటరావు, కంది చంద్రశేఖర్‌లు అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే వీరిలో సుజయకృష్ణరంగారావు లేదంటే కంది చంద్రశేఖర్‌లకు అవకాశం ఎక్కువగా ఉంది. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ ఒంటరిగా పోటీ చేయాలనుకుంటే విజయనగరం ఎం.పి స్థానం నుంచి బరిలోకి పాకలపాటి సన్యాసిరావు, లేదంటే రెడ్డి పావనికి అవకాశం ఉంది. అలాగే జనసేన పార్టీ నుంచి గురాన అయ్యలు లేదంటే లోకం మాధవి ఎం.పి అభ్యర్థిత్వానికి అవకాశం ఉంది.

**అవినాభావ సంబంధం :**

వాస్తవానికి ఎం.పి స్థానానికి, ఆ ఎం.పి స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలకి మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. రాజకీయంగా ఈ స్థానాన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ఎందుకంటే ఎం.పీగా పోటీ చేసే అభ్యర్థి తరుపున ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం చేయాలి. అలాగే ఆయా అసెంబ్లీ స్థానాల్లో ఎం.పి అభ్యర్థి ప్రచారం చేసేటప్పుడు ఆ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి తరపున కూడా పోటీ చేయాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇక్కడే క్రాస్ ఓటింగ్ కూడా జరుగుతుంది. అభ్యర్థులు కనుక సొంత గెలుపు చూసుకుంటే అది పార్టీ పుట్టి ముంచుతుంది. ఎం.పి అభ్యర్థి గనుక అసెంబ్లీ ఓటు మీకు నచ్చిన వారికి వేసుకోండి, నాకు మాత్రం ఓటు వేయించండి అంటే పార్టీ ఉనికికే ప్రమాదం. అలాగే అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థి ఎం.పి విషయంలో మీకు నచ్చిన వారికి ఓటేసి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండని లోపాయికారిగా ప్రచారం చేసినా ప్రమాదమే. కాబట్టి అసెంబ్లీ అభ్యర్థి, ఎం.పి అభ్యర్థి ఒకే మాదిరిగా సహకరించుకోవాల్సి ఉంటుంది. అందుకనే ఒకవేళ ఎం.పి, ఎమ్మెల్యే ఎన్నికలు ఒకేసారి జరిగితే మాత్రం అన్ని రాజకీయ పక్షాలు అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సామే. ఎం.పి, ఎమ్మెల్యే అభ్యర్థులు మధ్య సఖ్యత, సహకారం ఉన్నవారినే ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానిపక్షంలో క్రాస్‌ఓటింగ్ పార్టీ కొంప ముంచుతుంది. ఏదిఏమైనప్పటికీ ఎం.పి స్థానాన్ని కూడా పార్టీలు ప్రాధాన్యతగా చూస్తుండటంతో అభ్యర్థుల విషయంలో కూడా ఆచితూచి అడుగేయాల్సిన పరిస్థితి నెలకొంది. మారుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో పొత్తుల ప్రభావం కూడా అభ్యర్థుల ఎంపికపై ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అదే జరిగితే మొత్తం ముఖచిత్రమే మారిపోతుంది. ఏదిఏమైనప్పటికీ ఎం.పి స్థానం ఎవరిది అన్నది నిగ్గుతేల్చాల్సింది ఓటర్లే.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 10 ఏప్రిల్ 2023

# సమాజానికి తరగని ఆస్తి విద్యే

## తొండ్రంగి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి బొత్స




గరివిడి, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :
బాలల భవిష్యత్తు బాగుంటేనే దేశం బాగుంటుందని, విద్యే తరగని ఆస్తి అని భావించిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా రంగానికి నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొ న్నారు. అమ్మఒడి, విద్యా కానుక ద్వారా బాలలకు కార్పొరేట్ విద్య నందించడమే కాకుండా, రక్తహీనత లేకుండా చూడాలని మధ్యాహ్న భోజనంలో రాగి జావను కూడా మెనూగా చేర్చారన్నారు. ఏ పథకానికి లంచాలు లేవు, దళారీలు లేవు, పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇలాంటి ప్రబుత్వం మళ్ళీ వస్తే రాష్ట్రం బాగుంటాదని, మన ఊరుతో పాటు ప్రతి కుటుంభం బాగుంటుందన్నారు. గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, 17.50 లక్షలతో నిర్మించిన వై.ఎస్.ఆర్.హెల్త్ క్లినిక్‌ను ఆదివారం మంత్రి బొత్స ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం వారి తల్లి తండ్రుల కన్నా ముఖ్య మంత్రి ఎక్కువగా ఆలోచిస్తున్నారని తెలిపారు. మన బడి నాడు-నేడు క్రింద 14 లక్షలతో తొండ్రంగి జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో గ్రామానికి 7 కోట్ల 80 లక్షల రూపాయలను పలు సంక్షేమ పేదల కోసం ఖర్చు చేశామని తెలిపారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడైనా లబ్ది జరిగిందా అని ప్రశ్నించారు. గ్రామంలో 409 పింఛన్లను అందిస్తున్నామని, అర్హత ఉండి అందని వారుంటే వారికీ ఇస్తామన్నారు. ఇంటింటికీ కుళాయిని అందించడం జరిగిందని, ఇంకనూ మిగిలిపోయిన పనులను చేసి చూపిస్తామ న్నారు. గడప గడపకు వస్తున్నామని, ఎవరికి ఏమేమి పథకాలు అందించామో తెలియజేస్తామని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే తెలియజేయాలన్నారు. ప్రతి కుటుంభం తలెత్తుకొని గౌరవంగా బ్రతికేలా ప్రభుత్వం చూస్తుందని, గ్రామస్థలందరూ ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, దీవెనలు అందించి జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, అన్ని వేళలా అందరికి అందుబాటులో ఉంటున్నామన్నారు. గడప గడపకు వస్తున్నామని, అందరితో మాట్లాడు తామని, దీవించాలన్నారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వం అన్నారు. విత్తు నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. నాలుగేళ్లలో 13 కోట్ల నిధులతో పంచాయతి అభివృద్ధి జరిగిందన్నారు. ఇకపై ఎం.ఆర్.ఓ, ఎం.పి.డి.ఓ.కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామంలోనే ఉండి సచివాలయం ద్వారానే సేవలన్నింటిని పొందవచ్చన్నారు. ఈ కార్యక్ర మంలో డి.ఆర్.ఓ.గణపతి రావు, ఆర్.డి.ఓ అపారావు, తహశీల్దార్ తాడ్డి గోవింద్, ఎం.పి.డి.ఓ భాస్కర రావు, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డా. అశోక్ కుమార్, డి.ఎం.హెహెచ్.ఓ డా.రమణ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, ఇంజనీరింగ్ అధికారులు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం

## - ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



నెల్లిమర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :
రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన సిఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డితోనే సాధ్యమని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. మండలంలోని అలుగోలులో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ఆయన ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం సమకూర్చిన బ్యాగ్‌లను, కరపత్రాలను గ్రామంలోని బూత్ కన్వీనర్‌లకు, సచివాలయాల కన్వీనర్‌లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే ప్రజలకు అందుతున్న సంక్షేమ పథాకాలపై ఆరా తీశారు. సంతృప్త స్థాయిని తెలుసుకున్నారు. లబ్దిదారుల ఇళ్ల గోడలపైన జగన్ చిత్రంతో ముద్రించిన స్టిక్కర్లను తన చేతులతో స్వంతంగా అతికించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బడ్డుకొండ మాట్లాడుతూ రాష్ట్రంలో నవ రత్నాల పేరిట అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో ఆర్థిక స్థాయి పెరిగిందన్నారు. సిఎం జగన్ అమలు చేస్తున్న కార్యక్రమాలు మరే రాష్ట్రంలోనూ అమలుకావడం లేదని స్పష్టం చేశారు. మళ్లీ జగన్‌మోహనరెడ్డికే ఓటు వేసి అధికారం అప్పగిస్తే రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఈ కార్యక్రమం అలుగోలుతో పాటు జోగిరాజుపేట, బొప్పడాం గ్రామాల్లో కూడా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి, జెసిఎస్ మండల కన్వీనర్ గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు సారికి వైకుంఠంనాయుడు, పతివాడ సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అలుగోలు బంగారమ్మ, మత్స శ్రీనివాస గోవింద నాయుడు, అంబల్ల కిరణ్‌కుమార్, బొప్పడాం ఎంపీటీసి బొంతు పురుషోత్తంనాయుడు, సంచాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు : డాక్టర్ మీనాక్షి



సాలూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :
సాలూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వా సుపత్రిలో మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమంలో భాగంగా స్త్రీల ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు డాక్టర్ మీనాక్షి, మెడికల్ సిబ్బంది నిర్వహించారు. ఆదివారం ఉదయం స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో దగ్గరుండి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ మీనాక్షి మాట్లాడుతూ ప్రస్తుత స మాజంలో చాలామంది స్త్రీలు గైనికో ప్రోబ్లంతో బాధ పడుతున్నారని, బయటికి చెప్పకుండా ఆవేదన చెందుతున్నారన్నారు. ఆసుపత్రికి వెళ్లకుండా నిర్లక్ష్యం చేయడంతో చాలా ప్రమాదం అన్నారు. అందువల్ల అలాంటి వారి కోసం ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నామని తెలియజేశారు. అంతే కాకుండా మహిళలకు బ్రస్టు క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ మీద అవగాహన కల్పించారు. ప్రముఖ సీనియర్ డాక్టర్ గనేశ్వర రావు, వికాష్ తరంగిణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ



కురుపాం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :
మండలంలో ఈస్టర్ పండగ సందర్భంగా క్రైస్తవులు ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం కురుపాం గుడ్ సమారిటన్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ పి.జీవన్ కుమార్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా పునరుద్ధ రణ ఆరాధన (ఈస్టర్ పండగ ప్రత్యేక ప్రార్థన) చేశారు. ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే దినన్నా మరణించి తిరిగి మూడు దినాలు తర్వాత లేవడంతో ఈస్టర్ పండగను క్రైస్తవ విశ్వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా క్రైస్తవ విశ్వాసులను ఉద్దేశించి పునరుద్ధరణ ఆరాధన ప్రాముఖ్యతను పాస్టర్ రెవరెండ్ పి.జీవన్ సంఘ విశ్వాసులకు బోధించారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ పెద్దలు దినక జాన్, దినక రాజరత్నం, దినక ప్రదీప్, దినక జయకుమార్, కోట సుందర్ సుదర్శన్, కోట ఈశ్వరరావు, డి.మజ్జిబాబు, కె.రత్నమ్మ, యవ్వనస్తులు సండే స్కూల్ పిల్లలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జొన్నవలసలో గడపగడపకు వైసీపీ ప్రభుత్వం



విజయనగరం రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:
విజయనగరం మండలం జొన్నవలసలో ఆదివారం గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి సూచనలతో జెడ్పీటీసీ కెల్ల శ్రీనువాస రావు ఆధ్వర్యంలో గడపగడపకు కార్యక్రమం భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేశారు. సర్పంచ్ కంది రమాదేవి, ఉప సర్పంచ్ లెంక అప్పారావు, వైసిపి నాయకులు కంది గణపతి, గృహసారథులు, కన్వీనర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

## - అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన కోలగట్ల



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :
నగరపాలక సంస్థ పరిధి 35, 37 డివిజన్లలో సుమారు రూ. 25 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతి దేవి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. వీటి అగ్రహారంలోని రెడ్డి వీధి, గణేష్ నగర్, బిసి కాలనీ ప్రాంతాల్లో సిసి రహదారులు, కాలువలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, డాక్టర్ వీఎస్ ప్రసాద్, బాల బ్రహ్మారెడ్డి, కుమ్మరిగంటి శ్రీనివాస్, కార్పొరేటర్లు చందక శ్రీను, ఆర్కే తదితరులు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి హయాంలోనే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. సీసీ రహదారులు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొద్ది రోజుల్లోనే పూర్తి చేసి ప్రారంభించడం అరుదైన విషయమన్నారు. చెప్పి వెళ్లడమే కాదు.. చేసి చూపిస్తా అని నిరూపించిన ఏకైక నాయకుడు కోలగట్ల అని అన్నారు. మాకు పనులు చేసే నాయకుడు కావాలని తెలిపారు. ప్రజలతోపాటు కార్యకర్తలకు కూడా కోలగట్ల వీరభద్రస్వామి అంటే ఒక భరోసా అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆ భరోసా లేదన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా కోలగట్ల నే గెలిపించి, జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నిత్యం ప్రజలతో మమేకమవుతూ,. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాత్రాజు కృష్ణ, పార్టీ నాయకులు గోవింద్, రాధారాణి, వర్రి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్

# ఈసీ మెంబర్‌గా సి.హెచ్.వేణుగోపాల్ రావు



విజయనగరంటౌన్, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :
చిత్తూరులో జరిగిన రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎలక్షన్స్‌లో విజయనగరం జిల్లా ఒలింపిక్ అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వేణు గోపాలరావు ఏకాగ్రవంగా రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా ఎన్నిక య్యారని విజయనగరం జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు గురాన అయ్యలు తెలిపారు. చిత్తూరులో ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎలక్షన్స్ జరిగాయి. అధ్యక్షులుగా ఆర్.కె.పురుషోత్తంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఈసీ మెంబర్‌గా సి.హెచ్.వేణుగోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల విజయనగరం జిల్లా అధ్యక్షులు గురాన అయ్యలు హర్షం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అకాల వర్షంతో ఇబ్బంది పడుతున్న రైతన్న



పాచిపెంట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :
అరుగాలం శ్రమించి పండించే మొక్కజొన్న పంట అకాల వర్షాల వల్ల దెబ్బ తింటోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఆదివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షం వల్ల మొక్కజొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో గత పది రోజుల నుంచి ఏదో ఒక సమయంలో ప్రతిరోజు వర్షం కురవడం వల్ల ఎండబెట్టిన మొక్కజొన్న కంకిలు తడిచిపోవడంతో మొక్కజొన్న రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. పంట గత ఏడాది కంటే ఈ ఏడాది రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. మొక్కజొన్న రైతులకు ఈ అకాల వర్షాలు వల్ల చేతికొచ్చిన పంట నేలపాలవుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

# మల్లమ్మ చెరువులో అక్రమ కట్టడాలు



రాజాం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :
రాజాం పట్టణ పరిధిలో ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక భాగంలో ఉన్న మల్లమ్మ చెరువులో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఇలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు గాని, రెవెన్యూ అధికారులు గాని, కనీసం చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులకు కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికుల మండిపడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చెరువులను అన్యాక్రాంతులకు గురికాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామాల్లో జగనన్న నువ్వే మా భవిష్యత్ కార్యక్రమం



తెర్లాం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :
మండలంలో ఆదివారం పెరుమాలి, కాగాం, లోచర్ల, పూనువలస తదితర గ్రామాల్లో గృహ సారదులు, మండల జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్‌లు ఇంటి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి గల తేడాలు, అభివృద్ధి గురించి 15 నుంచి 20 నిముషాలు ఒక్కో ఇంటి వద్ద ఉండి సంక్షేమ పథకాలపై ప్రచారాలు చేశారు. ఈసందర్భంగా లోచర్ల సచివాలయపరిధిలో జడ్పీటీసీ గర్భాపు లూర్దు ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొని ఈ ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిదన్నారు. మరల రానున్న ఎన్నికల్లో జగన్న నే ముఖ్యమంత్రి ని చేద్దా మన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ ప్రతి నిది గర్భాపు రామారావు, లోచర్ల మాజీ సర్పంచ్ మఠ్రపు చిన్నం నాయుడు, వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్ పార్టీ అజెండా

## - జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



గుర్ల, ఏప్రిల్ 9 (ప్రభాత వార్త) :
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కెల్ల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేశారు. ప్రతి గడపలో జగనే మాకు మళ్లీ సీఎంగా కావాలని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మాకు అందిస్తూ ఉండాలని ప్రజల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణ రాజు (పులి రాజు), జడ్పీటీసీ శీర అప్పల నాయుడు, ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జిల్లా పశుసంవర్ధక చైర్మన్ బెల్లానా బంగారునాయుడు, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ కెల్ల సురేష్, ప్రజాప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి విజయ కనకదుర్గ వార్షిక వేడుకలు



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :
నగరంలోని మయూరి జంక్షన్ నాగోజిపేటలో విజయ కనకదుర్గ అమ్మవారి 23వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నుంచి 12వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు సిడగం సంతోష్ కుమార్ తెలిపారు. వార్షికోత్సవ వేడుకలు సంబం ధించిన వివరాలను ఆదివారం సాయంత్రం వెల్లడించారు. 10వ తేదీన విగ్నేశ్వర పూజ, దీపారాధన దీక్షా దారణం, కలశస్థాపన వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 11వ తేదీన ప్రార్ధన కాలర్చనం, మూల మంత్ర జపం, లక్ష్మీ గణపతి హోమం, చండీ హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 12వ తేదీన నారికేల అభిషేకాలు, పంచామృత అభిషేకం, అర్చనలు, పూజలు చతుర్వే సస్థి వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని విజయనగరం భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సిడగం రమణ, కుమారి దంపతులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

## ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



**గజపతినగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు తమ ప్రభుత్వం అందజేస్తున్నదని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పాత బగ్గాం గ్రామ సచివాలయం పరిధిలోగల బంగారమ్మపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే, తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, జెసిఎస్ చైర్మన్ కనకల సుబ్రహ్మణ్యం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, పల్లి సంజీవరావు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, మండల లక్ష్మనాయుడు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసినా పగడాలమ్మ జాతర మహోత్సవాలు



**సంతకవిటి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** మండలంలో జవాంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీశ్రీ పగడాలమ్మ 21వ జాతర మహోత్సవాలు ఆది వారం అత్యంత వైభవంగా మూగిశాయి. ఉత్త రాంధ్ర భక్తుల ఇలవేల్పు, కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ పగడా లమ్మ జాతర మహోత్సవాలకు నాలుగు ఉమ్మడి జిల్లాలకు చెందిన భక్తులతో పాటు హైదరాబాద్ నుంచి వేల మంది భక్తులు తరలివచ్చారు. సంతకవిటి పోలీసులు, ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లతో భక్తుల ఆనందం వ్యక్తం చేశారు. భక్తులంతా తల్లిని కొలుచుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ఇష్టపడి ఇష్టమైన ఆదివారం రోజున కోళ్లు, గొర్రెలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ సర్పంచ్ బోనాల ప్రసాదు, మాజీ సర్పంచ్‌లు కె.రామకృష్ణ నాయుడు, కన్నీరు రామకృష్ణమూర్తి, కర్నేని వెంకటరమణ, డోల జగన్నాథం, నారాయణరావు మాస్టర్ పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.

# వాలీబాల్ విజేత రాజమండ్రి జట్టు

**సంతకవిటి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

శ్రీ శ్రీ పగడాలమ్మ జాతర సంద ర్భంగా రెండు రోజులపాటు జరిగిన ఉత్తరాంధ్ర వాలీబాల్ సెట్ విజేతగా రాజ మండ్రి జట్టు గెలిచింది ఈ పోటీల్లో 24 జట్లు పాల్గొనగా ఫైనల్ కు సెమీ ఫైనల్ లో నాలుగుజట్లు నిలిచాయి. నాలుగు చెట్లు మీద జరిగిన హోరాహోరీల్లో పోటీలు రాజమండ్రి జట్టు విజయం సాధించింది. రాజమండ్రి జట్టు ప్రథమ స్థానం సాధించగా జవాం జట్టు రెండో స్థానం సాధించింది. మూడో స్థానంలో సంతకవిటి జట్టు, నాలుగో స్థానంలో వీరఘట్టం జట్టు నిలిచాయి. వీరికి ఆలయ కమిటీ నిర్వహకులు ప్రథమ, ద్వితీయ, తృతీయ జట్లు బహుమతి సాధించిన వారికి వరుసుగా 15,000, 10,000, 5,000 అందజేశారు.

# మా భవిష్యత్తు కార్యక్రమానికి మంచి ప్రజాధరణ

## – ఎంపీపీ కె.దీనమయ్య



**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 9 ప్రభాత్తవార్త :** జగనన్నే మా భవిష్యత్ కార్యక్ర మానికి అన్ని గ్రామాల్లో నుంచి మంచి ప్రజాధారణ లభిస్తోందని గుమ్మలక్ష్మీపురం ఎంపీపీ కె.దీనమయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆయన మండలం లోని రెళ్ల, దుమ్మంగి, ఇరిడి పంచాయతీలో శని వారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్ర మాన్ని ప్రారంభించిన సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీలో పై కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్లు, గృహసారుదులు, వాలంటీర్లు పాల్గొని జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా తొలి రోజు మండల కేంద్రమైన ఎల్విన్‌పేట గుమ్మలక్ష్మీపురం గ్రామాల్లోని కన్వీనర్లు, గృహసారదులు వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును, అమలవుతున్న పద్ధతిపై లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈనేపథ్యంలో ప్రతి ఇంటికి కరపత్రాలు అంటించి వారి మొబైల్ ఫోన్లోకు స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో ఎల్విన్‌పేట గ్రామ సర్పంచ్ ఆర్.ఎస్.చైతన్య స్రవంతి,సచివాలయ కన్వీనర్లు కంచర్ల సూర్యప్రకాష్ ,బి.చంద్రమ్మ,ఎ.సంగమేష్, బి.అగ్గన్న పాల్గొన్నారు. అదేవిధంగా గుమ్మలక్ష్మీపురంలోని సచివాలయ కన్వీనర్లు జిన్నాన్న వెంకటరావు, రెడ్డి రాజేశ్వరి, జి.కృష్ణ, గృహసారదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహన్ని నింపుతున్న యువనేత గొంపకృష్ణ



**శృంగవరపుకోట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ శ్రేణుల్లో నియోజకవర్గ టీడీపీపార్టీ యువ నేత గొంపక్రిష్ణ కొత్త ఉత్సాహన్ని నింపు తున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో టీడీపీపార్టీ ప్రచార కార్యక్రమాలను గొంపక్రిష్ణ ఉధృతం చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ పార్టీకు సంబంధించి మూడు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడంతో రాష్ట్ర నలుమూలల టీడీపీపార్టీ శ్రేణులలో కొత్త రక్తం ఎక్కింది. దీంతో వైసీపీపార్టీకు ముచ్చెమటలు పడుతున్నట్లు తెలుస్తుంది. ఇక రాష్ట్ర నలుమూలల నుంచి టీడీపీపార్టీ కార్యక్రమాలు జోరందు కున్నాయి. వైసీపీ ప్రచార కార్యక్రమాలకు ధీటుగా తిప్పి కోట్టేందుకు టీడీపీపార్టీ ప్రచార కార్యక్ర మాలను నిర్వహించేందుకు ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు సిద్ధం చేస్తునట్లు అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ ఎస్.కోట నియోజక వర్గంలో పార్టీ ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు నడుబిగించినట్లు తెలుస్తుంది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా టీడీపీపార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవి గెలుపుకు నియోజకవర్గంలో విశృతంగా తనవంతు ప్రచార కార్యక్రమాలను నిర్వహించి కృషి చేసిన గొంపక్రిష్ణ ఇక నియోజకవర్గ టీడీపీపార్టీ బలోపేతానికి ప్రచార కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే నియోజక వర్గంలో విశృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించిన గొంపక్రిష్ణ గత రెండు రోజులుగా ఎస్.కోట మండలంలో ఆయన జోరుపెంచారు. టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు ప్రతీష్టాత్మకంగా ప్రారంభించిన “ఇదేంఖర్మ మనరాష్టానికి”అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు విశృతంగా ప్రచార కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.మొత్తం మీద యువనేత గొంపక్రిష్ణ టిడిపిపార్టీ ప్రచార కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు నియోజకవర్గంలోని ప్రచార కార్యక్రమాల్లో పూర్తిగా నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తుంది.మొత్తం మీద గొంపక్రిష్ణ ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ పటిష్టత కోసం తనదైన శైలిలో కృషి చేస్తున్నారని తెలుస్తోంది.ఏది ఏమైనా గొంపక్రిష్ణ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో టీడీపీపార్టీ శ్రేణులలో కొత్త ఉత్సాహన్ని నింపుతున్నట్లు ఆపార్టీ శ్రేణులే చెబుతున్నారు.

# మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



**రామభద్రపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్ర మంలో ఆదివారం సిస్టు సీతారాపురం గ్రామం లో కర్రోతు అశోక్ ఆధ్వర్యంలో, ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ గౌరి నాయుడు, సర్పంచ్ సిస్టు సత్యనారాయణ, కన్వినర్ కర్రోత్ మోహన రావు, వాలంటీర్‌లు, గృహసారదలు, వైస్సార్ సిపి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అవనాపు సూరిబాబు వర్ధంతి

## మొక్కలు పంపిణీ చేసిన అవనాపు విక్రమ్, భావన దంపతులు



**విజయనగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆద్యులు, వ్యవస్థాపక నాయకులు, విజయనగరం మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత అవనాపు సూరిబాబు 11వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఆదివారం కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. సూరిబాబు తనయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్, ఉమ్మడి జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అవనాపు యువసేన, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దివంగత నేతకు ఘన నివాళులు అర్పించారు. ముందుగా అవనాపు సూరిబాబు చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి, పూలమాలలు వేశారు. సూరన్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ, తమ తండ్రి ఆశీస్సులతో సమాజంలో గౌరవంగా బతకగలుగుతున్నామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ప్రతి వర్ధంతికి సేవా, సహాయ కార్యక్రమాలు చేస్తున్నామని, ఈ వర్ధంతికి విజయనగరంలోని జొన్నగుడ్డి రామాలయానికి 50 వేల రూపాయల విరాళం అందజేశామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ వర్ధంతి కార్యక్రమంలో మొక్కలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. తమ తండ్రి స్వర్గస్తులైన తరువాత ఆయన అనుచరులు, పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు తమతోపాటే ఉంటూ తమ కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తమకు ఎంతో సంతోషదాయకమన్నారు, వారు మాపై చూపిస్తున్న అభిమానం మరువలేనిదన్నారు. డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ తన మావయ్య ఆశయాలకు అను గుణంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా స్పందిస్తున్నామన్నారు. గోగ్రీన్ సేవ్ ఎర్త్ సేవ్ లైఫ్ నినాదంతో పర్యావరణ హితం కోరి అభిమాను లకు, కార్యకర్తలకు మొక్కలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అవనాపు సూరిబాబు మంచి వ్యక్తిత్వాన్ని, సేవా గుణాన్ని, ఆయనతో పంచుకున్న అనుభూతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాళ్ళ గౌరీశంకర్ గారు, నెల్లిమర్ల మున్సిపల్ వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, బొబ్బిలి మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ రియాజ్ ఖాన్,రామశింగు ప్రసాద్, దుక్క లక్ష్మి,గుంప అప్పలరాజు, జి.కృష్ణంరాజు, వంకర గురుమూర్తి, యర్రంశెట్టి రఘు, యర్రంశెట్టి పైడిరాజు (వాలి), సోము రాజేంద్రప్రసాద్, యర్రంశెట్టి శ్రీనివాస్, యర్రంశెట్టి రమణమూర్తి, సాధు కృష్ణ, గాడు భాను, సంకురుబుక్త నగేష్, ఏర్నింటి నర్సింగరావు, ముని లక్ష్మణరావు, బలివాడ రమణ, గలావెల్లి గోపి, మద్దిల అప్పలనాయుడు, కనకల మురళి, కంటుబుక్త చంటి, రాయిన శ్రీను, అవనాపు శ్రీను, బొండపల్లి ఉదయ్, డీసీఎంఎస్ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అవనాపు అభిమానులు పాల్గొన్నారు.

# 80 మందికి ఉచితంగా గుంజి కిడ్స్ పంపిణీ



**బాడంగి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** 80 మందికి ఉచితంగా గుంజి కిడ్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. మండలంలో గల ఎరుకులపాక గ్రామంలో ఆదివారం దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గుంజి సహకారంతో 80 మందికి కిట్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో గల కాలువలను మరియు రోడ్లను పరిశుభ్రం చేసి అనంతరము దేవాలయం చుట్టూ ఉన్న చెత్తను వీరు తొలగించడం జరిగింది. గ్రామాన్ని పారిశుధ్యంపై ప్రతి ఒక్కరు తమ వంతుగా శుభ్రంగా ఉంచుకోవాలని దీక్ష మహిళలకు సొసైటీ సెక్రటరీ ఎల్ శాంతిగ్రామస్తులకు పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీటీసీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కార్యక్రమం దీక్ష మహిళలకు సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు తమవంతు సహకారంగా గ్రామస్తులకు గుంజి కిట్లును పంపిణీ చేయడం జరిగిందని పాలవలస గౌరీ అన్నారు. ఈ కార్యక్రమంలో దీక్ష సిబ్బంది లక్ష్మి శ్రీరామమూర్తి ఎరుకులపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రేషన్ ఇవ్వలేని ప్రభుత్వం : సంధ్యారాణి



**సాలూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** సాలూరు మండలంలో గిరి శిఖర గ్రామాలైన కొదమ, పంచాయతీలో ఐదు గిరిజన గ్రామాలకు మార్చి నెలకు సంబంధించి బియ్యం ఇప్పటివరకు ఇవ్వ లేదని, మాసికవలస, ఎం చింతలవలస, మొనంగి తదితర ఐదు గ్రామాల గిరిజనులకు గత మార్చి నెల బియ్యం ఇప్పటివరకు ఇవ్వకపోతే గిరిజనులు ఏం తిని బతుకుతారని టిడిపి పోలీస్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆ గ్రామాలలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తక్షణమే ఈ ఐదు గిరిజన గ్రామాలకు రేషన్ అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తు న నిరసనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గిరిజనులపై ప్రభుత్వానికి ఎందుకంత వివక్ష, గిరిజనుల ఓట్లతో గెలిచి గిరిజనులను మోసం చేస్తున్న ఈ జగన్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పటానికి గిరిజనులు సిద్ధంగా ఉన్నారన్నారు. గిరిజన నాయకులు కోట లక్ష్మణదొర, బేటుకూరి రామన్నదొర, దొర లక్ష్మణ, అక్యాన తిరుపతి రావు, కసినబోయన వెంకట రమణ, డొంక అన్నపూర్ణమ్మ, కనకలింగేశ్వరరావు, వీరయ్య, రాము, చిన్న, దామోదర కృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ మ్యాపింగ్‌తోనే పక్కా ఓటర్ల జాబితా సాధ్యం

## – టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ‘హౌస్ మ్యాపింగ్‘ పక్కా ఓటర్ల జాబితా తయారీకి దోహదపడుతుందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ గేదెల రాజారావు అన్నారు. మండలంలోని ఒమ్మి, సారి పల్లి, టొంపలపేట, తంగుడుబిల్లి గ్రామా ల్లో రాజారావు ఆధ్వర్యంలో ఆదివారం హౌస్ మ్యాపింగ్, ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ పక్కా ఓటర్ల జాబితా తయారీలో భాగంగా తమ పార్టీ అధిష్టానం రూపొందించిన యాప్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ప్రతి ఇంటిని మౌస్ మ్యాపింగ్ చేయడం వల్ల ఆ ఇంటిలో ఉన్న ఓటర్ల వివరాలు వెల్లడవుతున్నాయని, మరణించిన ఓటర్లను తాము యాప్‌లో పొందుపరుస్తున్నామని, అలాగే ఓటరు వయసు అర్హత ఉండి, ఓటరుగా నమోదు కాని వివరాలను కూడా అప్‌లోడ్ చేస్తున్నామని వివరించారు. దీని ద్వారా తమ పార్టీ అధిష్టానం ఎన్నికల కమిషన్‌కు, రెవెన్యూ అధికారులకు చేర్పులు, తొలగింపులకు సంబంధించి నివేదిక అందజేస్తుందని రాజారావు వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు,మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, పార్టీ నాయకులు గురాన అసిరినాయుడు, చక్రధర్, కలిశెట్టి సీతారామ్,చందక చిన్నంనాయుడు,రెడ్డి నారాయణరావు, అంబళ్ల రమణ,బోనుమహంతి ఆదినారాయణ, సారిపల్లి బాబూరావు, సారిపల్లి వెంకటరావు, గోపాలమూర్తి,కురిమినేని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులు త్రాగు నీటి సరఫరాకు అంతరాయం

## – ఈఈ కె.శ్రీనివాసరావు

**విజయనగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

తాటిపూడి గ్రావిటీ పైప్‌లైన్ వద్ద లీకేజీల మరమ్మత్తు కారణంగా 9, 10 తేదీలలో 17 నుండి 47 డివిజన్ల పరిధిలో నీటి పంపిణీ అంతరాయం ఏర్పడుతుందని ఈఈ కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ నుండి యధావిధిగా ఆయా డివిజన్లకు నీటి పంపిణీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి!



**పార్వతీపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** వేసవి జాగ్రత్తలు తప్పనిసరని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలో గ్రామా లను సందర్శించి వేసవికాలంలో ప్రబలే అనారోగ్య లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుందని ముఖ్యంగా వృత్తిరీత్యా బయట ప్రాంతాల్లో ,ఎండలో పనిచేసే వారికి మరింతగా ప్రభావం చూపుతుందని సరైన ముందస్తు జాగ్రతలు తీసుకోలేదో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని ఆయన అన్నారు. వడదెబ్బకు గురయ్యేటప్పుడు చర్మం పొడి బారడం, తలనొప్పి, వికారం, స్పృహ కోల్పోవడం సంభవిస్తాయని ఇలాంటప్పుడు గురైన వ్యక్తిని వెంటనే దగ్గర ఉన్న నీడ ప్రాంతంలో ఉంచి,తడి గుడ్డతో శరీరం తుడ వాలని, గాలి తగిలేలా చూడాలని,స్పృహ లో ఉన్నప్పుడు మాత్రమే నీరు ఇవ్వాలని సూచించారు. తదుపరి ఒఆర్ఎస్ ద్రావణం ఇచ్చి తీవ్రతను బట్టి దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో చేర్చాలన్నారు. వృత్తి రీత్యా గానీ, ఏదైనా పనిమీద బయటకు వెళ్ళేముందు నీరు,మజ్జిగ,నిమ్మరసం తదితర ద్రావణాలను తాగాలని,అదేవిధంగా నీరు వెంట తీసుకువెళ్లాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం 11.30 గంటల మధ్య బయట తిరగరాదని సూచించారు. లేత రంగు దుస్తులు ధరించాలని ఇవి ఉష్ణోగ్రతలను తక్కువగా గ్రహిస్తాయని, టోపీ లేదా గొడుగు ఉంచుకోవాలని, దాహం వేసే వరకు వేచి ఉండకూడదని ఎప్పటికప్పుడు నీరు,మజ్జిగ, నిమ్మరసం, బార్లీ మొదలగు ద్రావణాలను ఇంటిలో అందుబాటులో ఉంచుకుని తాగాలని తద్వారా డీ హైడ్రేషన్ కు గురికాకుండా ఉంటామని, మూత్రం పసుపు రంగులో ఉంటే డీహైడ్రేషన్‌కు సూచన కావచ్చన్నారు. సాధ్యమైనంత వరకు నీటి శాతం సమృద్ధిగా లభించే ఆహారం తీసుకోవాలని, ఎక్కువగా దాహార్తిని కలిగించే ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు. చిన్న పిల్లలు,వృద్ధులు, గర్భిణీల పట్ల మరింత జాగ్రత్త తీసుకోవాలని, ఇంటి నివాసాల్లో గాలి బాగా తగిలేలా చూసుకోవాలని అన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలియ జేస్తూ అక్కడ కొంత మందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని, ఓఆర్ఎస్ జింక్ కార్నర్‌లను ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందికి డిఐఒ జగన్మోహనరావు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జయగౌడ్, దుర్గాప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకానికి వెలుగులు చూపిన రారాజు జీసస్



**విజయనగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** యేసు సిలువ మరణం మానవాళి పాప విమోచనానికి దోహదపడిందని, పాపులను పునీతులను గావించేందుకు క్రీస్తు శిక్ష అనుభవించారని రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. యేసు ప్రేమాలయం నిర్వా హకులు పాస్టర్ అలజంగి రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం క్రీస్తు పునరుద్ధారణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకానికి వెలుగులు చూపిన రారాజు జీసస్ అని, ప్రజలందరికీ పాపాల నుండి కాపాడే లోక రక్షకుడు ఏసు అని అన్నారు. ఆయన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయాలని అన్నారు. క్రీస్తు బోధనల ప్రకారం ప్రతి ఒక్కరూ శాంతి, సహనం పాటించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు నిర్వహించుకునే పండుగలలో క్రీస్తు పునరుద్ధరణ పండుగ ఎంతో ప్రముఖమైందని అన్నారు. ఈ సందర్భంగా క్రీస్తును స్తుతిస్తూ పాస్టర్ ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కోట వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా సాగి తిరిగి కోట వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చారుడం, బిషప్ సుదర్శన రావు ప్రసంగాలు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

# జగనన్నను ఆశీర్వదించండి : వైకాపా నేతలు



**గరివిడి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** జగనన్న మా భవిష్యత్ కార్యక్ర మంలో భాగంగా కొండపాలెం (గరివిడి) మేజర్ పంచాయతీలో ఇంటింటికి వెళ్ళిన వైకాపా శ్రేణులు, సచివాలయ కన్వీనర్, గేహ సారథులకు అపూర్వ స్వాగతం, ఆదరణ లభించింది. కొండపాలెం పంచాయతీలో కొండపాలెం -4 ప్రాదేశిక సభ్యురాలు బొండపల్లి పద్మావతి, సచివాలయ కన్వీనర్ వాలె శ్రీను, బాస్కరరాజు, వైకాపా నాయకులు పి.కుమార్, బొండపల్లి వెంకటరావు, బాసిరాజు పిసినిగిరి ఈశ్వరరావు, బుజ్జి తదితరులు జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధిని వివరించారు. జగన్ అంటే ఓ నమ్మకం, ఓ విశ్వాసమని వ్యాఖ్యానించారు. పేదలకు ఇళ్లు, ఇంటిస్థలమిచ్చారని, పింఛన్లు ఇచ్చారన్నారు. ఆసరా కల్పించారని, అమ్మఒడితో పిల్లలను చదివించి వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారన్నారు. ప్రతీ ఇంటి తలుపుతట్టి సంక్షేమ పథకాలు వివరించి జగనన్నకు ఆశీర్వదించాలని, అండగా ఉండాలంటూ ప్రజలకు విన్నవించారు. ప్రజల నుంచి సానుకూల స్పందన లభించింది.

# శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**విజయనగరం టౌన్, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :** శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో స్థానిక కణపాక, మహాంతవీధి శివాలయంలో ఆదివారం ఉదయం మెగా వైద్య శిబిరాన్ని, పి.జి.స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్.రమణ) నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా 42వ డివిజన్ కార్పొరేటర్ పిన్నింటి కళావతి, డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ప్రజలకు ఉపయోగకరమైన ఇటువంటి సేవలు తృప్తితో పాటు గుర్తింపును ఇస్తాయని, ప్రజలందరూ ఇటువంటి వైద్య శిబిరాల్లో సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సుమారు రెండు వందల మందికి స్థానిక ప్రజలు వైద్య తనిఖీలు చేయించుకున్న ఈ వైద్యశిబిరంలో అవసరమైన రోగులకు మందులు ఇచ్చి, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించిన పి.జి.స్టార్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ చాందిని, లాబ్ టెక్నీషియన్ కాంత, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ అభిషేక్‌కు వాకార్స్ క్లబ్ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైద్య సేవలు అందించిన డాక్టర్ చాందినిను క్లబ్ సభ్యులంతా సత్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ ఈపు విజయ్ కుమార్, క్లబ్ పెద్దలు పిన్నింటి సూర్యనారాయణ, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు, స్థానిక పెద్దలు రాంబార్కి రామానాయుడు, మాజీ కౌన్సిలర్ కొంద్రు శ్రీను, తెలుగు యువత నాయకుడు మాతా బుజ్జి, మజ్జి, ఆదిబాబు, మహంతి అప్పన్న, దొంతల శ్రీను, మహంతి వీధి యూత్, క్లబ్ సీనియర్ సభ్యులు తాడ్డి ఆదినారాయణ, ఆర్.సి.హెచ్.అప్పలనాయుడు, పైడయ్య, శ్రీనివాస్ మాస్టారు, జనార్ధన్ మాస్టారు, కోట్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 135 కిలోల గంజాయి పట్టివేత



**శృంగవరపుకోట, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :** మండలంలోని ముసిడిపల్లి పంచాయతీ దిర్లపాలెం వద్ద 135 కేజీల గంజాయి పట్టుబడిందని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. ఒడిశా రిజిస్ట్రేషన్ గల కారులో గంజాయి అక్రమంగా రవాణా అవుతుందన్న సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లారు. నిందితులు దిర్లపాలెం వద్ద కారును వదిలి పరారయ్యారు. కారు డిక్కి తెరిచిచూస్తే 135 కిలోల గంజాయి లభించిందని ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

## మళ్ల సురేంద్రను ఘనంగా సత్కరించిన నేను సైతం స్వచ్ఛంద సేవాసంస్థ

అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణంలో మళ్ల సురేంద్ర స్వగృహాంలో నేను సైతం స్వచ్ఛంద స్వగృహంలో నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ (బొబ్బిలి) అధ్యక్షులు లంక వాసురదేవరావు, కార్యదర్శి బి.సంతోష్ సురేంద్రను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లంక వాసుదేవరావు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేదుతున్న సురేంద్రను ఆదర్శంగా తీసుకొని మేము బొబ్బిలి పట్టణంలో నేను సైతం సంస్థ స్థాపించి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో మంచి కార్యక్రమాలు చేపదుతున్నామంటే అందుకు మా అందరికీ ఇన్స్పిరేషన్ సురేంద్రని ముఖ్యంగా కరోనా సమయంలోని కూడా ధైర్యంగా బయటకు వచ్చి ప్రజలకు సేవ చేయడం మా అందరిని ఆకట్టుకున్నారని ఎప ్పటినుండో సురేంద్రని కలవాలని అనుకుంటూ ఆదివారం స్నేహితుల ద్వారా కలిసి వారిని అభినందించడం గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం మళ్ల సురేంద్ర మాట్లాడుతూ మనకు అవకాశం ఉన్నంతవరకు ప్రజలకు ఎల్లప్పుడూ ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం మొదటినుంచి అలవాటుగా వచ్చిందని తెలుగుదేశం పార్టీ పరంగా గాని, నాగార్జున ఫ్యాన్సు గా, సురేంద్ర మిత్రుమండలిగా, లాఫింగ్ క్లబ్ తరపున ఏదో సందర్భంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు నాకు సహాయపడుతున్న నా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం అక్కినేని సీనియర్ అభిమాని నవీన్ ప్రసాద్, భానుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో ప్రతిరోజు సుమారు 300 మంది రోగులు (ముఖ్యంగా గ్రామస్తులు, గిరిజనులు) ఆసుపత్రులలో రక్తం లేక చాలా బాధపడుతున్నారు. అతి ముఖ్యమైన ఆపరేషన్లు కూడా సమయానికి రక్తం అందలేకపోవుటచేత నిలిచిపోతున్నాయి. బాధ్యత గల పౌరులుగా అవసరమైనవారికి రక్తదానం చేయడం విధిగా భావించి ఆదివారం శ్రీ సత్యసాయిసేవా సంస్థలు, శ్రీ సత్యసాయి సిటీ సేవ సమితికి చెందిన ఎమ్‌విపి శ్రీ సత్యసాయి భజన మండలి వారు ముత్తూట్ ఫైనాన్స్ కింద మద్దిలపాలెంలో ఎన్‌టీఆర్ రక్తనిధి, విశాఖపట్నం వారితో కలిసి స్వచ్ఛంద రక్తం సేకరించి ఎన్‌టిఆర్ బ్లడ్ బ్యాంకుకు అందజేయడం జరిగింది.

## హోమియోపతిక్ పితామహులు డా.శామ్యూల్ హానిమన్ జయంత్యుత్సవాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ ఆంధ్ర రాష్ట్ర శాఖ నందలి హోమియో వైద్యులు విశాఖ జిల్లా శాఖ వారి సౌజన్యంతో హోమియో పితామహులు డాక్టర్ శామ్యూల్ హానిమన్ 268వ జయంత్యుత్సవాలు ఆదివారం ద్వారకానగర్ నందిలి వి హోటల నందు ఘనంగా జరిపారు. జరిగిన సభలో ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ శర్మ, పి బి కె సతీస్, విశాఖ అధ్యక్షుడు డాక్టర్ పి చంద్రశేఖర్, కార్యదర్శి డాక్టర్ రాజా శ్రీకాంత్, కన్వీనర్లు డాక్టర్లు శివకాంతి, హేమలత, సుధాకర్, రాఘవేంద్రలు సంయుక్తంగా జాతీయ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జి రాజేంద్రప్రసాద్, డాక.కె శివమూర్తి, డా.కౌముది, డా.వెంకటేశ్వరరావులను సంస్థ తరపున 25 సంవత్సరాల సుధీర్ఘసేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. సదస్సుకు 18 హోమియో మందుల కంపెనీలో స్టాళ్లను డాక్టర్ సతీష్ ప్రారంభించారు. దీనితో పాటు ఏ పి స్టేట్ సైంటిఫిక్ సెమినార్ నిర్వహించగా ముంబై నుంచి దేశంలో ప్రముఖ హోమియో వక్తలు డాక్టర్ మయూరేష్, మహాజన్, డాక్టర్ సునీల్, బి గోడ్కె, డాక్టర్ శ్యామ్ కుమార్, వైబ్రెషనల్ బిహేవియరల్ మెటీరియా మెడికా, మేన్ ఇన్ డిసీజ్, హోమియో ద్వారా అల్సర్ నయం చేయడమనే అంశాలపై వివరించారు. సదస్సులో రాష్ట్ర మండలి హోమియో వైద్యులు 200లకు పైగా హాజరయ్యారు.

## ఉపకార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ



ఆరిలోవ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక 11వ వార్డు బొంతగురువు, బిఎన్ఆర్ నగర్ మరియు మైకెల్ చర్చిలో ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ ఫాస్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న కంచర్ల అచ్యుతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైకెల్‌చర్చి ఫాస్టర్ బ్రదర్, పీటర్ జాన్, బిఎన్ఆర్ నగర్ అధ్యక్షులు మాణిక్యాల రావు, ఉపకార్ ట్రస్ట్ ఇంచార్జ్ డి. సుధీర్, సెక్రెటరీ సి.హెచ్ నాగరాజు, ట్రస్ట్ సభ్యులు నాని, ధన, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చడం ప్రశంసనీయం

### ఆరిలోవ సీఐ సోమశేఖర్

ఆరిలోవ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



మండుటి ఎండల్లో ఉద్యోగ్యార్తం సంచరించే వారికి చలి వేంద్రాలు ద్వారా దాహార్తిని తీర్చడం ప్రశంసనీయమని ఆరిలోవ సీఐ సోమశేఖర్ అన్నారు. ఈమేరకు ఆదివారం స్థానిక 12వ వార్డులోని చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ ఇజ్జాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సీ.ఐ. సోమశేఖర్‌తో పాటు వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ హాజరయ్యారు. అనంతరం పాదచారులకు, వృద్ధులకు మజ్జిగ, మంచినీరు అందజేశారు. కార్పొరేటర్ రోహిణి మాట్లాడుతూ ఎండలు తీవ్రత పెరగడంతో పాదచారుల దాహం తీర్చాలనే ఆలోచనతో ఇజ్జాడ సత్యనారాయణ ఏర్పాటు చేసి చలివేంద్రం పుణ్యకార్యమన్నారు. ఈ కార్యక్రమంలో పారిపల్లి రామారావు, మంగరాజు, వైసీపీ నాయకులు విక్టర్, వానపల్లి ఈశ్వరరావు, సత్యల వెంకట్, బి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ వికలాంగుల చెస్ పోటీల గోడపత్రిక ఆవిష్కరించిన ఎంపీ జీవీఎల్, కేఎన్ఆర్




విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

విశాఖ లాసెన్స్బ కాలనీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు క్యాంపు కార్యాలయంలో తెలుగు రాష్ట్రాల అంధ వికలాంగుల చెస్ పోటీల గోడపత్రికను ఎంపీ జీవీఎల్ కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ మే నెల 6, 7 తేదీలలో గాజువాక ఆర్జిఐ స్టేడియంలో ఏబిసి చారిటబుల్ ట్రస్ట్, ఏఎన్ఆర్ హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో జరగబోయే పోటీలకు రెండు వందల మంది క్రీడాకారులు పాల్గొంటారని వారికి మూడు కేటగిరిలో నలబైవేలు చొప్పున లక్షా ఇరవై వేల రూపయాలు నగదు రూపంలో బహుమతులు అందజేస్తారని అన్నారు. వారికి భోజన వసతులు ట్రస్టు సభ్యులు డా.స్వరూప్, ఏ ఎన్ ఆర్ సౌజన్యంతో ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్ రాహుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 104వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్

### బ్రాండిక్స్ రెడ్‌క్రాస్ సహకారంతో తొలి స్వచ్ఛంద రక్తదాన శిబిరం

### -15మంది స్వచ్ఛందంగా రక్తదానం

విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



అచ్చుతాపురం బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 550 మందికి కంటిచూపు పరీక్షించారు. ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో తొలి స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 15మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 353కి ఉచిత అద్దాలను అందించి మిగతా 109మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ



సందర్భంగా 32మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలిన వారికి 105వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖ వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక, పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండ్‌క్స్ ఉచిత కంటి వైద్యశిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సిబ్బంది ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండారు సత్యనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



ఇటీవల అకాల మరణం చెందిన ఆంధ్రాలోకం పేపర్ ఎడిటర్ బండారు సత్యనారాయణ మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్‌రాజ్.ఆయన మాట్లాడుతూ బండారు సత్యనారాయణ పత్రికా లోకానికి ఎనలేని సహాయం చేశారని కొనియాడారు.

## 50 వసంతాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

### గురువులను సన్మానించుకున్న విద్యార్థులు



జగదాంబ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

అమ్మఒడి నుంచి జారీ చదువులమ్మ ఒడి అనే బడిలో ఒక దశకం అక్షరజ్ఞాన సంపదని గైకొని ప్రాథమిక విద్య పూర్తిచేసి, ఆ బడి అనే గుడిని ముము 1972, 1973లో వీడి, నేటికి 50 వసంతాలు పూర్తిచేసుకున్న రైల్వేకాలనీలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులం కలిసి డైమండ్‌పార్క్ దరి రిడ్జ్ హోటల్‌లో సతీసమేతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో గడుపుతూ అప్పటి వారి గురువులనైన ఎస్.నారాయణరావు, ఐఎల్ నారాయణరావు, జికె సుబ్రహ్మణ్యాలను ఘనంగా సన్మానించారు. శ్రీసుబ్రహ్మణ్యమ్‌కు ఏప్రిల్ 2వ తేదీన విజయవాడలో మహానంది పురస్కారం జరిగిన సందర్భంగా వారిని పూర్వ విద్యార్థులందరూ ఘనంగా సత్కరించారు. తాము విద్యార్థి దశలో చేసిన అల్లర్లు, వినోదాలు జ్ఞప్తికి తెచ్చుకుని ఆనందించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన బాల్య మిత్రులందరూ ఆనంద క్షణాలను అనుభవించి పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వి రమణమూర్తి, శ్యామ్‌ప్రసాద్, ఉదయ్‌శంకర్, దత్తిప్రసాద్, మధుసూధనరావు, డా.ప్రసాద్‌లు రమేష్‌బూరెల తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల పరిరక్షణే మానవ హక్కుల కౌన్సిల్ ధ్యేయం

### ఘనంగా 23వ సర్వసభ్య సమావేశం


జగదాంబ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



మానవ హక్కుల పరిరక్షణలో మానవ హక్కుల కౌన్సిల్ ప్రతినిధులు చేస్తున్న సేవలు అమోఘమని దామోదరం సంజీవయ్య న్యాయవిశ్వవిదా ్యలయం మాజీ వైస్‌చాన్సలర్ డాక్టర్ వై.సత్యనారాయణ కొనియాడారు. మానవ హక్కుల కౌన్సిల్ 23వ సర్వసభ్య సమావేశం డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సదస్సులో ఆచార్య సత్యనారాయణ కీలకోపన్యాసం చేస్తూ ప్రభుత్వాలు మానవ హక్కులకు భంగం కల్గిస్తుంటాయన్నారు. అటువంటప్పుడు మానవ హక్కుల కౌన్సిల్ ప్రతినిధులు పౌర హక్కుల పరిరక్షణకు భాధితుల తరుపున వారు చేసే పోరాటాన్ని మరువలేమన్నారు. సదస్సుకు అధ్యక్షతవహించిన మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు పౌర హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పౌరహక్కుల ఉల్లంఘన జరిగిన భాధితుల పక్షాన నిలబడి తాము పోరాడి ఎన్నో విజయాలు సాధించామన్నారు. పౌరహక్కుల పరిరక్షణకు రాజీ లేకుండా కృషిచేస్తున్నామని తెలిపారు. అనంంతరం విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్‌రాంబాబు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు న్యాయవాదులుగా తమ వంతు కృషిచేస్తామని, 1993 చట్టంలో సవరణలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మానవ హక్కుల కౌన్సిల్ చేస్తున్న కృషికితమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. బార్ అసోసియేసన్ ప్రధానకార్యదర్శి పైలాశ్రీనివాసరావు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా మానవహక్కులకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి భాధితులకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. రిటైర్డ్ పోలీస్ అధికారి ఎస్వీ రమణ మాట్లాడుతూ సభ్యులకు అవగాహన శిక్షణా తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు బిఎస్ లత, రాష్ట్ర కోశాధికారి మాధవిగణపతి పాడేరు నుండి నిర్మల, డాక్టర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

## 20న జపాన్‌కు బయల్దేరనున్న టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు

### -జపాన్‌లో మరింత శిక్షణ



జగదాంబ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

రోటరీ విశాఖ వ్యాలీ, (2019-20) ప్రెసిడెంట్ రొటేరియన్ బి.బాబ్జీ నేతృత్వంలోని రోటరీ క్లబ్ విశాఖ వ్యాలీ, రోటేరియన్ మంద వెంకటజానకీరామ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎల్-ఏంజెల్ ఇంటర్నేషనల్ వాలంటీర్స్ అసోసియేషన్ జపాన్ సంయుక్తంగా విశాఖపట్నంలోని స్వర్ణభారతి ఇండోర్‌స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ సహకారంతో టేబుల్‌టెన్నీస్ చాంపియన్‌షిప్‌లను నిర్వహించాయి. ఈ పోటీల్లో బాలుర నుంచి ఇద్దరు బాలికల నుంచి ఇద్దరు టాపర్‌లను జపాన్‌కు పంపేందుకు ఎంపిక చేశారు. జననీస్ సహచరులతో ఆడటానికి, కొన్ని వెళకువలు నేర్చుకోవడానికి ఈ పర్యటన ఎంతో ఉపకరిస్తుందని జానకీరామ్ తెలిపారు. ఆదివారం ఉదయం నగరంలోని ఓ హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలుర విభాగం నుండి టి.సూర్యతేజ (కాకినాడ), ఎం.వెంకటకార్తీకేయ (విజయవాడ)లు ఎంపిక కాగా, బాలికల విభాగంలో రాంజలికాజోల్ సునర్ (విజయవాడ), ఫాల్గుణ్ చార్వి (రాజమంత్రి), కోచ్ కె.వి.మురళీ మెహన్‌పాత్రోను జపాన్‌కు పంపడానికి ఎంపిక చేసారు. ఈనెల 20న మందా నేతృత్వంలో బృందం జపాన్‌కు బయలుదేరుతుంది. సుమారు పది రోజుల పాటు జానకీరామ్ టోటేరియన్ జి.పాండురంగారావుల ఆధ్వర్యంలో ఈ పర్యటన జరుగుతుంది. టేబుల్ టెని ్నస్‌లో జాప్‌లోని నిష్ణాతులచే శిక్షణ ఇప్పించడంతో పాటు, అక్కడ అన్ని ముఖ్యమైన సందర్శనా స్థలాలకు తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. జపాన్ ఆటగాళ్ళ శైలిని, వారి టెక్నిక్‌లను తెల్సుకోవడానికి ఈ పర్యటన ద్వారా పుష్కలమైన అవకాశలు ఉన్నాయని, తద్వారా ప్రతిభను ప్రదర్శించ వచ్చున్నారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ, దేశీయ చాంపియన్‌షిప్‌లలో భారత ఆటగాళ్ళు రాణించడానికి ఇటువంటి పర్యటనలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

లంకవానిపాలెంలో జగనన్నే మా భవిష్యత్తులో గ్రామ సర్వంచ్ దొరబాబు, వైజాగ్ రీజనల్ హెచ్చరీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్, పవన్‌గ్రాప్ ఎండీ దాసరి శ్రీనివాస్, ట్రెజరర్ సౌత్





వైసీపీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు గొగుల రామారావు, డాక్టర్ మస్తాన్, ఇతర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

## మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర ఆడిషన్స్ నిర్వహణ



విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

న్యూ హోప్ ఫౌండేషన్ స్థాపించిన నాటినుంచి ఎంతోమందికి వివిధ రాకాల సహాయ కార్యక్రమాల ద్వారా ఆదుకున్నామని న్యూ హోప్ ఫౌండేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా చేనేత కార్మికులు రైతుల చేయూతకు మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర కార్యక్రమం నిర్వహించి అండగా నిలుస్తున్నామన్నారు. మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర కార్యక్రమం కేవలం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంత వాసులకు మాత్రమేనని స్పష్టం చేశారు. ఆదివారం విశాఖకు చెందిన వారికి ఆడిషన్స్ నిర్వహించామని తెలిపారు. దాదాపు వందమంది ఔత్సాహికులు ఆడిషన్స్‌లో పాల్గొన్నారని వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసినట్టు తెలిపారు. త్వరలో విజయనగరం శ్రీకాకుళం వారికి త్వరలో ఆడిషన్ ్స నిర్వహిస్తామని ఉత్సాహవంతులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఫైనల్ విశాఖలో నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యఅతిధులుగా విచ్చేసిన యువ సినీనటుడు నేత సురేష్ నాయుదులకు ఆమె ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తమకు సహకరించిన వారందరికి డా. మంచా నాగమల్లేశ్వరి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన యువ సినీనటుడు నేత మాట్లాడుతూ అతి సుందర నగరంగా గుర్తింపు పొందిన విశాఖ మిస్ అండ్ మిసెస్ ఉత్తరాంధ్ర పేరిట అద్భుత కార్యక్రమం నిర్వహిస్తూ చేనేత కార్మికులకు రైతులకు అండగా నిలుస్తున్న నాగమల్లేశ్వరిని అభినందించారు. అనంతరం మిసెస్ ఉత్తరాంధ్ర విభాగానికి ఎంపికైన విజేత భాగ్యకు ముఖ్యఅతిధుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం జ్ఞాపిక అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళామణులు సందడి చేశారు.

## గీతాభవన్లో ఘనంగా విద్యాప్రకాశానందగిరి జయంతి

జగదాంబ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



వన్‌టౌన్ రాజప్ప నాయుడు వీధిలోగల శ్రీగీతాభవన్‌లో శ్రీగీత్సా చారసమితి ఆధ్వర్యంలో విద్యాప్రకాశా నందగిరి స్వామి వారి జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచే ్చసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీశ్రీనివాసానంద సరస్వతి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీకృష్ణపరమాత్ముడు ప్రసాదించిన భగవద్గీత సారాంశాన్నితన ప్రసంగం ద్వారా భక్తులందరికి తెలిసేలా భోధించి తన పరిపూర్ణమైన జీవితాన్ని భగవద్గీతకు అంకితం చేసిన మహనీయులుగా పేర్కొన్నారు. గీతామకరందం ద్వారా తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. శ్రీగీతాప్రచారసమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. భక్తులంతా కలిసి సామూహికంగా భగవద్గీత శ్లోకాలను పారాయనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీగీతా ప్రచారసమతి గౌరవఅధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షలు సిహెచ్‌విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.జగన్మోహన్‌రావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, కురిచేటి శ్రీరామచంద్రమూర్తి, సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా కొణతాల శ్రీనివాస్

### అక్టోబర్‌లో ఉత్తరాంధ్ర బిసి మహాగర్జన



జగదాంబ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన కులాల సంక్షమ సేవా సంఘం కార్యాలయంలో సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. రిటైర్డ్ జడ్జి, సంఘం సలహాకమిటి చైర్మన్ బొడ్డేపల్లి రామారావు అధ్యక్షతన ఈ కార ్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి బమ్మిడి గంగాధర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్కే రామకృష్ణనాయుడు, సంఘం రాష్ట్ర కోశాధికారి ఎం.ఉమామహేశ్వరరావు, వివిధ నియోజకవర్గ జిల్లా నాయకులు పాల్గొన్నారు. సంఘం భవిష్యత్ కార్యాచరణ అక్టోబర్ నెలలో నిర్వహించ బోతున్న ఉత్తరాంధ్ర బిసి మహాగర్జన కోర్‌కమిటీల సభ్యులు సంఘం తరపున సేవా కార్యక్రమాలు సంఘం బైలాస్ ప్రకారంగా అధ్యక్షనియామకం అనే అంశాల మీద చర్చించారు. ఇప్పటివరకు సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యత నిర్వహిస్తున్న కొణతాల శ్రీనివాస్ మరోసారి ఏకగ్రీవంగా నియమిస్తున్నట్టు తీర్మానించారు. ఈ సందర్భంగా సంఘం సలహాదారు బి.రామారావు మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల్లో సంఘాన్ని ఎంతో బలోపేతంచేసిన కొణతాల శ్రీనివాస్ నాయకత్వాన్ని సభ్యులంతా కోరుకోవడం చాలా మంచి పరిణామం అన్నారు. కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల్లో అందరి సహాయ సహకారాలతో మన బిసి సంక్షేమ సేవా సంఘం ఎన్నో సంక్షేమ సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారు సిహెచ్ వెంకటేశ్వరరావు, కొణతాల రాధా కె.కాతా ్యయని, పి.సత్యనారాయణచారి, కె.నర్సింగరావు, పి.రామకృష్ణ సన్యాసినాయుడు, విఎస్‌టి నాయుడు, ఎం.చల్లారావు, డి.రాందేవ్‌కెరాము, బి.లక్ష్మి వై.రమణమ్మ, బి.త్రినాధ్, బి.గోవింద్, పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదివేల కంటి లాసిక్ చికిత్సలు విజయవంతం

జగదాంబ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

నేత్ర వైద్య రంగంలో పేరుగాంచిన సంధ్య కంటి ఆసుపత్రి పదివేల లాసిక్ చికిత్సలను విజయవంతంగా పూర్తిచేసి కీలకమైలురాయిని అధిగమించింది. కళ్ళజోడు, కాంటాక్ట్ లెన్స్‌ల నుంచి శాశ్వతంగావిముక్తి కలిగించేలా అంతర్జాతీయ స్థాయి పర్సనల్ ఐజ్డ్ జర్మన్ టెక్నాలజీస్ చికిత్సలను సంధ్యకంటి ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఇసుకతోటలో గల సంధ్యాకంటి ఆసపత్రిలో ఆదివారం మీడియా సమావేశంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మునగపాటి భార్గవ్‌రామ్ మాట్లాడుతూ సంధ్య కంటి ఆసుపత్రి ద్వారా గడిచిన మూడున్నర దశాబ్దాలుగా ప్రజలకు నేత్రవైద్య చికిత్సలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రపంచ శ్రేణి కంటి చికిత్సలను ప్రజలకు చేరువ చేశామని తెలిపారు. ప్రముఖ లాసిక్ చికిత్సా నిపుణులు డాక్టర్ శశికపూర్ మాట్లాడుతూ సంధ్య కంటి ఆసుపత్రిలోకి వచ్చిన జర్మన్ టెక్నాలజీ లాసిక్ విధానం ద్వారా దృష్టి లోపాలను అత్యంత ప్రభావంతంగా పరిష్కరించవచ్చున్నారు. ఈ సమావేశంలో సంధ్య కంటి ఆసుపత్రి సెంటర్ మేనేజర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా సంకష్టహార చతుర్థిపూజ

జగదాంబ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



జాతీయ రహదారిలో గలశ్రీలక్ష్మీ వినాయక ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీబాలానంద శివాచార్య స్వామి శైవాగమ సాంప్రదాయంలో మంగళధ్వని వేద మంత్రములతో ప్రధమ సంకష్టహారచతుర్థి పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ భకు ్తలనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీగురుపాద సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న వారందరికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# హెల్మెట్ ధారణపై కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్



మాధవధార, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కంచరపాలెం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణపై కౌన్సిలింగ్లు ఇచ్చే ప్రత్యేక కార్యక్రమం ఆదివారం కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ఎన్ఎడి, తాటిచెట్లపాలెం, కంచరపాలెం మెట్టు మొదలగు ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులుకు హెల్మెట్ ధరించమని చెప్పే ప్లే కార్డు బోర్డులను చూపిస్తూ గత సంవత్సరం విశాఖపట్నం నగరంలో హెల్మెట్ ధరించ నందున 147 మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోయారు అన్న విషయాలు తెలియ జేస్తూ, ద్విచక్ర వాహన దారులు వాహనాన్ని నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని చెపుతు ప్రతీ ఒక్కరికి వ్యక్తిగతంగా కౌన్సిలింగ్ చేయడమే కాకుండా వారి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా హెల్మెట్ ధారణ ఆవశ్యకతను తెలుపుతూ కౌన్సిలింగ్‌లు నిర్వహించారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చెలనాలను కూడా కట్టించారు. ఆకతాయిలు ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి ప్రయాణం చేస్తున్న వారిపై, మైనర్లు వాహనాలు నడిపె వారిపై వారి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ వాసుదేరావు ఎన్ఎడి వద్ద, ఎస్ఐ ఉళహాక్ కంచర పాలెం మెట్టు వద్ద, సిఐ మళ్ల అప్పారావు తాడిచెట్లపాలెం వద్ద స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. దీనిలో పలువురు ట్రాఫిక్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# భౌతిక, మానసిక వ్యాయామాలే నాడీ వ్యవస్థకి దివ్య ఔషధాలు

## పార్కిన్సన్స్ వ్యాధి అవగాహన సదస్సులో ప్రముఖ న్యూరాలజిస్ట్ డా.ఆర్.వి.నారాయణ



మాధవధార, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

సీ షోర్ వాకర్స్ క్లబ్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ సంయుక్తంగా ఆదివారం ఉడాపార్క్‌లో పార్కిన్సన్స్ వ్యాధి అవగాహన సదస్సుని నిర్వహించారు. ఈ సదస్సులో సెవెన్ హిల్స్ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డా.ఆర్.వి.నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచెయ్యడానికి భౌతిక, మానసిక వ్యాయామాలే దివ్య ఔషధాలన్నారు. ఏభైఏళ్ల వయసు దాటిన వారిలో నాడీ కణాలు మెదడను దెబ్బ తీయడం మూలంగానే పార్కిన్సన్స్ వ్యాధి (వణుకుడు రోగం) వస్తుందని, చేతులు, కాళ్ళు, దవడల లో వణుకు రావడం, కండరాల బిగదీయడం. పట్టేయడం, చేపట్టిన పనివేగంలో తగ్గుదల, స్నానం, తినడం లాంటి విషయాలలో ఆలస్యం, నిరాశ, నిస్పృహలు, భయం, చొంగ కార్చడం, వ్యక్తి మాటల్ని, చేతి వ్రాతను కూడా దెబ్బ తీయడం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలన్నారు. న్యూరాలజిస్ట్ లను సంప్రదించి సరైన వైద్యం పొందవచ్చన్నారు. అనురాధ న్యూరోసెంటర్ అధినేత డా.ఎన్.అనురాధ ప్రసంగిస్తూ యాంటి సైకోటిక్ ఔషధాలను సేవించే వ్యక్తులు, మెదడు అనారోగ్యంతో బాధపడేవారిలో అలాగే గతంలో స్ట్రోక్‌లకు గురైనవారికి ఈ వణుకుడు వ్యాధి రావచ్చన్నారు. మతిమరపు రాకుండా ఉండాలంటే నిత్యం వ్యాయంతో బాటుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటు అందరితో సత్సంబంధాలను మెరుగుపర్చుకోవాలన్నారు. సీనియర్ డాక్టర్స్ ప్రదీప్, డా.అచ్యుత్ శ్రోతలడిగిన సందేహాలను నివృత్తి చేశారు. సీ షోర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కె.ఎస్.సాయిప్రసాద్, బి.పోతన్నరెడ్డి, ఆర్.వి.జె.శర్మ, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు హెచ్.వెంకటరావు, యూత్ చైర్‌పర్సన్ వంశీ చింతలపాటి, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సి.హెచ్.శ్రీనివాసరాజు, సెవెన్‌హిల్స్ మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేష్ పాల్గొన్నారు.

# చేపల వేట చేస్తున్న ప్రతి మత్స్యకారుడికి మత్స్యకార భరోసా ఇవ్వాలి

## జాతీయ మత్స్యకార సంఘ జిల్లా అధ్యక్షుడు కొవిరి వెంకటేష్



నక్కపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి మత్స్యకారులకు ప్రభుత్వం మత్స్యకార భరోసా వర్తింప చేయాలని జాతీయ మత్స్యకార సంఘ జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మత్స్యకార భరోసాపై ప్రభుత్వం ఇటీవల విడుదల గెజిట్ వలన మత్స్యకారులందరికీ తీవ్ర అన్యాయం జరుగుతుందన్న ఆవేదనను ఆయన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు మత్స్యకార భరోసా లింకు చేసి వేట నిషేధ సమయంలో ఇస్తున్న భరోసాను కుదించటం ఎంత వరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలలో ఏ ఒక్క పథకం అయినా ఆ కుటుంబం లబ్ధిపొందితే మత్స్యకార భరోసాకు అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనితో మత్స్యకారులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు, కరెంట్ బిల్లులతో సంబంధం లేకుండా వేట సాగిస్తున్న ప్రతి మత్స్యకార కుటుంబానికి మత్స్యకార భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ కట్టుబడి వేట నిషేధ సమయంలో ఇస్తున్న భరోసాను అందరికి వర్తింప జేయాలని జాతీయ మత్స్యకార సంఘ జిల్లా అధ్యక్షుడు కొవిరి వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



చోడవరం, ఏప్రిల్ 9,ప్రభాతవార్త

స్థానిక స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో చైత్ర బహుళ చవితి సంకట హర చతుర్థి సందర్భంగా ఆదివారం ఉదయం 6గం.ల నుంచి సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు చలపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన, బాటసారులకు మజ్జిగ వితరణ జరిగింది. దేవస్థానం చైర్మన్, ధర్మకర్తల మండలి, కార్యనిర్వాహణాధికారి భక్తులు సేవకులు విరాళదాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# ఘనంగా కోదండ రాముని వార్షికోత్సవ వేడుకలు



చోడవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

చోడవరం ఎద్ద వీధిలో గల శ్రీ కోదండ రాముని సన్నిధిలో ఆదివారం తొలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు అనేకమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని రామనామస్మరణ్ని పాటించారు. కాగా ఆదివారం తెల్లవారు 6 నుండి ప్రారంభమైన సాయంత్రం 6గం.ల వరకు శ్రీరామ జయరామ జయజయ రామా అనే ఏకనామ నామంతో 12గం.ల పాటు ఏకాహం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిల్ల వారి తోట, దుర్గా కాలనీ, దుడ్డు వీధి, నెల్ వీధి తదితర వీధులతో పాటు భక్తులు భజన బృందాలు పాల్గొన్నాయి. మధ్యాహ్నం భక్తులకు అనుసంధానం కార్యక్రమం నిర్వహించారు.

# అరకులోయలో జగనన్నే మా భవిష్యత్తు



అరకులోయ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

అరకులోయ టౌన్ షిప్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పట్టణంలోని గడపగడప వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పనితీరులు కొరకు వారు పొందిన లబ్దిలను వారి అభిప్రాయాలను తెలుసుకొని వారి ఆసక్తితోనే వారి గడపలకు జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్ అంటించి వారి మద్దతును స్వీకరించారు. ఈ సందర్భంగా అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ ఈ నాలుగేళ్ల కాలంలో గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను సరిచేస్తూ సామాన్య ప్రజల జీవితాలపై చెరగని ముద్ర వేసిన జగనన్న పరిపాలనాన్ని ప్రతి గడపగడపకు చేర్చి పార్టీపై ప్రజలకు నమ్మకం మరింత బలపడేలా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మన రాష్ట్ర అభివృద్ధి కోసం, బంగారు భవిష్యత్తు కోసం, ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, గ్రామ వార్డు వాలంటీర్లు, తదితరులు విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, మండల సచివాలయ కన్వీనర్లు, వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వార్డు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ జరుపుకున్న క్రైస్తవులు



చింతపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని క్రైస్తవులు ఘనంగా ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. శిలువ మరణం పొందిన క్రీస్తు మూడవరోజు మరణాన్ని జయించి పునరుజ్జీవము పొందిన పర్వదినం ఈస్టర్అని ఆ పర్వదినాన్ని పురస్కరించుకొని మృతి చెందిన వారి బంధువులు సమాధుల దగ్గరికి వెళ్లి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వివిధ చర్చిలలో క్రీస్తు పునరుద్ధానం గురించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్ పి.ప్రసాద్ బాబు రెవరెండ్ కెపి రాజు, రాజుపాస్టర్ రుత్తల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం




మాడుగుల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం మాడుగుల నియోజకవర్గంలో విస్తృతంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు మాడుగుల చీడికాడ దేవరపల్లి కే.కోటపాడు మండలాల్లో అయ్యా మండలాల గృహ సారథులు సచివాలయాలు కన్వీనర్లు ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు జడ్పీటీసీలు కన్వీనర్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గత తెలుగుదేశం ప్రభుత్వం పాలనకు, ప్రస్తుత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు వ్యత్యాసం వివరిస్తూ ఏ పాలన బాగుంది ఎవరు పాలనలో మంచి జరుగుతుంది. భవిష్యత్తులో ఎవరికి అండగా నిలుస్తారు అనే విషయాలను ప్రజల నుంచి తెలుసుకుంటున్నారు. అనేకమంది ప్రస్తుత ముఖ్యమంత్రి పాలనను సమర్థిస్తూ జై కొడుతున్నారు. రానున్న రోజుల్లో కూడా జగన్‌కు ఉండగా ఉంటామని భరో చేస్తున్నారు. మాడుగుల మండలంలో ఎం.కోడూరు తాటిపర్తి పంచాయితీల్లో, దేవరాపల్లి 1,2 సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే చీడికాడ చీకటిపాడు మండల కూడా ఆదివారం పలుచోట్ల జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం చురుకుగా జరిగింది.

# సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కండి

## తెదేపా అరకు పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి



చింతపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిల్లో పూర్ణచంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్‌లతో కలసి ఆమె మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో తెదేపాను అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. పట్టభద్రుల, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికలలో వచ్చిన విజయాలతో మరింత ఉత్సాహంగా పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులంతా ఐకమత్యంతో ఆలోచన చేయాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పూర్ణచంద్రరావు, లక్ష్మణ్‌లతోపాటు మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, సత్యవతి, సోమేష్, కాశిమ్ వల్లి పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్సవ కమిటీ



చింతపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ఈనెల 17,18,19,20 తేదీలలో జరిగే ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్సవ కమిటీ అధ్యక్షులు హేమంత్ కుమార్ పోతురాజు బాలయ్య తెలిపారు. ఆదివారం ముత్యాలమ్మ జాతరగా ఏర్పాటు చేసే లైటింగ్ డెకరేషన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు వారు తెలిపారు. మన్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ముత్యాలమ్మ జాతరను ప్రజలందరూ జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్ల బేతాళుడు, వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి మంచి ఆదరణ : సర్పంచ్ దురియా పుష్పలత



చింతపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

ప్రజలందరికీ మేలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని సర్పంచ్ దురియా పుష్పలత కోరారు. ఆదివారం ఆమె పంచాయితీలోని చిన్న గెడ్డ గ్రామంలో జరిగిన జగన్ అన్న మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి బాసటగా నిలవాలి అన్నారు. వైసిపి నాయకులతో కలిసి గ్రామంలో ఉన్న ఇంటింటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని వైసిపి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే ప్రజా మద్దతు పుస్తకంలో పొందుపరిచిన ఐదు ప్రశ్నలను వారిని అడిగి అవును అన్న అని సమాధానం చెప్పినట్లయితే వారికి రసీదులు అందించారు. ఇంటి తలుపుపై జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్‌ను అంటించారు. వైసీపీ, కన్వీనర్ తిరుపతి, వాలంటీర్ పరమేష్, నాయకులు పాల్గొన్నారు.

# మండల టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సమావేశం



యలమంచిలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యలమంచిలి పట్టణంలో ఆదివారం యలమంచిలి మండల టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సమావేశం పి.వి.కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉత్తరాంధ్ర టైలర్స్ వేదిక వ్యవస్థాపకులు అతికినిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఎంతో వైభవంగా వున్న టైలర్ వృత్తి నేడు రెడీమేడ్, ఆనులైన్‌లో వస్త్రాలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఆదరణ తగ్గిందని అన్నారు. టైలర్స్ అందరూ క్రమశిక్షణతో ఐకమత్యంగా ఉండాలని టైలర్ సోదరులకు ఏ కష్టం వచ్చినా వారికి మనమందరం అండగా ఉండాల్సిన అవసరం ఉందని, టైలర్స్ అందరు పొదుపు అలవాటు చేసుకోవాలన్నారు. పొదుపు ద్వారా వచ్చిన సొమ్ము సంఘ సభ్యులకు అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన, అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్‌కి 50సం.లు నిండిన వారికి పింఛన్లు మంజూరు చేయాలనీ. టైలరింగ్ షాప్‌లకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టైలర్స్ రైవాడ శంకరరావు, గొట్టేడ గణపతి, ఆవుపాటి త్రినాధరావులకు సన్మాన జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కారుకొండ భద్రరావు, డి.సూరిబాబు, వై.సత్యనారాయణ, కట్టాసత్యనారాయణ, గిడుటూరి అప్పారావు, వేగివిజయ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో సమావేశం



యలమంచిలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాజీ ఎంపీ ఎమ్మెల్సీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సోమవారం నుండి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీలు పెంపుపై ధర్నా సబ్ స్టేషన్ ముట్టడి అనంతరం వినతిపత్రం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టిన నేటి వరకు ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని ఇకనైనా విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని తెలుగుదేశం తరపున పోరాటం చేస్తామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అభివృద్ధి అనుకుంటున్నారని గత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని రాష్ట్రం ఎన్నో సంవత్సరాలు వెనక్కి పోయిందని తెలిపారు. ఆర్థిక లోటు గణనీయంగా పెరిగిపోయిందని రానున్న రోజులు కష్టతరంగా మారుతాయని అన్నారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, దిన్‌బాబు, నాలుగు మండలాల నుండి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుడ్డడపాడులో మా నమ్మకం నువ్వే జగనన్న


గొలుగొండ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి మరింత విస్తృతం గా తీసుకెళ్లేందుకే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ద్వారా పల్లెల్లో ప్రజలను కలుసు కున్నట్లు జడ్పీటీసీ సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. పాత మల్లంపేట పంచాయితీ శివారు గిరిజన గ్రామాల అయిన బుడ్డడపాడు గిరిజన గ్రామంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరు, అలాగే ప్రస్తుతం పాలన తీరును భరిస్తూ ప్రభుత్వంపై పూర్తి భరోసా ఉంచాలని జగనన్న మీకు అండగా ఉన్నాడని తెలియజేస్తూ ఇంటింటికి స్టిక్కర్లను అంటించారు. గిరిజన గ్రామాలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. గత ప్రభుత్వం లాగా జన్మభూమి కమిటీలు ద్వారా అమలు చేయడం కాకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారు లకు పథకాల అందిస్తున్నామని అన్నారు. సచివాలయాల కన్వీనర్ కొరుప్రోలు పాణి శాంతాం మాట్లాడుతూ సచివా లయ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారని తెలిపారు. గతంలో లాగా ఏ అవసరం వచ్చినా మండలాలకు, నాయకుల వద్దకు తిరిగే పనిలేకుండా ప్రజల వద్దకే పరిపాలన తీసుకొచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పప్పల వెంకటరమణ, పాకల పాడు ఎంపిటిసి యాళ్ల నాయుడు, అదపు రెడ్డి పెంటయ్య నాయుడు, గృహ సారధులు, గ్రామ పంచాయితీ వాలంటీర్లు ఆయా గ్రామాల ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## రంపచోడవరం మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ కందుల బాబ్జి



దేవీపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట హైస్కూల్ గ్రౌండ్‌లో సోమవారం ఉదయం 10గం.కు పెద్ద ఎత్తున మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఉన్న స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు అందిస్తున్న ఆసరా కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున మహిళలు తరలి రావాలని పిలుపునిచ్చారు. మండలంలో ఉన్న డ్వాక్రా మహిళ స్వయం సహాయక గ్రూపుల గాను మొత్తం 3114 మందికి ఒక కోటి 27 లక్షల 73 వేల 469 రూపాయలు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి నెలలో 35 సంఘాలకు గాను మూడు కోట్ల ఐదు లక్షల బ్యాంకు రుణం మంజూరైన చెక్కు కూడ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నాలుగు విడతలుగా డ్వాక్రా స్వయం సహాయక గ్రూపు అక్క చెల్లెమ్మల ఎకౌంట్లో వేయడం జరుగుతుందని ఇప్పటికే రెండు విడతలుగా తమ ఎకౌంట్లో జమ వేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల పరిధిలో పార్టీ కార్యకర్తలు మండల నాయకులు సమక్షంలో డ్వాక్రా గ్రూప్ అక్క చెల్లెమ్మలకు మీటింగ్ పెట్టి ఎవరెవరికి ఎంత ఎకౌంట్లో పడుతుందో వివరించి చెప్పిన అనంతరం వెంటనే జమ అయ్యేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారని దాని ప్రకారమే పెద్ద ఎత్తున మీటింగ్ పెట్టి వివరించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో జరుగుతున్న వైఎస్సార్ ఆసరా సంబరాలు కార్యక్రమానికి మండలంలో ఉన్న డ్వాక్రా అక్క చెల్లెమ్మలతోపాటు మండలంలో ఉన్న ఎంపీపీ జడ్పీటీసీలు వైఎస్సార్ సర్పంచులు మండల కన్వీనర్లు ఎంపీటీసీలు వైస్ ఎంపీపిలు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు సొసైటీ ప్రెసిడెంట్లు వైస్ సర్పంచులు వార్డ్ నెంబర్లు వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమం జయప్రదం చేస్తారని రంపచోడవరం మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ సచివాలయాల కన్వీనర్ కందుల బాబ్జి తెలిపారు.

# కంఠారం సర్పంచ్‌పై ముగ్గురు యువకులు దాడి



గొలుగొండ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలో కంఠారం పంచాయితీ మహిళ సర్పంచ్ బిడిజన రాజేశ్వరిపై అదే పంచాయితీకి చెందిన ముగ్గురు యువకులు దాడి చేసి గాయపరిచారు. వివరాల్లోకి వెళితే గ్రామపంచాయతీలో మోటర్ బోరు మరమత్తు చేయాలని సర్పంచ్‌ని ఆదివారం ఇంటి వద్ద కలిసి అడిగినట్లు తెలిపారు. కంఠారం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు చిరంజీవి, ప్రసన్నకుమార్ ముగ్గురు సర్పంచ్ ఇంటికి వెళ్లి తమ గ్రామంలో తాగునీరు అందటం లేదని మోటర్ బోరు అమర్చాలని కోరారని సర్పంచ్ తెలిపారు. అయితే తన భర్త మల్లేష్ ప్రస్తుతం ఇంటి దగ్గర లేరని వచ్చిన వెంటనే మోటారు బిగించే ప్రయత్నం చేస్తామని సర్పంచ్ తెలిపినట్లు చెప్పారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న ముగ్గురు యువకులు సర్పంచ్‌పై దాడి చేసి నుదుటిపై గాయపరచినట్లు సర్పంచ్ రాజేశ్వరి తెలిపింది. ఈ సంఘటనపై గొలుగొండ పోలీసులకు ఫిర్యాదు అందించామని అన్నారు.

# తగరపువలసలో ఘనంగా ఈస్టర్ పండుగ



భీమునిపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

తగరపువలస స్థానిక లండన్ మిషన్ (సిఎస్ఐ) చర్చ్ సమాధుల్లో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఆదివారం తెల్లవారు జామున సప్తగిరి థియేటర్ వెనుక వున్న సమాధుల్లో పితృ సమాధులకు రంగులు వేసి రకరకాల పూలతో అలంకరించి కొవ్వొత్తులు, అగరొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ కాపరి రెవ జాన్ కాంతయ్య లండన్ మిషన్ చర్చ్ పాస్టర్ డా.రెవ మోహన్ కుమార్ కాటన్ సంఘ పెద్దలు విలియం కేరి సుహాసిని ప్రసాద్ పైడమ్మ కుమారి తదితరులు వాక్యాలు చదివి ప్రార్థనలు చేశారు. భీమిలిలో ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ లో సంఘ అధ్యక్షులు లివింగ్ స్టన్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చ్ పాస్టర్ రెవ డా.డి.విజయ కుమార్, పాస్టర్ రెవ ఎదురుమండ సుధాకర్‌బాబు ఏసుక్రీస్తు పునర్జన్మ గురించి బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వై.నతాలియన్, ప్రేమానందం, డేవిడ్ డైగ్రాయ్, బికాన్ బోర్డు చైర్మన్ లెమిన్ రాజు తదితరులు పాల్గొన్నారు. పలు చర్చల్లో కూడా ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు సిలిండర్ల పంపిణీ



పద్మనాభం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పీవీ వి ప్రసాద్ రావు పట్నాయక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో పోలిపల్లి గ్రామంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత అజ్జరపు వెంకట సుబ్బారాజు ఘనంగా సత్కరించడం జరిగిందని బిజెపి ఆవిర్భావ దినోత్సవం దినోత్సవం సందర్భంగా భీమిలి నియోజకవర్గం భోగాపురం నియోజకవర్గాల్లో ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అత్యధికంగా మంజూరు చేశారని భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం మండలంలో 1000 మంది లబ్దిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ సిలిండర్లతో పాటు ఉచితంగా అందజేసినందుకు పద్మనాభం మండలంలో కూడ ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారని త్వరలో పంపిణీ చేస్తారని భీమిలి నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో అయినా ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు మీసాల రామునాయుడు, బిజెపి నాయకులు గండి లక్ష్మీరావు పి.సాయి, బిజెపి కార్యకర్తలు, నాయకులు రమేష్, ఇండియన్ గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలకు వంట సామాగ్రి ఆట వస్తువులు వితరణ



ఆనందపురం, ఏప్రిల్9, ప్రభాతవార్త

ఆనందపురం మండలం నేలతేరులోని గల కస్తూర్భా గాంధీ పాఠశాలకు విశాఖపట్నం వాల్తేర్ రౌండ్ టేబుల్ ఎన్జీవోస్ బృందం వంట సామాగ్రి గ్యాస్ స్టవ్ విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించడానికి క్రీడా సామాగ్రి ఎంత ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు క్రీడా సామాగ్రిని సద్దినేపరచుకొని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ బృందం అంకిత్, విజయ్ కస్తూర్భా గాంధీ ప్రత్యేక అధికారి చంద్రకళ పాల్గొన్నారు.

# జి.ఓ.నెం.52పై ఎమ్మెల్యే ధనలక్ష్మి వైఖరిని బహిరంగ ప్రకటన చేయాలి



మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు ఆదివాసీల గొంతును కోసేవిధంగా అసెంబ్లీలో బోయలను, బెంతు ఒరియాలను చేర్చే తీర్మానాన్ని ఎమ్మెల్యే ధనలక్ష్మి నవ్వుతూ ఆమోదించి మళ్ళీ దరఖాస్తులు ఇవ్వండి జగన్ అన్నతో మాట్లాడతాను అన్నారు. ఈ జి.ఓ వలన నష్టాన్ని గుర్తు చేస్తాను అని గాలి మాటలు మాట్లాడటం మానుకోవాలని బహిరంగ ప్రకటన చేయాలని గిరిజన సం ఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం చింతూరులో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి అధ్యక్షతన జరిగిన గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ జి.ఓ.నెం.52ను వ్యతిరేకిస్తూ ఏజెన్సీలో ఉన్న ఆదివాసీలు అందరు ఉద్యమాలు, బంద్‌లు చేస్తుంటే ఆదివాసీల గోస ఎమ్మెల్యే ధనలక్ష్మి కంటికి కనపడటం లేదంటే ఈ ఎమ్మెల్యే ఆదివాసీల పక్షాన ఉన్నట్లా లేక బోయల పక్షాన ఉన్నట్లా తేల్చుకోవాలని కోరారు. మిమ్మల్ని గెలిపించింది నోరు మెదపకుండా ఉండటానికి కాదు మీకు ఓట్లేసి గెలిపించిన ఆదివాసీలకు అండగా ఉంటారని తప్ప ఆదివాసీలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయడానికి కాదని అన్నారు. గిరిజన సంఘం రంపచోడవరం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ జి.ఓ.నెం.52 వలన ఆదివాసీలకు జరిగే అన్యాయానికి వ్యతిరేఖంగా ఆదివాసీ సమాజం యువత మహిళలు విద్యార్థులు ఉద్యోగులు అం దరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే జి.ఓనెం.3ను ఈ దొంగపాలకులు ఏమి చేశారో చూశామని, ప్రస్తుతం జి.ఓ.నెం.52ను తీసుకురావడం భవిష్యత్తులో ఇంకెన్ని నష్టాలను ఆదివాసీ సమా జానికి కలిగిస్తారో ఆలోచించాలని ఇప్పటికైనా ప్రతీ ఒక్కరు సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు కాకా అర్జున్ సిసం సురేష్ కారం నగేష్, పూనెం ప్రదీప్ కుమార్, బొజ్జి, బాబు బొర్రయ్య తీగల శ్రీను ఆవుల ధర్మారెడ్డి అపక సమ్మక్క మడకం జ్యోతి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

భీమునిపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం ఆదేశాల మేరకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈనెల 10న ఉ.10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు మధురవాడ జోన్-3 కార్యాలయం నందు నిర్వహింపబడునని కావున భీమిలి మండల పరిధిలో వున్న విద్యుత్ వినియోగ దారులు తమ తమ గ్రామాలలో ఎటువంటి విద్యుత్ సమస్యలు వున్న మధురవాడ జోన్-3 కార్యాలయం వద్దకు వెళ్ళి వేదిక వద్ద తెలియచేయవలసిందిగా కోరారు.

10-04Pg5:Layout 1 4/10/23 12:16 AM Page 1



## ఫేక్ న్యూస్ కట్టడికి నిబంధనల సవరణకు యత్నం



కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** తప్పుడు వార్తలను కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వంప్రయత్నిస్తోందని కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఫేక్ న్యూస్‌ను గుర్తించేలా ప్రస్తుతమున్న నిబంధనలను సవరించేందుకు సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. నిబంధనలను అమలు చేయడానికి ముందు అనేక చర్చలు జరగాల్సి ఉన్నదన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రిజిజు..తప్పుడు వార్తల కట్టడికి కేంద్రం పని చేస్తోందన్నారు. నకిలీ లేదా తప్పుడు వార్తలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని నిర్వచించాలంటే సుదీర్ఘ ప్రక్రియ అవసరం. ప్రస్తుతం ఆ పనిమీదే ఉన్నామని రిజిజు తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనల సవరణకు సంబంధించి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. దాని ప్రకారం నకిలీ లేదా తప్పుదోవ పట్టించే ఆన్‌లైన్ కంటెంట్‌ను గుర్తించేందుకు ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికుంటుంది. ఆ యూనిట్ ద్వారా ఫేక్ న్యూస్‌గా తేలిన వార్తలను ఆయా సోషల్ మీడియా సంస్థలు తొలగించాలి. లేదంటే వాటిపై చర్యలు తీసుకుంటారు. ఎన్నిక ల్లో బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాల మధ్య ఐక్యత అవస రమని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పిలుపు నివ్వడంపై రిజిజు స్పందించారు. తమ ప్రభుత్వం బలంగా ఉన్నదనే విషయాన్ని ఆయన ప్రకటన రుజువు చేస్తోందని రిజిజు అన్నారు. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రశ్నించగా నిర్ణీత సమయంలో ఎన్నికలు జరుగుతాయన్నారు.

## రాజస్థాన్‌లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్

### అవినీతిపై ఆందోళనకు పైలట్ ప్రకటన
### ఎన్నికలకు ముందే రాజస్థాన్‌లో మళ్లీ అంతర్యుద్ధం



**జైపూర్, ఏప్రిల్ 9:** ఎన్నికలు సమీపిస్తున్న రాజస్థాన్‌లో మరోసారి అధికార పార్టీలో కాంగ్రెస్ లుకలుకలు పెరిగిపోయాయి. అసమ్మతినేతగా ముద్రపడిన సచిన్ పైలట్ తన ప్రత్యర్థి ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై బహిరంగంగానే విమర్శల దాడిని ప్రారంభించారు. రాష్ట్రంలో జరిగిన అవినీతిపై తాను ఒకరోజు నిరసన దీక్ష నిర్వహిస్తానని మంగళవారం ఈ దీక్షకు ఉపక్రమిస్తున్నట్లు ప్రకటించారు. 45యేళ్ల సచిన్‌పైలట్ గెహ్లోత్ ప్రభుత్వం అవినీతిపై విచారణ జరిపించాలని, ప్రత్యేకించి గతంలో వసుంధరరాజే బిజెపి ప్రభుత్వంలో వెల్లువెత్తిన అవినీతిపై దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ప్రజల్లో నమ్మకం పెంచాలని, 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎక్స్ జ్ మాఫియా, అక్రమమైనింగ్, భూఆక్రమణలు, లలిత్‌మోడీ అఫిడవిట్‌కేసుల్లో విచారణకు ఆదేశించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదన్నారు. ఎన్నికలకు కేవలం ఏడునెలలు మాత్రమే ఉన్న తరుణంలో ప్రత్యర్థులు గత ప్రభుత్వంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయిందన్న విషప్రచారంచేసే అవకాశం కూడా ఉందని అందువల్లనే వెనువెంటనే చర్యలు ప్రారంభించాలని తద్వారా కాంగ్రెస్ కార్యకర్తల్లో నైతికస్థైర్యం నింపినట్లవుతుందని మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వం అని నిరూపించినట్లవుతుందని పైలట్ పేర్కొన్నారు. గతంలో అశోక్‌గెహ్లోత్ వసుంధర రాజేను అవినీతిపై విమర్శిస్తూ, ఆమె చేసిన పరిపాలన వైఫల్యాలపై చేసిన విడియోలను కూడా ప్రదర్శించారు. ఎందుకు ఈ విషయంలో విచారణకు ఆదేశించలేదని ఆయన పట్టుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద గత బిజెపి ప్రభుత్వంలో అవినీతి భారీ ఎత్తున కొనసాగిందనడానికి ఆధారాలున్నా ఎందుకు మౌనంగా ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ వాగ్దానాలను అమలుచేయకుండా ఎన్నికల్లోకి వెళ్లలేమని, మన వద్ద సాక్ష్యాలున్నాయని, అందుకు అనుగుణంగా ముందుకువెళ్లాలని విచారణ జరిపించాలని, ఎన్నికలకు వెళుతున్న మనం ఎన్నికల నియమావళి విడుదల కాకముందే విచారణకు ఆదేశించి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పైలట్ పేర్కొన్నారు. రాజస్థాన్ పార్టీ వ్యవహారాలపై పార్టీ నాయకత్వానికి ఎన్నో సూచనలు ఇచ్చానని, వాటిలో ఒకటి అవినీతిపై విచారణకు ఆదేశించడమేనని, ఇపుడు మన ప్రభుత్వం అని అందుకు అనుగుణంగా వ్యవహరించాలని, దీనివల్లప్రజలకు మనపై నమ్మకంపెరుగుతుందని కూడా చెప్పానన్నారు. పైలట్ గెహ్లోత్‌లమధ్య సుదీర్ఘకాలంగా నడుస్తున్న అంతర్గత కుమ్ములాటలకు పరాకాష్టగా ఇపుడు పైలట్ దీక్ష నిరసనలు నిలుస్తున్నాయి. 2018 ఎన్నికల తర్వాత పైలట్‌కు కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రి పదవిని చెరి సమం కేటాయిస్తామని హామీ ఇచ్చింది. మొదటి అర్థభాగం గెహ్లోత్‌కు ఇచ్చిన తర్వాత మిగిలిన సంవత్సరం పైలట్‌కు ఇవ్వకపోవడంతోనే అంతర్యుద్ధం మొదలయింది. రెండేళ్ల తర్వాత 2020లో పైలట్ డిప్యూటీ సిఎం పదవి నుంచి ముఖ్యమంత్రిగా పదోన్నతి ఇవ్వాలని పట్టుబట్టారు. ఢిల్లీకి సమీపంలోని ఒక రిసార్టులో 20 మంది ఎమ్మెల్యేలతో శిబిరం కూడా నిర్వహించారు. గెహ్లోత్ నుంచి సిఎం పదవి తనకు ఇవ్వని పక్షంలో తాను పార్టీనిసైతం ఉల్లంఘిస్తానని హైకమాండ్‌కు హెచ్చరికలు జారీచేసారు. అయితే పైలట్ తిరుగుబాటు విఫలం కావడంతో ఆయన్ను డిప్యూటీ సిఎంగాను రాజస్థాన్ పిసిసి అధ్యక్షుడిగా కూడా హైకమాండ్ తొలగించింది. గత యేడాది మరోసారి ఇదే అస్త్రం తెరపైకి రాగా గెహ్లోత్ ఈసారి తన పట్టును నిరూపించుకుని పైలట్‌కు ఇచ్చే ప్రశ్నే లేదని స్పష్టంచేసారు. అయితే తాను కాంగ్రెస్ అధ్యక్షుడుగాను, ముఖ్యమంత్రిగా రెండూ కొనసాగుతానని చెప్పడంతో కేవలం ఎఐసిసికి మాత్రం ఉండలేనని చెప్పడంతో సోనియా వెనక్కు తగ్గారు.



## తైవాన్‌ను చుట్టుముట్టే యుద్ధ విన్యాసాలు

### చైనా సైనిక చర్యలతో ఉద్రిక్తత

**తైపీ,ఏప్రిల్ 9:** తైవాన్ సమీపంలో చైనా సైనిక దళాలు యునైటెడ్ షార్ప్ స్వర్డ్ పేరుతో చేపట్టిన యుద్ధ విన్యాసాలు ఆదివారం కూడా కొనసాగాయి. డజన్లకొద్దీ యుద్ధ విమానాలు, నౌకలను చైనా మోహరించింది. తైవాన్ అధ్యక్షురాలు ఇటీవల అమెరికాలో పర్యటించడం పట్ల చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే తైవాన్‌ను చుట్టుముట్టేలా చైనా సైనిక విన్యాసాల్ని ప్రదర్శిస్తోంది. శనివారం ప్రారంభించిన ఈ డ్రిల్స్ సోమవారం కూడా కొనసాగనున్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్ఎ) తూర్పు కమాండ్ ఈ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. ఈ యుద్ధ విన్యాసాల్లో చైనా దళాలు, విమానాలు, నౌకలను తైవాన్ జలాల్లోకి పంపుతోంది. దీనిపై చైనాకు చెందిన సిసిటివిలో వచ్చిన ఓ కథనంలో టాస్క్‌ఫోర్స్ ఒకదాని తర్వాత మరొకటి గస్తీలు నిర్వహిస్తున్నాయి. దాంతోపాటు తైవాన్‌ను ముట్టడిస్తున్నాయి. లాంగ్‌రేంజ్ రాకెట్ ఆర్టిలరీ, నేవల్ డెస్ట్రాయర్, మిస్సైల్ బోట్స్, ఎయిర్‌ఫోర్స్ ఫైటర్స్, బాంబర్స్, జామర్స్, రిఫ్యూయెలర్స్ లాంటి ఆయుధాలను మోహరించార్ను అని పేర్కొంది. సోమవారం జరిగే విన్యాసాల్లో ఫుజియాన్‌లో లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టనున్నారు. తైవాన్‌కు చెందిన మత్సు ద్వీపానికి ఇవి 80 కిలోమీటర్ల దూరంలో జరగనున్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం పేరుతో వేర్పాటువాదులు చేపట్టే కవ్వింపు చర్యలకు ఓ హెచ్చరిక కోసమే ఈ యుద్ధ విన్యాసాలని పిఎల్ఎ ప్రతినిధి స్పష్టం చేశారు. చైనా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు ఈ ఆపరేషన్ అవసరమని పేర్కొన్నారు. చైనాయుద్ధ విన్యాసాలను తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ యింగ్‌వెన్ తీవ్రంగా తప్పుపట్టారు. అమెరికాతో కలిసి పని చేస్తామని తేల్చి చెప్పారు. నియంతృత్వ విస్తరణ వాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా సహా భావసారూప్య దేశాలతో కలిసి నడుస్తామన్నారు.

## సిఆర్‌పిఎఫ్ పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలి

### అమిత్‌షాకు తమిళనాడు సిఎం స్టాలిన్ లేఖ



**చెన్నై, ఏప్రిల్ 9:** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సిఆర్‌పిఎఫ్) ఉద్యోగ నియామకపరీక్ష కేవలం ఇంగ్లీష్, హిందీలో నిర్వహించడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేశారు. ప్రాంతీయ భాషల్లో రాసే అవకాశం లేకపోవడం వివక్షాపూరితమని విమర్శించారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థులు కేవలం ఇంగ్లీష్, హిందీల్లోనే పరీక్ష రాయాల్సి ఉంటుంది. దాంతో, మా రాష్ట్రానికి చెందిన అభ్యర్థులకు మాతృభాషలో పరీక్ష రాసే అవకాశం లేకుండా పోతోంది. ఇది ఏకపక్షంగా ఉండటమే కాకుండా వివక్ష చూపించడమే అని అమిత్‌షాకు రాసిన లేఖలో స్టాలిన్ పేర్కొన్నారు. ఈ రకమైన పరీక్షల నిర్వహణతో అభ్యర్థులు ప్రభుత్వఉద్యోగాలకు దూరం అవుతారని, ఇది ఔత్సాహికుల రాజ్యాంగ హక్కుకు వ్యతిరేకమని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని, తమిళంతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ పరిధిలోని సిఆర్‌పిఎఫ్ ఉద్యోగాల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలో మొత్తం 9212 కానిస్టేబుల్(టెక్నికల్, ట్రేడ్స్ మ్యాన్) ఖాళీలున్నాయి. పదోతరగతి, ఐటిఐ ఉత్తీర్ణులైన పురుష, మహిళాఅభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 25. ఎంపికైన అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

## దేశంలో పెరిగిన పులులు

### ప్రస్తుతం 3167 ఉన్నట్లు ప్రధాని మోడీ వెల్లడి
### ప్రాజెక్టు టైగర్ 50వ వార్షికోత్సవంలో ప్రధాని



**మైసూరు, ఏప్రిల్ 9:** భారత్‌లో పులుల సంఖ్య గడచిన నాలుగేళ్లలో 200 పెరిగాయి. మొత్తంగా గత ఏడాది చివరినాటికి 3167 ఉన్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. ప్రధాని వెల్లడించిన గణాంకాలప్రకారం 2006లో చిరుతలు 1411 మాత్రమే ఉన్నాయి. 2010లో ఆ సంఖ్య 1706కి పెరిగింది. ఆ తర్వాత 2014లో 2226, తర్వాత 2018లో 2967, ఆపై 2022లో 3167కి పెరిగినట్లు తెలిపారు. ప్రాజెక్టు టైగర్ 50వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రారంభ సదస్సులో ప్రధాని ఈ గణాంకాలను విడుదలచేసారు. ఈసందర్భంగా అమృత్‌కాల్‌కా టైగర్ విజన్ బుక్‌లెట్ ఆవిష్కరించారు. రానున్న 25 ఏళ్లలో పులుల సంరక్షణకు తీసుకునే చర్యలు, ప్రణాళికలను వీటిలో వివరించారు. వన్యప్రాణుల సంరక్షణ అనేది ఇపుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రాధాన్యతల్లో ఒకటి అని ఇంటర్నేషనల్ బిగ్‌క్యాట్ అలయన్స్ ఇందుకు మరింత సహకారం ఇస్తున్నదన్నారు. పెద్దపులల సంరక్షణకు ఈ అలయన్స్ మరింత కృషిచేస్తున్నదన్నారు. దశాబ్దకాలంక్రితంవరకూ చిరుతపులులు అంటే ఎంతో ఆసక్తిగా ఉండేదని, వీటిని ఇపుడు నమీబియా, దక్షిణాఫ్రికాలనుంచి భారత్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. భారత్‌లో వన్యప్రాణుల సంరక్షణ అనేది మన సంస్కృతిలో భాగమని పర్యావరణం, ఆర్థికవ్యవస్థలమధ్య సమస్యలు లేకుండా సమన్వయం జరుగుతున్నదన్నారు. 2019లో ప్రధానిమోడీ అం తర్జాతీయంగా ప్రపంచ నాయకులకు పిలుపునిస్తూ ఆసియాలో వన్యప్రాణులను చంపడం, వాటిపై వ్యాపారాలు చేయడాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఇందుకోసమే భారత్ ఐబిసిఎను ప్రారంభించింది. ప్రపంచంలోని ఐదు పెద్ద పిల్లులు అంటే పెద్ద పులులు పులి, సింహం, చిరుత, మంచుచిరుత, పూమా, జాగ్వార్, చీతాలు వంటి వాటిని సంరక్షించడానికి ఈ అలయన్స్ కృషిచేస్తోంది. 1973లో ప్రాజెక్టు టైగర్‌ను భారత్‌ప్రారంభించింది. పులుల సంరోణకోసం ఈ కార్యాచరణ అమలుకు వచ్చింది. 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వుల్లో ఈ ప్రాజెక్టు టైగర్ కొనసాగుతోంది. 75వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 53 టైగర్ రిజర్వులు కొనసాగుతున్నాయి.

ఇందులో భాగంగానే ప్రధానమంత్రి బండిపూర్ టైగర్‌రిజర్వులో కొంతసేపు గడిపారు. జీపుసఫారీలో వన్యప్రాణుల జీవనశైలిని, జీవన వైవిధ్యం, ప్రకృతి సౌం దర్యాలను ఆస్వాదించారు.

## చాట్ జిపిటి సమాధానాల్లో హేతుబద్ధత తక్కువే

### ఓ పరిశోధనలో వెల్లడి




**లాస్‌ఏంజెల్స్, ఏప్రిల్9:** కృత్రిమ మేధతో పని చేసే చాట్ జిపిటి బిఇఆర్‌టి తదితర అప్లికేషన్లు ఇచ్చే సమాధానాలు అంత హేతుబద్ధమైనవి కావని, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో పరిమితులున్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఆమోద యోగ్యమైన అసలైన సమాధానాలను ఇచ్చేలాగే వీటిని రూపొందించినప్పటికీ ఎక్కువ ప్రత్యామ్నాయాలను వాటిముందు ఉంచి ఏ నిర్ణయం తీసుకోవాలని అడిగితే.. అవిఇచ్చే సమాధానాలు అంత హేతుబద్ధంగా ఉండటంలేదని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా ప్రొఫెసర్ మయాంక్ ఆగర్వాల్ జరిపిన అధ్య యనంలో తేలింది. ఆయన పలుప్రశ్నలతో కూడిన సెట్‌లను వాటిముందు ఉం చారు. ప్రతిప్రశ్నకు అక్కడ ఉన్న ప్రత్యామ్నాయాలలో ఏదో ఒకదాన్ని సమాధా నంగా ఎంచుకోవాలి. ఇలా ఒకే ప్రశ్నను పలుమార్లు అడిగినపుడు కృత్రిమ మేధ అప్లికేషన్‌లు ప్రతిసారి వేర్వేరు జవాబులు ఇవ్వడాన్ని పరిశోధకులు గుర్తించారు. నువ్వు నాణెం ఎగరేసినపుడు బొమ్మ పడితే డైమండ్ గెలుస్తావు. బొరుసు పడితే నీకారును కోల్పోతావు. దేనిని నువ్వు కోరుకుంటున్నావు? అనే ప్రశ్నకు పలుమార్లు తప్పుడు సమాధానమైన బొరుసునే ఎఐ అప్లికేషన్లు సగంకంటే ఎక్కువసార్లు తమ జవాబుగా చెప్పాయి. దీనినిబట్టి ఈ తరహా అప్లికేషన్లు మరింత హేతుబద్ధతను సంతరించుకునే వరకూ అత్యున్నతస్థాయిలో అదా?ఇదా? అనే ప్రశ్నలకు సమాధానాల కోసం వీటిని ఆశ్రయించకపోవడమే మంచిదని పరిశోధకులు సూచించారు.



## ఆర్జేడి తేజ్‌ప్రతాప్‌కు వారణాసిలో అవమానం

**వారణాసి, ఏప్రిల్ 9:** బీహార్‌మాజీ ముఖ్యమంత్రి ఆర్జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ తనయుడు బీహార్‌మంత్రి తేజ్‌ప్రతాప్‌యాదవ్‌కు వారణాసిలో ఘోర పరాభవం ఎదురయింది. శుక్రవారం వారణాసికి వచ్చిన తేజ్‌ప్రతాప్ ఒక హోటల్‌లో బసచేసారు. ఆయన బయటకు వెళ్లిన సమయంలో మంత్రి లగేజితోపాటు సెక్యూరిటీ సిబ్బంది బ్యాగులను హోటల్‌నిర్వాహకులు బయటపడేసారు. రాత్రి హోటల్‌కు తిరిగి వచ్చిన బీహార్‌మంత్రి తమ లగేజి రిసెప్షన్‌వద్ద ఉండటంచూసి షాక్ అయ్యారు. తమకు కేటాయించిన గదిని తాములేనిసమయంలో తెరవడమే కాకుండా వస్తువులను బయటపడేశారని తేజ్‌ప్రతాప్ యాదవ్ పిఎ పోలీసులకు ఫిర్యాదుచేసారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించారు. ఎసిపి సంతోష్‌సింగ్‌మాట్లాడుతూ సిగ్రాపోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఒక హోటల్‌లో బీహార్ మంత్రి తేజ్‌ప్రతాప్ పేరిట ఏప్రిల్ ఆరు గురువారం రాత్రి ఒక్కరోజుకు మాత్రమే గదిని బుక్‌చేసారని హోటల్‌మేనేజ్‌మెంట్ చెప్పిందని,శుక్రవారం ఆగదిని మరొకరికికేటాయించడంతో బయటకువెళ్లిన మంత్రికోసం చూసి చివరకు లగేజిని రిసెప్షన్‌వద్దకు చేర్చినట్లు తెలిపారు లగేజి తేజ్‌ప్రతాప్ యాదవ్‌దని వారికి తెలియదన్నారు. మరొక పోలీస్ అధికారి మాట్లాడుతూ బీహార్‌మంత్రి ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. లగేజి బయటకు తెచ్చినవారిలో హోటల్‌జనరల్‌మేనేజర్‌కూడా ఉన్నట్లు అక్కడ సిసిటివి ఫుటేజి రికార్డయింది. మంత్రి భద్రతకు సంబంధించినది కావడంతో ఎఫ్ఐఆర్‌నమోదుచేసామని ఆయన అన్నారు. దర్శనం తర్వాత తిరిగొచ్చిన తేజ్‌ప్రతాప్‌యాదవ్ ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి అక్కడ నుంచి వెళ్లిపోయారు.



## అయోధ్య రామాలయాన్ని సందర్శించిన మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

**అయోధ్య, ఏప్రిల్9:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయాన్ని సందర్శించారు. ఆదివారం వారు రామ్‌లల్లా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, వందలాదిమంది శివసేనకార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా షిండే మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మించాలన్న శివసేన వ్యవస్థాపకుడు బాల్‌థాక్రే కలను ప్రధాని మోడీ పూర్తి చేస్తున్నారన్నారు. అనంతరం సరయునది వద్ద మహా హారతిలో పాల్గొన్నారు. మహారాష్ట్ర తరఫున మందిరానికి టేకును విరాళంగా ఇవ్వనున్నారు. ఏక్‌నాథ్‌షిండే అయోధ్యను గతంలోనూ సందర్శించారు. 2020 మార్చిలో మరోసారి అక్కడికి వెళ్లారు. గతేడాది జూన్‌లో కూడా షిండే అయోధ్యను సందర్శించారు.

## తమిళనాట చౌకడిపోల్లో ఇకపై ఇ-సేవలు

**చెన్నై, ఏప్రిల్ 9:** రాష్ట్రంలోని రేషన్‌షాపులు ఇపుడు ఇసేవలకు వన్‌స్టాప్ సొల్యూషన్‌గా మారబోతున్నాయి. అధికారులు గ్రామీణ,పట్టణ, నగరప్రాంతా ల్లోని ప్రజాపంపిణీ వ్యవస్థ చౌకడిపోల్లో డిజిటల్ మాధ్యమాల ద్వారా ఇసేవలను అందించేందుకు ప్రణాళికలు రూపకల్పనచేస్తున్నారు. త్వరలోనే ఈ షాపులు పాస్‌పోర్టుల దరఖాస్తులు సమర్పించడం, యుఇటిలిటీ బిల్లుల చెల్లింపులు, ఆధార్ డేటాలో మార్పులు, సవరణలు వంటివికూడా చేపట్టే విధంగా మారుస్తున్నారు. ప్రాథమికంగా గ్రామీణప్రాంతాల్లోని రేషన్‌డిపోలపై ఫోకస్‌పెడుతున్నారు. మాతృకగా సహకార శాఖ, పౌరసరఫరాలశాఖలు వ్యవహారిస్తాయి. అయితే వీటికోసం భూమి సేకరణ కొంత సమస్యగా మారుతోంది. చౌకబియ్యం ఇతర నిత్యావసర వస్తువులతోపాటు ఇతరత్రా ఈసేవలను అందించేందుకు విశాలప్రాంగణం అవసరం అవుతుంది. పైలట్‌ప్రాతిపదికన కాంచీపురం, తిరువల్లూరుజిల్లాల్లో ఈవీటిని ప్రారంభించారు. రానున్న ఆరునెలల్లో మొత్తం రాష్ట్రం వీటిని అమలుచేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఇండియా పోస్ట్‌పేమెంట్స్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఇతర ప్రైవేటు సేవల కల్పనదారులను కూడా ప్రభుత్వ శాఖలు సంప్రదిస్తున్నాయి. పోస్టల్‌వ్యవస్థతో సమిష్టికృషితో ముందుకువెళ్లే సాధ్యాసాధ్యాలనుపరిశీలిస్తోంది. పోస్టల్‌శాఖ వార్షిక నివేదికనుపరిశీలిస్తే తమిళనాడులో 11,867 పోస్టాఫీసులు ఉన్నాయి. వాటిలో 10,259 గ్రామీణప్రాంతాల్లోనే ఉన్నాయి. వీటితోపాటు సుమారు 26వేలకుపైగా రేషన్‌షాపులు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. మొత్తం గ్రామాలు 12,525 వరకూ ఉన్నాయి. ఈరెండింటి సమిష్టికృషితో అన్ని గ్రామాలను కవర్‌చేయడం కష్టమేమీ కాదని అధికారులు భావిస్తున్నారు. వీటితోపాటే కామన్ సర్వీస్ సెంటర్లను కూడా రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిపాదిస్తోంది. దీనివల్ల చెల్లింపులకు సులువవుతుంది. తదుపరి దశలో ఎవరికివారు వ్యక్తిగతంగా వెబ్‌సైట్లు లేదా పోర్టళ్ల ఏర్పాటు చేసుకుని చెల్లింపులు స్వీకరించే ప్రతిపాదనలు ఈశాఖలు చేపడతాయి. ఆ తర్వాత కామన్‌లేదా ఏకీకృత పోర్టల్‌ను ఏర్పాటుచేసి మరిన్ని లావాదేవీలు జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తారు. సహకార సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో 4480 కామన్‌సర్వీస్ సెంటర్లను నిర్వహిస్తున్నాయి.

గత ఏడాది 48.15 లక్షల లావాదేవీలు జరిగాయి. 15.9 కోట్ల రాబడులు కూడా వచ్చాయని అధికారులు చెపుతున్నారు. ఎక్కడ అవసరం ఉందో అక్కడ ఈ ఎఫ్‌పిషాపులు ఈసేవలు అందిస్తాయని జాప్యం నివారణకోసం తక్షణసేవలుప్రజలకు చేరువ చేసేందుకు ఈ విధానం అమలుచేయాలని చూస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సహకార శాఖపరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగాలకు కేంద్రం ఎలాంటి రుణపరపతి నిధులు ఇవ్వకపోయినా నాబార్డు వీటికి నాలుగుశాతం వడ్డీపై రుణాలను ఇస్తోంది. వ్యవసాయాధారిత ప్రాజెక్టులకు వడ్డీరాయితీ మూడుశాతంగా కూడా ఉంది. అయితే



ప్రస్తుతం ఉన్న కామన్‌సర్వీస్ సెంటర్లు ఈపరిధిలోనికి రావు. అదేవిధంగా సహకారశాఖ కూడా 40 వరకూ జిల్లా వినియోగ సహకార హోల్‌సేల్ స్టోర్సు ఏర్పాటుకు నిర్ణయించింది. గత ఏడాది ఈస్టోర్లు 1200 కోట్ల టర్నోవర్‌ను సాధించాయి. రానురాను 1800 కోట్లనుంచి రెండువేల కోట్లవరకూ టర్నోవర్ సాధించే అవకాశం ఉన్నందున సహకారశాఖ పరిధిలో ఇపుడు ఈ స్టోర్లను కూడా వృద్ధి చేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5356, మృతులు 10

### దేశంలో బాధితులు 4,47,56,616

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5356 కేసులు నమోదయ్యాయి.మృతి 10 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,56,616కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,92,837మంది కోలుకోగా 32,814 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,965కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,49,141కి చేరగా,79,96,323 మంది వరకు కోలుకున్నారు.1,48,458మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,48,060కి చేరింది.అందులో 67,64,839మంది కోలుకున్నారు.71,647మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,79,579కి చేరింది. అందులో 40,37,506 మంది కోలుకున్నారు.40,330మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,98,649కి చేరింది.అందులో 35,58,896 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 68.49 కోట్లకు చేరిన వైరస్ కేసులు


### 68.37 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు



**జెనీవా, ఏప్రిల్ 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి.కొత్తకేసుల నమోదు చిన్నదేశాల్లోనే ఎక్కువ ఉంటున్నట్లు సమాచారం. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.49 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 68.37 లక్షలమందిచనిపోయారు. మరో 39,704 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 65.77 కోట్లవరకూ ఉంటే మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం24.81 కోట్లమందికి కరోనాసోకి 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6424 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.38 కోట్లకుపైగానమోదుకాగా మరో 22.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.58 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6976 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లవరకూ ఉన్నాయి. మరో 27.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లమందికికరోనాసోకి 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,512 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.03 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌సమస్యలతో ఇబ్బం దులు పడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,171 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లవరకూ ఉంటే మరో 6.29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ ఉంటే మరో 4,73,734 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ఆదేశాలు పేర్కొంటున్నాయి. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో కరోనా కేసులు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26,792 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా క్రియా శీలకేసులు 1,50,279వరకూ ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేది కలు అందించాయి.

## గర్భస్రావ మందులపై అమెరికా కోర్టుల్లో భిన్నమైన తీర్పులు

**వాషింగ్టన్,ఏప్రిల్ 9:** అమెరికాలో రాజకీయ పార్టీల సైద్ధాంతిక విభేదాలు మహిళల గర్భస్రావ హక్కుపై వివాదం రాజేస్తున్నాయి. రిపబ్లికన్ పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో టెక్సాస్ రాష్ట్రం అమరిల్లో జిల్లా జడ్జిగా నియమితుడైన మాథ్యూ జె కాక్స్ మారిక్..గర్భస్రావ మాత్ర మైఫిప్రిస్టోన్ వాడకంపై స్టే విధించారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డిఎ)కు ఈమే రకు ఉత్తర్వు జారీ చేశారు. తన తీర్పుపై ఫెడరల్ ప్రభుత్వం 7 రోజుల్లోగా అప్పీల్ చేసుకోవచ్చన్నారు.



దాంతో,మైఫిప్రిస్టోన్‌పై నిషేధం వెంటనే అమలులోకి రాదు. మారిక్ నిషేధం విధించిన కొద్దిసేపటికే వాషింగ్టన్ జిల్లా జడ్జి థామస్ ఓ రైస్ భిన్నమైన తీర్పు ఇచ్చారు. మైఫిప్రిస్టోన్‌ను అందుబాటులో ఉంచాల్సిందే అని తీర్పు చెప్పారు. ఈ జడ్జిని డెమోక్రటిక్ పార్టీకి చెందిన బరాక్ ఒబామా అధ్య క్షుడిగా ఉన్నపుడు నియమించారు. థామస్ ఉత్తర్వులు మైఫిప్రిస్టోన్ కోసం డెమో క్రటిక్ పార్టీ అనుయాయులు దావాలు వేసిన 17 రాష్ట్రాల్లో అమలు కానున్నాయి. అమెరికాలో గర్భస్రావ సౌకర్యాలు, మందుల లభ్యతపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన యేడాదికి ఈ పరస్పర విరుద్ధ తీర్పులు రావడం విశేషం. మైఫిప్రిస్టోన్‌ను 23 యేళ్ల నుంచి అమెరికన్ మహిళలు వాడుతున్నారు. దీనితో పాటు మైసోప్రోస్టోల్‌ను కలిపి గర్భస్రావ మాత్రలుగా వినియోగిస్తున్నారు. మైసోప్రోస్టోల్‌ను గర్భస్రావానికే కాకుండా ఇతర వ్యాధులకూ వినియోగిస్తారు. మైఫిప్రిస్టోన్‌ను ఓవేళ మార్కెట్ నుంచి ఉపసంహరిస్తే వైద్యులు కేవలం మైసోప్రోస్టోల్‌ను సిఫారసు చేయాల్సి ఉంటుంది. రెండు మందులను కలిపి వాడటం వల్ల కలిగే ఫలితాలు కేవ లం మైఫిప్రిస్టోన్‌ను వాడటం వల్ల సిద్ధించవు.

# భారీబడ్జెట్‌తో ప్రమోషన్లకు ప్లాన్

ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వం లో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న పుష్ప2 మూవీ షూటింగ్ ప్రస్తుతం కొనసాగుతోంది. బన్నీ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేసి మూవీపై అంచనాలను పెంచేశారు.. పుష్ప బ్లాక్‌బస్టర్ హిట్ కావటంతో దేశ వ్యాప్తంగా సెన్సేషన్ క్రియేషన్ చేసింది.. ఈ నేపథ్యంలో పుష్ప 2 అంతకు మంచి అనేలా సుకుమార్ ఈ



చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నా రు. ఈ చిత్రంతో ఏకంగా వెయ్యి కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టాలని టార్గెట్ పెట్టు కున్నారు. కాగా బన్నీ బర్త్‌డే సందర్భంగా కాళికాదేవి గెటప్‌లో చేతిలో గన్‌పట్టుకుని ఉన్న పోస్టర్ విడుదలైన వైరల్‌గా మారింది.. కాగా పుష్ప 2 ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను నార్త్‌లో అన్ని ప్రముఖ పత్రికల్లో ఫ్రంట్ పేజీలోప్రకటనగా వేయ టం ఇపుడు సంచలనంగా మారింది.. కాగా ఇప్పటి నుంచే ప్రమోషన్ కోసం గట్టిగా ఖర్చుచేయ టానికి డిసైడ్ అయినట్టుగా ఇండస్ట్రీలో టాక్‌గా ఉంది.

# కుటుంబంతో గడపటం చాలా ముఖ్యం

అల్లరి నరేష్, విజయ్ కనకమేడల రెండోసారి మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు ఉగ్రం కోసం జతకట్టారు. టీజర్‌లో ఉగ్రం ఇంటెన్స్‌తో పాటు యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఉండనుందని ప్రజెంట్ చేయగా, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను కూడ సినిమా ఆకట్టుకునేలా ఉంటుందని పాటల ద్వారా తెలుస్తోంది.. మొదట పాట దేవేరి బ్లాక్‌బస్టర్ కాగా, ఉగ్రం సెకండ్ సింగిల్ ఇపుడు విడుదలైంది..



అల్బెలా అల్బేలా పాటను నాచురల్‌స్టార్ నాని లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల మంచి బీట్స్‌తో ప్రజెంట్ సాంగ్‌ను అందించారు. కుటుంబంతో గడపటం ఎంత ముఖ్యమో ఈ పాట చెబుతుంది.. పోలీసు పాత్రలో నటించిన అల్లరి నరేష్ తన భార్య మిర్నా, కూతురితో హాయిగా గడపటానికి పని నుంచి బ్రేక్ తీసుకున్నారు... ఈ విషయాన్ని భాస్కరభట్ల పాట ద్వారా తెలిపారు. రేవంత్, శ్రావణభార్గవి బ్యూటిఫుల్‌గా ఆలపించారు. విజువల్స్ మరింత ఆహ్లాదకరంగా ఉన్నాయి.. మనం కూడ విశ్రాంతి తీసుకుని కుటుంబంతో గడిపిన అనుభూతిని పొందేలా ఉంది.. ఇది మరో చార్ట్‌బస్టర్ కానుంది. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఉగ్రం నుంచి షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు. తూమ్ వెంకట్ కథ అందించారు. వేసవి కానుకగా ఈచిత్రం మే 5న విడుదల కానుంది.

# మానస్, విష్ణుప్రియల ఫోక్ సాంగ్

జ్యోతి కున్నూరు నిర్మాతగా బీమ్స్ సిసిరీలియో సంగీత సారథ్యంలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్ శిష్యురాలు శ్రష్టి వర్మ నృత్య దర్శకత్వంలో మానస్, విష్ణుప్రియ నర్తించిన 'గంగులు' ఫోక్‌సాంగ్‌ను నివ్రితి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కొరియోగాఫ్రర్ జానీమాస్టర్ పద్మిని నాగులపల్లి, ప్రముఖ యాంకర్, హీరోయిన్ నిర్మాత జయంతి తదితరులు పాల్గొన్నారు.. తెలుగుదనం ఉట్టిప



డేలా స్వచ్ఛమైన తెలుగు పదాలతో తరుణ్ సైదులు రాసిన లిరిక్స్‌కు స్వరాజ్ కీర్తన్.. అంతే విన సొంపుగా చాలాబాగా పాడారు.. ఈ పాటకు బీమ్స్ సిసిరిలియో అద్భుతమైన మ్యూజిక్ ఇవ్వగా, పాటకు తగ్గట్టే సాయి శ్రీరామ్ చాలా చక్కటి విజువల్స్ ఇచ్చారు.. శ్రష్టి వర్మ కొరియోగ్రఫీలో వచిచన ఈ పాట ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది.. జానీమాస్టర్ మాట్లాడుతూ, బుల్లితెరపై ఈ సాంగ్ వస్తే చానల్ మార్చకుండా ఫ్యామిలీ అందరూ ఎంజాయ్ చేసేలా ఈ పాటు చాటా బాగుందన్నారు.. యాంకర్, హీరోయిన్, నిర్మాత జయంతి, నివృతి వైబ్స్ మనోహర్, సంగీత దర్శకుడు బీమ్స్, పద్మిని నాగుపల్లి, హీరో మానస్, నటి విష్ణుప్రియ, లిరిక్ రైటర్ తరుణ్ సైదులు తదితరులు మాట్లాడారు.




# 'ఇండియన్ 2' కీలక షెడ్యూల్



'లోకనాయకుడు' కమల్‌హాసన్ హీరోగా తాజాగా ప్రముఖ దర్శకుడు శంకర్‌తో సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం 'ఇండియన్ 2' చేస్తున్న సంగతి విదితమే.. దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ ఈసినిమాను ఒకో షెడ్యూల్‌ను ఒకో రేంజ్‌లో తెరకెక్కిస్తు న్నారు.. రీసెంట్‌గా కొద్దిరోజులక్రితం తైవాన్ లో ఓ సాలిడ్ యాక్షన్ షెడ్యూల్‌ను స్టార్ట్ చేసిన శంకర్ ఇపుడు లేటెస్ట్‌గా అప్‌డేట్ ఇస్తూ దీన్ని కంప్లీట్ చేసినట్టు మరోపోస్టర్‌తో కన్ఫర్మ్ చేశారు.. ఈ పోస్ట్ ఇపుడు శంకర్ నుంచి వైరల్‌గా మారింది..

# 'బ్రహ్మాస్త్ర' సీక్వెల్స్ రిలీజ్‌కు టైం ఫిక్స్

బాలీవుడ్ సినిమా వద్ద భారీ అంచనాలతో వచ్చిన పాన్‌ఇండియా మూవీ 'బ్రహ్మాస్త్ర'.. రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ జంటగా నటించారు. ఈచిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిం చారు.. పుణాల ఆధారంగా ఈ ఫ్రాంచైజ్‌ని 3 భాగాలుగా ప్లాన్‌చేస్తున్నట్టు ప్రకటించారు. కాగా పార్ట్1 విడుదలైన భారీ గ్రాస్‌ను అందుకుంది. ఇపుడు పార్ట్2 నుకూడ అనౌన్స్ చేశారు. ఈసినిమా సహా మూడో భాగంపై కూడ తాజా క్లారిటీ ఇచ్చింది. ఈ రెండు




సినిమాలు వరుసగా వచ్చే 2026, 2027 ఏడాదిల్లో డిసెంబర్ కల్లా రిలీజ్ చేస్తున్నట్టు బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. అంతేకాదు ఈ రెండు సినిమాలు ఏకకాలంలో షూటింగ్ కంప్లీట్ చేయ నుండగా, ఏడాది వ్యవధిలో వాటిని రిలీజ్ చేస్తున్నట్టుగా ఆయాన్ నుంచి అప్‌డేట్ వచ్చింది

# 'సూర్య 42'కి ఓటిటి పార్టనర్ లాక్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హీరోగా బాలీవుడ్ స్టార్ హీరో యిన్ దిశా పటానీ హీరోయిన్‌గా దర్శకుడు శివ తెర కెక్కిస్తున్న భారీ పాన్‌ఇండియా సినిమా కోసం తెలిసిందే.. మరి సూర్య కెరీర్‌లో 42వ సిని మాగా దీన్ని ప్లాన్ చేస్తున్నారు. ఈసినిమా సూర్య కెరీర్‌లో భారీ బడ్జెట్ సినిమా తెర కెక్కుతోంది.. ఆల్‌రెడీ పాన్ ఇండియా స్తాయి లో క్రేజీ హైప్‌లో ఉన్న ఈసినిమా అయితే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటూ ఉండగా, ఇపుడు ఆ సినిమాకు ఓటిటి డీల్ అయితే కంప్లీట్ అయినట్టు తెలిసింది.. మరి ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులు అయితే ప్రముఖ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో అయితే భారీ మొత్తంలో చెల్లించి సొంతం చేసుకున్నట్టుగా తెలుస్తోంది.. అంతేకా కుండా ఈ డీల్ కోలీవుడ్ సినిమా దగ్గర రెండో అతి పెద్ద డీల్ అన్నట్టుగా కూడ టాక్. దీనిపై ఫిగర్ ఎంతో బయటకు రావాల్సి ఉంది. ఇక ఈ భారీ సినిమాకు అయితే దేవిశ్రీ ప్రసాద్, సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్, గ్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

# అదిరేటి స్థాయిలో బర్త్‌డే ట్రీట్



చియాన్ విక్రమ్ ఇటీవల కోబ్రా, పొన్నియిన్ సెల్వన్ సినిమాలతో ప్రేక్షకులను కలిశారు. కోబ్రా విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది.. డిఫరెంట్ స్క్రీన్‌ప్లేతో రకరకాల గెటప్స్‌తో విక్రమ్ ఈ సినిమా లో అలరించారు.. ఇక పొన్ని యిన్ సెల్వన్ తమిళంలో మంచి విజయం అందుకుంది. గతంలో విక్రమ్ 61వ సినిమా గా షారంజిత్ దర్శక త్వంలో సినిమా ప్రకటించిన సంగతి విదితమే. గత ఏడాది దీపావళికి ఈ సినిమా టైటిల్ ప్రకటిం చారు. ఈసినిమాకు 'తంగలాన్' అనే పేరు ఖరారుచేశారు. అయితే నుంచి ఇపుడు మరో అప్‌డేట్ వచ్చింది..ఈనెల 17న విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమా నుంచి ఓ ఆసక్తిక రమైన అప్‌డేట్ రాబోతున్నట్టు ప్రకటించారు. ఈమేరకు విక్రమ్ ఫొటోను రివీల్ చేశారు. ఇందులో విక్రమ్ ఫుల్ గడ్డంతో, సూర్యుని కాంతిలో నిలబడి ఉన్నట్టు తెలుస్తోంది. చేతిలో కత్తి, పవర్‌ఫుల్ రోల్ అన్నట్టు తెలుస్తోంది.. ఈచిత్రంలో ఆయన పల్లెటూరి వ్యక్తిగా కన్పించనున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వాస్తవ సంఘటనల ఆధారంగా పీరియాడిక్ నేపథ్యంలో ఈసినిమా రూపొందుతోంది. ఇందులో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# రవిబాబు, పూర్ణ 'అసలు' ట్రైలర్

వెర్సటైల్ యాక్టర్, దర్శకుడు రవిబాబు థ్రిల్లర్స్‌ను రూపొందించటంలో దిట్ట.. ఇపుడు ఆయన నుంచి మరో ఎక్సయిటింగ్ మిస్టరీ థ్రిల్లర్ రాబోతోంది. ఈటివి విన్ సమర్పణలో ఫ్లయింగ్ ఫ్రాగ్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై రవిబాబు కీలకపాత్రలో నటిస్తూ నిర్మించిన సీట్ ఎడ్జ్ మిస్టరీ థ్రిల్లర్ 'అసలు'.. పూర్ణ మరో ప్రధానపాత్రలో నటిస్తోంది. ఈచిత్రానికి ఉదయ్, సురేష్ దర్శకత్వం



వహించారు. రవిబాబు స్వయంగా కథ అందించారు. తాజాగా అసలు చిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. మిస్టరీ, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంతం క్యూరియాసిటీని పెంచింది.. ప్రొఫెసర్ చక్రవర్తిని ఎవరో దారుణంగా హత్య చేయటం, ఆ మర్డర్ మిస్టరీని చేధించ టానికి పవర్‌ఫుల్ కాప్‌గా రవిబాబు రంగంలోకి దిగటం, ఈ కేసులో నలుగురు అనుమానితులు, నాలుగు రహస్యాలు, ఒక ఆశ్చర్యకరమైన నిజం, చివరికి హంతకుడు ఎవరు? ఇలా ఆసక్తికరమైన ప్రశ్నలు రేకెత్తిస్తూ ట్రైలర్ గ్రిప్పింగా సాగింది.. స్టార్ మైండెడ్ కాప్‌గా రవిబాబు ఇంటెన్స్‌లుక్‌లో కన్పించారు. పూర్ణతోపాటు మిగతా పాత్రలన్నీ ఈమిస్టరీ థ్రిల్లర్‌లో కీలకంగా ఉండబోతున్నాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.. ఉదయ్, సురేష్ టేకింగ్ ఎక్స్‌టార్డినరీగా ఉంది. రాజేష్ సంగీతం అందించారు.

# భర్త రాకకోసం పడే విరహా వేదన

భర్త రాకకోసం భార్య పడే విరహ వేదన నేపథ్యంలో సింగిల్ క్యారెక్టర్‌తోరూపొందించిన చిత్రం రారా పెనిమిటి.. శ్రీ విజయానంద్ పిక్చర్స్ బ్యానర్‌లో రూపొందిన ఈచిత్రంలో సింగిల్ క్యారెక్టర్‌లో నందిత శ్వేత నటించింది.. సత్య వెంకట గెద్దాడ దర్శకత్వం వహించారు. శ్రీమతి ప్రమీల గెద్దాడ నిర్మాత... మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. ఈచిత్రం త్వరలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. సంగీత దర్శకుడు మణిశర్మ మాట్లాడుతూ, దర్శకుడు ఒక మంచి కథతో వచ్చి కలిశారని, మంచి పాటలు చేసే అవకాశం కల్పిం చిన దర్శకుడుకు థాంక్స్ అన్నారు. నేను ఇంతవరకు చేసిన కంపోజిషన్‌లో నాకు ఇష్టమైన పాటలు ఇందులో ఉన్నాయన్నారు. నీటికంఠ చక్కటి సాహిత్యం అందించారిన అన్నారు. నందిత అద్భుతంగా నటించిందన్నారు. హీరోయిన్ నందిత శ్వేత మాట్లాడుతూ, డైరెక్టర్ చెప్పిన కథ, సింగిల్ క్యారెక్టర్ అనగానే.. ఈ పాత్ర చేయగలనా? అన్పించిందన్నారు. ముందు భయ పడ్డానని తెలిపారు. సాహసమే అయినా ఒకే చెప్పానని అన్నారు. ఇలాంటి క్యారెక్టర్ చేసే అవకాశం వస్తుందని ఎపుడూ అనుకోలేదన్నారు. నిజంగా ఈసినిమా తీయటం నా అదృష్టం అన్నారు. డైరెక్టర్‌గారు చెప్పింది చేసుకుంటూ వెళ్లానని, ఫస్ట్‌కాపీ చూసి హ్యాపీగా ఫీలయ్యానని అన్నారు. కొత్తగా పెళ్లైన అమ్మాయి తన భర్త రాకకోసం పడే విరహ వేదనే ఈచిత్రమని అన్ని ఎమోషన్స్ ఈ పాత్రలో ఉంటాయన్నారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు పెద్ద సక్సెస్ చేస్తారని నమ్మకంతో ఉన్నానన్నారు. కార్య క్రమంలో సీనియర్ జర్నలిస్టు ప్రభు,



నటుడు రాంకీ, పాటల రచయిత డాక్టర్ డి.నీలకంఠ రావు, సింగర్ హారిణి ఇవటూరి, దర్శకుడు సత్య వెంకట గెద్దాడ తదితరులు మాట్లాడారు. త్వరలో ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# మూలపేట పోర్టు శంకుస్థాపన ఏర్పాట్లును పరిశీలన : జేసీ



సంతబొమ్మాళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండలం మూలపేటలో నిర్మించనున్న పోర్టు శంకుస్థాపన ఏర్పాట్లును ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కుమార్ పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి మూలపేట గ్రామం వద్ద శంకుస్థాపన, సభా ప్రాంగణం, హెలిఫ్యాడ్ స్థలంను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పోర్టు ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం గత రెండు రోజులుగా ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా జిల్లాకు చెందిన మంత్రులు సీదిరి అప్పలరాజు, ధర్మాన ప్రసాదరావుతో పాటు మరికొంత మంది మంత్రులు కూడా మూలపేట ఏర్పాట్లుపై పరిశీలించేందుకు రానున్నట్లు సమాచారం. ఈ మేరకు ఏర్పాట్లుపై మూలపేటలో జేసీ అధికారులతో సమీక్షించారు. ఈ పరిశీలనలో టెక్కలి సిఐ సూర్య చంద్రమౌళి, తహశీల్దార్ చలమయ్య, రెవెన్యూ, పోలీస్, పోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



సంతబొమ్మాళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారంమండలస్థాయి వ్యాసరచన పోటీలను అంబేద్కర్ ఆశయసాధన సమితి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని మూడు ఉన్నత పాఠశాలలు మరియురెండు ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 6 నుంచి 9 తరగతులు చదువుతున్నవిద్యార్థులు 53 మంది పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య మాట్లాడుతూ వ్యాసరచన పోటీల వలన విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందుతుందని, పోటీతత్వం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ ఆశయ సాధన సమితి కన్వీనర్ కుప్పిలి కామేశ్వరరావు నిర్వహించారు. జూనియర్, సీనియర్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానంలలో నిలిచిన విద్యార్థులకు అంబేద్కర్ జయంతి నాడు జ్ఞాపికలు, బహుమతులు అందజేయబడునని నిరా ్వహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొన ్న ప్రతి విద్యార్థికి పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, భవాని, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు, మార్కండేయులు, కృష్ణవేణి, గిరి, రోజా, దయాసాగర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కోటపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండలం, కోటపాడు గ్రామ పంచాయతీ, బృం దావనం గ్రామంలో సంతబొమ్మాళి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కోటపాడు సర్పంచ్ ప్రతినిధి కోత సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మురపాల రామారావు, అప్పిలి తారకేశ్వరరావు, దాసరి ఉమాపతి, కోత మోహనరావు, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అనాధ పిల్లల చదువులకు ఆసరా



ఆమదాలవలస, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సమాజంలో 18 ఏళ్లలోపు బాల బాలికలకు రక్షణ, సంరక్షణ కల్పించాల్సిన తల్లిదండ్రులను దురదృష్టవశాత్తు కోల్పోయి నిరాదరణకు గురై నిరాశ్రయులైన అనాథ పిల్లల చదువులకు ప్రభుత్వమే ఆసరా కల్పిస్తూ మిషన్ వాత్సల్య పథకం ద్వారా అర్హులకు నెలకు 4వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మండల విద్యాసంక్షేమాధికారి, ఎపిఎం పైడి కూర్మారావు తెలిపారు. గ్రామాల్లో గాని పట్టణమురికివాడల్లో గాని ఈ విధమైన తల్లిదండ్రుల నిరాదరణకు గురై ఇతర కుటుంబ సభ్యుల వద్ద ఆశ్రయం పొందుతున్న పిల్లలను గుర్తించి ఈ ఎల 15వ తేదీ లోగామహిళా శిశు సంక్షేమ శాఖ వారికి ధరఖాస్తు సమర్పించుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు స్వయంశక్తి గ్రామైఖ్య సంఘం సభ్యులు, విఓఏలు, ఐసిడిఎస్, ఆశా వర్కర్లు తదితర ఫీల్డ్ సిబ్బంది తమ పరిధిలో లేదా తమ దృష్టికి వచ్చిన ఈ విధమైన అర్హత గలపిల్లలను, విడాకులు తీసుకున్నవారు లేదా భర్త నిరాదరణకు గురై విడిగా జీవిస్తున్న కుటుంబాలు, కోవిడ్ లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, ప్రాణాంతక వ్యాధులతో బాధ పడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబ సభ్యులు, శారీరకంగా సమర్థత కోల్పోయి కుటుంబ పోషణ చేయలేని వారి పిల్లలు, బాల కార్మికులు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు, హింస దోపిడీకి గురైన వారు అర్హులని వివరించారు. సమర్పించాల్సిన ధృవీకరణపత్రాలు జనన ధృవీకరణ, ఆధార్‌కార్డుల వివరాలు, తల్లి లేదా తండ్రి మరణ ధృవీకరణపత్రం, విడాకులులేదా విడిగా జీవిస్తున్నట్లు విఆర్వో ధృవీకరణపత్రం, రేషన్‌కార్డు, స్కూల్ స్టడీ సర్టిఫికేట్,బ్యాంకు ఖాతా, ఆదాయ కుల ధృవీకరణపత్రాలు యొక్క నకళ్లను మహిళా శిశుసంక్షేమాధికారికి సమర్పించాలని వివరించారు.

# జగన్ పాలన అస్తవ్యస్తం

కంచిలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అస్తవ్యస్తంగా సాగుతుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. ఆదివారం కంచిలి మండలం బూరగాం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బెందాళం అశోక్, సర్పంచ్ బొడ్డు రాజేశ్వరి, ప్రతినిధి బొడ్డు అప్పారావుతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 14వ ఆర్థిక సంఘం 8లక్షల రూపాయలతో 4, 7 వార్డుల్లో మినీ వాటర్ ట్యాంక్‌లు, 9వ వార్డులో సీసీ రోడ్డు, 10వ వార్డు డ్రైనేజీ నిర్మాణం పనులు, గ్రామ మంచినీటి పథకానికి 2 లక్షల రూపాయల నిధులతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలనసాగుతుందని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని, తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. రాష్ట్రంలో పథకాల పేరిట మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బుడ్డెపు కామేష్‌రెడ్డి, జగదీష్ పట్నాయక్, బొడ్డ హరిబాబు, పిలక చిన్నబాబు, టి.వి.రమణ, బూరగాం ఉపసర్పంచ్‌బద్రి సంతోష్, పొట్ట సీతయ్య, డొక్కరి రామారావు, బద్రి భాను, చల్లా శాంతారావు, పొట్టా గంగారావు, మద్దిల ఆనంద్, గుమ్మడి వెంకటరావు తదితరులు పాల్గొన్నాం

# అన్నపూర్ణ కుటుంబానికి అండగా ఉంటాం

కంచిలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలుఅన్నపూర్ణ ఇటీవల మరణించడంతో ఆమెకుటుంబానికి అండగా ఉంటామని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఆదివారం ఆమె కుటుంబ సభ్యులను సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, చల్లా శాంతారావు, సుబ్బు తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నపూర్ణమ్మ తెలుగుదేశం పార్టీపై ఎనలేని అభిమానం చూపించేదని అన్నారు. అలాగే అనపాన అప్పన్న కూడా మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు.

# మా భవిష్యత్తు నువ్వే జగనన్న-మా నమ్మకం నువ్వే జగనన్న



మందస, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మందస మండలంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సూచనల మేరకు ఎంపిపి డొక్కరి దానయ్య ఆధ్వర్యంలో పలు పంచాయతీల్లో లోహరి బంద, సువర్ణపురం, బహడపల్లి గ్రామ పంచాయతీల్లో జగనన్న మా భవిష్యత్తు నువ్వే మా నమ్మకం జగనన్న అని కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ దున్న హరికృష్ణ, సర్పంచ్‌లు రాపాక శేషగిరిరావు, ఎంపీటీసీ కొరికాన సుమలత, బొడ్డు శాంతిప్రియ ఉదయ్, జుత్తుశంకర్, పార్టీ అధ్యక్షులు మామిడి తులసయ్య, పార్టీ అధ్యక్షులు దువ్వయ్య, బంగారు తులసయ్య, బంగారు చంద్రయ్య, బెరమల జీవన, బొడ్డు జీవన్, పులారి తవిటయ్య, ముడిమించి గిరీశం, కొరికాన అప్పలస్వామి, పార్టీ పెద్దలు, గ్రామపెద్దలు, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొనడం జరిగింది.

# అన్వీ (ఎఎన్‌డబ్ల్యుఐ) సిస్టమ్స్ నుంచి రివల్యూషనరీ గ్రాఫేన్ టెక్నాలజీ

సరుబుజ్జిలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

అన్వీ (ఎఎన్‌డబ్ల్యుఐ) సిస్టమ్స్ తన అధునాతన ఓరా మెమోరీ, ఎన్‌విఎంఈ స్టోరేజీ పరికరాలను వినూత్న గ్రాఫేన్ టెక్నాలజీని ప్రారంభించింది. ఈ అధునాతన ఉత్పత్తులు అసమానమైన పనితీరు, మెరుగైన సామర్థ్యం, అధిక కాలం మన్నికకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాయి. గ్రాఫేన్ టెక్నాలజీని చేర్చడం ద్వారా అన్వీ సిస్టమ్స్ ఓరా ఉత్పత్తులు సరైన ఉష్ణ నిర్వహణను నిర్ధారిస్తాయి. థర్మల్ థ్రోట్లింగ్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గ్రాఫేన్ స్టిక్కర్లు సన్నగానూ యోగ్యమైనవిగానూ కలవు ఇవి సమర్థవంతమైన ఉష్ణ నిర్వహణను అందిస్తాయి. ఈ సందర్భంగా అన్వీ సిస్టమ్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ ఉదయ్‌కిరణ్ కొనతాల మాట్లాడుతూ గ్రాఫేన్ టెక్నాలజీతో మా ఓరా మెమోరీ స్టోరేజీ ఉత్పత్తులను పరిచయం చేస్తున్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. అన్వీ సిస్టమ్స్, ఓరా మెమోరీ, నిల్వ ఉత్పత్తులు ఇప్పుడు అధీకృత రిటైలర్లు, పునఃవిక్రేతదారులు, కంపెనీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉన్నాయన్నారు.

# పొన్నాడలో ఘనంగా జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం

ఎచ్చెర్ల(శ్రీకాకుళం), ఏప్రిల్ 9 ప్రభాతవార్త





ఎచ్చెర్ల మండలం పొన్నాడ గ్రామ పంచాయతీ ఒకటవ వార్డులో ఘనంగా జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పొన్నాడ సర్పంచ్ ప్రతినిధి నేతింటి నీలమప్పడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వైఎస్ఆర్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని జగనన్న మా భవిష్యత్ కార యక్రమం ద్వారా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, నవరత్నాలప్రయోజనాలపై ప్రతి ఇంటా వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి అల్లు రాజారావు, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ , సచివాలయ కన్వీనర కునుకు కన్నప్పడు, 1వ వార్డు ఇన్‌చార్జి జికె.నాయుడు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# రెండు రోజుల్లో ఐటిడిఎకు నూతన పిఒ



సీతంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ డివిజన్ సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణిగా ప్రభుత్వం నియమించిన కల్పనా కుమారి, ఐఎఎస్ మరో రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నట్టు ఐటిడిఎ వర్గాల ద్వారా తెలిసింది. ఇంతవరకు సీతంపేట ఐటిడిఎ పిఒ బాధ్యతలు నిర్వహించిన బి.నవ్య సోమవారం బదిలీ అయ్యారు. ఆమె ఉపాధి కల్పన శాఖకు వెల్లనున్నట్టు ఉద్యోగవర్గాలు తెలిపాయి. బదిలీ అయిన పిఒ బి.నవ్య అతి తక్కువ కాలంలో సీతంపేట గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహించి తనకంటూ మంచి గుర్తింపు సాదించుకున్నారు. ఈ గురువారం సీతంపేట ఐటిడిఎ పిఒగా కల్పనాకుమారి విధుల్లో చేరతారని విశ్వసనీయ ఉద్యోగ వర్గాల ద్వారా తెలిసింది.

# ప్రాణం తీసిన ఘర్షణ



పాలకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. మద్యమత్తులో మాటామాటా పెరిగి ఘర్షణ తలెత్తడంతో, ఇది కుటుంబీకులకు వరకు వెల్లడంతో వారంతా మూకుమ్మడిగా దాడికి పాల్పడి ఒక మృతికి కారణమయ్యారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం ఎన్‌కె.రాజపురం వార్డులో ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ముడిదాన చంద్రరావు(52) అనే వ్యక్తి మృతి చెందాడు. దీంతో గ్రామస్తులంతా ఏకంగా పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా, నిరసనకు దిగారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. ఎన్‌కె రాజపురం గ్రామానికి చెందిన చందక శివశంకర్, ముడిదాన మోహనరావులు గ్రామానికి సమీపంలో బహిర్భూమి వద్ద శనివారం సాయంత్రం చిన్నపాటి వివాదం చెలరేగగా మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. దీంతో మోహనరావుపై శివశంకర్ దాడి చేశాడు. అనంతరం ఇంటి వద్దకు సమాచారం చేరడంతో శివశంకర్ కుటుంబీకులు మోహనరావు ఇంటిపై దాడిచేసి ఇంట్లో ఉన్న గృహోపకరణాలతో పాటు అతని కుటుంబీకులపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో మోహనరావు తండ్రి చంద్రరావుకు తీవ్రగాయాలు కాగా పాలకొండ ఏరియా ఆసుపత్రికి హుటాహుటీన తరలించారు. పరిస్థితి విషమం కావడంతో ఆయనకు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఎన్‌కె రాజపురం గ్రామంలో మృతిచెందిన చంద్రరావుది ఒకే ఒక్క కుటుంబం కావడంతో కుటుంబీకులు మంచివారు కావడంతో గ్రామస్తులంతా కోపోద్రిక్తులై ఆతని కుటుంబానికి న్యాయం చేయాలంటూ వందలాది మంది గ్రామస్తులంతా పాలకొండ పోలీస్‌స్టేషన్ ఎదుట తీవ్ర ఆందోళన చేపట్టారు. సమయానికి పోలీస్‌స్టేషన్‌లో సిఐ, ఎస్ఐలు లేకపోవడంతో దాదాపు గంటకాలం పాటు వివాదానికి కారణమైన శివశంకర్, అతని కుటుంబాన్ని అదుపులోకి తీసుకోవాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని పట్టుబట్టారు. గ్రామంలోని మహిళలు, చిన్నా పెద్ద అంతా పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని తమ నిరసన తెలిపారు. ఆ సమయంలో మృతదేహంతో పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేయాలని నిర్ణయించినా సమయానికి మృతదేహం శ్రీకాకుళం నుండి రాకపోవడంతో గ్రామస్తులంతా మెయిన్‌రోడ్డులో ఎదురుచూస్తూ నిరసన చేపట్టారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం చంద్రరావుదని, వ్యక్తిగతంగా చంద్రరావు మంచివాడని అతని మృతికి కారణమైన వారిని విడిచిపెట్టవద్దని ధర్నా చేశారు. దీంతో డిఎస్‌పి జివి క్రిష్ణారావు పెద్దలతో మాట్లాడి మృతికి గల కారణాలను విచారణ చేపడతామని, ఇప్పటికే దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు వెల్లడించారు. విచారణలో ఇంకా ఎవరైనా వుంటే నిరభ్యంతరంగా పోలీసులకు సమాచారం అందిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో గ్రామస్తులు కాస్త శాంతించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. శవపంచనామా నిర్వహించి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి నిజనిజాలు నిగ్గుతేలుస్తామని పోలీసులు తెలిపారు. ఇదిలా వుండగా వివాదానికి కారణమైన వ్యక్తి ఒక్కరే అని చెప్పడం విడ్డూరంగా అనిపిస్తుందని గ్రామస్తులు విస్తుబోతున్నారు. ఇప్పటికే ఈ సంఘటనపై రాజకీయ దుమారాం రేపుతోందని ఎన్‌కె రాజపురం గ్రామస్తులు చెప్పుకుంటున్నారు.

# మన్యంలో ఈస్టర్ వేడుకలు



సీతంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సీతంపేట మన్యంలోని వివిధ చర్చిల్లో ఈస్టర్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం సోమగండి, సవరగొయిది, కొండాడ తదితర గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో కేకులను కట్ చేసి ఆనందంగా గడిపారు. వేడుకల్లో వివిధ క్రైస్తవ సంఘాలకు చెందిన ఫాదర్లు, సోదరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం



కోటబొమ్మాళి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండలంలోని దుప్పలపాడు గ్రామ పంట పొలాల్లో గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించి గ్రామస్తులు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందజేశారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఎస్‌కె మహమ్మద్ అలీ తెలిపారు. మృతదేహాన్ని పొలాల్లో నుంచి రోడ్డు వరకు హెడ్‌కానిస్టేబుల్ విశ్వేశ్వరరావు, హెచ్‌జి లింగమూర్తిలు మోసుకునివచ్చారు.

# టిఎన్‌టియుసి సమావేశంలో పాల్గొన్న 'నర్సింగరావు'



కోటబొమ్మాళి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళగిరిలో ఆదివారం నిర్వహించిన తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశంలో మండలం కురుడు గ్రామానికిచెందిన టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షులు జి.నర్సింగరావు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం, మేడే నిర్వహణపై అలాగేటిఎన్‌టియుసి బలోపేతం గురించి చర్చించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలోటిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామకృష్ణ, అశోక్‌బాబు, మలయాద్రి, ంంద్రపార్టీ అధికార ప్రతినిధి ఫరూక్, ఐదు జోన్ల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# పాదరక్షలు, మజ్జిగ పంపిణీ



కోటబొమ్మాళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

కోటబొమ్మాళిలోని సత్యసాయి మందిరం యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం సంతలో పలువురు సత్యసాయి భక్తులు ప్రజలకు పాదరక్షలు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జామి సాయిరాజు, అనాధి గుప్తా, ఎస్.నాగేశ్వరరావు, ఎస్.ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా మా నమ్మకం, భవిష్యత్తు జగనే

హిరమండలం, ఏప్రిల్ 9 ప్రభాతవాం



ఆదివారం మండలంలోని కొండ రాగోలు, చొర్లంగి, శుభలయ, అంబావిల్లి, పాత హిరమండలం, గులుమూరు, దుర్బలాపురం, ఎంఎల్‌పురం, భగీరథిపురం, పింద్రువాడ, అవలింగి, కళ్లట తదితర గ్రామాల్లో పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్,మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణల సారథ్యంలో ఇంటింటికి వెళ్లిజగనన్న స్టిక్కర్‌లను అంటించి సెల్‌ఫోన్ నుంచి సిఎం జగన్‌కు మిస్డ్‌కాల్ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంచిమనసున్న దార్శనికుడు, పరిపాలన దక్షుడు, ప్రజల జీవితాల్లో ఎన్ని గుణాత్మకమార్పులు తీసుకురాగలడో చెప్పడానికి ఏపీ ప్రజలే ప్రత్యక్ష ఉదాహరణ. చేయిపట్టుకునిమాటివ్వడమే కాదు, ఆ చేయి వదలకుండా నడిపిస్తున్న నాయకుడు. యువయువకులు, శ్రామికులు, రైతులు, దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు ఇలా అన్నివర్గాల ప్రజల జీవితాల్లోనూ మునుపెన్నడూ చూడని మార్పులు.జీవితానికి భరోసాజీవనోపాధికి భరోసా దక్కాయి. తరతరాలుగా పేదరికానికి చిరునామాలుగా ఉన్న నిరుపేదల ఇళ్లు అభివృద్ధికి ఆనవాళ్లుగా మారుతున్నాయి. నాలుగేళ్లలోనేనవ వసంతాలుపూయించాడు కాబట్టే ఆయన అందరి నమ్మకం అయ్యాడు. ఆయనే తమభవిష్యత్తు అని వాళ్లంతా బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లుఎంపీటీసీలు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త

25 Glorious years

# జనసేన రైలుదీక్ష భగ్నం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

జనసేన పార్టీ ఆధ్వర్యంలో రత్తకన్న ఎల్‌సి గేటు వద్ద అండర్ పాసెజ్ నిర్మాణం కోరుతూ చేపట్టనున్న శాంతియుత దీక్షను పోలీసులు భగ్నం చేశారు. జనసేన నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు పుల్లెల శ్యామసుందరరావు పేరుతో 2 గంటల పాటు శాంతియుత ధర్నాకు అనుమతితీ సుకున్నారు. కాని పోలీసులు దీక్షను భగ్నం చేసి పట్టణ పోలీస్‌స్టేషన్‌లోనిర్బంధించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ జన సైనికులు స్టేషన్ వద్దకుచేరుకోవడంతో గడువు ముగిసిన అనంతరం విడిచిపెట్టారు. అనంతరం స్టేషన్ మేనేజర్ హెచ్.కె.సాహుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్తకార్యదర్శి బైపల్లి ఈశ్వరరావు, నాగుల హరిబెహరా, డొక్కరి ఈశ్వరరావు, రోకళ్లభాస్కరరావు, కలియా గౌడో, సంతోష్ మహర్ణ, ఢిల్లీ బిసాయి, సురేష్, శైలజ,నీలవేణి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధనరాజ తులసమ్మ తల్లి వార్షిక సంబరం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

లొద్దపుట్టి ధనరాజ తులసమ్మతల్లి వార్షికస ంబరం వైభవంగా నిర్వహిం చారు. ప్రతిఏటా చైత్రమాసంలో సంబరం నిర్వహించడం ఆనవాయితీ. వేకువజాము నుంచి విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఎచ్చెర్ల బృందం కోలాటం, చిన్నకర్రివానిపాలెం కోయడాన్సుతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. సవరదేవిపేటబాణాసంచా కాల్పులు ఆకట్టుకున్నాయి. రేలారేలా కార్యక్రమం, డ్యాన్స్‌బేబి డ్యాన్స్ అలరించింది. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమె ్మల్యే బెందాళం అశోక్‌పూజల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు తులసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో ఈస్టర్ సండే ప్రార్థనలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



యేసుక్రీస్తు పునరుద్ధాంతం పుర స్కరించుకుని ఈస్టర్ సండే ప్రార్థ నలు అన్ని చర్చిలల్లో నిర్వహిం చారు. గుడ్‌ఫ్రైడే నాడు శిలువ వేసిన యేసుక్రీస్తు ఆదివారం తిరి గి కళ్లుతెరవడంతో ఈస్టర్ సం డేగా ప్రార్థనలు నిర్వహిస్తారు. గొల్లవీధి ఆంధ్రాబాపిస్ట్ చర్చిలో పూజలు నిర్వహించారు. ఇచ్ఛాపురం, కవిటి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బెల్లుపడకాలనీ చర్చాఫ్ క్రిస్ట్ పాస్టర్స్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. రెడ్డిక కార్పోరేషన్‌చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి ఈ ప్రార్థనలో పాల్గొన్నారు.

# జెసిఐ అధ్యక్షునిగా స్వరూప్‌కుమార్



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షునిగా మాటూరి స్వరూప్‌కుమార్ ఎన్నిక య్యారు. స్థానిక రోటరీహాలు ఆవరణలో జెసిఐ 6వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం జరిగింది. కార్యదర్శిగా టి.షన్ము ఖరావు, కోశాధికారిగా బి.శ్రవణ్‌కుమార్, జోన్‌అధ్యక్షులుగా జిఎస్ఎన్‌వర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుత అధ్యక్షులు గోరుఢిల్లేష్, మాజీ జాతీయ ఉపాధ్యక్షురాలు పూసర్ల రజిత సమక్షంలో ప్రమాణ స్వీకారంజరిగింది. ఈ కార్యక్రమంలో జ్ఞానభారతి సెక్రటరీ జోహార్‌ఖాన్, జోన్‌కోఆర్డినేటర్‌నవీన్‌కుమార్, రోహిత్‌కుమార్, సురేష్, చిన్ని, పవన్‌కుమార్, శ్రవణ్‌కుమార్,ప్రేమ్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులోకి సర్కారీ వైద్యం



ఆమదాలవలస, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సామాన్య ప్రజానీకానికి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడమే ఆంధ్రప్రదేశ్‌ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధృడ సంకల్పమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతితమ్మినేని సీతారాం పేర్కొ న్నారు. ఆదివారం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంగ్రామంలో ముందుగా 17.5 లక్షల నిధులతో వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌నుస్పీకర్ తమ్మినేని సీతారాం చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం సుమారు 2 కోట్ల 30లక్షల నిధులతో స్వర్గీయ కిల్లి వెంకట అప్పలనాయుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ ఆసుపత్రి భవనానికి ఎకరం భూమిని సరుబుజ్జిలి ఎంపీపీకెవిజి సత్యన్నారాయణ వితరణ చేశారు. కనుక స్థల దాత తండ్రి పేరుతో ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నారు. సరుబుజ్జిలి మండలానికి సంబంధించి ప్రస్తుతం ఒకఆరోగ్యకే ంద్రం ఉంది. జనాభా రీత్యా మరొక ఆరోగ్య కేంద్రం అవసరం ఉందని గుర్తించి స్పీకర్ తమ్మినేని సీతారాం చొరవతో పురుషోత్తపురంలో నేడు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లులాంటివని స్పష్టం చేశారు. సర్కారీ వైద్యసేవలు సామాన్య ప్రజానీకానికి విరివిగాఅందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా వైద్యసిబ్బంది ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాల్సిందేనని అన్నారు. అమదాలవలసనియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడమే తన సంకల్పం అన్నారు. ఇప్పటికి దాదాపుగా ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసేందుకు వీలుగా భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. దీన్ని తాత్కాలికంగా గ్రామంలో గల వైఎస్సార్ ఆరోగ్య క్లీనిక్‌భవనంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆరోగ్య ఆమదాలవలసనిర్మాణమే తన అభిమతమన్నారు. విద్యాపరంగా పలు విద్యాసంస్థలను ఇప్పటికే ఆమదాలవలసలో ఏర్పాటయ్యాయన్నారు. ప్రభుత్వ వైద్య రంగం ఆమదాలవలస నియోజకవర్గంలో విస్తృతమైన సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకశాయశక్తులా కృషి చేస్తానని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ బొడ్డేపల్లి మీనాక్షి, ఆర్‌డిఓ బొడ్డేపల్లి శాంతి, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, స్థానిక నాయకులు, ఎంపీపీ కెవిజి సత్యన్నారాయణ, బూర్జ ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, పొందూరు ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటిసిలు సురవరపు నాగేశ్వరరావు, లోలుగుకాంతారావు, బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, పప్పల రమేష్, ఖండాపు గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, జెకె.వెంకబాబు, అధికారులు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమ రాజ్యం సాధ్యం

.ఎల్ఎన్‌పేట,ఏప్రిల్09,ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సంక్షేమరాజ్యంసాధ్యమని రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారుఆదివారం మండలంలోని క్రిష్ణాపురం,కుసుమలపాడు, దొంకలబడవంజ గ్రామాల్లోనిర్వహించిన జగనన్నే మా భవిష్యత్,మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ప్రతీ కుటుంభానికి సంక్షేవపథకాలను చేరవేసిన ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. ప్రతీ ఇంటింటికి వెళిజగనన్న అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజా మద్దతు పుస్తకం ద్వాం –పజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కిలారి త్రినాధులు,వెంక టరమణ,జి.లీలాద్రి, బి.ఆనంద్,కె.అర్జునరావుగంగు దుర్గారావు,బాలి.మనోజ్,జి.విశ్వేశ్వరరావు,బుక్క చంద్రరరావు,వైస్ సర్పంచ్ వంజరాపు చిన్నారావు శివ్వాల ప్రసాదరావు,జి.సత్యన్నారాయణ,పైల తవిటినాయుడు,గేదెల రామారావు,సతివాడ గోపి,బుక్క వాసు,రాంబాబుసత్తిలింగం తధితరులు పాల్గొన్నారు.

10-4Pg10:Layout 1 4/10/23 12:24 AM Page 1



ఆట



# గుజరాత్ టైటాన్స్‌పై కోల్‌కతా సూపర్ విక్టరీ

## ఐదు వికెట్ల తేడాతో టైటాన్స్ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రింకూసింగ్

**అహ్మదాబాద్:** ఇండియన్‌ప్రీమియర్ లీగ్ 2023లో పెనుసంచలనాలు నమోదవుతున్నాయి. ఎవరూ ఊహించని ఫలితాలు వస్తున్నాయి. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైటర్స్ విజయం సాధించాలంటే చివరి ఓవర్‌లో 29 పరుగులుకావాలి. ఈ క్రమంలో రింకూసింగ్ సంచలన తీరుతో చెలరేగాడు. యశ్‌దయాల్‌వేసిన చివరి ఓవర్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. తొలి బంతికి ఉమేష్‌యాదవ్ సింగిల్ తీసి రింకూ సింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. తర్వాత ఐదు బంతులను వరుసగా నాలుగు సిక్సర్లు బాదాడు. అంతేకాకుండా ఓడిపోయే మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయాన్ని అందుకుంది. అప్పటివరకూ విజయంపై ధీమాతో ఉన్న గుజరాత్ టైటాన్స్ ఒక్కసారిగా బిక్కమొహం వేసింది. రింకూసింగ్ 21 బంతుల్లో 48 పరుగులతో నాటౌట్‌గా నిలతిచాడు. కెకెఆర్‌కు సూపర్ విక్టరీని అందించాడు. 205 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ జట్టుకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న గుర్బాజ్ 15, తొలిమ్యాచ్ ఆడుతున్న జగదీశన్ ఆరు పరుగులతో వెంట వెంటనే ఔట్ అయ్యారు. ఈ దవలో ఇంపాక్ట్‌ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లో 83 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు ఐదు సిక్స్‌లతో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ నితీష్‌రాణా 29 బంతుల్లో 45పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు మూడు సిక్స్‌లతోకలిపి మూడో వికెట్‌కు 100 పరుగులుజోడించాడు. అక్కడినుంచి కెకెఆర్ వరుస వికెట్లు నష్టపోయింది. రస్సెల్ ఒకే ఒక్కపరుగుతో మరోసారి నిరాశపరిచాడు. 17వ ఓవర్‌వేయడానికి వచ్చిన రషీద్‌ఖాన్ ఐపిఎల్ 2023లో తొలి హ్యాట్రిక్‌నమోదుచేసాడు. వరుసబంతుల్లో రస్సెల్, సునీల్‌నరైన్, శార్ధూల్ ఠాకూర్‌లను పరుగులులేకుండానే పెవిలియన్‌కుపంపించాడు. దాంతో కెకెఆర్ ఆశలు ఆవిరయ్యాయి. రింకూ సింగ్ చివరి ఓవర్‌లో సిక్సర్లమోత మోగించి ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించాడు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు ఐదు సిక్సర్లతో రెచ్చిపోయి ఆడాడు. మరో బ్యాటర్ సాయిసుదర్శన్ కూడా తన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. మరోసారి అర్ధసెంచరీతోమెరిసాడు. 38 బంతుల్లో 53 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెకెఆర్‌బౌలర్ సునీల్‌నరైన్ మూడు వికెట్లతో రాణించాడు. అనారోగ్యంతో ఉన్న హార్ధిక్ పాండ్యాకు గుజరాత్ టైటాన్స్ రెస్ట్ ఇచ్చింది. తాత్కాలిక కెప్టెన్‌గా టాస్‌కు రషీద్‌ఖాన్ వచ్చాడు. ముందుజాగ్రత్తగానే పాండ్యాకు రెస్ట్ ఇచ్చినట్లు తర్వాత మ్యాచ్‌కు హార్ధిక్ తిరిగిజట్టుతోకలుస్తాడని రసీద్‌ఖాన్ స్పష్టంచేసాడు.

## రింకూసింగ్ విధ్వంసంతో కెకెఆర్‌కు రికార్డ్

**అహ్మదాబాద్:** టి20 మ్యాచ్‌లో ఉండే మజా ఎలా ఉంటుందో కెకెఆర్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ రుచిచూపించింది. ఊహాకందని మలుపులతో ఎవరి ఊహాకందని విధంగా సాగిన మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయం నమోదుచేసింది. అసాధ్యాన్ని సుసాధ్యంచేసి రియల్ హీరోగా నిలిచాడు రింకూసింగ్. ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి ఐపిఎల్ చరిత్రలో కెకెఆర్‌కు మరిచిపోలేని విజయం తెచ్చాడు. 18 ఓవర్లు ముగిసేసరికి కెకెఆర్‌స్కోరు ఏడు వికెట్ల నష్టానికి 162 పరుగులుగా ఉంది. కెకెఆర్



గెలవాలంటే 12 బంతుల్లో 43పరుగులు కావాలి. జోషువా లిటిల్‌వేసిన 19వ ఓవర్‌లో ఒక సిక్స్, ఫోర్‌సాయంతో 12 పరుగులు వచ్చాయి. దీనితో కెకెఆర్‌కు చివరి ఓవర్‌లో 29 పరుగులు అవసరం అయ్యాయి. యష్‌దయాల్‌వేసిన చివరి ఓవర్ తొలి బంతిని ఉమేస్‌యాదవ్ సింగిల్‌తీసి రింకూసింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. అక్కడినుంచే రింకూ విధ్వంసం చేసాడు. ఎదుర్కొన్న రెండు బంతులు సిక్సర్లుగా మలిచాడు. అయినా కెకెఆర్‌కు గెలుపు కష్టమే. కానీ చివరి మూడు బంతులను కూడా ఐదు సిక్సర్లుగా మలిచి కెకెఆర్‌కు చరిత్రలో గుర్తుండే విజయం అందించాడు. ఈ క్రమంలో రింకూ సింగ్ 21 బంతుల్లోనే 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అయితే 17వ ఓవర్‌లో రషీద్ ఖాన్ హ్యాట్రిక్‌నమోదుచేసి గుజరాత్‌వైపు మ్యాచ్‌ను టర్న్‌చేసాడు. యశ్‌దయాల్ చివరి ఓవర్‌లో చెత్తగాబౌలింగ్‌చేసి ఓటమికి కారణం అయ్యాడు. అంతకుముందు ఇంపాక్ట్ ప్లేయర్గఆ వచ్చిన వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లోనే 83 పరుగులుచేసి కెకెఆర్ విజయానికి బాటలువేసాడు.



స్టేడియంలో బాక్సర్ నిఖత్ తదితరులు



ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న అభిమానులు

# ఇలా ఐతే ఐపిఎల్‌లో ఆడొద్దు!

## వార్నర్‌కు సెహ్వాగ్ వార్నింగ్

**ముంబయి:** ఐపిఎల్‌లో సన్‌రైజర్స్‌ను ఛాంపియన్లుగా నిలిపిన ఆసీస్ టాప్ బ్యాటర్ డేవిడ్ వార్నర్‌ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కి ఇప్పటివరకూ ఒక్క విజయం కూడా సాధించలేకపోయాడు. రెగ్యులర్ సారథి రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానిక ఇగురై ఈసీజన్‌కు దూరం కావడంతో వర్నార్‌కు జట్టు పగ్గాలు అప్పగించారు. బ్యాటింగ్‌లోనూ మునుపటి దూకుడు కనిపించడంలేదనే విమర్శలువచ్చాయి. తాజాగా రాజస్థాన్‌చేతిలోను 57 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి చవిచూసింది. వార్నర్‌రాజస్థాన్‌మీద 55 బంతు ల్లో 65 పరుగులుచేసాడు. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్ ఆటతీరు నాయకత్వంపై టీమిండియా మాజీ వీరేంద్రసెహ్వాగ్ తీవ్ర విమర్శలుచేసాడు. వేగంగాపరుగులు చేయకపోతే మాత్రం ఐపిఎల్‌లో ఆడొద్దని సూచించాడు. డేవిడ్ వార్నర్‌కు చెప్పాల్సిన సమయం ఇదేనని భావిస్తున్నట్లు చెప్పిన సెహ్వాగ్ మరింతగా హెచ్చరిస్తూ ఉత్తమ ఆటతీరు చూపించాలని, 25 బంతుల్లో 50 పరుగులుచేయాలేకానీ మరి



నిదానంగా ఆడకూడదన్నాడు. యువబ్యాటర్ యశస్విజైస్వాల్‌ను చూసి నేర్చుకోమని సలహా ఇచ్చాడు. కేవలం పాతికబంతుల్లోనే అర్ధసెంచరీచేసాడు. అలా ఆడలేకపోతే వార్నర్ నువ్వు ఇక్కడికి రావొద్దని, ఐపిఎల్‌లో ఆడొద్దని చెపుతానన్నాడు. డేవిడ్ వార్నర్ 55 బొంతుల్లో 65 పరుగులుచేసేకన్నా 30ల్లోనే ఔట్ అయితే జట్టుకు మేలు కలుగుతుందని అన్నాడు. వెనుక ఉన్న రోవ్‌మన్ పావెల్, ఇషాన్‌పోరెల్‌లు కొంతముందొచ్చి ఆడే ఛాన్స్ ఉంటుందని, అపుడు పలితాలు మారే ఛాన్స్‌కూడా ఉంటుందని అన్నాడు. భారీ హిట్టింగ్‌చేయల బ్యాటర్లకు తగినన్ని బంతులు వదిలేస్తే జట్టును గెలిపిస్తారని అన్నారు. అనుభవం ఉండి కూడా డేవిడ్ వార్నర్ నిదానంగా ఆడటాన్ని భారత మాజీ ఆటగాడు రోహన్ గవాస్కర్ కూడా అభ్యంతరం తెలిపాడు. ఆరువేలకుపైగా పరుగులుచేసిన సీనియరేనా ఇలా ఆడుతున్నాడని అనిపించేలా ఉందని తీవ్రస్వరంతో హెచ్చరించాడు.

## ధోనీ పాదాలను తాకిన వాంఖడే ఉద్యోగి!

**ముంబయి:** ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో అరుదైన సంఘటనలు చాలా జరిగాయి. ధోనీని చూడగానే ఆనాడు ప్రముఖ బాలివుడ్ సింగర్ ఆరిజిత్‌సింగ్ ఆతని పాదాలు తాకాడు. ధోనీ ఆతడిని లేపి కౌగలించుకున్నాడు. ఇందుకు సంబంధించిన విడియో, ఫొటోలు వైరల్ అయ్యాయి. ధోనీ ఆడుతున్నరోజుల్లో కూడా చాలా మంది ఫ్యాన్స్ మైదానంలోకి దూసుకొచ్చిమరీ ధోనీ పాదాలు తాకిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఐపిఎల్ 16వ సీజన్ ఆటగాడిగా ధోనీకి చివరి ఐపిఎల్ అని వార్తలు వస్తున్నాయి. వచ్చే ఏడాదినుంచి ఐపిఎల్ ఆడటంలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. చెన్నై ఏజట్టుతో మ్యాచ్ ఆడుతున్నా ఫ్యాన్స్ ధోనీ ఆటచూసేందుకు ఇష్టపడతారు. ఆతడు మైదానంలోకిరావాలని డిమాండ్‌చేస్తారు. తాజాగా వాంఖడేలో కూడా అదేజరిగింది. దోనీ మ్యాచ్‌లో ఉన్నపుడే వాంఖడే స్టేడియంలోకి వచ్చి గ్రౌండ్ సిబ్బంది ఒకరు ఆయన కాళ్లపై పడ్డాడు. క్రికెట్‌కు వీడ్కోలు చెప్పవద్దని, మళ్లీమళ్లీ స్టేడియంలోకిరావాలని పదేపదే కోరాడు. వియ్‌వాంట్ ధోనీ అంటూ గ్రౌండ్ సిబ్బందికూడా ఫ్యాన్స్‌తోకలిసి నినాదాలుచేసారు. దీనితో ఆతని అభిమానానికి ఫిదా అయిన ధోనీ ఆతడిని ఆలింగనంచేసుకున్నాడు.



## సిఎస్కే జట్టుకు గాయాల షాకులు!

**చెన్నై:** నాలుగుసార్లు ఐపిఎల్ ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసీజన్‌లో గాయాల బెడద వెంటాడుతోంది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా హ్యాంస్ట్రింగ్ ఇంజూరీ తిరగబెట్టడంతోరూ.14 కోట్లతో కొనుగోలుచేసిన ఆటగాడు దీపక్ చాహర్ లీగ్‌లో తర్వాత మ్యాచ్‌ల్లో కొనసాగడం అనుమానంగా మారుతోంది. తాజాగా మరో ఆటగాడు రూ.16.25 కోట్ల ప్లేయర్ బెన్‌స్టోక్స్ బొటనవేలి గాయంకారణంగా వారంరోజులు లీగ్‌కు దూరంగా ఉంటాడని తెలుస్తోంది. సిఎస్కె మేనేజ్‌మెంట్ చాహర్ నాలుగైదు మ్యాచ్‌లకే దూరంగాఉంటాడని చెపుతున్నప్పటికీ ఆతని గాయం తీవ్రత అధికంగా ఉందని సమాచారం. చాహర్ ఇదే గాయం కారణంగా గతసీజన్‌మొత్తానికి దూరమైన నేపథ్యంలో ఈసీజన్‌పరిస్థితి ఏమోనని సిఎస్కె యాజమాన్యం ఆందోళన చెందుతోంది. చాహర్ గురించే తలలుపట్టుకుంటున్న సిఎస్కేకు బెన్‌స్టోక్స్ మరో స్ట్రోక్ ఇచ్చాడు. అంతేకాకుండా కోట్లుపోసి కొనుగోలుచేసి నమరో ఆటగాడు మొయిన్ ఆలీకూడా ఆనారోగ్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆతడుతదుపరి మ్యాచ్‌లకు దూరమైతే సిఎస్కే విజయావకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ టెన్షన్స్‌మధ్య ముంబైతో మ్యాచ్‌లో రహానె రాణించడం ఒక్కటే సిస్కేకు ఊరటనిచ్చింది.

# రూ.1.25 లక్షల కోట్లకు దమానీ టర్నోవర్!

**ముంబై, ఏప్రిల్ 9:** రాధాకిషన్ దమానీ అంటే దేశీయ స్టాక్ మార్కెట్లలో తెలియని వారు ఉండరు. ఎందుకంటే ఆయన దివంగత బిగ్‌బుల్ గురువు. విజయవంతమైన స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్. పైగా ప్రస్తుతం ఆయన స్థాపించిన డీమార్ట్ సూపర్ మార్కెట్లు దేశంలో విపరీతంగా పాపులర్ అయ్యాయి. వీటిని ఆయన అవెన్యూ సూపర్ మార్కెట్ పేరుతో నిర్వహిస్తున్నారు. తాజాగా ఇండియాకు చెందిన ఫోర్బ్స్ జాబితాలో సంపన్నుడిగా 8వ స్థానంలో నిలిచారు. అతను ఒక గది ఇంటి నుంచి, గ్రాడ్యుయేషన్‌ను సగంలోనే నిలిపేసిన స్థాయి నుంచి రోజు కోట్లు సంపాదించే స్థాయికి ఆయన చేరుకున్నారు. దీనికి కారణం ఆయన సొంత పెట్టుబడి సంస్థ బ్రైట్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా సంపాదిస్తున్న లాభం. ఆయన మొత్తంఆస్తులవిలువ రూ.1.25 లక్షల కోట్లుగా ఉంది. ముంబై విశ్వవిద్యాలయం నుంచి తన బికామ్ చదువు మధ్యలోనే ముగించి, తండ్రికి వ్యాపారంలో సాయం చేయడం ప్రారంభించారు. తండ్రి మరణం తర్వాత స్టాక్‌బ్రోకర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, ఇన్వెస్టర్‌గా మారారు. ట్రేడింగ్‌లో గొప్ప లాభాలను సంపాదించారు. 1990 చివర్లో మార్కెట్ నుంచి రిటైల్ రంగానికి మారారు. మొదట నవీ ముంబైలోని అప్నా బజార్ ఫ్రాంచైజీని తీసుకోవడం ద్వారా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలోనే విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగారు. దమానీ సెంచరీ సిల్క్స్, ఇండియన్ సిమెంట్, వివిఎస్‌టి ఇండస్ట్రీస్, టివి టుడే నెట్‌వర్క్, బ్లూడార్ట్, సుందరం ఫైనాన్స్ 3ఎం ఇండియా వంటి కంపెనీల్లో పెట్టుబడి పెట్టారు. ఇప్పటికీ ఆయన పోర్ట్‌ఫోలియోను చాలా మంది ఇన్వెస్టర్లు గమనిస్తూ అనుకరిస్తూనే ఉంటారు. తొలి డీమార్ట్ స్టోర్ 15 మే 2002న ముంబైలోని పోవైలో ప్రారంభించారు. అప్పుడు ప్రారంభమైన ఆయన ప్రయాణం ఇప్పుడు ఈ సూపర్ మార్కెట్స్ దేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్‌లకు విస్తరించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 306 స్టోర్లను డీమార్ట్ కలిగి ఉంది. గత ఆర్థిక సంవత్సరం రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని నమోదు చేసిన మొత్తంగా రూ.589 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.



## ఆర్‌బిఐ నిర్ణయంతో కొన్ని స్టాక్స్‌కు లాభాలే

**ముంబై, ఏప్రిల్ 9:** మే 2022 నుంచి ఇప్పటి వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన ద్రవ్య పరపతి విధానంలో రెపోరేటును పెంచుతూనే వచ్చింది. ఈ క్రమంలో వడ్డీరేట్లను 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ విధానాన్ని ఇప్పటివరకు ఆర్‌బిఐ అవలంబిస్తూ వచ్చింది. అయితే కొత్త ఆర్థిక సంవత్సరంలో జరిగిన తొలి సమావేశంలో మాత్రం రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. వడ్డీరేట్లను మరింతగా పెంచితే ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీ సరఫరా ఇబ్బందులు ఏర్పడతాయని అవి పరోక్షంగా డిమాండ్, ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసిన వేళ శక్తికాంతదాస్ కూడా అందుకు అనుగుణంగా చర్యలుతీసుకున్నారు. ఈ క్రమంలో కొందరు స్వల్పంగా రేట్ల పెంపు చేయడం జరగవచ్చని భావించారు. వడ్డీరేట్ల పెంపుపై రిజర్వ్ బ్యాంకు తాజాగా తీసుకున్న బ్రేక్ కొన్ని కంపెనీలకు మాత్రం భారీగా కలిసొచ్చే అంశంగా ఉంది. ద్రవ్యోల్బణం క్రమంగా చల్లబడుతుందని సెంట్రల్ బ్యాంకు గట్టి సంకేతాలను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇది కొన్ని రంగాలకు సానుకూలంగా మారనుంది. ఆర్‌బిఐ రేట్లను పెంచకూడదని తీసుకున్న నిర్ణయం, ప్రధానంగా పెద్ద డెట్ కంపెనీలు, గ్రోత్ స్టాక్స్, స్మాల్ అండ్ మిడ్ క్యాప్ స్పేస్ కంపెనీలు మధ్యస్థ కాలంలో కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్‌ఎస్టేట్ వంటి రంగాలకు కొంత ఉపశమనం లభించనుంది. ఈ కారణంగా మార్కెట్లోని కొన్ని కంపెనీల షేర్లు స్వల్ప కాలంలో తమ ఇన్వెస్టర్లకు దాదాపు 15 శాతం లాభాన్ని అందించనున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, ముత్తూట్‌ఫైనాన్స్, పిఎఫ్‌సి, ఆదిత్య బిర్లా కేపిటల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, టాటా మోటార్స్ కంపెనీల షేర్లు లాభాలను అందిస్తాయని బ్రోకరేజ్ సంస్థలు అభిప్రాయ పడుతున్నాయి.



## రెడ్‌క్రాస్‌లో 1500 మందిపై వేటు!

**ముంబై, ఏప్రిల్ 9:** ఆర్థిక మాంద్యం వస్తుందన్న అంచనాతో చాలా కంపెనీలు ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే పెద్ద టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను కొంత మందిని తొలగించాయి. ఐటి సంస్థలే కాకుండా ఇతర రంగాల్లో కూడా తొలగింపులు కొనసాగుతున్నాయి. తాజాగా అత్యవసర పరిస్థితుల్లో సాయం చేసే రెడ్‌క్రాస్ సంస్థ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే సంవత్సరం నాటికి మొత్తం 1500 మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. నిధుల కొరత కారణంగా సంస్థ ఈ చర్య తీసుకున్నట్లు తెలిసింది. గత కొద్ది కాలంగా రెడ్‌క్రాస్ లేఆఫ్స్ నిధులు కొరత ఎదుర్కొంటుంది. అందుకే ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇనిస్టిట్యూట్ తన ఖర్చులో కోట్లను తగ్గించుకోవడానికి వచ్చే యేడాది నాటికి 1500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 30న జరిగిన బోర్డు సమావేశంలోనే ఈ రిట్రెంచ్‌మెంట్ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు రెడ్‌క్రాస్ వివరించింది. రెడ్‌క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా 20 ప్రదేశాలలో నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ అన్ని నిర్ణయాల ద్వారా రెడ్‌క్రాస్ తన నిధులను ఆదా చేయడానికి ప్రయత్నం చేస్తోంది. ప్రపంచ మాంద్యం కారణంగా రెడ్‌క్రాస్ వంటి సంస్థలకు ఈ సారి తక్కువ నిధులు అందుతున్నాయి. అందుకే ఖర్చులను తగ్గించుకోవాలనుకుంటున్నారు. రెడ్‌క్రాస్ సంస్థ యుద్ధం లేదా విపత్తు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మానవతా సహాయం అందించే అంతర్జాతీయ సంస్థగా గుర్తింపు పొందింది.



## వేతనాల్లో కోతకు మెక్ డొనాల్డ్స్ సిద్ధం!

**చికాగో, ఏప్రిల్ 9:** ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ కంపెనీ మెక్ డొనాల్డ్స్ ఇటీవల ఉద్యోగుల తొలగింపునకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందే. అయితే ఇప్పుడు అదనంగా కంపెనీలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల వేతనాలను తగ్గించనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఒక నివేదిక వెల్లడించింది. ఉద్యోగాల కోతలతో పాటు, జీతాల తగ్గింపు ద్వారా ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవచ్చని కంపెనీ భావిస్తోంది. కంపెనీ ఇప్పటికే అమెరికాలోని అన్ని కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేసింది. ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తారో కంపెనీ ప్రకటించనప్పటికీ, నివేదికల ప్రకారం ఈ తొలగింపుల సంఖ్య వందల్లో ఉంటుందని తెలుస్తోంది. కార్పొరేట్, ఇతర కార్యాలయాలు అలాగే కంపెనీ యాజమాన్యంలో నిర్వహించబడే రెస్టారెంట్లలో 1,50,000 మంది ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. చికాగో ప్రధాన కార్యాలయంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఫీల్డ్ ఆఫీసులలో, మార్కెటింగ్ సహా అన్ని విభాగాలలో ఉద్యోగుల తొలగింపులు ఉండనున్నట్లు సమాచారం.



# వాణిజ్యం

## టెక్ స్టార్టప్‌లకు తగ్గిన నిధులు

**ముంబై, ఏప్రిల్ 9:** భారత టెక్ స్టార్టప్ కంపెనీలు నిధుల కొరత సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నియంత్రణ మార్పులు, నిధుల లభ్యత తగ్గడం, పెరుగుతున్న వడ్డీరేట్లు, పశ్చిమ దేశాల్లో నెలకొన్న మాంద్యం, సరఫరా ఆందోళనల కారణంగా పెట్టుబడిదారులు భారత వ్యాపారాలలో పెట్టుబడులకు దూరంగా ఉన్నారు. మార్కెట్ పరిశోధనా సంస్థ ట్రాక్షన్ తాజా గణాంకాల ప్రకారం, 2023 మొదటి త్రైమాసికంలో టెక్ విభాగంలో మొత్తం రూ.23 వేల కోట్ల విలువైన నిధులు వచ్చి చేరాయి. ఇది 2022 నాటితో పోలిస్తే 75శాతానికిపైగా క్షీణించాయి. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల మధ్య ఖర్చు నియంత్రణ కలిగిన బలమైన వ్యాపారవ్యూహం, లాభదాయకతపై దృష్టిసారించిన కంపెనీలకు మాత్రమే నిధులు వచ్చే వీలుందని ప్రముఖ వెంచర్ కేపిటల్ సంస్థ 35 నార్త్ వెంచర్స్ వ్యవస్థాపకుడు మిలన్ శర్మ తెలిపారు. కంపెనీలు వ్యయాన్ని నియంత్రిస్తూ, సామర్థ్యాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించే విధంగా వినియోగదారు సంతృప్త వాతావరణాన్ని కలిగి ఉండాలని కూడా పేర్కొన్నారు.



## రికార్డుస్థాయికి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**బెంగళూరు, ఏప్రిల్ 9:** మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో రూ.85 వేల కోట్లకుపైగా విలువైన స్మార్ట్ ఫోన్‌లను ఎగుమతి చేసినట్లు పరిశ్రమ గణాంకాలు శనివారం వెల్లడించాయి. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) నివేదిక ప్రకారం, స్థానికంగా తయారీకి లభిస్తున్న ప్రోత్సాహం, ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ల ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 10 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులను అధిగమించినట్లు ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ నివేదిక పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే భారత దేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. ప్రధానంగా భారత్ నుంచి మొబైల్ ఫోన్‌లు ఎగుమతి అవుతున్న దేశాల్లో యుఎఇ, ఎస్, నెదర్లాండ్స్, యుకె, ఇటలీ మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో 97శాతానికిపైగా స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే ఉన్నాయి. ఇప్పుడు భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఈ యేడాది దేశీయ మొబైల్‌ఫోన్ ఎగుమతులు రూ.లక్ష కోట్లు దాటుతుందని 2023 సంవత్సరం ఒక మైలురాయిగా ఉంటుందని ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.



## ఆతిథ్య రంగంలో పెరుగుతున్న కొలువులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** గత కొన్ని నెలలుగా వివిధ రంగాల్లో తొలగింపుల కారణంగా చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్న సమయంలో దేశీయ ఆతిథ్య రంగం వేలాది మందిని నియమించుకుంటోంది. కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిపోవడం, వ్యాపార కార్యకలాపాలు మెరుగుపడిన నేపథ్యంలో సంస్థలు కొత్త వారిని తీసుకుంటున్నాయి. ఇటీవల కొత్తహోటళ్ల ప్రారంభం ద్వారా కొవిడ్ సమయంలో తొలగించిన వారి స్థానాలను తిరిగి భర్తీ చేస్తున్నాయి. కొత్త నియామకాల్లో అత్యధికంగా మహిళా ఉద్యోగులను తీసుకుంటున్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. ప్రముఖ లెమన్ ట్రీ హోటల్స్ హెచ్‌ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ యేడాది తాము కొత్తగా 2వేల మందిని నియమించనున్నట్లు చెప్పారు. అలాగే 2024 నాటికి మొత్తం ఉద్యోగుల్లో 15శాతం, 2026 సమయానికి 30శాతం మహిళలే ఉండేలా ప్రణాళిక కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. విస్తరణలో భాగంగా 800-900 మంది కొత్త ఉద్యోగులను తీసుకుంటామని లీలా ప్యాలెస్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.